ఆల్ దట్ గ్లిటర్స్ ఈజ్ నాట్ గోల్డ్

శ్రీమతి ఇందుమతి పట్నాయక్‌గారు వ్రాసిన వ్యాసానికి సమాధానంగా వ్రాయబోయే ముందుగా నేను ఓ కాన్వెంటులో పని చేస్తున్న టీచరునని తెలియపరుస్తున్నాను.

‘ఏ కాన్వెంటులోనైనా, ఏ టీచరైనా, బెత్తం పట్టుకుని పాఠం చెప్పిన వైనం విన్నారా? చూశారా?’ ఆ శిక్షలు బెత్తంతో బెదిరించడం కన్న పెద్ద శిక్షలు. వాటి కన్న పదునైనవి. బెత్తంతో చేసిన గాయం త్వరలోనే మానుతుంది. కాని ఇలాటి గాయాలు కలకాలం వుంటాయి మన మనస్సుల్లో. ఉదాహరణకి మా కాన్వెంటులో ఒసారి ఓ పాప షూ పాలిష్ సరిగ్గా వేసుకు రానందుకు (అదీ, వర్షం వస్తున్నప్పుడు) ఆ పిల్ల తలని పట్టుకుని గోడకేసి కొట్టారు. ఎవరు? టీచరు కాదు. ఒక నన్. ఆ కాన్వెంటులో పనిచేస్తున్న నన్. ‘ఇది నిజమా?’ అని అడక్కండి. నా రెండు కళ్లతో ఈ నిజాన్ని చూస్తూనే ‘ఇది నిజమా?’ అని నేనే ఆ క్షణంలో సందిగ్ధంలో పడ్డాను. ఇంకోకసారి పిల్లవాడు పాఠం వ్రాసుకు రాకపోతే-చిన్నవాడే అనుకోండి-వాడి చెడ్డీ విప్పి ఎండలో నిలబెట్టారు. ఇవన్నీ నాకు తెలిసి మా కాన్వెంటులో జరిగిన నిజాలు. ఎవరు చెప్పారు? బెత్తం పట్టుకోరని? ఇవి దానికంటే చాల కఠినమైనవి. బహుశా రిఫైన్డ్, మాడరనైజ్డ్ (ఆధునిక) శిక్షలు కాబోలు! కాని, ఆ చిన్ని హృదయాల మీద ఇవి తీసినంతగా దెబ్బ, ఆ బెత్తం తీయలేదు. నిజమే. మహాదారుణాలు సహజాలయిపోతున్న ఈ కలికాలంలో చిన్న దారుణాలు అసహజాలే.

‘ఏ కాన్వెంటు విద్యార్థి బండ బూతులు, మాట్లాడడం విన్నారా’—ఈ విషయాన్ని గూర్చి విపులంగా చర్చించడం సమంజసం కాదు. ఓసారి మా స్కూలు పిల్లలు వాళ్లల్లో వాళ్లు (మేం అక్కడ లేము అనుకొని) మాట్లాడుకోడం వినడం జరిగింది. అంతకంటే పచ్చిబూతులు మరి వుండవనిపించింది. మా తలలు కొట్టేసినంత పనయింది. ఇన్ని సంవత్సరాలనా, ఇంత క్రమబద్ధమైన, కఠినమైన వాతావరణంలో పెరుగుతున్న పిల్లలా ఇలాటివి నేర్చుకున్నారన్నది మా కింకా జవాబు దొరకని ప్రశ్నగానే మిగిలిపోయింది. ఒకవేళ నేర్చుకున్నా ఇంతోటి మహావిజ్ఞానాన్ని వినియోగించాలన్న తపన కలిగేటంత తెలివితక్కువ వాళ్లు సిగ్గులేని వాళ్లు, కారే? కాన్వెంటులో చదువుతున్నారు మనపిల్లలు. ఇంగ్లీషులో బూతులు మాట్లాడినా మధురంగానే వుంటాయి మా చెవులకి, (ఇంగ్లీషు అంత చక్కగా మాట్లాడుతున్నారు!!) మనకి బుద్ధి చెప్పే బుద్ధిమంతులు, సుగుణవంతులు, మన పిల్లలు అన్న ఊహవు పొర తల్లిదండ్రుల కళ్లని కప్పేసినప్పుడిలాటివే జరుగుతుంటాయి.

స్పోర్ట్స్‌ని గురించి వ్రాసారు. సంవత్సరం పొడుగునా తర్ఫీదిచ్చారు. నిజమే. మొన్ననే జరిగిన స్పోర్ట్స్‌డే నాడు మా పిల్లలు చక్కగా, నీట్‌గా డ్రెస్ చేసుకుని, వరుసలో మ్యూజిక్ కి అనుగుణంగా మార్చి చేస్తుంటే మాకే ఎంతో ముచ్చటవేసింది. కాని దాని వెనుక 5 గం. వరకు (మామూలుగా) అలసిపోయిన ముఖాలో ఎపుడో 12.30 గం.కి తిన్న (నాజూకు) తిండి చాలక ఆకల్తో ఆటలాడిన ముఖాలు జ్ఞప్తికి వచ్చాయి. స్పోర్ట్స్ డే దగ్గర కొస్తే 6 గం., 6.30 గం. కూడ అవుతుంది పిల్లలు స్కూలు వదిలేటప్పటికి. ఆ పదిరోజుల ముందు నుంచి పాఠాలే వుండవు. (ఆతర్వాత మా తంటాలు మేం పడాలి పాఠాల్ని సకాలంలో సవ్యంగా ముగించడానికి) ఇక ప్రొద్దస్తమానూ ప్రాక్టీసు. ఎందుకు చేయరు? ఈ కండిషన్స్ కల్పించి, ఇంత విగరస్ ట్రైనింగ్ ఇస్తే ఏ స్కూలైనా చేస్తుంది— దివ్యంగా.

కాన్వెంటులో అన్నీ పరిశుభ్రంగా, పుష్కలంగా వుంటాయంటే అక్కడ మనం కట్టే ఫీజు ఎక్కువ. వాళ్లు ప్రతి చిన్న విషయానికీ గవర్నమెంటు మీద ఆధారపడక్కరలేదు. ఎలిమెంటరీ స్కూల్లో ఫీజు తక్కువ. కొండొకచో—లేనేలేదు) ప్రతి చిన్న విషయానికి, ప్రభుత్వాదరణ కావాలి. పిండి కొద్దీ రొట్టె. కాన్వెంటులో కట్టే ధనవంతులే ఎలిమెంటరీ స్కూలుకి డబ్బు కట్టి (కట్టినా మధ్యనున్న వాళ్లు స్వాహా చేయకుండా ప్రభుత్వ వినియోగించడం చాల కష్టం అనుకోండి) లేక ఇంకేదో విధమైన సహాయం, (కుర్చీలు, బెంచీలు వగైరా సహాయంగా ఇవ్వడం) చేసి అవి సవ్యంగా వినియోగిస్తే ఎలిమెంటరీ స్కూళ్లు బాగుపడవా?

ఎలిమెంటరీ స్కూళ్లల్లో చదివి (వీధి బళ్లల్లో కూడ) పై స్థితికి వచ్చి, క్రమబద్ధంగా నడచుకున్న వారే లేరా ఈ ప్రజానీకంలో? క్రమబద్ధంగా నడచుకున్న నడచుకొంటున్న, (ప్రస్తుత కాలంలో వెరీరేర్) వాళ్లంతా కాన్వెంటు చదువులు చదివిన వారేనా? క్రమబద్ధం అనేది కొంతవరకు, కొంత వయస్సు వచ్చేసరికి ఎవరికి వారు తెలుసుకోవలసిన విషయం. స్కూల్లో ఎంత క్రమబద్ధంగా వుంచినా బయట విచ్చలవిడిగా అయిపోయేవారనా, స్కూల్లో ఒకప్పుడు తోక విప్పేసిన వాళ్లే బయట ఎంతో క్రమబద్ధంగా నడచుకోవటం జరుగుతూనే వుంటాయి. ఇప్పుడు అన్ని స్కూళ్లల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. టీచర్ల సంఖ్య దానికి సరైన నిష్పత్తిలో లేదు. అరవై మంది పిల్లలున్న (క్లాసులో ప్రతి ఒక్క విద్యార్థినీ ఎల్లప్పుడూ స్కూల్లో, బయటా కూడ) క్రమబద్ధంలో వుంచడం తలకి మించిన పని ఆ టీచరుకి. మానవ మాత్రులు చేయగల్గిన పనికాదు. ఏ స్కూల్లో చదివినా, ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు సహాయపడితే ఎక్కడైనా క్రమబద్ధంగా నడచుకోగలరు పిల్లలు. ఒక్కో ఇంట్లో నల్గురు లేక అధికం ఆరుగురు పిల్లల్ని ప్రతి తల్లీ దండ్రీ తమ విచక్షణా జ్ఞానంతో సహాయపడితే ఆ టీచరుకే కాక, తమ పిల్లలకి, తమకి, తమ దేశానికి మేలు చేసిన వారవుతారు. ఖాళీ పార్లమెంటు సీట్ల కోసమే కాదు— ఆఖరికి ఖాళీ పాలడబ్బాల కోసం కూడ విచక్షణా జ్ఞానం కోల్పోతున్న.. మనం.. మనమే మొదట క్రమబద్ధమైన జీవితాలు గడపాలి.

ఇంకో విషయం— కాన్వెంటులో టీచర్లకి జీతాలు ఎక్కువ అనే అపోహ చాలమందికి వుంది. జీతాలు చాల మటుకు సకాలంలో అందుతాయి కాని గవర్నమెంటు స్కూలు టీచర్లకుండే జీతం, ఇతర సౌకర్యాలు మాకు లేవు. ఒకప్పుడు నిజంగా కాన్వెంటు టీచర్లకి అధిక భత్యాలే వుండేవి. ఇపుడు ప్రభుత్వం కొంచెంగానైనా కళ్లు తెరచి ప్రభుత్వాదరణ పొందుతున్న స్కూళ్ల టీచర్లకి, ప్రభుత్వపు స్కూళ్ల టీచర్లకి జీతాలు పెంచింది. ఆ పెరగడం మా జీతాల కంటే ఎక్కువగానే పెరిగాయి.

ఎలిమెంటరీ స్కూళ్లు— రామ రాజ్యాలు కావు. రావణాసుర రాజ్యాలంత కంటే కావు. అలాగే కాన్వెంటు స్కూళ్లూ—రామరాజ్యాలు కావు. రావణ రాజ్యాలు కావు. మంచీ, చెడూ, అనేది అంతటా అన్నివేళలా వుంటాయి. నేను చెప్పిన ఉదాహరణలు అన్నివేళలా జరగవు. అన్ని కాన్వెంట్లలోనూ, జరక్కపోవచ్చు. అన్ని ఎలిమెంటరీ స్కూళ్లలోనూ నల్లబల్లలు లేకుండా పోవు.



కాకా హోటల్లో మనమిచ్చే పది పైసలకి, మురకల్లోదులే (నీళ్ల కాఫీయైనా) అల్యూమినియం గ్లాసులో కలిపిస్తాడు. అదే రెస్టారెంటులో అయితే ఓ రూపాయికి మన కళ్ల ఎదురుగున కలిపిన (ఏం చేస్తాడో బ్రహ్మదేవుడికే ఎరుక!) బురద నీళ్ల కాఫీయైనా అందమైన కప్పులో తెస్తాడు. కళ్లు మూసుకొనైనా, డిగ్నిటీ కోసం రెస్టారెంటులో కాఫీ తాగ్గలం కాని, కాకా హోటల్లో కళ్లు తెరచైనా తాగుతామా?! ‘మెరిసేదంతా బంగారం కాదు’— అని ప్రతి విషయాన్ని పరీక్షించి, ఆలోచించి తదనుగుణంగా నిర్వర్తించగల్గిన నాడే మన ప్రస్తుత అనవసరపు గందరగోళ పరిస్థితులు, అల్లర్లు అణుగుతాయి.

—‘వసుమ’



మరుపు

భవాని

రైలు ఏదో చిన్న స్టేషనులో ఆగింది. యథాలాపంగా ప్లాట్‌ఫారం మీద అటూయిటూ తిరుగుతున్న మనుష్యుల్ని చూస్తున్న శారద దృష్టి యిద్దరు వ్యక్తులమీద నిల్చింది. వాళ్ళిద్దరూ ఆమెవేపే అదోలా చూస్తూ, నవ్వుకొంటూ ఏదో మాట్లాడుకొంటున్నారు. అదేమిటో తెలీకపోయినా వాళ్ళు తన గురించే మాట్లాడుకొంటున్నారేమోనని అనుమానం [illegible]ఆమెకు. వెంటనే తన అనుమానానికి నవ్వుకూడ వచ్చింది. కనిపించే నవ్వులూ, వినబడని [illegible] ఆమెలో కోపాన్నీ, [illegible] కూడ రేకెత్తించాయి.

వాళ్ళవేపునుండి దృష్టి మరల్చి ప్రక్కకు చూసిన శారద వులిక్కిపడింది. ఆమెవంకే పరీక్షగా చూస్తున్న పోలీసు యిన్‌స్పెక్టరు కన్పించారు. ఆ కంపార్టుమెంటులోని ప్రతిస్త్రీని పరకాయించి చూస్తున్న యిన్స్పెక్టర్ శారదను కూడా వీక్షణం చూశాడు. ఆ క్షణంలో శారద మనస్సు భయంతో మెలికలు తిరిగింది.

పెదవి విరుస్తూ ముందుకు సాగిపోతూన్న యిన్‌స్పెక్టర్, ఎవరో అడిగిన ప్రశ్నకు, "మా దొరగారి భార్యాపిల్లలూ"యీ ట్రైనుకే వస్తున్నారని [illegible] వచ్చిందట. ఆయన క్యాంపు కెడుతూ వస్తున్నందిరా" అని చెప్పిన [illegible] తెలీకుండానే నిట్టూర్చింది.

"హమ్మయ్య! రక్షించావ్ భగవాన్!" అనుకొంది నుదుటిమీది చెమట తుడుచుకొంటూ. అందరూ తనవే చూస్తున్నారనీ, తనగురించే మాట్లాడుకొంటున్నారనీ ఫీలవడం ఏవంత బాహాటేదు అనుకూడ అనుకొంది.

ట్రైను కదలడంతో అంతవరకూ, ప్లాట్‌ఫారం మీద పచార్లు చేస్తున్న వేణులోపలికి వచ్చి ఎదుటి బర్త్‌మీద కూర్చున్నాడు.

"అతనేలా అంతనిర్భయంగా తిరగగల్గుతున్నాడో! తనెందుకిలా అర్థంపర్థంలేని ఆలోచనల్తో భయపడటం? చేసినపని తప్పని తాను ఫీలవుతున్నందుకా! అదే పనిచేసిన అతనేలా మామూలుగా వుండగలిగాడు ?—

ఆలోచనల్తో తల బరువెక్కినట్లనిపించింది. అంతవరకూ చల్లగావున్న గాలి చలిగా వున్నట్లనిపించింది. కిటికీ తలుపుని దించబోతున్న శారదకు 'టా! టా' చెబ్తూ నిల్చొనివున్న ఆ కుర్రాళ్ళిద్దరూ కన్పించారు. తనలోతాను నవ్వుకుంటూ, ఏదో అనుమానం రాగా చెంపల్ని తాకి చూసుకుంది. వేడిగా వున్నట్లనిపించింది.

ఆలోచనల్నుండి తప్పించుకోడానికని బెర్తుమీద పడుకొంది. మూసివున్న ఆమెకళ్ళముందు నర్తించబోయిన గతం, ఆమె మనస్సు అందుకు సుముఖంగా లేకపోవడంతో తన ప్రయత్నం మానుకొంది.

* * *

"శారదా!"

ఉరిమినట్లుగా విన్పించిన పిలుపు విని, భయంతో దిగ్గునలేచి కూర్చుంది శారద. ఎదురుగా తనవంకే పరీక్షగా చూస్తున్న మురళి కన్పించాడు. అతని పెదవులపై వెలుగుతూన్న చల్లని చిర్నవ్వు చూస్తూ ఆమెకు తెలీకుండానే వెచ్చని కన్నీటిని, వెత్తటి చెంపలపైకి వర్షించసాగాయి ఆమెకళ్ళు. అతని కళ్ళల్లోని వెలుగుని చూడలేక రెండు చేతుల్తోనూ ముఖం కప్పుకొంది.

ఆ చేతుల్ని మృదువుగా విడదీస్తూ, "ఎక్కడకు శారదా! నీ ప్రయాణం" అని నెమ్మదిగా అడిగాడు. అతని ముఖంలోని నిర్మలత్వం ఆమెను మూగదాన్నిగా చేసింది.

"ఎంతదూరమిలా నన్ను తప్పించుకొని పారిపోదామనుకొంటున్నావ్! నానుండి దూరమైనా నా స్మృతులనుండి గానీ, నీ గతాన్నుండిగానీ నిన్ను నీవు దూరం చేసుకోగలవా?"

"జవాబు చెప్పు శారదా! నీవు నన్నుదూరం చేసుకోవాలన్నా, నేను నిన్ను దూరంచేసుకోలేక నిన్నవనుసరిస్తూ యిలా వచ్చాను. నామీద నీకు యిష్టంలేకపోతే ఆమాటే నిష్కర్షగా చెప్పు."

అప్పటికి శారద మౌనంగానే వుంది.

"చెప్పలేక పోతున్నావ్‌కదూ! అదీ నిజమే! ఎక్కడికి వెళ్లాలో నీకే తెలీనప్పుడు నాకు మాత్రం ఏం చెప్పగలవు. ఆవేశంలో చేసుకున్న నిర్ణయం నిన్ను బైటకు నడిపించింది. ముందూ వెనుకా ఆలోచించ

కుంటా వేణుతో కలసివచ్చావు. ఇలా రావడాన్నేమం టారో తెలుసా, లేచిపోవడం అంటారు. దీని పర్యవసానం ఏమవుతుందో ఆలోచించావా?"

శారద ముఖం భయంతో రంగులు మారింది.

"సంఘంలో నీకున్న హక్కుల్నీ, గౌరవాన్నీ పోగొట్టుకోవడమేకాక, యింతటి విశాలప్రపంచంలో స్థిమితంగా వుండేందుకు చోటుకూడా లేకుండా చేసుకుంటున్నావ్. నిన్నే ప్రాణంగా ప్రేమిస్తూన్న నన్ను వదిలిపోతున్నావ్. ఒకవేళ సంఘంతో సంబంధం లేకుండా జీవించగలవను కొంటున్నావా! అదిచాలా అసాధ్యం."

ఏదో చెప్పడానికి నోరు తెరిచింది శారద కానీ ఫలితం లేకపోయింది.

"నీవు నాకేమీ చెప్పక్కరలేదు శారదా! నీ భవిష్యత్తు గురించి బాగా ఆలోచించి చెబుతున్నాను. ఇంటి దగ్గరవుండగా నీకున్న స్వేచ్ఛ యిప్పుడేది? నీచుట్టూ చూడ్డానికే భయం. ప్రతివ్యక్తీ నిన్ను వేలెత్తి చూపినప్పుడు, నిన్ను చూసినన్నిసార్లు నీవేమైపోతావ్? టిక్కెట్‌లేని ప్రయాణికుడి పరిస్థితిలో వుంది ప్రస్తుతం నీస్థితి. వూరికే అలా భయపడకు."

శారదా సాలోచనగా అతని వేపు చూస్తూ మౌనంగా కూర్చుంది.

"ఆలోచనలతో అవసరమైన ఆలస్యం చేయకు. నలుగురి నోళ్ళలో పడి నానకముందే యింటికి పోదాం రా!" అంటూ ఆమెను తలుపు దగ్గరకు తీసికెళ్ళాడు

"అయ్యో రైలు వెడుతుంటే ఎలా దిగుతావండీ భయంతో అతన్ని వెనక్కు లాగింది శారద.

"ఫరవాలేదు శారదా" అంటూ అతను ముందు దిగిపోయాడు.

భయంతో ఓ క్షణంసేపు కళ్ళు మూసి తెరిచింది శారదా. తాననుకొన్నట్టుగా మురళి చనిపోలేదు. "దిగు శారదా!"అంటూ రైలు వెంట పరిగెడుతున్నాడు. రైలు దిగబోయిన శారద కాలుజారి పడిపోయింది. "శారదా!" అంటూ వెర్రికేక పెట్టాడు మురళి.

* * *

మెలకువ వచ్చిన శారద నెమ్మదిగా కళ్ళు తెరిచింది. కళ్ళుమండుతూన్నట్లన్పించింది. కిటికీ తలుపు పైకెత్తి బైటకు చూసింది. చల్లటిగాలి రివ్వునవచ్చి ఆమెను తాకింది. నరాలన్నీ జివ్వుమన్నాయ్. తనకు వచ్చిన కలమా తను చేసిన పనీ గుర్తుకు తెచ్చుకొని ఆమె వణికిపోయింది.

ఆలోచనల వేడిచేత వడిలిపోయిన శరీరాన్ని అదుపులో పెట్టుకోడానికి ప్రయత్నిస్తూ పెట్టెలోంచి లెటర్ పాడ్ తీసింది.

'వేణూ!

నా మనస్సు మార్చుకొని తిరిగి యింటికి వెళ్ళిపోతున్నాను. మళ్ళీ నన్ను చూడ్డానికిగానీ, నాకు కనిపించడానికీ గానీ ప్రయత్నించకు.'

రైలు కొవ్వూరు స్టేషనులో ఆగింది. ఆ కాగితం అతని తల దగ్గర వుంచి సూట్‌కేసు పట్టుకుని ఆ స్టేషనులో దిగింది శారద. పావు గంట తర్వాత తిరిగి ప్రయాణం చేస్తోన్న ట్రైనులో వేణు నిద్రపోతూనే వున్నాడు.

* * *

టి. సి. చేతిలో టిక్కెట్టు పెట్టి బైటకు నడిచింది. దూరంగా రోడ్డు మీద మెర్క్యురీ లైటు వెలుగుతోంది. అర్ధరాత్రి, క్రొత్త వూరు. ఒంటరి ఆడది. తొందరపడి చేసిన పొరపాటుని దిద్దుకునే ప్రయత్నంలో ఆమె పరిస్థితి గందరగోళంగా తయారైంది. ఆ వూళ్ళో దిగడమైతే దిగింది కానీ, ఎక్కడికి వెళ్ళాలో యేం చేయాలో ఆమెకు తోచడంలేదు. 'తిరిగి యింటికి వెళ్ళిపోతే ఇంత తెలివి తక్కువగా ప్రవర్తించి తిరిగి యింటికి వెళ్ళడమా! అమ్మో! వెళ్ళక తను చేయగలిగిందేముంది మురళి తనను మామూలుగా అదివరకటిలా ఆదరిస్తాడా! అనాదరణ ఎదురైనా తను భరించక తప్పదు "

"అమ్మగారూ! ఎక్కడికి వెళ్ళాలి?"

తల త్రిప్పి చూసింది. చేతిలో చెర్నాకోలు, గళ్ళ లుంగీ, ఎర్రటి లాల్చీ, నోట్లో బీడీ, రేగిన జుత్తు. భయంకరంగా కనిపించిన జట్కా బండి వాణ్ణి చూడగానే భయంతో వొళ్ళు ఝల్లుమంది. గొంతు పొడారి పోయి దాహం అవుతున్నట్లనిపించింది. మాట్లాడకుండా ముందుకు వెళ్ళబోయిన శారద, వస్తూన్న కారు హెడ్‌లైట్ల కాంతి మీద పడ్డంతో ఆగి, ప్రక్కకు తప్పుకొంది.

ఆకారు తిన్నగా శారద వున్న దగ్గరికే వచ్చి ఆగింది తలుపు తెరుచుకొని దిగిన వ్యక్తి, వెలుగు నీడల మిశ్రమంలో నిల్చొని వున్న శారదను చూస్తూ లోపలకు సాగాడు.

అసలే భయంతో ముడుచుకుపోతోన్న శారద, దీనితో తెలివి కూడ తప్పిపోతుందేమోనని భయపడింది. అడుగడుగునా తన కెదురవుతూన్న యీ పరీక్షల నెలా యెదుర్కోవాలో ఆమెకు తెలీక మూర్ఛ వచ్చినంత పనైంది. ఖంగారుగా మెట్లు దిగి నడవసాగింది.

లోపలకు వెడుతూన్న వ్యక్తి, ఏదో అనుమానం లాగా వెనక్కు తిరిగి వచ్చాడు చీకట్లో కలవబోతూన్న ఆమెను చూస్తూ "శారదా"అని పిల్చాడు.

నడుస్తూన్న శారద గుండె ఆగిపోయినంత పనైనా నడక జోరు మాత్రం హెచ్చింది. అది గమనించిన అతని అనుమానం బలపడింది. వెంటనే ముందుకు పరుగెట్టి వెళ్ళి ఆమె చేయి పట్టుకొని ఆపాడు. తప్పదన్నట్లు శారద అతని ముఖంలోకి చూసింది.

"ప్రభాకర్!" ఒక్కొక్క అక్షరమే వెలువడింది. ఒకనాడు తన ప్రేమను తృణీకరించిన ప్రభాకర్.

సందేహ నివృత్తి కాగానే తన చేతిలో వున్న ఆమె చేయి వేడిగా వుందని గ్రహించాడు ప్రభాకర్. వాడిపోయిన ఆమె ముఖంలోకి పరీక్షగా చూస్తూ—

"ఏమిటి శారదా అలా ఆశ్చర్యపోతున్నావ్! ఆ పని చేయాల్సింది నేను" అన్నాడు.

"అబ్బే! ఏం లేదు. అనుకోకుండా..."

"ఇన్నేళ్ళ తర్వాత యిలా కలుసుకున్నామనా!" ఆమె మాటలు పూర్తి చేసి గలగలా నవ్వాడు అప్రయత్నంగానే శారద కూడ నీరసంగా నవ్వింది.

"కొంపదీసి యీ వూళ్ళో తెలిసిన వాళ్ళెవరైనా వున్నారా!" తన అనుమానం బైట పెట్టకుండా అన్నాడు. లేదన్నట్లు తల వూపింది.

"మరి!" ఆశ్చర్యం అభినయించాడు.

"మీ యింటికే వస్తున్నానని ఎందుకనుకో కూడదు"? ఎదురు ప్రశ్న వేసింది. అనవసరంగా అబద్ధం చెప్పటంతో గల అంతర్యం అతనికి బోధపళ్ళేదు.

"ఈజిట్! నేనిక్కడ వుంటున్నట్లు నీకు తెలీకపోయినా, మా యింటికి వస్తున్నావంటే...వాట్ ఎ వండర్!" తను పిలిచినా పలక్కుండా వెళ్ళిపోబోయిందన్న సంగతి అడుగుదామని ఆఖరు క్షణంలో వూరుకున్నాడు.

"అఫ్‌కోర్స్ యింతవరకు నేనూ అనుకోలేదు." ప్రభాకర్ భృకుటి ముడి పడింది.

"ఏమీ అనుకోకుండానే, ఎవరూ తెలియని వూళ్ళో దిగావా. కొంపదీసి మురళితో పోట్లాడి రాలేదు కదా!" అడక్కూడదనుకుంటూనే అడిగినందుకు నొచ్చుకున్నాడు.

ఔనన్నట్లు శారద తల వూపింది.

"మైగాడ్! యీజిట్ ట్రూ! ఎందుకు దెబ్బలాడావ్?"

తనను గయ్యాళినిచేసి మాట్లాడుతూన్నందుకు శారదకు వుక్రోషం వచ్చింది

"ప్రస్తుతం ఏమీ చెప్పే మూడ్‌లో లేదు. ఇంటికి రమ్మంటావో, ఎక్కడికైనా పొమ్మంటావో చెప్పు" అభిమానంతో వుప్పొంగిన కన్నీటికి అతనికి కనబడకుండా తల ప్రక్కకు తిప్పుకొంది.

"ఐయామ్ వెరి సారీ శారదా కమాన్" అంటూ ఆమెను కారు దగ్గరకు తీసుకెళ్ళి, డ్రైవరుతో ఆమె సూట్‌కేస్‌ని డిక్కీలో పెట్టమన్నాడు.

"మరి నీ ప్రయాణం" కార్లో కూర్చుంటూ అడిగింది.

"నాట్ యింపార్టెంట్‌వన్" ముక్తసరిగా చెప్పాడు

నిద్ర పోబోతున్న పద్మావతి భర్త గొంతు విన్పించేసరికి, లేచి క్రిందకు దిగివచ్చింది ఎదురుగా ప్రభాకర్ ప్రక్కన అందమైన అమ్మాయి. వాడిన తామరపూవులా వున్న శారదను చూస్తూ ముందు సందేహించినా, తర్వాత చిర్నవ్వుతో ఆహ్వానించింది.

"ఈమె శారద. మురళి లేడూ! వాడి భార్య" భార్యకు పరిచయం చేశారు శారదతో పరిచయం లేకపోయినా మురళిని తెలిసిన పద్మముఖం విరిసింది.

"రండి. పైకి వెళ్దాం. అన్నయ్యగారు బావున్నారా?"

పద్మ అడిగిందానికి ఏం చెప్పాలో అర్థంకాక ఒకసారి ప్రభాకర్ ముఖంలోకి చూసి, తర్వాత, పద్మను చూస్తూ తలాడించింది. ఆమె చూపులోని భావాల్ని గ్రహించిన ప్రభాకర్ "పద్మా, శారదకు జ్వరంగా వున్నట్లుంది నేను డాక్టర్‌కి ఫోన్ చేసి వస్తాను. యీలోగా ఆమెకు పక్క ఏర్పాటు చెయ్" అన్నాడు.

"పద్మ ప్రభాకర్ అలసట మీద అలా వుంది. నిద్రపోతే అదే తగ్గిపోతుంది" అంటూ అతన్ని

[illegible]
[illegible] వెళ్ళింది శారద.

* * *

"హలో! నాగపూర్ ట్రంక్‌కాల్ వచ్చిందట."

కాఫీ త్రాగుతూన్న మురళి, నౌకరు చెప్పింది విని ఫోన్ దగ్గరగ నడిచి రిసీవర్ తీసుకొని,

''హలో! డాక్టర్ మురళి యీజ్ స్పీకింగ్'' అన్నాడు.

''హలో! నేను మురళీ, ప్రభాకర్ని. శారదకు చాలా సీరియస్‌గా వుంది. తనలో తానేదో గొణుక్కుంటూంది. వెంటనే యిక్కడకు రా.''

"వాట్! శారదకు సీరియస్‌గా వుందా! అసలు శారద అక్కడకు ఎందుకు వెళ్ళింది?"

"రాత్రి వచ్చింది. మిగిలిన విషయాలు యిక్కడకు వచ్చాక మాట్లాడుకొందాంగానీ నీవు వెంటనే బయలే రు.

''అలాగే'' రిసీవర్ క్రెడిల్ మీదుంచి ఫాలో దనగా దానివైపు చూస్తూ నిలబడ్డాడు. చాలా సేపటి తర్వాత ఏదో నిర్ణయానికి వచ్చినవాడిలా తలపంకించి,

''రంగయ్యా! వెంటనే వూరెళ్ళాలి. బట్టలు సర్ది సూట్‌కేస్ కార్లో పెట్టు'' అంటూ లోపలకు వెళ్ళాడు.

* * *

అంతా చీకటిగా వుంది. ఏమీ కన్పించడం లేదు ఆలోచిస్తూ నడుస్తూన్న శారద ఎదురుదెబ్బతగలడంతో తూలికిందపడిపోయింది. ప్రక్కనే ''బుస్'' మని శబ్దం విన్పించగానే గుండె ఆగిపోయినంత

ముగింపు

పనైంది. ఒక్క వుదుటున పైకిలేచి పరిగెత్త సాగింది. ఏదో భరించలేని దుర్వాసన. ఏవో వికృత శబ్దాలు. శరీరంనిండా ముళ్ళు గుచ్చుకు పోతున్నాయ్. ఐనా లక్ష్య పెట్టకుండా, ముందుకు పరిగెత్తింది. వున్నట్టుండి ఒక్కసారిగా కాళ్ళక్రింది భూమి మాయమైంది. తాను గాలిలో తేలిపోతూంది. అగాధంలోకి పడిపోతున్నానని అర్ధమైన శారద కెవ్వుమని కేక వేసి, ఏదైనా ఆధారం దొరుకుతుందేమోనానే ఆశతో చేతులు చాచి అటూ యిటూ తడమ సాగింది. ఎవరో చేయి అందించారు. 'భయంలేద'ని కనిపించని కంఠస్వరం ఎంతో ప్రేమగా పలికింది.

కాస్త వెలుతురు వచ్చింది. నెట్టూర్చి చుట్టూ చూసిన శారద వణికి పోయింది. ఎటుచూసినా భయంకరాకారాలు కన్పించాయి. విశాలమైన ఎడారి. దాహంతో నోరు పిడచకట్టుకు పోతోంది అబ్బా! నోరు తెరిచింది. ఎవరో అమృతం పోస్తున్నారు తలపైకెత్తి చూసింది. వర్షం ఎక్కడ చూసినా నీళ్ళు. తను నీటిలో మునిగిపోతోంది హెల్ప్! హెల్ప్! తన గొంతు తనకే విన్పించడం లేదేం? అరుస్తూ పడిపోయింది.

కళ్ళు తెరిచి చూసేసరికి, చక్కటివుద్యానవనంలో రంగు రంగుల పూలమొక్కల మధ్య మెత్తటి పాన్పుపై పడుకొని వుంది. నీటిలో మునిగిపోతోన్న తన నెవరో రక్షించారు. ఎవరు? ఎంత ఆలోచించినా అర్ధం కాలేదు. ఒక్కసారిగా పూల బాలలు పరిమళాన్ని వెదజల్లాయి. గాలులు



[illegible]
[illegible] మారాయి.

* * *

కళ్ళు తెరిచిన శారదకు ఎదురుగా వున్న టేబిల్ కాలెండరు, 14వ తారీఖు చూపిస్తూ కన్పించింది. తల ప్రక్కకు తిప్పి చుట్టూ చూసిన శారదకు తనెక్కడవుందో గుర్తుకు వచ్చింది. వెంటనే తను నాల్గురోజుల క్రితం యిల్లు వదలి రావడం, తర్వాత కోవూరులో దిగడం ప్రభాకర్ యింటికి రావడం గుర్తుకు వచ్చాయి. ఆమె కళ్ళు అశ్రుధారల్ని వర్షించ సాగాయి.

అలసటతో కళ్ళు మూసుకోబోయిన శారద మురళి గొంతు విన్పించడంతో అతగా చుట్టూ చూసింది. ఎవరూ కన్పించలేదు. భ్రమపడ్డానేమో నని అనుకొంటూన్న శారదకు మళ్ళీ అదే గొంతు విన్పించింది. యీసారి ఆ మాటలు తలనేప్పున్న గదిలోంచి వస్తున్నాయని గ్రహించింది. తూలుతున్న శరీరాన్ని అదుపులో పెట్టుకోడానికి ప్రయత్నిస్తూ ఆ గది గుమ్మం దగ్గరకెళ్ళి ప్రక్కగా నిలబడి లోపలకు కొద్దిగా తల వంచి చూసింది. ఆమె గుండె ఓ క్షణం కొట్టుకోవడం మానేసింది

''అంటే నీకేమీ యిష్టం లేకుండానే నేను పిలిస్తే వచ్చానంటావా?'' ప్రభాకర్ కోపంగా అడగటం విన్పించింది. లోపలకు వెళ్ళి మురళిని క్షమాపణ కోరుకోవాలనుకున్నదల్లా అక్కడే నిలబడి వినసాగింది.

''నాకు ఇంట్రెస్ట్ లేదని నేననడంలేదు. కానీ అది ప్రొఫెషనల్ యింట్రెస్ట్ మాత్రమే. నీవు కాక మరెవరు పిల్చినా, శారదకు కాక యింకే వ్యక్తికి సీరియస్‌గా వున్నా కూడ నేను వచ్చి వుండేవాణ్ణి. శారద కంప్లీట్‌గా రికవర్ అయింది. కాకపోతే కాస్త నీరసంగా వుంది. నేనిక్కడ వుండి చేసేదేమీ లేదు కూడాను.''

కంటి మీద కునుకు లేకుండా నాల్గురోజులు పాటు ప్రతిక్షణం శారదను గమనిస్తూ గడిపిన మురళి, ఆమెను హాస్పిటల్లో చేర్పిద్దామని తానన్నా వొప్పుకోకుండా, తానొక్కడే యిరవైనాల్గు గంటలూ శారద ప్రక్కనే వుండి, ఆమెను కాపాడిన మురళిని యిప్పుడెందుకిలా మాట్లాడుతున్నాడో ప్రభాకర్ కి అర్ధం కాలేదు.

రేగిపోయిన జుట్టు, నలిగిపోయిన బట్టలు మాసిపోయిన గెడ్డం ఎర్రబడిన కళ్ళలో వున్న మురళిని చూస్తూ,

''నేనడిగేది శారద ఆరోగ్యం గురించి కాదు నీతో బాటు యింటికి తీసుకెళ్ళమని అడుగుతున్నాను.''

''ఎందుకని?''

''శారద నీతో ఏమీ చెప్పలేదా?''

''మేమిద్దరం కలుసుకున్నప్పుడే జ్వరంతో వుంది.'' అంటూ తానెలాటి పరిస్థితిలో ఆమెను చూశాడో అవన్నీ చెప్పాడు ప్రభాకర్. మౌనంగా విన్న మురళి జేబిలోంచి ఓ నలిగిన కాగితం తీసి ప్రభాకర్ చేతికిచ్చి చదవమన్నట్టుగా చూశాడు.

డియర్ మురళీ

[illegible] వేసుకుంటే, నిన్ను పెళ్ళి చేసుకొని నేను చాలా పొరపాటు చేశాననిపిస్తోంది.

ప్రేమించిన వ్యక్తిని పెళ్ళి చేసుకోలేకపోవడం నీ దురదృష్టం. కాని పెళ్ళి చేసుకున్న వ్యక్తిని ప్రేమించకపోవడమనేది నీవు చేసిన తప్పు. ప్రేమించకపోయినా కనీసం భర్తగా నీ బాధ్యతల్ని గుర్తిస్తావని యిన్నాళ్ళూ వేచి చూశాను. కట్టుకున్న దాన్ని నిర్లక్ష్యం చేసి నీ ఇష్టం వచ్చినట్లు కృష్ణలీలలు జరుపుతూంటే ఇన్నాళ్ళూ చూసిచూడనట్లుగా గడిపాను. దేనికైనా ఓ హద్దంటూ వుంటుంది కదా! ఇక భర్తగా నిన్ను భరించగల సహనం నాలో లేదు.

నీ సుఖం గురించి నీవు చూసుకున్నప్పుడు, నా సుఖం గురించి నేను ఆలోచించడం పెద్ద తప్పు కాదనుకొంటాను.

ఇష్టం లేని వ్యక్తితో ఒకే యింట్లో వుంటూ కాపురం చేసేకన్నా ఆత్మహత్య చేసుకోడం చాల మంచిదని నా వుద్దేశ్యం. ఐనా నేను చావదల్చడం లేదనుకో. నిన్ను మళ్ళీ చూడవలసిన దుస్థితి ఏర్పడకుండా వుండాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ ప్రస్తుతానికి యిల్లు వదిలి వెళ్ళిపోతున్నాను

నేనెలాగూ వెళ్ళిపోతున్నాను గనుక నిర్మలను యింటికి తీసుకు వచ్చి వుంచడానికి నీకు శ్రమ వుండదనుకొంటాను.

శారద.

ఉత్తరాన్ని చదవడం పూర్తి చేసిన ప్రభాకర్ కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి.

"అసలేం జరిగింది మురళీ! నిర్మల ప్రసక్తి ఎందుకు వచ్చింది?"

"పెళ్ళయ్యేప్పటికి నేను గవర్నమెంట్ హాస్పిటల్లో జాబ్ చేస్తున్న సంగతి నీకు తెలుసు కదా!"

కిటికీ దగ్గరకు నడిచి బైటకు చూస్తూ చెప్పసాగాడు.

"పెళ్ళయిన తర్వాత నో ఏడాది వరకు బాగానే గడిచిపోయింది. ఆ తర్వాత ప్రతి చిన్నదానికీ విసుక్కోడం మొదలు పెట్టింది శారద. ప్రైవేటు ప్రాక్టీసు పెట్టమని యిరుగుపొరుగు రోజూ పీక్కు తినేది. ప్రాక్టీసు పెడ్తే, డబ్బు వస్తుంది నిజమే యైనా, బొత్తిగా తీరుబడి వుండదు, సరదాలకూ, షికార్లకూ వీలుండదు అని ఎంతగానో నచ్చచెప్పాను ఐనా ఒప్పుకోలేదు. చిన్నప్పట్నించీ జీవితంలో రాజీ పడటం అలవాటయిన వాణ్ణి కనుక, యీ విషయంలో కూడ నేనే రాజీకి వచ్చి ప్రాక్టీసు పెట్టాను.

డాక్టరన్న తర్వాత వచ్చే పేషెంట్సందరూ మగాళ్ళే వుండరు గదా! ఆడవాళ్ళూ వుంటారు. నిజానికి అసలు వాళ్ళే ఎక్కువ కూడాను. నేను యింట్లో వుండగా ఎవరైనా ఆడ పేషెంట్స్ నా దగ్గరకు వస్తే ఆరోజు నానాగొడవా చేసేది. సరదాలకు వీలు దొరకదని అదివరకు నేను చెప్పిన మాట ప్రతిసారీ గుర్తుకు తెచ్చి నా సరదాలని యీ విధంగా పేషెంట్స్‌లో తీర్చుకుంటున్నానని తన అనుమానం వెళ్ళడించేది.


6 గంటలకు యింటికి రావాలి. ఇంట్లో వుండగా పేషెంట్ దగ్గర్నుంచైనా ఫోన్ కాల్ వస్తే నాకు తెలియనిచ్చేదికాదు. మరునాటి రోజు హాస్పిటల్‌కి వెడితే 'నిన్న నాకు ఫోన్ చేసినట్లు నేనింట్లో లేనని శారద చెప్పినట్లు' పేషెంట్సు చెప్పేవారు. అలా చేయవద్దని ఎన్నోసార్లు చెప్పాను. ఐనా వినేదికాదు.

ఒక్కోరోజు యింటికి వచ్చేసరికి చాలా పొద్దుపోయేది. ఇక ఆరోజు సత్యాగ్రహాలు, సహాయ నిరాకరణాలూ మొదలు. నాకు బైట చాలా మందితో సంబంధమున్నట్లుగా సూటీపోటీ మాటలనేది. వినీవిననట్లు వూరుకునేవాణ్ణి. ఓసారి ఎంత కోపం వచ్చిందంటే నిజంగా తను అన్నంత పనీ చేద్దామని అనిపించింది.

ఇప్పుడంటే ప్రాక్టీస్ పెరిగి మరో డాక్టర్ని పెట్టుకున్నాను కానీ అప్పట్లో నేను ఒక్కణ్ణే కదా! కొత్తగా ప్రాక్టీసు పెట్టడం—పేషెంట్సుతో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి వచ్చేది. పిలిచినవాళ్ళ యిళ్ళకు వెళ్ళవలసి వచ్చేది. సాయంత్రం 6 గంటలకే యింటికి రావాలంటే ఎలా కుదురుతుంది.

నాల్గు నెల్ల క్రితం ఓరోజు సాయంత్రం యింటికి వద్దామని బయల్దేరుతూండగా "వాళ్ళ అమ్మగారికి సీరియస్‌గా వుందని చెప్తూ ఓ ముసలి వాడు వచ్చాడు. వెంటనే వాడితో వెళ్ళాను. ఆ పేషెంటెవరో తెలుసా! నిర్మల. ఆమెను చూసి నేను ఆశ్చర్యపడ్డంతగా నన్ను చూసి తనూ ఆశ్చర్యపోయింది. కాలేజీలో లెక్చరరుగా పని చేస్తోందిట. ట్రాన్స్‌ఫరయితే రెండువారాల క్రితమే ఆవూరు వచ్చిందట.

గుండెల్లో నొప్పి, తరచుగా జ్వరం వస్తున్నయ్యని చెప్పింది. అనుమానం వేసి ఎక్స్‌రే తీశాను. చాలా ఎడ్వాన్స్‌డ్ కండిషన్‌లో వుంది టి. బి. ఆమె చేత



No. 46: 18 CLUES

1. The Year of retirement can and should mean admission into a world of new **Activities / Opportunities.**
2. A sense of **Authority / Duty** is useful in work, but offensive in personal relations.
3. Nobody can live in society without **Compromises / Conventions.**
4. All living species are by nature **Conservative / Inquisitive,** since only what is known and understood is safe
5. Through most of man's history the counterpart of war, civil disorder, famine, or other cosmic disaster has been **Corruption / Inflation**
6. Intelligence alone is **Dangerous / Superfluous** if it is not subject ed to the intuitive or rational perception of moral values.
7. Calmness of mind is not for him who neglects **Duty / Reality**
8. Men must see a purpose in their **Efforts / Hearts**
9. **Equality / Personality** is the focus of individul freedom and social development.
10. Influencing people's **Feelings / Leanings** is much more difficult than giving them knowledge.
11. **Graft / Guilt** and fear are the disintegrators of a man's Conscious ess or of a society's culture
12. For every living species, **Growth / Strength** is a necessity of survival.
13. It is not Nature which is incoherent but man who is **Ignorant / Impatient.**
14. As economic conditions modify social conditions, the nature of **Moral / Political** life is indirctly affected
15. By the very nature of things the search of man for **Peace / Perfection** is never likely to end
16. That peace immediately follows **Renunciation / Repentance** is selfevident
17. To appreciate fully a work of art we require nothing but **Sensibility / Sesitivity.**
18. It is the human **Will / Zeal** that ultimately triumphs

ముగింపు

మూడు నెలలు సెలవు పెట్టించి, ట్రీట్‌మెంటివ్వసాగాను. అందుకోసం ప్రతిరోజూ వాళ్ళ యింటికి వెళ్ళవలసి వచ్చేది.

ఈ విషయం ఎలా తెలిసిందోగానీ నన్ను నిర్మల దగ్గరకెళ్ళవద్దని ఆంక్ష పెట్టింది శారద. అలాగే నని రెండువారాలు వెళ్ళలేదు తర్వాత మళ్ళీ తీవ్రంగా నొప్పి వస్తే వెళ్ళాల్సి వచ్చింది. తను ఎక్కువకాలం బ్రతకదనీ బ్రతికినీ నాల్గురోజులూ తనను చూసిపోతూండమనీ నిర్మల అడిగింది ఆరెండు వారాలూ ఆమె టాబ్లెట్స్ వేసుకోలేదని తెలిసింది. అలాటి కండిషన్‌లో ఎవరికు తెలిసిని పేషెంట్‌నే ఎంతో జాగ్రత్తగా చూస్తాము కదా! అలాటిది ఒకప్పుడు ప్రాణంగా ప్రేమించిన వ్యక్తిని చూస్తూ చూస్తూ నిర్లక్ష్యం చేయడం నాకిష్టం లేకపోయింది. అప్పట్నించీ రెగ్యులర్‌గా వెళ్ళసాగాను. ఇంట్లో రోజూ పెద్ద గొడవ జరిగేది ఓ రోజున చేయి చేసుకోవాల్సిన పరిస్థితి కూడ ఏర్పడింది. నిర్మల దగ్గరున్నంత సేపూ కొంచెం సేపే ఐనా ప్రశాంతంగా వుండేది. ఒకనెల క్రితం మళ్ళీ ఎగ్జామిన్ చేశాను ఆశించినంతగా రెస్పాన్స్ కన్పించలేదు. స్పెషలిస్టుకి చూపించాను. మెంటల్ వర్రీస్ వున్నయ్యేమో కనుక్కోమన్నాడు. అన్నాళ్ళూ ఆ ఆలోచన రానందుకు నిందించుకొన్నాను ఒకవేళ ఆమె మానసికంగా బాధపడుతోంటే దానికి కారణం ఎవరు? నీకు ప్రత్యేకించి చెప్పక్కరలేదు కదా!

రోజంతా ఏం చేస్తూంటుందని వాళ్ళ పని మనిషిని రహస్యంగా అడిగాను. కిటికీలోంచి బైటకు చూడ్డం, లేకపోతే పుస్తకాలు చదువుతూ వుండేదిట విచారంగా వుంటుందని కూడ చెప్పాడు ఆమె చదివే పుస్తకాలు చూశాను అన్నీ ఫిలాసఫీకి సంబంధించినవే. నాకు అనుమానం కల్గకుండా వుండటానికి ఆమె నేను వున్నంతసేపూ అలా సరదాగా వుండేదని అర్థమైంది

చివరకు ఆపరేషన్ చేయడానికి నిశ్చయించి ఆమెతో చెప్పాను. ముందు వొప్పుకోలేదు. తర్వాత నీ 'యిష్టం' అని అంది. పదిరోజుల క్రితమే ఆపరేషన్ చేశాను. సక్సెసయింది. తర్వాత నాల్గు రోజులు పాటు హాస్పిటల్లోనే వుంచి ఐదోరోజున యింటికి పంపాను.

ఆరోజు సోమవారం. శారద బర్త్‌డే. తొందరగా రమ్మని హాస్పిటల్‌కి వచ్చేప్పుడు చెప్పింది. సాయంత్రం 5 గంటలకు బజారు వెళ్ళి శారదకు రింగ్ కొని, హాస్పిటల్ మీదుగా వస్తూంటే నిర్మల వాళ్ళ నౌకరు కన్పించి ఆమెకు సీరియస్‌గా వుందని చెప్పాడు. వెంటనే డ్రైవరుని యింటికి పంపాను యీ విషయం శారదకు చెప్పమని.

నేను నిర్మల వాళ్ళ యింటికి వెళ్ళేసరికి నిర్మల స్పృహలో లేదు. వెంటనే హాస్పిటల్‌కి తీసుకొని వచ్చి, ఆక్సిజన్ ఎక్కించే ఏర్పాట్లు చేశాను. రాత్రి పదిగంటలకు కాస్త తనకు స్పృహ వచ్చింది. వాళ్ళమ్మ గారి అడ్రసు యివ్వమని అడిగాను. నీరసంగా నవ్వి డ్రాయిర్ సొరుగులో ఓ కవరు వుందనీ అందులో వుంటుందనీ చెప్పి **అలసటగా కళ్ళు మూసుకొం... వాళ్ళ నౌకరుని పంపి ఆ కవరు తెప్పించాను. అందులో [illegible]** చిన్న లెటరూ వున్నాయ్. వాళ్ళమ్మగారు పోయి రెండు సంవత్సరాలైందనీ, తను ఒకవేళ మరణించేట్లయితే తన అంత్యక్రియలు నేనే చేయాలనీ, తన బంధువులనే వాళ్ళనెవరికీ యీ విషయం తెలియజేయరాదనీ, నాకు రాసిన వుత్తరం అది నాకళ్ళు తెరుచుకున్నాయ్. కానీ అప్పటికే నిర్మల కన్ను మూసింది."

శ్రద్ధగా వింటూన్న ప్రత్యక్ష పరోక్ష శ్రోతలు ముగ్గురూ వులిక్కి పడ్డారు

"అంటే ఆమెకు .." సగంలోనేఆపాడు ప్రభాకర్.

"పెళ్ళికాలేదు అంతకంటే యీ అసమర్థుడి మీద మమత చంపుకోలేక ఆమె అవివాహితగా వుండిపోయిందంటే సరిపోతుంది."

మురళి కంఠం జీరపలికింది. దుఃఖాన్ని మింగుకొంటూ,

"అవసరమైన ఏర్పాట్లు చేయించమని నర్సులతో చెప్పి యింటికి వచ్చాను ఇంట్లో అడుగు పెట్టేసరికి, శారద, వేణూ కలసి వూరెళ్ళినట్లు చెబ్తూ డ్రైవరు యీ లెటరు నా చేతి కిచ్చాడు" అని చెప్పాడు.

వింటూన్న శారదకు మైకం కమ్ముతున్నట్లనిపించింది "హే భగవాన్! ఏమిటి!" అనుకొంటూ గోడను గట్టిగా పట్టుకొంది.

"ఒక్కసారిగా ప్రపంచం మీద విరక్తి పుట్టింది. ప్రాక్టీసు మానివేద్దామనిపించింది. లేదా కొన్నాళ్ళ పాటు తీర్థయాత్రలు చేసి రావాలనిపించింది. డాక్టరు రాజు వారంరోజుల్లో వస్తానని చెప్పి వెళ్ళాడు. ముందు నీ ఫోన్ కాల్ విన్నాక రాకూడదని అనుకున్నాను. సీరియస్‌గా వుందని చెబ్తే వచ్చాను.

శారద తనంత తాను తిరిగివచ్చినా ప్రయోజనం వుండదు. తాను చేసిన పని మర్చిపోయినా, తను రాసిన లెటరులోని విషయాలు మర్చిపోలేను నేనంటే తన కెంత అసహ్యమో అందులోని ప్రతి అక్షరమూ చెబ్తోంది.

జరిగిందంతా మర్చిపోవాలని ప్రయత్నిస్తున్నాను. మర్చి పోకపోతే యీ బాధ నన్ను నిలువునా దహించ వేయగలదు. శారద యింటికి తిరిగి వస్తే తనను చూస్తూ యీ బాధ మరచిపోవడం ఎలా సాధ్యమవుతుంది.

నేను నిజంగా తప్పు చేస్తే కొంతలో కొంత సరిపెట్టుకోగలిగే వాడ్నేమో! కానీ యిప్పుడు.. యిప్పుడు . ఇక ప్రయోజనంలేదు.

తనతో కలసి వుంటమనేది అసహ్యకరమైన విషయంగా అనిపిస్తోంది


ఇప్పుడు చెప్పు. నేనెందుకు శారదను క్షమించాలి? ఎందుకు తనను యింటికితీసుకువివెళ్ళాలి?"

ఏం మాట్లాడాలో తెలీక మౌనంగా నిలబడి పోయారు పద్మావతి ప్రభాకర్‌లు.

"గుడ్‌బై" చెప్పి గది బైటకు వచ్చిన మురళి **క్రింద పడివున్న శారదను చూశాడు, తనకు తెలీకుండా "శారదా" అని అరిచాడు.**

ఆ కేక విని బైటకు వచ్చిన పద్మావతి ప్రభాకర్‌లకు, స్పృహ లేని శారదను రెండు చేతుల్లోకీ ఎత్తుకొని మంచమ్మీద పడుకోబెడ్తూన్న మురళి కన్పించాడు. ●

15 భాషలు **175** ఏజెంట్లు **255** పత్రికలలో ప్రకటనలు



★ సంవత్సర చందా రు. 12 పంపి, 50 లిట్‌క్విజ్ పిక్చ్ కాపీలు పొందండి.

★ అన్యువల్ సబ్‌స్క్రయిబర్స్ క్విజ్‌లో పాల్గొనుటకు సంవత్సర చందాదారులు మాత్రమే అర్హులు.

★ ఎంట్రీ రుసుముతో చందా రు. 12 పంపి అన్యువల్ సబ్‌స్క్రయిబర్స్ క్విజ్ వందు వెంటనే పాల్గొనండి.

లిట్ క్విజ్ నెం. 46 అధికార ఎంట్రీ ఫారము

ఆఖరు ముగింపు తేదీ 5-3-69 బుధవారం

ADDRESS: LITQUIZ No 46 ALANKAR BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక: (1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి. (2) ఒక కూపన్ మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి. (3) ఎంట్రీ రుసుము M O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండి పొందిన M O రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 46, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను

①	Re. 1	②	Re. 1	③	Re. 1	④	Re. 1
1 ACTIVITIES	OPPORTUNITIES	1 ACTIVITIES	OPPORTUNITIES	1 ACTIVITIES	OPPORTUNITIES	1 ACTIVITIES	OPPORTUNITIES
2 AUTHORITY	DUTY	2 AUTHORITY	DUTY	2 AUTHORITY	DUTY	2 AUTHORITY	DUTY
3 COMPROMISES	CONVENTIONS	3 COMPROMISES	CONVENTIONS	3 COMPROMISES	CONVENTIONS	3 COMPROMISES	CONVENTIONS
4 CONSERVATIVE	INQUISITIVE	4 CONSERVATIVE	INQUISITIVE	4 CONSERVATIVE	INQUISITIVE	4 CONSERVATIVE	INQUISITIVE
5 CORRUPTION	INFLATION	5 CORRUPTION	INFLATION	5 CORRUPTION	INFLATION	5 CORRUPTION	INFLATION
6 DANGEROUS	SUPERFI UOUS	6 DANGEROUS	SUPERFLUOUS	6 DANGEROUS	SUPERFLUOUS	6 DANGEROUS	SUPERFLUOUS
7 DUTY	REALITY	7 DUTY	REALITY	7 DUTY	REALITY	7 DUTY	REALITY
8 EFFORTS	HEARTS	8 EFFORTS	HEARTS	8 EFFORTS	HEARTS	8 EFFORTS	HEARTS
9 EQUALITY	PERSONALITY	9 EQUALITY	PERSONALITY	9 EQUALITY	PERSONALITY	9 EQUALITY	PERSONALITY
10 FEELINGS	LEANINGS	10 FEELINGS	LEANINGS	10 FEELINGS	LEANINGS	10 FEELINGS	LEANINGS
11 GRAFT	GUILT	11 GRAFT	GUILT	11 GRAFT	GUILT	11 GRAFT	GUILT
12 GROWTH	STRENGTH	12 GROWTH	STRENGTH	12 GROWTH	STRENGTH	12 GROWTH	STRENGTH
13 IGNORANT	IMPATIENT	13 IGNORANT	IMPATIENT	13 IGNORANT	IMPATIENT	13 IGNORANT	IMPATIENT
14 MORAL	POLITICAL	14 MORAL	POLITICAL	14 MORAL	POLITICAL	14 MORAL	POLITICAL
15 PEACE	PERFFCTION	15 PEACE	PERFECTION	15 PEACE	PERFECTION	15 PEACE	PERFECTION
16 RENUNCIATION	REPENTANCE	16 RENUNCIATION	RLPENTANCE	16 RENUNCIATION	REPENTANCE	16 RENUNCIATION	REPENTANCE
17 SENSIBILITY	SENSITIVITY	17 SENSIBILITY	SENSITIVITY	17 SENSIBILITY	SENSITIVITY	17 SENSIBILITY	SENSITIVITY
18 WILL	ZEAL	18 WILL	ZEAL	18 WILL	ZEAL	18 WILL	ZEAL

FREE TO SUBSCRIBERS WHO SEND 2 COUPONS — 46 — FREE TO ALL WHO SEND 4 COUPONS

★ Annual Subscribers Quiz ✱★✱

ACTIVITIES	OPPORTUNITIES	CORRUPTION	INFLATION
AUTHORITY	DUTY	DANGEROUS	SUPERFLUOUS
COMPROMISES	CONVENTIONS	DUTY	REALITY
CONSERVATIVE	INQUISITIVE	EFFORTS	HEARTS

ANNUAL SUB. No. ________ /NEW

FREE COUPON

Mini Quiz ★

DUTY	REALITY	IGNORANT	IMPATIENT
EFFORTS	HEARTS	MORAL	POLITICAL
EQUALITY	PERSONALITY	PEACE	PERFECTION
FEELINGS	LEANINGS	RENUNCIATION	REPENTANCE
GRAFT	GUILT	SENSIBILITY	SENSITIVITY
GROWTH	STRENGTH	WILL	ZEAL

2 కూపనులు పంపు సంవత్సర చందాదారులకు ఉచితం — 4 కూపనులు పంపువారందరికి ఉచితం

46 (ASVP)

ఈ క్విజ్ ప్రవేశమునకుచెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు 1/—. ఈ పూర్తి ఎంట్రీ ఫారము (4 కూపనులకు) ఫీజు రు 4/— M. O. రసీదు/I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రశీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం.............

CAPITAL LETTERS

NAME ....

ADDRESS ....

....

— ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను —

ఆఖరు ముగింపు తేది: 5—3—69.
పొల్యూషన్ ఆంధ్ర్రపత్రికః 9 3-69.
* పొల్యూషన్ వెంటనే పొందుటకు 10 పైసల స్టాంపు, స్వంత అడ్రసు గల కవరును వెంటనే పంపవలెను.

ఒక తప్పునకు రు 12500
(1 శ్రీమతి కె వసికి 4D డి బి. కె. రైల్వే క్వార్టర్స్, వాల్తేరు—R S. విశాఖపట్నం-4
(2) శ్రీ ఆర్ ఎస్ మంగంవాలా, దిన్‌బాయి పెటిట్ హాల్, బ్లాక్ ఎ/2 బెరామ్ స్ట్రీట్, గ్రాంట్‌రోడ్, బొంబాయి—7. వీరిరువురు ఒక్క తప్పుగల ఎంట్రీలు పంపి ఒక్కొక్కరు రు. 12,500 గెలుపొందిరి.

పాములను మింగే మనిషి

ఫొటోలు : ప్రభాకర్

వ్యాసం : పి. కనకాంబరరాజు



సీసాలో భద్రపరచిన పాములు, కప్పలూ, చేపలూ—బాబా

"బాబా" ఎక్కడవుంటే అక్కడ జనం గుంపులు గుంపులుగా కూడతారు. అతని విద్య అలాంటిది. మద్రాసు నగరవీధుల్లో అతనిచ్చే ప్రదర్శనలు జనాన్ని బాగా ఆకర్షిస్తుంటాయి. వొళ్ళు జలదరింపచేసే అలాంటి విద్య, మరొకరికి సాధ్యపడని పని కావడమే అతని కింత ప్రచారం లభించడానికి కారణమై ఉంటుంది.

విశేష జనాదరణ పొందుతున్న అతని



పెద్ద పాముయితే ఒకటి దాన్నే మింగగలుగుతాడు.

ప్రదర్శన మీ విలేఖరినికూడా ఆకర్షించింది. బాబాచెప్పిన తనకథ ఎంతగానో ఆశ్చర్యపరుస్తుంది.

బాబా పాములవాళ్ళ కుటుంబంలోని వాడు కాదు. వాళ్ళవృత్తి చేపలు పట్టుకోవడం. అతను పదేళ్ళవాడుగా వున్నప్పుడు చేపలు పడుతూపడుతూ ఒక జెల్లపిల్ల తలని కొరికాడట. ప్రమాదవశాత్తు అది కడుపులోకి వెళ్ళిపోయింది. లోపలికిపోయి అది గిల గిల లాడసాగింది. విశ్వప్రయత్నం మీద వాంతిచేసుకుని దానిని నోట్లోంచి బయటికి రప్పించేశాడట.

ఈ సంఘటన అతనికి ఉత్సాహాన్నిచ్చింది. మంచి సాధ్యంగానూ అనిపించింది. బాల్య చాపల్యంతో చిన్నచిన్న చేపపిల్లల్ని మింగిచూశాడు. ఆదిలో కొన్నిటిని బయటికి రప్పించగలిగేవాడు. కొన్నిటిని పొరాయి మరోక తప్పేదికాదు. ప్రయత్నం పూర్తిగా ఫలించినతర్వాత—చేపపిల్లలతో పూరుకోక కప్పపిల్లల్నిమింగి బయటికి రప్పించేవాడు. దానివి, పాముల్ని మింగడంవరకు సాధించాడు. గురువులేకనే నేర్చిన ఈ విద్యను తనవృత్తిగా చేసుకుంటే మేలనిపించి నెల్లూరుజిల్లా పొలిమేరలుదాటి మద్రాసు వచ్చేశాడు.

అప్పటినుంచి ఇరవై రెండేళ్ళుగా ఈ వృత్తిలో అనుభవంతోపాటు బాగా డబ్బు కూడా గడించానని అతను చెప్పాడు.

ఇప్పుడతని వయసు 32 ఏళ్ళు. భార్యవుంది. పిల్లలున్నారు. ఇంకా పదిమంది దాకా అతనితోపాటు తినే బంధుజనమున్నారట! ఎగ్మోరులో స్వంత ఇల్లువుంది. దినసరి ఆదాయం అరవైరూపాయలుండడం [illegible] ? [illegible] కొస్తుంది ?

ఆట మొదలు పెట్టేముందు చేపల్నీ కప్పలు, పాములు, అన్నిటినీ ప్రదర్శిస్తాడు. వాటి పుట్టుపూర్వోత్తరాలు వివరిస్తాడు. జనాన్ని బాగా ఆకర్షించడానికి ఈ కోవలో రాచపాముకీ ముంగిసకీ పోటీ కూడా ఏర్పాటుచేస్తాడు. అతని మనసులోని జనంపల్సాక పాముల్నిమింగే కార్యక్రమం ప్రారంభిస్తాడు.

ముందు చేపపిల్లల్ని, తర్వాత కప్పపిల్లల్ని, ఆ తర్వాత పాముల్ని (నీరుకట్లు) మింగడం ఆరంభిస్తాడు. మనకళ్ళను మనం నమ్మలేకపోవడం తప్పితే ఇందులో అనుమానించ వలసిన విషయం ఏమీ కనిపించదు. మధ్య మధ్యలో ఒకో గ్లాసుడు నీళ్ళు తాగుతాడు.

వాటిని నోట్లోనుంచి బయటికి తీసే ముందుకూడా నీళ్ళుతాగుతూ, పొట్టని మెలికలుతిప్పుతూ, దమ్ముపడుతూ వుంటాడు. పాములయితే నోట్లోనుంచి బుల్లెట్లలా బయటికి వురికివస్తాయి. ఇది వళ్ళు గగుర్పొడిపించే సంఘటన!

ఇదే అతని సమాధికి పరయిన సమయం.

బయటికివచ్చిన పాముల్ని శుభ్రంగా కడిగేస్తుంది అతనిభార్య. పాముల్నీ కప్పల్నీ, చేపల్నీ ఒకే జాడీలోవుంచి మళ్ళీ భద్రపరుస్తుంది.

బయటికి వచ్చేప్పుడు కప్పపిల్లలు, చేపపిల్లలుమాత్రం తరచు చచ్చిపోతుంటాయని అతనన్నాడు.

ఒకేసారి అయిదుపాములు, డజనుకప్పలు డజను చేపల్నిమింగి బయటికి రప్పించగలడు. 'పెద్దపాముయితే [illegible]

విద్యావిశారద్' అన్నాడతను! అది వింతో మహాత్యూసమైన విషయంగా!

పాముల్ని వేలూరినుంచి స్వంతంగా పట్టుకుని తీసుకు వస్తుంటాడట. లేక పోతే పాముకి పదిరూపాయలిచ్చి కొంటుం టాడట.

'పాములు కదుల్తుంటే కదలిక తెలు స్తుంది' అన్నాడతను నవ్వుతూ.

అనారోగ్యం చేయడంగాని, అజీర్ణం



కెమెరా కందనంత వేగంగా పాములు బయటికి వచ్చేస్తాయి!

లాంటిది కలగడంగాని ఈ విద్య నవలం బించి నప్పటినుంచీ అతను ఎరగడట!

కళ్లు లోతుకుపోయి, దవడలు కూరుకు పోయి, గుండెలు అర్చుకుపోయి మనిషి మాత్రం బలహీనంగానే కనిపించాడు.

'కూటికోసం కోటివిద్యలు' అన్న వా రెవరోగాని, వారికి ఈవిద్య తట్టివుంటుం దన్న నమ్మకం కల్గడంలేదు. ఇది తప్ప కుండా కోటివొక్క విద్యే!





'డ్రైవరు మోహన్'లో జయలలిత, ఎం. జి. రామచంద్రన్,

సమీక్ష :

డ్రైవర్ మోహన్

'కావల్ కారన్'ని మద్రాసు ప్రభుత్వం ఉత్తమ చిత్రంగా నిర్ణయించింది. తెలుగులో దీనిని 'డ్రయివర్ మోహన్'గా మద్రాసు సినీ లేబొరేటరీస్‌వారు సమర్పించారు. 1968 తరవ చిత్రాల స్థాయికి ఉదాహరణ కాగల ఈ చిత్రంలో కథ, నటీనటుల పాత్రపోషణ ఎక్కువ ప్రశంసనీయంగా కనిపిస్తాయి.

జయలలిత ప్రేమించిన వ్యక్తి యం. జి. రామచంద్రన్. జయలలిత శ్రీమంతురాలు. యంజిఆర్ ఆదర్శవాది. తన స్థాయికి దిగినప్పుడే ఆమెను వివాహం చేసుకుంటానంటాడు. తండ్రినీ, సోదరినీ విడిచిపెట్టి అతిసాధారణ యువతిగా అతన్ని చేరుకుంటుంది. ఇది ఆమె తండ్రి నంబియార్‌కి కంటకింపుగా వుండడం వల్ల యంజిఆర్‌ని నానా అవస్థలకీ పాలు చేస్తుంటాడు. యంజిఆర్ తమ్ముడుగా పెంచిన అబ్బాయిని లోబరుచుకుని అతన్ని హతమొందించి నేరాన్ని యంజిఆర్ మీదికి తొయ్యాలని చూస్తాడు. చివర్లో యంజిఆర్ ఒక 'సి. ఐ. డి.' ఇన్‌స్పెక్టరుగా నిరూపించబడినప్పుడు నంబియార్ నేరస్థుడుగా దొరికి పోతాడు!

సత్యా మూవీస్‌వారు నిర్మించిన ఈ చిత్రంలో తదితర ముఖ్యపాత్రలని నాగేష్, మనోహర్ మొదలైనవారు పోషించారు. రచన ఆత్రేయ. సంగీతం ఎం. ఎస్. విశ్వనాథం, పాటలు ఆరుద్ర. దర్శకుడు పి. నీలకంఠం. గౌతమీవారు విడుదల చేసిన ఈ చిత్రం ఆంధ్రదేశమంతటా ప్రదర్శించబడుతున్నది. — నికరాజా

సినిమా

'అదృష్టవంతులు' చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావును చూచినప్పుడు 'బతుకుతెరువు' చిత్రంరోజులు జ్ఞాపకానికి వచ్చినయ్. పది సంవత్సరాలక్రితం వున్న అందం మరలా అక్కినేనికి యెలా అబ్బిందబ్బా అనిపించింది. ఈ చిత్రంలో నాగేశ్వరరావు తన ప్రాణాలకు సయితం తెగించి డూప్‌లేకుండా ఒళ్ళు జలదరించే స్టంటును స్వయంగచేసి శభాష్ అనిపించుకున్నాడు. ఈమధ్య ఎ. వి. ఎం. స్టుడియోకు వెళ్ళినప్పుడు నాగేశ్వరరావును చూడడం తటస్థించింది. మనిషికి వయస్సు పెరుగుతున్నకొద్దీ అవయవాలు సడలడం సర్వసాధారణంగా జరుగుతూంది. కానీ అక్కినేని విషయంలో దానికిమారుగా జరుగుతుంది. 'ఏమిటండీ యిక్కడున్నారే? విజయ భట్ షూటింగులో విన్న మిమ్మల్ని చూచినట్టు పి. ఎ. పి. లో మాట్లాడుకోడం విన్నానే' అని ప్రశ్నించాను. 'అది నిజమే నిన్న అక్కడ షూటింగులో పాల్గొన్నాను. ఈరోజ ఉదయం ప్లేనులో వచ్చాను' 'మూగ నోము'లో ప్యాచ్‌వర్కు మిగిలిపోతే దాన్ని ముగించాలని వచ్చాను. సాయంకాలానికి మళ్ళీ హైదరాబాదులో వుంటాను' అన్నాడు.


* * *

నాగేశ్వరరావు ప్రస్తుతం వినుగు, విరామం లేకుండా అనేక చిత్రాల్లో విభిన్నమయిన భూమికల్ని ధరిస్తున్నాడు. హైదరాబాదు చిత్రాల్లోనేగాక మద్రాసు స్టుడియో చిత్రాల్లోకూడ నటించడానికి అంగీకరించాడు. అంతేగాక నిర్మాతలకు పూర్తి సహకారాన్నిస్తూ తాము నిర్ణయించిన షూటింగులో పాల్గొంటూ [illegible] అనుకున్న తేదీకి విడుదలయ్యేందుకు సర్వవిధాలా తోడ్పడుతున్నాడు. తాము నటించనున్న పాత్రయొక్క స్వభావ స్వరూపాలను క్షుణ్ణంగా తెలుసుకుని ఆపాత్ర ప్రేక్షకులకు నచ్చుతుంది అని తన మనస్సుకు తడితేనే అంగీకరిస్తున్నాడు.


ప్రస్తుతం నాగేశ్వరరావు మద్రాసులో విజయా, సురేష్‌కంబైన్స్ నిర్మించే చిత్రంలో ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. ఇదికాక వీనస్, జెమిని, ఎ. వి. ఎం. నిర్మించనున్న సాంఘిక చిత్రాలకుకూడా 1969 లో కాల్‌షీట్లు యిచ్చినట్లు తెలుస్తూంది. హైదరాబాదులో పి. ఎ. పి., విజయభట్, చిత్రకల్పక, జగపతి చిత్ర నిర్మాణ సంస్థలు నిర్మిస్తున్న చిత్రాల్లో నటిస్తున్నాడు.

* * *

మద్రాసులో ఏ స్టుడియోకు వెళ్ళినా ఎన్. టి. రామారావు కన్పడుతూనే వుంటాడు. ఒకచోట రాజకుమారుడిగా, మరొకచోట పల్లెవీరుడిగా, యింకొకచోట సంఘసేవకుడిగా, వేరొకచోట నవనాగరిక యువకుడిగా, యిలా వేర్వేరు స్వరూపాల్ని సాక్షాత్కరించే ఎన్. టి. రామారావు తన్ను నమ్ముకున్న నిర్మాతలకు సంపూర్ణ సహకారాన్నిచ్చి చిత్రం సకాలంలో పూర్తి కావడానికి తోడ్పడుతున్నాడు. నిరలాచార్య



'జగత్ కిలాడీలు'లో వాణిశ్రీ.



'భలేఅబ్బాయిలు'లో గీతాంజలి.

దర్శకత్వంలో నిర్మితమయ్యే ఆరు చిత్రాల్లో ఎన్. టి. ఆర్. కథానాయకుడు. ఇవిగాక పుండరీకాక్షయ్య తయారుచేస్తున్న పౌరాణికంలో ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. పద్మాఫిలింస్ నిర్మిస్తున్న 'ఏకవీర'లో ఎన్. టి. ఆర్. అద్వితీయమయిన నటనను ప్రదర్శిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది. 'పాతాళభైరవి'లో తన అందంతో మీ మనస్సును దోచుకున్న సావిత్రి ఇంకా అనాటి అందచందాలను పొందియుండడం అతడికి అబ్బిన అదృష్టం,

* * *

రెండురోజుల క్రితం అనుకుంటా, పాండీ బజారులో ఆంధ్రాబ్యాంకువద్ద గోధుమ రంగు ఫియట్ కారు పార్కు చెయ్యబడి వుంది. అందులో తళతళ మెరిపే యువకుడు నన్ను ఆకర్షించాడు. వెంటనే ఆ కారుకు దగ్గరగా వెళ్లాను. ఆ యువకుడ్ని చూచి ఆశ్చర్యపోయాను. అతడు మరెవ్వరోకాదు— శోభన్‌బాబు. మనిషికి బాగా కండబట్టివుంది. రంగుతేరి వున్నాడు నన్ను చూడగానే అప్యాయంగా కౌగలించుకున్నాడు. 'ఇప్పుడు చాలా అందంగాను, ఆరోగ్యంగాను వున్నారండీ' అన్నాను; 'అవును శ్రీనివాస్, యిప్పుడు నేను న్యైట్

ఆనందానికి మంచిదారి


మీ తీరికకాలంలో మంచి కాలక్షేపానికి "తెలుసుకోదగ్గవి" అనే పుస్తకం చదవండి సంవత్సరమంతా మీ కానందాన్నిచ్చే విషయాలెన్నో అందున్నాయి. మీ మాటలలో, రచనలలో అందులోని విషయాలు చమత్కరించి మీ మిత్రులకు మీ యందు మక్కువ పుట్టించవచ్చు, ఇది సకల విజ్ఞాన కల్పతరువు దీన్ని చదవటంవల్ల ఎన్నో అమూల్య విషయాలు తెలుసుకొని జీవితాన్ని ప్రతిభ ప్రజ్ఞలతో గడపగలుగుతారు మీ మనస్సు బాగా లేనపుడు దాన్ని చదివితే, ఎలాంటి బాధలనైనా మరపించి, ఆనందం, మనశ్శాంతి యివ్వగల అద్భుత విషయాలెన్నో అందున్నాయి. దీన్ని కొనేశక్తి లేనివారు ఎక్కడైనా తీసుకొని ఒకసారి అయినా చదవండి. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే గా. 5లకు వి. పి పోస్టు ద్వారా పుస్తకం పంపబడును మీ జీవితంలో తప్పక చదవదగిన పుస్తకం

SWASTIK



చక్కని తెలుగు పుస్తకం
జ్యోతిష సాముద్రికం
రచన : శార్వరి
ప్రాచ్యపాశ్చాత్య హస్తసాముద్రిక రహస్యాలన్నీ పరిశీలించి, పదేండ్లు పరిశోధించి ప్రసిద్ధ కథకుడు, నవలాకారుడు శ్రీ శార్వరి వ్రాసిన చక్కని హస్తసాముద్రిక గ్రంథం. నూరు చిత్రాలతో 500 పేజీలలో మూడుభాగాలుగా వెలువడింది. త్వరపడండి: కొద్ది కాపీలే ఉన్నాయి వెల్ల రు. 6/-. పోస్టేజి రూ. 1 అదనం.
CRESCENT BOOKS
12-B, Subba Reddy St., Madras-33.

వైద్యము
నపుంసకత్వము, శుక్లనష్టము, ఇంద్రియ దుర్బలత్వము, కుష్టు, బొల్లి, క్షయ, ఉబ్బసం, స్త్రీల గర్భాశయ వ్యాధులకు చికిత్స చేయబడును.
వివరములకు:-
డాక్టరు CH. ధన్వంతరి,
హనుమాన్ చౌకు, వహాబురోడ్,
తెనాలి.

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టర్

ప్రపంచ ఖ్యాతి పొందిన "నేషనల్ డీలక్స్" 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలసరి వాయిదాలపై రు. 10/- వంతున చెల్లించి పొందండి. ప్రతి గ్రామానికి, నగరానికి పంపబడును వివరములకు.
Music&Sound(A S.V.P W.M-10)
P. B. 1576, Delhi-6.

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

స్త్రీలకు అందాన్నిచ్చే బ్యూటీ ఆఫ్ వుమన్ కాశ్మీర్ & బెంగుళూర్ ఆర్ట్ సిల్కు చీరెలు సరికొత్త చీరలు ఆకర్షణీయమైన రంగులలో, నమూనాలలో వచ్చినవి. పెద్ద సైజువే గలవు డీలక్స్ 1 చీర రు 13/—, 2 చీరలు రు. 23/—, 3 చీరలు రు 33/—, 4 చీరలు రు 40/—. రెండు, అంతకుపైన ఆర్డరుకు ఒక జాకెట్ గుడ్డ & లిప్‌స్టిక్ ఉచితము. పోస్టు పార్సిల్ ద్వారా ఆర్డర్ పంపబడును.
KASHMIR SALES (WAP)
Kolhapur Road, Delhi—7


'లవ్ ఇన్ ఆంధ్రలో' విజయనిర్మల.

సినిమా

కాల్‌షీట్లు పనిచెయ్యడం లేదు. పాత్రలు మంచివయితేనే ఒప్పుకుంటున్నా' అన్నాడు.

'మీరేదో హిందీ పిక్చరులో నటిస్తున్నట్లు విన్నాము, నిజమేనా?' అని ప్రశ్నించాను,

'అవును. హెచ్చావాడియా నన్ను మూడు చిత్రాలకు బుక్ చేసాడు. 'కృష్ణ విజయం' చిత్రాన్ని హిందీ, తెలుగు భాషల్లో నిర్మిస్తున్నాడు. రెండింటిలోను కృష్ణుడిగా నటిస్తున్నాను. హిందీలో నాయిక నందా; తెలుగులో యింకా నిర్ణయించలేదు' అన్నాడు. 'ఈ చిత్రం కలర్‌లో తయారౌతుంది. ఆపైన మరి రెండు సాంఘికాలను నిర్మిస్తారట' అని వెల్లడించాడు.

*　　*　　*

'కృషితో నాస్తిదుర్భిక్షమ్' అనేడి నానుడి శోభన్‌పట్ల బాగా పని చేసింది. స్వయంకృషితో దినదిన ప్రవర్ధమానుడౌతున్న శోభన్‌కు ప్రేక్షకుల్లో ప్రత్యేక గౌరవం వుంది. 'ఆడపడుచు', 'పుణ్యవతి' చిత్రాల్లో యితగాడు అగుపర్చిన నటనాకౌశలం అతని వుజ్జ్వల భవితవ్యానికి నాంది పల్కింది. ఇప్పుడు 'బంగారు పంజరం' అంతటి పేరును తెచ్చిపెడ్తుంది. జెమిని సంస్థ తెలుగులో నిర్మిస్తున్న 'తులాభారం'లో నాయకుడిగా నటిస్తున్నాడు హిందీ చిత్ర రంగంలో ప్రవేశిస్తున్న శోభన్ అచిరకాలంలో యావద్భారతంచే గుర్తింపబడే నటుడిగ విరాజిల్లాలని ఆశిస్తున్నాను.

*　　*　　*

శోభన్‌తో మాట్లాడి వెళ్ళబోతుంటే ప్రభాకరరెడ్డి యెదురురావడం, ఆయన కారులో యెక్కడం, ఆనారు నాంపల్లికి వెళ్ళడం క్షణమాత్రంలో జరిగిపోయింది. మనిషికి ఓర్పు, ఏకాగ్రత, పట్టుదల వుండగలిగితే మంచి తనంతట తానే కోరి వరిస్తుంది అనడానికి ప్రభాకరరెడ్డి ప్రత్యక్షసాక్ష్యం. మూడు సంవత్సరాల క్రితం విధిచే నిరోధించబడ్డ ప్రభాకరరెడ్డి తన పట్టుదలతో, కృషితో దాన్ని జయించాడు. ఇలా నాలో నేను నూహించుకునేసరికి స్టుడియో వచ్చేసింది. సరే, నేను వస్తానంటూ ఫ్లోర్లవైపు వెళ్ళిపోయాను.

*　　*　　*

నేను వెళ్ళినరోజున విఠల్ కంబైన్స్ చిత్రంయొక్క షూటింగు మాత్రం జరుగుతున్నట్లు తెలిసింది. సరాసరి సెట్టులోకి వెళ్ళిపోయాను. లోపల దర్శకుడు శ్రీనివాస్, కెమరామెన్ వేణుకు యాంగిల్సు చూపిస్తున్నాడు. విఠలాచార్య ఆర్టిస్టులకు యెలా నటించాలో చెప్తున్నాడు. ఆరోజు షూటింగులో విజయలలిత, రామకృష్ణ, విజయలక్ష్మి, శ్రీకాంత్ పాల్గొన్నారు. నేను కన్న సన్నివేశాన్ని మీముందు వుంచాలిగా. విజయలక్ష్మి శ్రీకాంతుల యేకైక కుమారుడు రామకృష్ణ. అతడొకరోజు వేటకై అరణ్యానికి వెళ్తాడు. అరణ్య మధ్యంలో విజయలలిత రామకృష్ణను చూస్తుంది. అతని పొందు కోరాలనుకుంది. కానీ అది దుస్సాధ్యమైంది. విజయలలిత తురాగతాన్ని పన్నాగాన్ని గ్రహించిన రామకృష్ణ అక్కడినుండి బయల్దేరబోతాడు. అతడ్ని వెళ్ళవద్దు అని నయాన చెప్పి

బాన్స్తుంది; అలిడు ఆదరించదని విజయ లలితకు కోపం వస్తుంది. 'ఛై, కరాళ!!' అంటుంది. రామకృష్ణ శిల అయిపోతాడు. ఈ ప్రవేశంలో విజయలలిత చక్కటి హావభావాల్ని ప్రదర్శించింది. శిలగా మారిన రామకృష్ణగతి అంతేనా? విజయలలిత పొగరు అణగబడ్తుందా? అనేడి ప్రశ్నలకు నేను సమాధానం యిస్తే, పిక్చరుయొక్క సెంపో పోతుంది. అందుకని మూడు మాసాలు ఓపిక పడితే, విరల్‌కంబైన్స్ చిత్రం విడుదలౌతుంది. పై ప్రశ్నలకు సమాధానం దొరుకుతుంది. సరేనా!

* * *

షూటింగు చూచిన తర్వాత ప్రక్కనే వున్న రామానాయుడు గదిలోకి వెళ్ళాను. ఆయన యేదో మేగజైను తిరగేస్తూ వున్నాడు. నేను వెళ్ళగానే నాచేతికి ఒక ఫోటో యిచ్చి 'యిది యెలావుంది?' అని అడిగాడు. బ్రహ్మాండంగావుంది దేనికేమిటి– అని అడిగాను. 'గ్రడన్ నాగేశ్వరరావుకు బాగా వుంటుంది?' అన్నాడు. 'చాలా బాగా వుంటుంది. కానీ విగ్ మాత్రం వేరే పెడితే బాగుంటుంది' అని సలహా యిచ్చాను. ఏ చిత్రంలోకి అని అడిగాను. 'నేను నిర్మిస్తున్న చిత్రంలో అక్కినేని ద్విపాత్రాభినయం చేస్తున్నారుగా. అందులో క్యాప్టెన్ పాత్రకు యీ కాస్ట్యూము సెలెక్టు చేసాను. ఎలా వుంది?' అని అడిగాడు. మీ అయిడియా వండర్‌ఫుల్‌గా వుంటుంది అన్నాను. 'ఇది గాక నావద్ద రెండు క్రయిం సబ్జెక్టులు వున్నాయి. వాటినికూడ నిర్మించాలను కుంటున్నాను.' అన్నాడు. ఇప్పుడే ప్రారంభిస్తారా అని ప్రశ్నించాను. 'నాగేశ్వరరావు నటిస్తున్న చిత్రం పూర్తికాని దే యే కార్యాన్ని ప్రారంభించ దలచలేదు' అన్నాడు. 'పాల్‌కుడుం చిత్రాన్నికూడ అక్కినేని కథానాయకుడిగ నిర్మించాలను కుంటు న్నాను'' అన్నాడు.

* * *

రామానాయుడుతో మాటలు పూర్తి కాగానే విజయాగార్డెన్స్‌కు వెళ్ళాను. నా అదృష్టంకొద్దీ అక్కడ డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ రికార్డింగు జరిగింది. నారాయణరెడ్డి వ్రాసిన ఆపాటను మీకు తెల్పు కుంటాను.


'ఏలాల వింగి మెరిసిపడే
కింజా చొలభ్రమిడా!!
నిరుపేద కలువరించెదవి
మరచిపోదువా'

అని జయలలితకుగాను సుశీల శ్రావ్యంగా పాడింది; మరి ఎన్. టి. రామారావు పూరు కుంటారా? ఏంచేసారో తెలుసా? ఆయన కూడ ఘంటసాలచే

'అనురాగ మధువుదాచిన
మనసైన ప్రియతమా!!
వెలరాజా కలువచెలిని
మరచి నిలువగలుగునా' అని

మనంగా పాడించారు. ఈ సన్నివేశం చూస్తుంటే మిమ్మల్నిమీరే మర్చిపోయి స్వప్నలోకంలో విహరిస్తుంటే అనుభూతి పొందు కుంటా. తినటోయూ రుచిదేనికి? డి.వి. ఎస్. ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నచిత్రం విడుదలయితే మీకే తెలుస్తుందిగ, బాక్సాఫీస్ దర్శకుడు విఠలాచార్య దర్శకత్వంలో శరవేగంగా తయారయ్యే యీ చిత్రంలోని రెండవ నాయికపాత్రను దేవిక పోషిస్తూంది డి. వి. ఎస్. రాజు నిర్మిస్తున్న యీ చిత్రం ఆంధ్రాలో విజయాపిక్చర్స్ ద్వారా విడుదలౌ తుంది.

* * *





'కథానాయకుడు'లో రామారావు, జయలలిత.

శార్దాస్వామింతి జయలుజేరి వాహినీ స్టూడియోలోకి వెళ్ళాము. అక్కడ వేసూచింది...

అది అందాలుచిందే ఉద్యానవనం. ఆ వనంలో వనదేవతలా సాక్షాత్కరించింది కృష్ణకుమారి. ఆమె సుకుమార సౌందర్యాన్ని చూసి ఆశ్చర్యపోయాను. ఆ కోమలాంగి వూరుకుంటుందా? ఏం చేసిందో తెలుసా? కమ్మటి తన గాత్రంతో చక్కటి ఓ పాటను పాడింది.

నను చేరరారా ప్రియా కృష్ణయ్యా,
నామదిలోన నీవే నల్లనయ్యా; అంటూ కృష్ణ స్ఫురించేట్లు పాడింది. నీలమేఘ

సినిమా

శ్యామలుడయిన ఆ కృష్ణుణ్ణి మనస్సులో స్మరించుకుంటూ, తన ప్రియుని ఆగమనాన్ని ఆకాంక్షిస్తూ పాడిన యీ పాటను వేణు సంగీత సారథ్యంలో సుశీల పాడింది. (తెర వెనుక). ఆ ప్రియుడు యెవ్వరో, యెక్కడివాడో అని మీరు అడుగుతారుగ. అతడెవ్వరో కాడు; యిక్కడివాడే—మీ అభిమాన కథానాయకుడే (హరనాథరాజు) వీళ్ళిద్దరు ప్రేయసీ, ప్రియులుగ నటిస్తున్న చిత్రాన్ని తోట రామమోహన్‌రావు దర్శకత్వంలో చంద్రామూవీస్ నిర్మిస్తుంది. జాగీర్దార్



'సత్తెకాలపు సత్తెయ్య'లో చలం, రోజారమణి.

మీకు తెలుసా?

ఎన్. టి. రామారావు నటించిన చిత్రాల సంఖ్య 175 ను దాటింది.

ప్రముఖ హిందీ నటుడు షమ్మీ కపూర్ భౌనా రాజకుమారి నీలాదేవిని వివాహమాడాడు.

ప్రఖ్యాత నటుడు రాజకపూర్ యింట్లో వివాహానికి యావత్ప్రపంచాన్నుండి ప్రముఖులువచ్చి పాల్గొన్నారు. ఆయన యిచ్చిన విందులో 9,000 మంది పాల్గొన్నారట.

హిందీనటుడు భరత్ భూషణ్‌ను యెప్పుడు చూచినా యేదో పుస్తకపఠనంలో నిమగ్నమై వుంటాడు.

జయపూర్‌కు వెళ్ళివచ్చినప్పటి నుండి ఎం. జి. రామచంద్రన్ క్యాప్ పెట్టుకోవడం అలవాటు చేసుకున్నాడు.

ప్రముఖ మలయాళనటి షీలా యింతవరకు 77 చిత్రాల్లో కథానాయికగా నటించిందట. ఇప్పుడిప్పుడే తెలుగు రంగాన్ని ప్రవేశించింది.

హిందీనటుడు బిశ్వజిత్ ప్రతి నిత్యం శీర్షాసనం చేస్తాడట.

తమరావు నిర్వహిస్తున్న ఈ చిత్రం యొక్క కథను, మాటలను దర్శకుడే వ్రాశాడు. ఈ చిత్రంలోని యితర ముఖ్య పాత్రలను రాజనాల, రేలంగి, ప్రభాకరరెడ్డి, రమాప్రభ, ఛాయాదేవి పోషిస్తున్నారు.

* * *

వాహినీ స్టూడియోనుంచి ప్రయాణాన్ని ఏ. వి. ఎం. కు సాగించాము. ఆరోజు రికార్డింగుతప్ప షూటింగులేదని తెలుసుకున్నాము. వేరుగా రికార్డింగు థియేటర్లోకి వెళ్ళాము. మేము వెళ్ళగానే సంగీత దర్శకుడు ఎస్.పి. రాజ్ కూర్చోమనిచెప్పి ఆర్కెస్ట్రాను స్టార్ట్ అన్నాడు. అనడమే ఆలస్యం; వాయిద్యాలు తమ పని ప్రారంభించాయి. ఆ వాయిద్యాల కనుగుణ్యంగా సుశీల, బాలసుబ్రహ్మణ్యంలు పాడసాగారు. వాళ్ళు పాడినపాటను శ్రీ శ్రీనివాసా ఫిలింస్‌వారి 'శుభలేఖ' చిత్రంలో మీరు వినబోతున్నారు. తమిళంలో విజయకాంతా ప్రయోగించిన

'ఊటీవర్కు ఊరవు' చిత్రాన్ని 'శుభలేఖ' పేరుతో పై చిత్ర నిర్మాణసంస్థ తెలుగులో నిర్మిస్తున్నారు.

పూబాలయే, సుకుమారియై
నవనాట్యాలాడెనులే — తెరపై యీ పాటను కె. ఆర్. విజయ, శివాజిగణేశన్ అభినయించారు. 'ఇదే మధురమయిన స్నేహశీల' — యీపాటనుకూడ వీరిద్దరే పాడారు.

* * *

ఎ. వి. ఎం. నుండి తిన్నగానడచి గోల్డెన్‌కు వెళ్ళాను. నేను వెళ్ళేసరికి బాల సుబ్రహ్మణ్యం అక్కడకూడ తయారయ్యాడు. ఇదేమిటయ్యా, యిప్పుడు ఎ. వి. ఎం. లో పాడావుగా, యిక్కడకూడ నీవేనా అని ప్రశ్నించాను. బిగ్గరగా నవ్వేసి అవునండి అంటూ నన్ను థియేటర్లోకి తీసి కెళ్ళాడు. లోపలవున్న సౌండు ఇంజినీరు రామనాధం, సంగీతసారధి సత్యం, నిర్మాత వై. వి. రావ్, దర్శకుడు సుబ్బరామదాసు బాపై వాళ్ళకున్న అభిమానాన్నంతా కురిపించి కూర్చోమన్నారు. కవి నారాయణరెడ్డి రవిచిత్ర నిర్మిస్తున్న 'చక్కటిచుక్క టక్కరిదొంగ' చిత్రానికిగాను వ్రాసిన పాటను నేనువింటేసరా? మీరూతెల్సుకోండి.

వడకలుచూస్తే మనసౌతుంది
కులుకులుచూస్తే మతిపోతూంది
ఓయబ్బో ఏమిసింగారం
ఓయబ్బో లేత బంగారం.

ఆ వయ్యారి వడకలసింగారి యెవరు? ఆ బంగారువన్నెల చిన్నారిని వరించిన మగ రాయడెవరు? ఆఅందాల సుందరి మరెవ్వరో కాదు — మీ అభిమాన తారామణి విజయనిర్మలే. ఆమెవలపును తలపోసే మగధీరుడు అందాల రాయుడయిన కృష్ణే, మిగతా తతంగాన్ని రవిచిత్ర నిర్మించే 'చక్కటి చుక్క టక్కరిదొంగ' చిత్రంలోచూడండి. వై. వి. రావ్. నిర్మిస్తున్న యీచిత్రం ఆంధ్రలో పూర్ణాద్వారా విడుదలౌతుంది.

* * *

స్టుడియో సంచారం పూర్తయింది. మరుదినం పేకేటి శివరాం యింటికి ఫోను చేసాను. 'లేరండి మైసూరు అవుట్‌డోర్ వెళ్ళారు' అని జవాబిచ్చింది నటిజయంతి. ఏచిత్రం తాలూకు వెళ్ళారు అని అడిగాను 'శ్రీ దేవికంబైన్స్ నిర్మిస్తున్న 'భలే అబ్బాయిలు'కుగాను వెళ్ళారు' అంది.



'అన్నదమ్ములు'లో సుమ, విజయనిర్మల, చంద్రకళ.

వెంటనే శ్రీ దేవి కంబైన్స్‌కు ఫోనుచేసాను. కె. ఆర్. విజయ, కృష్ణలు పాడే యుగళగీతాన్ని మైసూరు బృందావనిలో చిత్రీకరించేందుకై వెళ్ళినట్టు బదులొచ్చింది.

'చుట్టరికాలు' చిత్రంతో దర్శకుడుగా పేరుతెచ్చుకున్న పేకేటి యిప్పుడు 'భలే అబ్బాయిలు' చిత్రాన్ని మిచేబలే అనిపించుకునేట్టు డైరెక్టు చేస్తున్నాడు. చిత్ర రంగంలోని శాఖోపశాఖలన్నింటిలో సముచితమయిన విజ్ఞానాన్ని సముపార్జించిన పేకేటి నేటి మేటి దర్శకుల జాబితాలో చేరుకున్నాడు. 'భలేఅబ్బాయిలు' చిత్రం కాగానే శ్రీ ఛాయచిత్ర నిర్మించనున్న సాంఘికాన్ని, జెమిని నిర్మించబోయే సాంఘికాన్ని డైరెక్టుచేస్తాడు.

—శ్రీనివాస్

సినిమా డైరీ

● ప్రముఖ దర్శకుడు వి. మధుసూదనరావు "తులాభారం" సాంఘిక చిత్రాన్ని డైరెక్టు చెయ్యడానికి అంగీకరించాడు. ముఖ్యపాత్రలను శోభన్, శారద, కాంచన పోషిస్తారు.

● ఎ. ఎం. ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న మొదటి చిత్రం యొక్క షూటింగు ఫిబ్రవరి 12వ వాహినిలో ప్రారంభమైంది. ప్రభాకరరెడ్డి, కె. ఆర్. విజయకు సంబంధించిన సన్నివేశాలను ఆదుర్తి నరసింహమూర్తి చిత్రీకరించారు.

● శ్రీదేవి కంబైన్స్ నిర్మిస్తున్న "భలే అబ్బాయిలు" మైసూరు బృందావనంకు వెళ్ళారు. విజయ, కృష్ణ పాడిన ప్రేమగీతాన్ని పేకేటి చిత్రించాడు.

● టి. సి. ఎస్. పిక్చర్స్ నిర్మిస్తున్న "జన్మభూమి" షూటింగు ఫిబ్రవరి 7వ మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు గోల్డెన్‌లో ప్రారంభమైంది. "ఆటబొమ్మలు", "సత్యమేజయం" చిత్రాలను నిర్మించిన టి. సి. సుబ్బన్న యీ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు.

● విజయలలిత, ఎస్. టి. రామారావులకు సంబంధించిన డైలాగు సీన్లను ఫిబ్రవరి 6, 7 తేదీల్లో బి. వి. శ్రీనివాస్ విఠల్ కంబైన్స్ చిత్రానికిగాను వాహిని స్టుడియోలో చిత్రీకరించాడు.

పుస్తకాలు

వీచికలు

కవితా సంకలనం. రచయితలు శ్రీ ఇరివెంటి — కృష్ణమూర్తి, శ్రీ చక్రవర్తి వేణుగోపాల్, శ్రీ ఆల్లంరాజు— వెంకట్రావు, శ్రీ వంగపల్లి విశ్వనాథం. డెమ్మీ 68 పుటలు. వెల రూపాయి. ప్రచురణ యువభారతి, 5, కింగ్స్ వే, సికింద్రాబాదు.

'యువభారతి సంస్థలోని వలుగురు సభ్యుల రచనలను 'వీచికలు' అనే కవితా సంకలనంగా తెలుగు పాఠకలోకానికి యీ పుస్తకం అందింపబడుతున్నది. ఇందులోని కవితలన్నీ వచన పద్యాలు. ఇట్టి కవితలు అల్లడం చాల సులభం. దీనికి భాషా వాఙ్మయాలతో పరిచయం కాని, లక్షణ జ్ఞానంగాని ఏ మాత్రమూ అక్కర్లేదు. గేయాలయితే లయా మొదలైన కొన్ని నియమాలనయినా పాటించవలసి వస్తుంది. ఇలా సులభమైన పద్ధతిలో తయారైన కవిత పాఠకుల హృదయాన్ని ఆకర్షించాలంటే కవితలకి చక్కని భావాలూ, రచయితలో ప్రతిభా వుండాలి. దానికి కవితాశక్తీ, నైపుణ్యమూ, అనుభవమూ అవసరం. రచనలను బట్టి చూస్తే యీ రచయితల్లో అవి కొంత కొరతగానే కానవస్తాయి.

వచన పద్యాలు చెప్పి ప్రజా హృదయాన్ని ఆకర్షించిన వారు చాలా కొద్దిమందే వున్నారు. వారు పాశ్చాత్య పద్ధతిని అనుసరించి ప్రాచీనులు చెప్పిన నియమాలను అతిక్రమించినా కొన్ని పద్ధతులను అనుసరించే రచనలు సాగించారు. వారు ఆంగ్ల సాహిత్యంతోపాటు మన సాహిత్యాన్ని అవలోడన చేసి పాండిత్యాన్నీ, అనుభవాన్నీ సంపాదించారు. ప్రతిభావంతులు! వారిలో వుండే యోగ్యతలు గమనించకుండా కేవలం వారి రచనలనే అనుకరిస్తే ప్రయోజనం తక్కువ. నవ్య పద్ధతిని అనుసరించినా, రచయితలు వాఙ్మయంలోని వివిధ రచనల పద్ధతులను తెలుసుకుని, ఆ పైని రచనకు పూనుకుంటే బాగుండేది.

రచనల్లోని గుణాల సంగతి యెలా వున్నా యీ కవితల్లో ఇతరులనూ, తమకు నచ్చని పద్ధతులనూ అధిక్షేపించడం స్పష్టంగా కనబడుతుంది. 'అయనొకడున్నాడు' అనే తొలి కవితయే దీనికి తార్కాణ. రచయితలు యువకులైనందున ఉడుకు నెత్తురుతో ఉద్రేకపూరితులై రెక్కలు కట్టుకొని ప్రగతి పథంలో ఎగరాలని ప్రయత్నిస్తున్నట్లు కానవస్తుంది. 'ఏమి చెప్పదలచుకున్నా, చెప్పే తీరులో అందం వుండాలనీ, తమ తలపోతలు ఇతరులకు నచ్చితీరాలనేది తమ సంకల్పం కాదనీ, కృష్ణమూర్తిగారి సూక్తి. 'చందోబద్ధమైన కవిత వ్యర్థమైన యిప్పుడు, మదిలో మెదలిన భావాలను అందరికీ అర్థమయ్యేట్లు పొందికగానయినా వ్రాయా'లని వేణుగోపాల్‌గారి సంకల్పం. 'రచయితకు వయస్సుతో నిమిత్తం లేదనీ, భావాలను పఠితృలోకం ముందు పెట్టి వారి ఆదరాభిమానాలు పొందినపుడే కవితకు సార్థకత' అని బాలకవి వెంకట్రావుగారి ఆశయం. 'ఏ భావానికయినా, మరోమారు చదివింపించుకునే భాగ్యం దక్కితే అదే పది వేలనేది విశ్వనాథంగారి భావన. ఈ ఆశయాలు ఇందులోని ముప్ఫయినాలుగు కవితల్లో ఎక్కడెక్కడ గోచరమయ్యేదీ పఠితలే నిర్ణయించాలి. ఉన్న వాటిలో విశ్వనాథంగారి రచనలే కొంత మెరుగనిపిస్తాయి.

ఈ నలుగురు రచయితలూ అందజేసిన 'కొంత' ఆర్థిక సహాయం వల్ల ఈ 'వీచికలు' వెలువడినట్లు 'యువభారతి' మనవి మాటల్లో వుంది. రచయితలు కొంత కృషి చేసి, రచనలు సాగిస్తే వారి చెయ్యి చురుక్కుండా సంస్థలే వాటి ముద్రణకు పూను కొంటాయి.

సమగ్ర ఆంధ్ర సాహిత్యం

పంద్రెండవ సంపుటం, కడపటి రాజులయుగం. రచన శ్రీ ఆరుద్ర. క్రౌను 16 × 336 పుటలు. వెల 7 రూ. ప్రకాశకులు యం. శేషాచలం అండ్ కంపెనీ మద్రాసు, మచిలీపట్నం, సికింద్రాబాదు.

శ్రీ ఆరుద్రగారి అపూర్వ, అపార సాహిత్య పరిశోధన ఫలించిన ఫలాల్లో ఇది పన్నెండవది. ఇందులో 17 వ శతాబ్ది మధ్య నుంచి 18 వ శతాబ్ది మధ్యదాకా— దక్షిణ భారతంలో వివిధ రంగాలలో కడపటి ప్రభువుల హయాంలో జరిగిన సాహిత్య కృషి వివరంగా చర్చించబడింది. చిన్న అచ్చులో ముద్రితమైన యీ సంపుటం మున్నూటయాభై పుటలున్నదంటే వెనుకటి సంపుటాలు రెండు చేరి యీ సంపుటమయిందని చెప్పాలి. వెనుకటి సంపుటాల్లో ఒక్కొక్క ప్రసిద్ధ కవిని గురించి ప్రత్యేకమైన ప్రకరణాలున్నాయి. ఈ యుగానికి చెందిన కవులు అత్యధిక సంఖ్యలో వుండడంవల్ల వీరిని గురించి ప్రత్యేక ప్రకరణాలు లేవు. వరంగల్లు సుభా, మరవరం సంస్థానం, మహారాష్ట్ర రాజులు, తంజావూరు తెలుగు కవులు, కొండవీడు బందరు సర్కారులు, ప్రోలునాటి కవులు— ఇత్యాదిగా మండలాలను అనుసరించే ప్రకరణాలున్నవి. ఒక్కొక్క విభాగంలోనూ, ఆ ప్రాంతానికీ, ఆ శాఖకూ చెందిన కవులను గురించిన విషయాలు సమగ్రంగా ఉన్నవి. ఇట్టి విమర్శక దృష్టితో— ఇంత మంది కవులను గురించి యిదివరకెవ్వరూ చెప్పి వుండలేదు. కావలసిన చోట్ల తగు ఉదాహరణలున్నూ ఇయ్యబడినవి.

ఈ సంపుటానికి వున్న మరొక ప్రత్యేకత ఏమిటంటే— పీఠిక లేకపోవడం! ఏ కారణంచేతనైనా కానీండి దీనికి పీఠిక లేకపోవడం మేలే అయింది. తప్పనిసరిగా పీఠిక వుండాలనుకోవడం ప్రచారమాత్ర ప్రయోజనకారి. వెనుకటి సంపుటాల పీఠికలు కొన్ని గ్రంథంలోని విషయాలను సంగ్రహంగా పరిచయం చెయ్యడానికి తగి లేవు. కొన్ని, పీఠికారచయితల స్వంత అభిప్రాయాలను చాటుకొనుటకూ, కొన్ని గ్రంథం విలువను కించపరచుటకూ మాత్రమే సాధనాలైనాయి. పుస్తకంలోని విషయాన్ని బట్టి దానికి విలువ వుంటుంది. కాని పీఠికను బట్టి కాదు. ఇకరాబోయే సంపుటాలను కూడా పీఠికారహితంగానే ప్రకటిస్తే బాగుంటుంది.

ఈ యుగంలోని కవులు చాలా మంది ఆంధ్రేతర ప్రాంతాలకు చెందిన వారు. వారిని గురించిన వివరాలు సేకరించడం ఎంతో శ్రమసాధ్యమైన పని. అయినా శ్రీ ఆరుద్రగారు మిక్కిలి పరిశ్రమించి ఎంతో మంది కవులను గురించి ఎన్నో విషయాలిచ్చినందుకు వారికి అందరమూ ధన్యవాదాలు అర్పించవలసి వున్నది. కొన్ని చోట్ల కించెంగా పొరపాట్లు కానవస్తున్నవి. దండిరీతి మూలంగా గుణ ప్రాధాన్యవాది కాని వీరు తలచినట్లు అలంకార ప్రాధాన్యవాది కాడు. (పుట. 292.) ముద్దుపళనిని గురించి వ్రాస్తూ (పుట 175.) సప్తపదులను ఆంధ్రీకరించినది ముద్దుపళని అని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు భ్రమపడినట్లు వ్రాశారు. అలా భ్రమ పడినది శ్రీ పంచాగ్నుల దక్షిణామూర్తి శాస్త్రిగారు. ప్రభాకరశాస్త్రిగారు కారు. యధార్థ స్థితిని తెలుసుకొనుటకు శ్రీ శాస్త్రిగారు తోడ్పడినట్లు శ్రీ ఆరుద్రగారు తెల్పిన 'సప్తపదులు' అనే వ్యాసంలో చెప్పబడి ఉన్నది. ఇట్టి వాటిని మరొకసారి సర్దుకోవచ్చును.

ఇంతవరకూ మరెవ్వరూ చెయ్యని యీ సమగ్ర సాహిత్య విమర్శ భారాన్ని తలపై పెట్టుకొని, సమర్థతతోనూ, నేర్పుతోనూ పురోగమిస్తున్న శ్రీ ఆరుద్రగారి అచంచల దీక్షా, ఇట్టి వాఙ్మయాన్ని ప్రకటిస్తున్న ప్రకాశకుల పూనికా మెచ్చుకోదగియున్నవి.

—అంగీరస

3 నెలలు ఉచిత బహుమతి

కాశ్మీర్ బెంగుళూర్ ఆర్ట్ సిల్కు చీరెలు సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలలోను, రంగులలోను మావద్ద గలవు. పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 ఓక్స్-చీర రు. 13-50; 2కి రు. 26 3కి రు. 37-50; 4కి రు. 47.


రెండు లేక అంతకుపై చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం. మీ ఆర్డరును పోస్టు పార్సిల్ ద్వారా పంపెదము.



Atlas Lit Co., (APT-99)
P. B. 1329, Delhi-6.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


ఆంధ్ర
సచిత్రవార
పత్రిక
40 పై.
21-2-69



మీ చర్మాన్ని పుష్పదళం లాగ మెత్తగా, మృదువుగా యౌవనంగా వుంచుకోండి...

ఇందుకు మీ చర్మమందలి స్వాభావిక తేమను మీరు నిలబెట్టుకోవాలి. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్‌లోగల ఒక ప్రత్యేకమైన పదార్థము 'హ్యూమెక్టెంట్' చర్మపు తేమను నిలబెట్టి మీ చర్మాన్ని దుమ్ము, వాతావరణమునుండి రక్షిస్తుంది. తెలికైన, మంచువంటి పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మిమ్మలిని సొగసుగా కనబడేటట్టు వుంచి మీ చర్మాన్ని ఎల్లప్పుడు అందంగా, మృదువుగా, యౌవనంగా వుంచుతుంది. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మాత్రమే రాసుకొంటే మీ ముఖము సహజ మనోహరత్వముతో వుంటుంది. లేకపోతే అది రాసుకొన్న తరువాత పౌడర్ అద్దుకోవచ్చును. అప్పుడు పౌడర్ గంటల కొలది ఏక రీతిగా అంటుకొని వుంటుంది. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్: ప్రపంచమంతటా అందకత్తెలు వాడే క్రీమ్!



పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ పౌడర్ అద్దుకొనుటకు ఉత్తమమైనది

చీస్‌బ్రో - పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)


సిల్ వాటినన్నిటిని
తయారుచేయుచున్నది...
సిల్, మీకు సొగసు, నిలవుండే మన్నిక, పొదుపు, ప్రాముఖ్యతగాంచి
యున్న ఆకర్షణీయమైన ఆధునిక ప్రపంచములో నాగరీక జీవితమును
గడుపుటకు అలవాటుపరచుచున్నది. సిల్ మీకు అనేక
వివిధరకముల ప్లాస్టిక్ వస్తువులను అందించు చున్నది—బాల్చిలు,
గిన్నెలు, పళ్లెములు, గ్లాసులు, బజార్లో కొనే సరకులు
చేరవేసుకునే సంచులు, చాపలు, దీపం షేడులు, ఇంకా అనేకం.
సిల్, ప్లాస్టిక్ వస్తువుల తయారీలో దారి చూపువారు, ఎవ్వరు
మించలేని నాణ్యతగల వస్తువులను సమర్పించు చున్నారు.
'సిల్' అనండి, అంతే—మీరు కొన్నందుకు ఆనందం!
SIL
సుప్రీమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
ఓల్డు లక్ష్మి మిల్స్ కాంపౌండ్, వడాలా, బొంబాయి-31,

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకు స్వీకరించబడని తమ ప్రాతప్రతులను తిప్పిపంపకోరే రచయితలు ప్రాతప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్ళలు అతికించిన, స్వంత చిరునామాగల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే ప్రాతప్రతులు తిప్పిపంపబడవు. ప్రాతప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజీగల కవర్లు పంపినా ప్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరించబడని ప్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరించబడని నవలల ప్రాతప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. ప్రాతప్రతులతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంపనవసరం లేదు. 100 అరఠావు పేజీల పరిమితి ఉన్న ప్రాతప్రతులే నవలలకింద పరిగణింపబడుతాయి.

కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్‌లు తిప్పి పంపకోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: ప్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయములో ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్‌లు పంపగలరు.

సంపాదకుడు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఉత్తరాలు

కథలు

శ్రీ గుడిసేవ వెంకటేశ్వరరావుగారు 'సుగుణ' కథ లాటి కొత్త పేపర్లో [illegible] ఎంత రుచిగా ఉంటుందో చూపించారు.

పి. ఎం. అన్నపూర్ణ, (పె[illegible].)

* * *

"ఏకాకి" కథ చాలా బాగుంది. 'చలపతిరావు' పాత్ర హృదయాలను ద్రవీభవింప చేస్తుందనడంలో సందేహం లేదు.

పి. హెచ్. రాజేశ్వరరావు, (కొవ్వూరు).

సీరియల్

ఈ మధ్యన పత్రికలో సీరియల్ నవలలు వరుసగా రచయిత్రులవే ప్రచురిస్తున్న మీకు ధన్యవాదాలు.

కె. యల్. శ్యామల, (నాయుల్పాడు).

* * *

"అడకత్తెరలో మనిషి" శ్రీమతి వెంకటరమణ కలం నుంచి వస్తున్న యీ క్రొత్త సీరియల్ చాలా బాగుంది. ప్రారంభంలోనే ఆమె భాష, శైలి పాఠకులను ముగ్ధుల చేస్తున్నాయి.

గంటి శుభలక్ష్మి, (న్యూఢిల్లీ).

సంక్రాంతి సంచిక

మీ సంక్రాంతి సంచిక చాలా బాగా ఉన్నది. కథలు, వ్యాసాలు, సినిమాతారల వ్యాసాలు కూడా బాగున్నవి. ఉప్పల విజయలక్ష్మిగారి సురేఖ పరిచయం ఎంతో బాగుంది.

పి. శకుంతల (విశాఖపట్నం).

కార్టూన్

ఈ వారం పత్రికలో (7—2—69) 26, 31, 36 పేజీలలో శ్రీ బాబు వేసిన కార్టూనులు చాలా బాగున్నాయి.

ఎవరినీ బాధించని సునిశితమైన హాస్యం ఉంది వాటిల్లో.

కాంతమూర్తి, (హైదరాబాదు).

మీకు తెలుసా?

ఆంధ్ర సచిత్రవారపత్రికలో శ్రీనివాస్ నిర్వహిస్తున్న శీర్షిక 'మీకు తెలుసా?' అన్న శీర్షిక యువ పాఠకుల హృదయాలతో చెలగాట మాడుతోందని మీకు తెలుసా? ఇకనైనా ఆ శీర్షిక ఆపి వేస్తారని పత్రిక ద్వార మనవి చేస్తున్నాము. మా మొర ఆలకించే నాథుడు లేడా?

పి. [illegible]. ప్రసాద్, (మహబూబ్‌నగరం).

వ్యాసాలు

ఈ మధ్య ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో వచ్చిన ఇందుమతీ పట్నాయక్‌గారి వ్యాసం "కాన్వెంటు చదువులే మంచివి" చదివిన తర్వాత ఈ ఉత్తరం వ్రాయాలని పించింది. మామూలు పాఠశాలల్లో చదివే పిల్లలు బండబూతులు మాట్లాడతారనీ, కాన్వెంటులో చదివే పిల్లలు మాట్లాడరనీ ఆమె వ్రాశారు. పాఠశాలల్లో పిల్లలు మాట్లాడే బూతులు తెలుగులో ఉంటాయి. కాన్వెంటులో చదివిన పిల్లలు మాట్లాడే బూతులు ఇంగ్లీషులో ఉంటాయి. భాష మాత్రమే తేడా. తెలుగులో ఎన్ని రకాల బూతులున్నాయో అన్ని రకాలు ఇంగ్లీషులో ఉన్నాయి. అవి వాళ్ళు నిస్సంకోచంగా ఉపయోగిస్తుంటారు. పబ్లిక్ స్కూల్స్‌లో చదివిన వాళ్ళలో పచ్చి బూతులు మాట్లాడేవాళ్ళు మా కాలేజీలో ఉన్నారు. పైగా వాళ్ళు మాట్లాడే ఇంగ్లీషు వింటుంటే నవ్వు వస్తుంది. తుంచి, తుంచి మాట్లాడతారు. అందువలన కాన్వెంటులో చదివి పిల్లలు స్వచ్ఛంగా మాట్లాడతారని, బూతులు మాట్లాడరని అనుకోనటం పొరపాటు.

మత విషయాల్లో విశాల దృక్పథం ఉండాలని ఆమె వ్రాశారు. ఆ విషయంలో భారత దేశానికెంత విశాల దృక్పథం ఉందో జగమెరిగిన సత్యం. వారణాశి జానకీదేవిగారు వ్రాసిన దానిలో తప్పేమీ లేదు. నిజమే! కాన్వెంటులో చదివిన పిల్లలకు క్రిస్మస్ గురించి తెలిసినంతగా శ్రీరామ నవమి గురించి తెలుసా?


రావు, (విజయవాడ).

* * *

ఇందుమతీ పట్నాయక్‌గారి "కాన్వెంటు చదువులే శ్రమమైనవి" అనే వ్యాసములో కాన్వెంటు చదువులను ఆకాశానికి ఎత్తివేసినారు. మంచిదే కాని ఇంకా ఆగ్రహావేశాలు తగ్గించుకొని తెలియని వారికి అందు ఉండే లాభములను తెలియ జేయవచ్చును. అట్లుగాక ఎలిమెంటరీ విద్యను, ప్రభుత్వ అధికారులను ఆ విధముగా వ్యాఖ్యానించుట చాలా శోచనీయం. వారు ఎక్కడో పురాతన కాలంలో ఉన్నారు. వారికి అనుభవము ఉన్న పూర్వాశ్రమంలో ఎయిడెడ్ రోజులు కావివి. ఎంతైనా కాకా హోటల్‌లోని పది పైసల టీతో పోల్చుట చాల విచారించ దగ్గ విషయం. "అధికారులు సరిగా తనిఖీచెయ్యరు. ఇనస్పెక్టరు రేపు వస్తాడనగా ఈ రోజు ఆ వెల అటెండెన్స్ అంతా వేస్తారు." అవే మాటలు వారికి ప్రస్తుత ఎలిమెంటరీ విద్యా విధానము తెలియక, కాన్వెంటు మోజుచేత అలా అన్నారు. ఎలిమెంటరీ స్కూల్లో చదివే పిల్లలు బూతులు తిట్టుకుంటారంటే, ఎంతవరకు సమంజసమో ఆలోచించండి. ఈ రోజుల్లో పూసల చట్రాలు నల్ల బల్లలు, ఆటస్థలములు లేని స్కూళ్ళు లేవే లేవని వారికి తెలియదు పాపం! గ్రామాలలో ప్రాథమిక ఉపాధ్యాయులు, పాఠశాలలు వారు అనుకున్నంత హీన స్థితిలో లేవు. వారు వ్రాసిన వ్యాసము అసహజంగా ఉంది.

వి. మాణిక్యాంబ, (ఉప్పుగల్లు)

టికెట్టు
ఒకటికి
ఒక రూపాయి
మాత్రమే



రు. 2 లక్షలు గెలుపొందండి

మీ రూపాయి ఒక మంచి కార్యమునకు వినియోగించండి
అదే మీకు అదృష్టం తెచ్చి పెట్టవచ్చు!

డ్రా తేదీ: 30-3-1969

ఆరోగ్య సాంఘిక సంక్షేమ పథకములకు, కష్టనివారణకు నిధిసేకరణకై నడుపబడు
ఎనిమిదవ రాఫిల్

నేడే మీ టికెట్టును కొనండి

ప్రధాన పోషకులు: హెచ్. ఇ. ఖండూభాయ్ కే. దేశాయ్
ఆంధ్రప్రదేశ్ గవర్నరు

పోషకులు: 1. శ్రీ కే బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు

ఛేర్మెన్:
శ్రీ మహమ్మద్ ఇబ్రహీం అలీ అన్సారి
ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి

వైస్ ఛేర్మెన్
1. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి 2 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్య మంత్రి
3. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

ఆనరరీ శక్రటరీ:
ఠాకూర్ వి. హరిప్రసాద్
స్పెషల్ ఆనరరీ ఫస్ట్‌క్లాస్ మేజస్ట్రేట్

ఛేర్మెన్, పబ్లిసిటీ కమిటీ:
వీ కృష్ణస్వామి అయ్యంగార్ I.A.S.
ప్రభుత్వ ప్రత్యేక శక్రటరీ

ఆనరరీ ట్రెజరర్:
పి సీతాపతిరావు
జనరల్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

టికెట్లు ఆంధ్ర రాష్ట్రములోని జిల్లా కలెక్టర్ల కార్యాలయము లన్నింటిలో లభించును.
ఆకర్షణీయమైన షరతులమీద ప్రైవేట్ ఏజెంట్లు కూడా పాల్గొనవచ్చును.

ఇతర వివరములకు:

ఆనరరీ శక్రటరీ, ఆంధ్రప్రదేశ్ వెల్ ఫేర్ ఫండ్

లక్ష్మీభవన్, ఫతేసుల్తాన్ లేన్, నాంపల్లి, హైదరాబాద్—1.

తంతి: "WELFARE" ఫోన్: 44091

అభివృద్ధికరమైన ప్రగతియే - ఆంధ్రరాష్ట్ర సంక్షేమనిధి ఏకైక లక్ష్యము

ముగ్గురు మూర్ఖులు

మన దేశంలో, సంఘంలో వాతావరణంలో చాలా ఘోరాలు జరుగుతున్నాయి. అవి జరుగుతున్నవని చాలామందికి తెలుసును. కాని వాటిని మిగిలిన వాళ్ళకు అంటే తెలియని వాళ్ళకు చెప్పవలసిన విధంగా చెప్పటం ఒక విద్య. అది అందరికీ రాదు. చేతయిన వాళ్ళు రచయితలు. చలం, భరద్వాజ, కుటుంబరావు గారి కథల వుద్దేశమూ అవి సాధించిన ప్రయోజనమూ అదే. గత పది సంవత్సరాలలోనూ ఆత్మవంచనా, పరవంచనా బాగా పెరిగిపోయినవి. ప్రజలలో, ప్రభుత్వంలో కూడా. మళ్ళీ విప్లవ రచయితల మీద ఒక కొత్త బాధ్యత పడింది. మీ పత్రికలోని "ముగ్గురు మూర్ఖులు" శీర్షిక ద్వారా కొందరికన్నా మళ్లీ కనువిప్పు కలుగుతుందని ఆశిస్తున్నాను.

చల్లపల్లి రాంప్రసాద్,(గుంటూరు)

ఒకవారం విపరీతం

ఒక వారం విపరీతాలు పేపరు చదవని వాళ్లకి విపరీతాలుగానే ఉంటాయి మరి. (ఏదో నాకూ ఆర్నుగ్రి మిత్రులకీ తప్ప). అందులో "స్త్రీలు ఉపయోగించే గర్భనిరోధక సామగ్రివలన పురుషులు దాదాపు తమ పురుషత్వాన్ని కోల్పోతున్నారని వారు నపుంసకత్వం పొందే ప్రమాదం కూడా ఉందని" ఎవరో ఒక "జీనియకాలజిస్టు" అన్నారని

ఉత్తరాలు

ప్రకటించారు. కాని ఈ సిద్ధాంతం తప్పు. అసలు నపుంసక్‌గా ఉంటేనే మొగాడు విజృంభించగలడు గానీ, ఆడది ఏమాత్రం నిరుచుక పడినా మొగవాడు జంకుతాడు. సరిగ్గా ఈ విధంగానే జరుగుతోంది. గర్భనిరోధక సామగ్రి వాడటం వలన, ఇక ఏ పరిస్థితుల్లోనూ గర్భం రాదని స్త్రీలు విజృంభిస్తున్నారు. దాంతో, ఇటువంటి విజృంభణకి అలవాటులేని పురుష పుంగవులు జంకి, విఫలులవుతున్నారు. దీన్ని వీళ్ళు నపుంసకత్వం కింద పరిగణించి, అది స్త్రీలు వాడే మందుల ప్రభావమని భావిస్తున్నారు. (ఇది నా స్వంతం కాదు. రెండు నెలల క్రితం ది స్టేట్స్‌మన్ పేపరులో ఒక క్వాలిఫైడ్ డాక్టరు వ్రాశింది. ఆయన పేరు మరచిపోయినందుకు విచారిస్తున్నాను.)

అయినా జీనియకాలజిస్టు ఎవరండీ? ఓహో, గైనకాలజిస్టు కొచ్చిన పాట్లా! హబ్బ! హబ్బ!! ఏం విస్తేరండీ పాలాక్షుడుగారూ, మీ కివే మా జోహార్లు—

సి. వి. రాంబాబు (భువనేశ్వర్)

* పాలాక్షుడు 'విట్టు' (?) వేసినట్లు కనిపించదు. ఛాంబర్ ట్వెంటియత్ సెంచురీ డిక్షనరీలో ఈ రకం ఉచ్ఛారణ యివ్వబడి ఉంది. —సం॥

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 21—2—'69

కీలకనామ సం॥ ఫాల్గుణమాసం శుద్ధ పంచమి

సంపుటము : 61 సంచిక : 26

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
'భలే అబ్బాయిలు'లో కె. ఆర్. విజయ

పై వారమే ప్రారంభం

కొత్త సీరియల్ నవల

ఏది సత్యం?

ఏద సత్యం?

రచన

శ్రీమతి ఆనందారామం



మేము ఎప్పుడూ వేటి మీాదే బ్రతకాలం టూవా?
చైనాని ప్రేమించు
కాశ్మీర్ మనదే
పాక్ ప్రజలు
సంతాపం
అమెరికా
చైనా
రష్యా
అమెరికా
రష్యా
చైనా
పీడకలలు

శ్రీకృష్ణ

భారత రాజకీయవాదుల అర్హతలు ఏమిటి ?

యూనియన్ కార్బయిడ్, స్టాండర్డ్ ఆయిల్, జనరల్ మోటార్స్ — ఇవన్నీ చాలా పెద్ద కంపెనీలు. వీటిని నడిపే అధికారులు ఎంతో కష్టపడి ప్రస్తుతపు పదవులని ఆక్రమించారు. భారతదేశం పెద్ద దేశం. ఇంత పెద్ద దేశాన్ని నడిపేవారి సామర్థ్యం ఇంకా ఎంత ఉండిఉండాలి ?

తగిన శక్తి సామర్థ్యాలు లేనివారు ప్రభుత్వాన్ని నడపకుండా చూడగలిగిన పరీక్ష ఏర్పాటుచెయ్యటం అవసరం.

కాని, జరుగుతున్నది ఏమిటి ? అధికారం సంపాదించుకున్న పార్టీవారు తప్ప మరెవరూ మంత్రులు (వగయిరా) అయ్యే అవకాశం లేదు కదా ? ఈ పార్టీలో కొందరు తెలివికలవారు, కొందరు మందమతులు, కొందరు చిన్నవారు కొందరు వయసు మళ్ళినవారు ఉంటారు—అంతే !

పదవుల ఎన్నికసంగతి అలా ఉంచండి, శాసనసభ్యుల ఎన్నిక ఎలా జరుగుతోంది ? వీరిని ఎన్నుకునేవారు రాజకీయపార్టీల కమిటీలవారు. ఈ కమిటీలలో కూర్చునేవారు కాంగ్రెసువారయితే అహంకారంగల గాంధీ టోపీవారు ; జనసంఘం, సోషలిస్టులు అయితే ఏదో నిరాశతో బాధపడుతున్న శుష్క ముఖాలవారు. ఎన్నిక అయినవారి అర్హతానిచూసి ఎన్నుకోరు. వారి కులం ఎన్నివోట్లకి పనికివస్తుందా అని ఎన్నుకుంటారు. వారు ఎంతడబ్బు ఖర్చు పెట్టగలరా అని చూసి ఎన్నుకుంటారు.

అసలు పరిపాలన, ప్రభుత్వం అనే మాటలకి సరయిన అర్థం ఈ ఎన్నిక సంఘాలవారికి తెలిస్తే కదా ఇతరులని సరిగ్గా ఎన్నుకొనటానికి. సరే, సభ్యుడు ఎలెక్షన్లో గెలుస్తాడనుకోండి—అధికార పక్షం వాడయితే మంత్రికావచ్చు ; లేదా పరిపాలనతో ఏ సంబంధమూలేని వెనుక బెంచిమీద కూర్చుని కాలక్షేపం చెయవచ్చు. అంతగా అదృష్టం పడితే ఏదో బృందంతో ఉచిత విదేశయాత్ర సంపాదించుకోవచ్చు తన కొత్త యజమానులకి సేవచేస్తూనే పాత యజమానులని ఒకకంట కనిపెడుతూ ఉండాలి.



తమిళనాడు ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ ము. కరుణానిధి.

వరప్రసాదం

కొంతకాలం తపస్సు తర్వాత ఆశించిన వరం దక్కుతుంది. మంత్రి పదవికి 'అర్హుడు' అవుతాడు. ఉదాహరణకి ఆరోగ్య శాఖ మంత్రి అవుతాడే అనుకోండి. అది ఎంత పెద్ద బాధ్యత! ఈ శాఖ మంత్రి చేతికింద వందల ఆసుపత్రులు, వేల క్లినిక్‌లూ, వేనకివేల డాక్టర్లు, నర్సులు ఉంటారు. వాటినేకాక పెద్ద ఆకలికల మందుల పరిశ్రమని గమనిస్తూ ఉండాలి. మంత్రి అయిన వారం రోజుల్లో ఏళ్ళకింద తయారు చేసిన ప్రణాళికల భారాన్ని వహిస్తున్నట్లు గ్రహిస్తాడు. పదిహేను రోజుల్లో ఇంకా ముందు చేసిన తప్పులకి బాధ్యుడనని గ్రహిస్తాడు. నెలరోజుల

ఉన్నాక దీనినంతా నమ్మవచ్చు కూడా!

పోనీ ఈ ప్రమాదాలని ఎలాగో తప్పించుకుని తన ఉద్యోగంలోని సాధకబాధకాలని అర్థం చేసుకొనటానికి ప్రయత్నిస్తాడనుకోండి; ఎంత గట్టి వాడయినా ఈ పనికి కనీసం ఒక సంవత్సరం తీసుకుంటాడు కదా? ఇంతలో కష్టాలు ఎదురయితే అర్థం చేసుకొనటానికి చాలా కాలం పట్టవచ్చు.

ఉక్కు — ఆరోగ్యం

ఆరోగ్యశాఖ మంత్రి కార్యక్రమాలలో కొన్ని ముఖ్యమయినవి — తమ నియోజక వర్గం వారిని తరచు కలుసుకొనటం, బహిరంగంగా జరిగే విందులలో పాల్గొనటం, విలేఖరులతో మాట్లాడటం, డాక్టర్లు, నర్సులు మొదలయిన వారిని కలవటం, మందుల పరిశ్రమ వారిని గమనించటం, ప్రభుత్వపు సలహా సంఘాలు మొదలయినవాటితో చేరటం — వీటితోనే పుణ్యకాలం కాస్తా గడిచిపోతుంది. ఒకవేళ కాస్త తెరపి దొరికినా ఉక్కు జాతీయం చెయ్యటం వంటి ఆరోగ్య సమస్య కోసం ఏదో బిల్లు మీద వోటింగు జరగవలసి వచ్చి ఆ అవకాశం కూడా పోతుంది.

ఉద్యోగంలో ఉన్నన్ని సంవత్సరాలూ అన్ని వ్యవహారాలనీ అధ్యయనం చేస్తాడు; అయన నియోజక వర్గం వారు అతనంటే విసిగిపోయి అతన్ని గెలిపించరు. కాని, అయనకేమీ దిగులు లేదు. వెంటనే ఎక్కడో ఒకచోట రాయబారిగా నియమిస్తారు.

శ్రీమతి గాంధీగారి మంత్రివర్గాన్నే తీసుకోండి. అందులో ఎందరి పేర్లు, ముఖాలు ప్రజలకితెలుసు?

కాశ్మీరీలు భారతీయులు కాని...

రాజా కరణసింగ్ కాశ్మీరు దేశస్థులు. ప్రతి కాశ్మీరీ భారత పౌరుడే, కాని ప్రతి భారతీయుడూ కాశ్మీరీకాదు — ఇదిఒక విచిత్రమయిన సత్యం. అందుచేత ఏ భారతీయుడూ కాశ్మీరంలో ఆస్తికొనటానికి వీలులేదు. ఈయన యాత్రలశాఖ మంత్రి. విలాసయాత్రల అభివృద్ధి ఆయన బాధ్యత. అందుకనే అయన తెగ విలాసయాత్రలు చేసేస్తున్నారు. ప్రపంచంఅంతా పర్యటిస్తున్నారు.

ఆటలు

పరిశీలన మాత్రమే - విచారణ కాదు

నాలుగునెలల క్రితం మెక్సికోలో భారతదేశం తన ప్రపంచ చాంపియన్ షిప్ బిరుదుని పోగొట్టుకుంది. దీని వల్ల కలిగిన కోపతాపాలు తగ్గిపోయి ఉండాలి, ఈ పాటికి, భారత హాకీ భవిష్యత్తుపట్ల శ్రద్ధకలవారందరూ ఇప్పటినుంచే 'మనం ఎలా మంచి జట్టుని తయారుచెయ్యాలి' అనే ప్రశ్నకి సరయిన సమాధానం తెలుసుకుని తదనుగుణంగా ప్రవర్తించాలి. వోడిపోయి వచ్చిన జట్టుమీద కోపంతెచ్చుకుని లాభంలేదని ఇంతకిముందే అన్నాను. మనం గుర్తించవలసిన నగ్నసత్యం — ప్రపంచంలో ఆటస్థాయి బాగా పెరిగిపోతూ వస్తున్నదని

మెక్సికోలో ఒలింపిక్స్ జరిగినప్పుడు భారత బృందాలన్నిటికీ నాయకుడుగా వెళ్ళిన రాజాభలీంద్రసింగ్‌కూడా ఈ సంగతినే నొక్కిచెప్పారు. భావిలో మన స్థానాన్ని మనం నిలబెట్టుకోవాలంటే మరింత కృషి అవసర మన్నారు ఇంత పెద్ద అధికారి చెప్పినదానిని మనం తేలికగా కొట్టిపారవెయ్యలేము. 'ఎవరిది తప్పు' అనే శుష్కవాదంమీద కాలం వృథాచెయ్యటం మానుకోవాలి.

అందుకనే ఆల్ ఇండియా కవున్సిల్ ఆఫ్ స్పోర్ట్స్ సభ్యుడు— కార్యదర్శి అయిన శ్రీ కె జి ప్రభు చేసిన ప్రకటన హర్షదాయకంగా ఉన్నది: హాకీ వోటమిని పరిశీలించటానికి వేసిన కమిటీ కేవలం పరిశీలనా సంఘం మాత్రమేననీ విచారణ సంఘం కాదనీ ఆయన నొక్కిచెప్పారు. (రాజా భలీంద్రసింగ్ విచారణ జరపటం న్యాయం కాదన్నప్పుడు శ్రీ ప్రభుకు ప్రకటన చేశారు రాజా భలీంద్రసింగ్ చెప్పినది మరొకటి ఏమిటంటే, స్పోర్ట్స్ కవున్సిల్‌వారు హాకీ ఫెడరేషన్‌వారితో అన్ని విధాలా సహకరించాలని.)

ఈ కమిటీలో ఎందరో మాజీ ఒలింపిక్ కాప్టెన్‌లు ఉన్నారు. వీరు మంచిచెడ్డలని బాగా అర్థం చేసుకుని చక్కటి సూచనలు చెయ్యగలరు. గతంలో జరిగిన తప్పులని శిక్షించటం కాదు మనకి కావలసినది. ముందు అవసరం అయ్యే సంస్కరణలు, మార్పులు ఏమిటని.

రాజా భలీంద్రసింగ్ ప్రవీణ్ కుమార్ పోటీపట్ల తగినశ్రద్ధ తీసుకోలేదని అన్నారు. ఇది శోచనీయమయిన ప్రకటన. 'త్రో' పోటీలలో ప్రవీణ్‌కుమార్ నెగ్గకపోతే మరింత కృషి, తరిఫీదు అవసరం అవాలికాని 'అశ్రద్ధ' అనే ఆరోపణ చెయ్యటం న్యాయంకాదు. ఏమయినా మన ఆటగాళ్ళుకూడా ఇటువంటి ఆరోపణలకి తావు ఇవ్వకుండా చూసుకోవాలి.

— కె. ఎస్. నరసింహన్



న్యూఢిల్లీ లేఖ

అశోకా అతిథులసంఖ్య

ఆయనది గొప్పవ్యక్తిత్వం. ఢిల్లీలోని ప్రభుత్వరంగం హోటళ్లన్నీ వారి అధీనం లోనే ఉన్నాయి. ఆయన అధికారంకింద (ఉదాహరణకి) అశోకా హోటలులో వచ్చి ఉండేవారి సంఖ్య ఎలా పెరిగిందో త్వరలో పార్లమెంటు తెలుసుకుంటుంది.

ప్రస్తుతం ఢిల్లీలో పాన్ అమెరికన్ కంపెనీవారికింద ఒక హోటలు నడుస్తోంది బొంబాయిలో మరొకహోటలు పెడ్తారుట ఆ కంపెనీవారు. బొంబాయిలో టి. డబ్ల్యు. ఏ. కంపెనీవారు ఒకహోటలు పెడ్తారు. రాజాగారి కిందఉన్న ఎయిర్ ఇండియాకూడా కొన్ని హోటళ్లు పెడు తుందిట.

జంబోక్లబ్

యూరప్‌లో 'జంబోక్లబ్' అనే సంస్థ ఒకటి ఏర్పడింది. దానిని 10 పెద్ద విమానాల కంపెనీలవారు నిర్మించారు. దీని ఉద్దేశం ఏమిటంటే—పెద్ద విమానాలని నడపటం. వాటి వివిధభాగాలని తనిఖీ చెయ్యటం మొదలయినబాధ్యతలని ఒక్కొక్క విమానం కంపెనీ స్వీకరిస్తుంది.

ఒక పెద్ద విమానం వెల సుమారు పదహారు, పదిహేడు కోట్లు ఉండవచ్చు. ఇది ఏకారణంచేత నయినా సర్వీసులో లేక పోయినట్లనే ఇతర కంపెనీలలో ఎవరో ఒకరు (జంబోక్లబ్బు సభ్యులు) ఒక విమానం అప్పు ఇస్తారు. ఏ యాత్రికుడికీ ఇబ్బంది ఉండదు. (ఒక విమానంలో 300 – 500 మంది పడ్తారు కాబట్టి ఇటువంటి సర్వీసు తక్షణం జరగకపోతే ఎంత ఇబ్బంది కలుగుతుందో గ్రహించ వచ్చు!) ఈ పద్ధతి దూరపుమాపుగల రాజాగారికి నచ్చలేదు. ఉన్నసామగ్రిలో వైవిధ్యం తగ్గించేబదులు ఎక్కువ చేస్తున్నారు. ఇండియన్ ఎయిర్లయిన్స్ కార్పొరేషన్‌కి డచ్ ఫోక్కర్లు, బ్రిటిష వయికవుంట్లు, ఫ్రెంచి కారావెల్‌లు ఉన్నాయి. ఎయిర్ ఇండియాకి ఒకేరకం విమానాలు ఉన్నాయి (బోయింగ్) ఈ పద్ధతి ఎందుకో అయ్. ఎ. పి. కి పనికి రానట్లుంది. ఏ విమానం కొనాలీ అన్న విషయమయి పెద్ద తర్జనభర్జన జరుగు తోంది.

తటస్థదేశం కర్తవ్యం

ప్రస్తుతం భారతదేశం తటస్థదేశం. భారత దేశంలోని విమానం కంపెనీ విమానాలన్నీ కాపిటలిస్టు దేశాలలో తయారవు తున్నాయి. అందుచేత రష్యాలో తయారయిన విమానాలని కొనటం ఎంతయినా అవసరం.

అంతేకాదు—హైందవ తత్వవేత్తల ప్రకారం కాలం అన్నది అల్పమయిన విషయం. రష్యా తలుచుకున్నప్పుడే, రష్యా మనకి కావలసిన విమానాలు ఇవ్వగలిగి నప్పుడే వాటిని తీసుకుంటాము:

రష్యా విమానాలు కొంటే మరొకలాభం ఉంటుంది. విమానాలని ఇక్కడ సర్వీసు చెయ్య నవసరంలేదు. వాటిని రష్యాకే తీసుకు వెళ్లవచ్చు.

ఇంకా మరొక చిన్నలాభంకూడా ఉంది. అదేమిటంటే—రష్యా త్వరలో విమానాల మోడల్నే మార్చివేస్తుంది. అందుచేత పాతవిమానాలకి స్పేర్‌పార్ట్సులు కొననవసరం లేదు. వాటిని వదలగొట్టించుకోవచ్చు.

వీటిని రూపాయలతో కొనవచ్చుకాబట్టి మనకి ప్రయాస తక్కువ.

శ్రీ డాంగే ఆనందం

అన్నిటికన్నా ముఖ్యం శ్రీ డాంగేవంటి పురోగాములకిది ఎంతో ఆనందాన్ని చేకూరు స్తుంది:

తింటేగాని రుచితెలియదు. వ్యాపారంలో కొతాదార్లకి ఏది నచ్చుతుందో దాన్నే ఇవ్వాలి. మాస్కోకివెళ్లే కమ్యూనిస్టేతరు లలో ఎంతమంది రష్యాలోచేసిన విమానా లలో వెడుతున్నారో రాజా కరణసింగ్‌గారు పరిశీలించి చూడాలి.

రాజాసాహెబ్‌గారు బోయింగ్ విమానాలనే ఎందుకు కొనిపించరాదు?

అది కుదరదు! ఎందుకంటే, ఇప్పటికే ఎయిర్ ఇండియాకి అన్నీ బోయింగ్ విమానాలే ఉన్నాయి. మళ్లీ బోయింగ్‌లనేకొంటే సర్విసింగ్ తేలిక అయిపోతుంది కదా?

ఈరకం నాటకంలో శ్రీ కామరాజుని ఒకపాత్ర వెయ్యమంటున్నారు. తమ తర్వాత ఎవరూ సవ్యంగా అధికారంలోకి రాకుండా శ్రీ నెహ్రూ డిప్యూటీనాయకుల పదవులని సృష్టించారు. ఆయన కుమార్తె శ్రీమతి గాంధీ మూడు డిప్యూటీ నాయకుల పదవు లని సృష్టిస్తారని పుకార్లు. శ్రీ కామరాజు గారిని ఏవిధంగా మభ్యపెట్టి మంత్రి తంత్రంతో తొలిపిస్తారో! ●

ఓం। తత్। సత్।



సుఖ జీవిత సేవ

"సిద్ధ వైద్యమహిమ"

సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి

'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

వల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్లు, గజ్జి (చర్మసంబంధము) పొడలు గల చోట్లలో తిమురు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పుపడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతివ్రేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము లందు వల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టపడుట, చూచుటకు వినుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) మాత్ర, లేహ్యము రు. 11/- తపాల ఖర్చు రు. 2-50

8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 5/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధ డాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు


5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)

అన్నదమ్ముల అఘాయిత్యం

తమ ప్రవర్తన తమ తండ్రి మోహంచాద్‌కి బొత్తిగా నచ్చక, కేక లేసినందువల్ల జై కిరన్, రాంకాన్‌వారే అనే అన్నదమ్ములిద్దరూ చేరి తమ తండ్రిని కత్తితో పొడిచేశారట. ఈ చర్యను వారించబోయిన 18 ఏళ్ల తమ తమ్ముణ్ణి కూడా పొడిచి పారిపోయారట. పోలీసులకు దొరికేశారు. వీళ్ళు మహాకవి భారవి (భారవేనా తండ్రిని చంప బోయినవాడు) కన్నా వో వాలుగాకు లెక్కువే చదివారు. ఈ ఢిల్లీలో జరిగింది.

ఘరానా హత్య!

ఢిల్లీలో 24 ఏళ్ళ సుభాష్ అనే అతను పట్ట పగలు కత్తి పుచ్చుకుని పూతంగా రోడ్డుమీద [illegible]



ప్రకటించి, అంత మందీ చూస్తుండగా ఆ వ్యక్తిని పొట్టలో పొడిచి చంపేశాడట. ఇద్దరు పోలీసులు ధైర్యంగా అతని మీదకు లంఘించి పట్టుకున్నారట— హత్య అయిపోయాక.


ఆగ్రహం-ప్రతీకారం?

తిరువనంతపురానికి చెందిన చెరువైక్కోల్ అనే వూళ్ళో గోవిందపిళ్లె అనే ఆయన తన భార్యకూ — భార్య చెల్లెలి భర్తకూ అక్రమ సంబంధం వున్నట్టు గ్రహించి, భార్య యింట్లో లేని సమయంలో ఇంటికి నిప్పంటించి, ఇంటితో తనూ కాలి బూడిదయిపోయాడట. ప్రతీకారానికి అవకాశం లేని ఆగ్రహం స్వనాశనం కోరుతుందంటారు పెద్దలు.



టు విప్రాలు

లండన్‌లో ఓ వ్యాపారి తను చంద్రమండలంలో స్థలాలను సరసమైన ధరలకు కొన వుత్సాహ పడుతున్నట్టు ప్రకటించి, తన సెక్రటరీని ధరల వివరాలు కనుక్కోమని పురమాయించాడట. ఇది నవ్వులాట కాదనీ, చంద్రుని మీద మానవుడు నివసించడం కొన్ని సంవత్సరాలలో జరిగే తీరుతుందనీ కనుక యిప్పుడు అయితేనే స్థలాలు చౌకగా వుంటాయనీ చెప్పి— ఒకప్పుడు హవానాలో స్థలాలు కొన్నవారు వాటిని అమ్మి కుబేరు లయ్యారనీ ఆయ నన్నారట.




దైవోపహతుడు

అమర్‌సింగ్ అనే 30 సంవత్సరాల వ్యక్తి తన భార్య తను నవమానపరచిందన్న చింతనతో మీద కిరసనాయిలు పోసుకుని అంటించుకున్నాడట. మంట ఆరంభించాక ఒళ్ళు మంట పెట్టి అంగారం పుట్టి పరుగెట్టి, రోడ్డు పక్కనున్న వో గుంటలో దూకాడట. మంట ఆర్పుకుని, తనని తరుముకు వస్తున్న పోలీసుల కందకుండా పారిపోబోయాడట. అయినా పోలీసులు పట్టుకుని ఆయన మీద "ఆత్మ హత్య కేసు" బనాయించారట— ఇంతకన్నా దురదృష్టం వుంటుందా—

ధన్య జీవి

తిరుపతి సుటీలో ఎలకల బాధ భరించలేక ఓ పిల్లిని పెంచుకుంటే ఆ పిల్లి దేముడు పలుకునే పల్వెట్ పరుపు వేసిన బంగారు వుయ్యా



లలో ప్రవచించిందట. చక్ర పొంగలి, ఆపిల్, ద్రాక్ష పళ్ళు, బాదంపప్పులు ఆ పిల్లి స్వాహా చేసిందట. ధన్య జీవి కదా అది!

భార్యమీద పగ

తిరువనంతపురానికి చెందిన పూజప్పురై అనే గ్రామంలో ఏడుగురు పిల్లల తండ్రి గంగాధరన్‌కి అతని భార్యకూ ఒక్క నిముషం కూడా పడేదికాదట. ఒక నాటి పోట్లాటతో ఆమె తన పిల్లలను తీసుకుని అన్నగారింటికి వెళ్లిపోయిందట. దాంతో గంగాధరన్ భార్యమీద పగబూని, వాళ్ళు వుత్సవం చూడడానికి గుడికి వెళ్లిన సమయంలో వాళ్లింట్లో దూరపడి దోసెల పిండిలో విషం కలిపి వచ్చేశాడట. అతని భార్య చల్లమ్మ దోసెలు వేసి పెట్టితే తినిన ముగ్గురు పిల్లలు చనిపోయారట. నాలుగో పిల్ల చావు బ్రతుకుల మీద వుంది— [illegible]

శ్రీమతి కోరెట్టా స్కాట్ కింగ్



శ్రీమతి కోరెట్టాస్కాట్ కింగ్.

[ఇటీవల శ్రీమతి కోరెట్టా కింగ్ తమభర్త కీర్తిశేషులైన మార్టిన్ లూథర్ కింగ్ తరఫున నెహ్రూ ఎవార్డ్‌ని తీసుకున్నారు.]

ఆమె నెమ్మదిగా వంగి సమాధిమీద ఒక ఎర్రగులాబీ ఉంచింది. వంగినప్పుడు ఆమె [illegible] ఉన్ని పెద్ద [illegible] సమాధి [illegible] తాకాయి. ఆమె [illegible] నిలబడింది. అప్పుడు ఆమె గాంభీర్యానికి, ప్రతీకగా [illegible] కనిపించింది. [illegible] అంతా నిశ్శబ్దంగా ఉంది. కొన్ని గజాలదూరంలో [illegible] చిన్న పిల్లలూ [illegible] ఉన్నారు. [illegible] పెద్దలూ ఉన్నారు. కాని, ఎవరూ కదల లేదు. శ్రీమతి కోరెట్టా స్కాట్‌కింగ్ [illegible] డా. మార్టిన్ లూథర్ కింగ్ [illegible] మహాత్మాగాంధీ సమాధివద్ద [illegible] సమర్పిస్తున్నారు...

ఆమె సమాధి ప్రదక్షిణం చేసి, చెప్పులు తొడుక్కొని 'మార్టిన్ లూథర్‌కింగ్ జిందాబాద్! మహాత్మాగాంధీ జిందాబాద్!' అనే నినాదాలమధ్య ప్రత్యేకంగా ఏర్పరచిన షామియానాలో వెళ్ళి కూర్చున్నారు.

అక్కడ మహాత్మాగాంధీ, మార్టిన్ లూథర్‌కింగ్‌ల బొమ్మలురెండూ ఉన్నాయి. ఎందరో ఉపన్యాసకులు శ్రీ కింగ్‌ని, ఆయన నీగ్రోలకి చేసిన సేవని ప్రశంసించారు. శ్రీమతి కింగ్ అంతా నిశ్శబ్దంగా విన్నారు...

తర్వాత ఆమె లేచి తమ ఉపన్యాసం చేశారు. తామూ, తమభర్తా పదేళ్ళక్రితం భారతదేశానికి ఎలా వచ్చారో, వచ్చినప్పుడు తమ ఇద్దరి మానసిక పరిస్థితి ఎలాగ మారిందో చెప్పారు. (శ్రీ కింగ్ అన్నారు అప్పుడు: 'తక్కిన దేశాలకి యాత్రికుడిగా వెడతాను; భారత దేశానికి తీర్థయాత్రికుడిగా వస్తున్నాను.') నీగ్రో ఉద్ధరణ ఉద్యమానికి గాంధీగారి సిద్ధాంతాలు ఎలా తోడ్పడ్డాయో చెప్పారు...

విజ్ఞానభవన్ సమావేశానికి ఆమె లేత నీలం డ్రెస్‌లో వచ్చారు. ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీ పసుపు రంగు చీర కట్టుకు వచ్చారు. శ్రీమతి కింగ్ ఉపన్యాసంలోని ప్రతిమాటా శ్రోతల హృదయాలని కదిలించి వేసిందంటే అతిశయోక్తి కాదు. కరతాళధ్వనులు నిండు అయిదు నిముషాలు మోగాయి. ఇంతలో మరొక వింత! పయిన బాల్కనీ నుంచి ఇంపయిన సంగీతం విన పడింది. ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు కొందరు గిటార్ వాద్యంతో బాటు 'వుయిషల్ ఓవర్‌కమ్' అనే భక్తి గీతాన్ని పాడటం మొదలు పెట్టారు; శ్రీమతి

— [illegible]

[illegible]

[ఈ భక్తి గీతాన్ని నీగ్రోల హక్కుల ఉద్యమానికి వినాదం చేశారు కే. కే. కింగ్. 1961లో పెర్మాలో ఆయన పాడి నప్పటి నుంచీ నీగ్రో భక్తి గీతం అయిపోయింది ఇది. దాని అనువాదం ఇలా ఉంటుంది.

[సత్యమే మమ్మల్ని విడుదల చెయిస్తుంది
సత్యమే మమ్మల్ని విడుదల చెయిస్తుంది
ఒకనాడు సత్యమే మమ్మల్ని విడుదల చెయిస్తుంది

ఒకనాటికయినా మనం జయిస్తామని
నా గుండెలోతుల్లో అనిపిస్తోంది.
మాకెందుకు భయం!
మాకెందుకు భయం!
ఈ నాడు మాకెందుకు భయం?
ఒకనాటికయినా జయిస్తామని
నా గుండెలోతుల్లో అనిపిస్తోంది.]

శ్రీమతి కింగ్ తల్లి తెల్లజాతి వనిత. తండ్రి ఒక నీగ్రో. ఆమె 1927లో జన్మించారు: మార్టిన్ లూథర్‌కింగ్‌తో ఆమె వివాహం 1953లో జరిగింది. వారికి నలుగురు పిల్లలు కలిగారు.

ఆమెకి సంగీతంలో మంచి ప్రవేశం ఉంది. ఆమె భర్త హత్య అయినప్పుడు అధ్యక్షుడు జాన్సన్ ముందు ఆమెకి టెలిఫోన్ ద్వారా సానుభూతి తెలిపి మరీ అధికార ప్రకటన ద్వారా తమ విచారాన్ని తెలిపారు. 'ఒకదేశం అధ్యక్షుడు నాకు ఇలా ఫోన్ చెయ్యగలిగారంటే, ఆ దేశంతో ఉండటం నాకు గర్వంగా ఉంది. ప్రెసిడెంట్‌గారికి నా ధన్యవాదాలు!' అన్నారు ఆమె అప్పుడు.

1966లో అమెరికాలో తెల్లా అధిక ప్రజాదరణ అందుకొన్న వనితగా ఎన్నిక అయ్యారు.

ఈ సంవత్సరం మార్చి 16 న ఆమె లండన్‌లోని సెయింట్ పాల్స్‌లో ప్రసంగించ నున్నారు. అక్కడ ప్రసంగించే ప్రథమ వనితామణి ఆమెయే.

భర్త మరణించినప్పటి నుంచీ ఒక వెంట్రజాలపాటు నీగ్రో ఉద్యమ కార్యక్రమాలలో తీవ్రంగా ఉండి, ఆయన జీవిత చరిత్ర [illegible] సంకల్పించారు శ్రీమతి కింగ్. అమెరికా రాజకీయాలలో [illegible] సంపాదించుకోవాలనే ఆశలేదు.

డా॥ వై. నాయుడమ్మ

కేంద్రచర్మ పరిశోధనసంస్థ (మద్రాసు) డైరెక్టర్ డా. యలవర్తి నాయుడమ్మగారు చర్మ సంబంధమైన పరిశోధనల్లోను, చర్మ పరిశ్రమకి సంబంధించిన అనేక విషయాల్లోను చాల సంవత్సరాలనుంచి విశేషమైన కృషి చేస్తున్నారు. 1952 నుంచి ఈసంస్థలో ప్రయోగశాలల రూపకల్పనలోను, నిర్మాణంలోను ప్రధానపాత్ర వహించారు. తోలు సరుకులు ఎగుమతివల్ల మనదేశానికి విదేశ మారకద్రవ్యం విరివిగా లభిస్తోంది. అందువల్ల ఈరకం ఎగుమతుల్ని అభివృద్ధి చెయ్యడంలో కూడా డా. నాయుడమ్మగారి కృషి ఎంతైనావుంది. వీరి పరిశోధనా ఫలితాలు సుమారు 250 వ్యాసాల్లో ప్రచురించారు. అనేకమంది వీరి దర్శకత్వంలో పి. హెచ్. డి. డిగ్రీ తీసుకున్నారు. కొత్తపద్ధతులు కనిపెట్టినందుకు వీరికి ఇన్‌వెన్షన్స్ ప్రమోషన్ బోర్డువారు అనేకసార్లు నగదు బహుమానాలిచ్చారు. 1965లో బరోడాయూనివర్సిటీవారు డా. కె. జి. నాయక్ బంగారు పతకం యిచ్చారు.



డా. నాయుడమ్మజననం 1920 లో. బెనారెస్ యూనివర్సిటీలో బి. యస్. సి., లెహై యూనివర్సిటీ (అమెరికా)లో పి. హెచ్. డి. డిగ్రీతీసుకున్నారు. నార్తాంప్టన్ (ఇంగ్లండ్)లోని లెదర్ టెక్నాలజీకళాశాలతో కూడా వారికి సంబంధాలున్నాయి.

మనదేశంలోను, విదేశాల్లోను తోలు పరిశ్రమకి సంబంధించిన అనేక కమిటీలలో డా. నాయుడమ్మ గారు పనిచేశారు. తోలు పరిశ్రమకి సంబంధించిన రసాయన శాస్త్రవేత్తల అంతర్జాతీయ సంఘం ఎక్జిక్యూటివ్ కమిటీలో సభ్యులు లెదర్ టెక్నాలజీకి, రసాయన శాస్త్రానికి సంబంధించిన అనేక విదేశ సంఘాలలో సభ్యులు, కామన్‌వెల్త్ సైంటిఫిక్ కమిటీలో భారత వర్గానికి నాయకులుగా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సందర్శించారు. ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయసంస్థ (ఎఫ్. ఎ. ఓ.) వారి సలహా దారుగా అనేక దేశాల్లో పర్యటించారు. భారతప్రభుత్వానికి ప్రతినిధి వర్గం నాయకులుగా 1968లో యుగోస్లావియా వెళ్లారు.


డా. నాయుడమ్మగారు మద్రాస్ విశ్వవిద్యాలయంలో ఆనరరీ ప్రొఫెసర్‌గా కూడా వుంటున్నారు.

తోలంటే చాలా మంది చిన్న చూపు చూడవచ్చు. కాని మనకున్న తోలుసంపదని శాస్త్రీయంగా వినియోగించుకుంటే విదేశీ మారక ద్రవ్యం విశేషంగా సంపాయించేందుకు అవకాశాలు చాలా వున్నాయి. యిందుకు దోహదం చేస్తున్న డా. నాయుడమ్మగారి కృషి ప్రశంసనీయం.

—డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

ఏనుగ గుర్రం పోటీకథ



అనువాదం
తిరుమల రామచంద్ర

ఒకసారి నరవాహన దత్తుడు ఉద్యానవనంలో విహరిస్తుండగా ఇద్దరు రాజకుమారులు కనిపించారు. వారు అశ్విని దేవతలలాగ మహాసుందర రూపులై వున్నారు. వారిద్దరినీ చూస్తూ రాజు చూపు సంతోషాశ్చర్యాలతో నిశ్చలమయి పోయింది.

"ఎవరు మీరు? ఎక్కడివారు?" అని ప్రశ్నించాడు. వారు తమ ముఖచంద్రులతో వెన్నెలలు వెలారుస్తూ అతనికి నమస్కరించి ఇలా మనవిచేశారు.

"దేవ, మేమిద్దరం దేవరను దర్శించడానికే వచ్చాము. మా యిద్దరికీ గుర్రం వేగంగా వెళుతుందా, లేక ఏనుగు వేగంగా వెళ్తుందా అనే విషయమై వివాదం కలిగింది. మాది సంపదలకు నిధి అయిన వైశాలికా నగరం. దానిని వంశమడనే రాజు పాలించేవాడు. అతడు గొప్ప కీర్తిమంతుడు. మేమిద్దరం అతని పుత్రులం. లక్ష్మీప్రాప్తికి మూలమైన వంటి వారం. నాపేరు రుచిరదేవుడు, వీడు నా తమ్ముడు, పేరు పోతడు. మా ఇద్దరికీ ఒక చెల్లెలుంది. ఆమె పేరు జినేంద్రసేన. ఆమెవల్ల మా వంశం రత్నదీప శిఖతో వెలిగినట్లు వెలుగుతున్నది.

"నాకు సకల లక్షణయుతమైన ఏనుగున్నది. దానిపేరు శేషి. వాయువుకు కూడా వేగంలో శిక్షణివ్వడానికి బ్రహ్మ సృష్టించాడా అన్నట్లు వుంటుంది. నా తమ్ముడు పోతనికి ఒక మంచి గుర్రం వుంది. అది వేగంలో గరుత్మంతుని లాంటిది. దాన్ని చూస్తే, జగత్తును ప్రదక్షిణం చేయడానికి వేగమనేదే ఆకారం ధరించిందా అన్నట్లు తోస్తుంది. ఈ రెండింటిలో ఏది వేగంలో గెలుస్తుందనే విషయమై మాలో మేము పందెం వేసుకొన్నాము. నీవు సర్వమూ తెలిసిన వాడివి. కనుక ఈ విషయంలో ప్రమాతగా (నిర్ణేతగా) వుండాలి. మా నగరానికి దయచేయి, రథమెక్కి వెళ్ళదాం."

నరవాహన దత్తుడు వారి మాటలకు సరే నన్నాడు. మనోరథంలాగ వేగమయిన రథమెక్కి వారితోపాటు వైశాలికా నగరానికి వెళ్ళాడు.

ఆరాజధాని వీధులలో వెళ్ళుతూంటే, నగరవనితలు అతనిని రెప్పవేయకుండా చూచారు మన్మథ దేవుడనని. వారి కంటి చూపులు ఆయనమీద కలువ రేకులు కురిపించినట్లనిపించింది.

నరవాహనదత్తుడు అంతఃపురం ప్రవేశించాడు. రాజకుమారులిద్దరూ అతనిని గొప్పగా సత్కరించినారు. అతడు ఒక రత్నఖచితాసనంపై విశ్రమించాడు. అప్పుడు అతనిని చూస్తే, ఉదయాచల శిఖరమెక్కిన సూర్యుడిలాగ ఉన్నాడు.

అతనికి సపర్య చేయడానికి ఆరాజకుమారుల చెల్లెలు జినేంద్రసేన వచ్చింది. ఆమె ముఖం నిండు పున్నమచంద్రుడు. కనురెమ్మ మొగలిరేకు కొన మీద తుమ్మెదలు కదలాడినట్లుంది. ఆ చూపులతో ఆమె ఏదిక్కు చూస్తే ఆదిక్కు లేడి కన్నులు పోతపోసినట్లు అయిపోతూంది. సిగ్గుతో ముఖం వంచుకొంది. అప్పుడు ఆమె కనుకొలకులనుంచి పడిన కాంతులతో పాలిండ్లు నానావర్ణ విలసితమయి, పూగుత్తులలో తుమ్మెదలు పాడాడినట్లు తోచింది. జినేంద్రసేన ముందుకు వచ్చి అతనికి నమస్కరిస్తున్నప్పుడు మొలనూలు అందంగా మ్రోగింది. అప్పుడు ఆమె సుందరంగా కలకలనినాదం చేసే హంసలున్న నదీ తామరతీగలాగ కనిపించింది.

నరవాహనదత్తుడు జినేంద్రసేనను తేరిపార చూచాడు. ఆశ్చర్యపడ్డాడు. క్షణంలో అతనికి సంతోషమంటే, కామవికారమంటే, వాటివల్ల కలిగేకలత అంటే ఏమిటో పరిచయమయింది. జినేంద్రసేన అతనిని చూచి ఆశ్చర్యపడి తొట్రుపాటుతోనే నమస్కరించింది. నమస్కరిస్తున్నప్పుడు ఆమె చెవిలో అలంకారంగా పెట్టుకున్నకలువలు జారిపడ్డాయి. వాటికేసరాలలాగ ఆమె దేహం పులకరించింది.

నరవాహనదత్తుడు క్షణంసేపు అక్కడ విశ్రమించాడు. ఇంతలో రాజకుమారులు వచ్చారు, ఏనుగను, గుర్రాన్ని పోటీకి సిద్ధం చేశామని చెప్పారు. వాటినిచూడడానికి వెళ్ళాడు నరవాహనదత్తుడు.

తర్వాత విశాలమయిన ప్రాంతంలో ఆడ ఏనుగుకు, గుర్రానికి వేగస్పర్ధ జరిగింది. రెండూవాయువుకన్నా త్వరగా పరుగెత్తేవే. నరవాహనదత్తుడు రెండింటివేగాన్ని పరిశీలించి ఆడఏనుగు కుంభస్థలం మీద విజయోష్ణీషం (విజయసూచకపాగా) పెట్టాడు. గుర్రం పరాజితమయింది.

నరవాహనదత్తుడు ఈ స్పర్ధ తర్వాత అంతఃపురానికి తిరిగి వెళ్ళాడు. రుచిరదేవుడు అతనికి ప్రీతితో ఉపచారాలు చేశారు.

ఈలోగా వత్సరాజుకు తన కుమారుణ్ణి చూడా

నే బుద్ధిపుట్టింది. వెంటనే రాజకుమారుడిని ఒకలేఖ వ్రాసి లేఖహారకుణ్ని నైశాలికా నగరానికి పంపాడు. ఆలేఖహారకుడు వచ్చి లేఖ అందించి "రాజకుమారా, మహారాజులవారు మిమ్మల్ని చూడదలచారు" అని విన్నవించాడు.

ఆమాటలను విని రుచిరదేవుడు అంజలిఘటించి "తమ బానిస ఇంట్లో దేవర ఉన్నట్టే వత్సరాజుల వారు భావించనీ" అని నరవాహనదత్తునితో అన్నాడు. కాని, నరవాహనదత్తుడు తండ్రిభయంతో వెనుదిరిగి పోవడానికి సిద్ధంగా వున్నాడు. అప్పుడు రుచిరదేవుని ఆస్థానం వత్సరాజుకు భయపడినదా అన్నట్టు స్తిమితంగా వుండిపోయింది.

ఇంతలో ప్రతిహారి వచ్చి రుచిరదేవునికి తలవంచి నమస్కరించి ఎవరో చంద్రసారుడనే బేహారి తమ దర్శనానికి వచ్చాడని విన్నవించి ఆబేహారిని ప్రవేశ పెట్టాడు.

చంద్రసారుడు ఆస్థానంలో ప్రవేశించి నమస్కరించి వినయంగా ఇలా అన్నాడు:

"దేవ, యాత్ర అనే దేశంలో కుసుమసారుడనే వణిక్కు వుండేవాడు. ఆయన కుబేరుడితో సమానుడు. అతనికి నేను చాల ఇష్టుడయిన పుత్రుణ్ణి. నాతండ్రి ధనసంపాదనకోసం సముద్రయాత్ర చేయమని నాకు ఆదేశించాడు. నేను సువచనుడనే మిత్రునితోపాటు వోడలో సముద్రం యాత్రకు బయలు దేరాను.

"ధనార్జన తర్వాత మేము తిరిగి వస్తుండగా, పెద్ద ఝంఝూమారుతం చెలరేగి, నా వోడ మరో గట్టు చేరింది. అక్కడిరాజు ధనవాంఛతో నన్ను బందీని చేశాడు. ఈ సంగతి మహీధరుడనే వ్యాపారికి తెలిసింది. అతడు నా కులస్థుడు కావడం వల్ల నన్ను కనికరించి బంధవిముక్తుడ్ని చేయడానికి ప్రయత్నించాడు. అతని మాటలను రాజు విన్నాడు, నా విడుదలకు అంగీకరించి నన్ను వదిలేశాడు. నాకు ఆతనితో స్నేహం ఏర్పడింది. నేను ఆ కులమిత్రుడయిన మహీధరుని యింట్లో చాలకాలం గడిపాను.

"అప్పుడొక వసంతకాలం. లతలు చిగిర్చిపూచాయి. మదించిన తుమ్మెదలు, కోకిలలు కూస్తున్నాయి. నేనొక ఉద్యానవనంలో విహరిస్తున్నాను. చంద్రకాంతిని జయించే ఒక విలాసలలితేక్షణను చూచాను. ఆమె శిఖరుడనే వైశ్యశేఖరుని కుమార్తె అని తెలుసుకొన్నాను. అతనివద్దకు వెళ్లి కుమార్తె నిచ్చి వివాహం చేయవలసిందని కోరాను.

"నాయనా, ఈ అమ్మాయిని నేను దానం చేయడానికి లేదు. పూర్వం జ్ఞాని అయిన ఒక భిక్షువు ఒకడు నా హితంకోరి, 'ఈ అమ్మాయి నీకు క్షేమం కలిగించేదికాదు. నీవు ఈమెకు వివాహం చేయవద్దు. మాతామహునితో చేయించు'అని చెప్పాడు. అందువల్ల నేను కన్యాదానం చేయను. ఈమెను సింహళ ద్వీపంలోని మాతామహ గృహానికి పంపుతున్నాను. నీవూ అక్కడికి వెళ్లు" అన్నాడు. ఆమెను వోడ ఎక్కించి సింహళ ద్వీపానికి పంపాడు.

"ఆమె బలీయమైన కర్మ అన్నట్టుగా పెద్దగాలి వీచి ఆమె పయనిస్తున్న వోడ విరిగింది. ఈ సంగతి శిఖరశ్రేష్ఠికి తెలిసింది. పుత్రీవియోగం దుఃఖం అతనిని ముంచెత్తింది. బంధుమిత్రులు అతనిని వూరడించారు. అతడు దుఃఖంతో ఎండిపోసాగినాడు."

నేను నా మిత్రునితో పాటు సింహళ ద్వీపానికి వెళ్లే వోడ ఎక్కాను. దక్షిణ దిక్కుగా బయలుదేరాను. దురదృష్టవశాత్తు సముద్రంలో నా వోడ కూడా పగిలింది. నేను వోడ పలకనొకదానిని పట్టుకుని గట్టు మీదికి ఒక వనభూమిని చేరాను.

ఆ సముద్ర తీరారణ్యం చాలకాలం తిరిగాను. తిరుగుతూ తిరుగుతూ మతంగాశ్రమం చేరాను. అక్కడ ఒక నదీతీరంలో తిరుగుతుండగా, శివార్చనాపరురాలయిన ఒక కన్య కనిపించింది. ఆమె కాంతి ఆశ్రమాన్ని వెల్లి, యవ్వనపు దర్పంవలె, చంద్రుని సంపూర్ణకళవలె, రూపవు విచిత్రతవలె వుంది. అలాటి ఆమెనుచూచి ఆశ్చర్య పడి ఆ తపోవనంలో ప్రవేశించాను.


మతంగాశ్రమంలో మతంగముని వృద్ధకన్యక ఉంది. ఆమె పేరు యమున. శివార్చన చేస్తున్న కన్య ఎవరని ఆమెను ప్రశ్నించాను. ఆమె చమత్కారంగా మాట్లాడడంలో సరస్వతి. తనదంతకాంతులతో పుణ్యాన్ని వెలువలికి వెళ్లబోస్తున్నదా అన్నట్టుగా ఇలా అన్నది:

"పుత్రా, ఈమె శిఖరుడనే వైశ్యపుంగవుని కుమార్తె. వోడ పగిలి ఈ సముద్రంలో పడిపోయింది. మతంగముని ఈమెను కాపాడాడు. ఈ సుందరిని మతంగముని తన పుత్రిలాగ రక్షిస్తున్నాడు. ఈమె ఎప్పుడూ శివపూజ చేస్తూ వుంటుంది. సముద్రతీరంలో దొరికింది గనుక ఈమెకు వేల అని పేరు పెట్టాము."

అప్పుడు నేను ఆమెను గుర్తు పట్టాను. ఆమె నన్ను చూచి అందంగా నవ్వింది. సంతోషపు గట్టున మన్మథుడు ఉదయించడంతో ఆమె దేహలత చలించి పోయింది.

మతంగముని కన్యక యమున దివ్యదృష్టితో గిరాన్ని చూచింది "పుత్రా, ఈమె నీకు పూర్వ జన్మలోను ధర్మపత్ని పేరు సులోచన" అంటూ, ఆమెను తన కుమార్తెను దానం చేసినట్టు నాకు దానం చేసింది.

అప్పుడు మతంగ ముని నాతో ఇలా అన్నారు: 'పుత్రా, ఈమె పూర్వ జన్మంలో విద్యాధర వనిత. ఈమెకు జలక్రీడలంటే చాల యిష్టం. అందువల్ల ఒకమారు ఒక నదిలో జలక్రీడలాడుతూంది. ఆ నదిలో ఒక ముని తపస్సు చేస్తున్నాడు. అతనికి ఈమె దేహం తగిలింది. "నీవు మానుషివి అయిపో" అని



అతడు శాపమిచ్చాడు. తర్వాత, దయతలచి, నీతో సమాగమం కలుగుతుందని, పిదప, నీకు కూడా దుస్సహమైన వియోగం కలిగి, నరవాహనదత్తుని దర్శనంతో శాపాంతమవుతుందని చెప్పాడు ఎవడైతే వైశాలికా నగరంలో గుర్రం, ఏనుగుల వేగాన్ని నిర్ణయిస్తాడో, వాడే భావివిద్యాధరపతి నరవాహదత్తుడు. నీవు పూర్వజన్మలో శివార్చన కోసం పూవులు తీసుకొని వెళ్ళుతూ ఏదో పొరపాటుతో పాపం చేశావు. అది కూడా, నరవాహనదత్తుని దర్శనంతో నశిస్తుంది.''

నేను మతంగముని హితవు విన్నాను. ఆమెను ముమహూర్తంలో పాణిగ్రహణం చేసుకొని, మా నగరానికి బయలుదేరాను. మహోదధి తీరం చేరాను. ఆమెను వోడ ఎక్కించి నేను ఎక్కబోయాను. ఇంతలో నా కర్మబలమా అన్నట్టు పెద్దగా గాలులు

...బృహత్కథామంజరి

వీచి, ఆ నావ సముద్రంలో కొట్టుకొని పోయింది.

అప్పటి నుంచి ప్రియావియోగంతో తపిస్తూ, వెర్రివాడిలాగా కేకలు వేస్తూ, ప్రలపిస్తూ, పగలే రాత్రి అనే భ్రాంతితో దేశమంతా తిరిగాను. వోడ పగిలి పోవడంవల్ల దూరమైపోయిన నా మిత్రుడు సువచనుడు కాకతాళీయంగా నాకు కనిపించాడు. వియోగంతో కాలిపోతున్న నాతో ''మిత్రుడా నీ ప్రియురాలు మాకు సముద్రతీరంలో కనిపించింది. దుఃఖంతో వుంది. స్పష్టంగా మాట్లాడలేదు'' అన్నాడు.

''మహారాజా, మిత్రుని మాటవిని నేను మీ వద్దకు వచ్చాను. నరవాహనదత్తుని దర్శనంతో నా శాపం పోతుందని ముని మొదట్లోనే చెప్పారు గనుక వచ్చాను. ఇప్పుడు నరవాహనదత్తుని దర్శనంతో నా శాపం క్షీణమయింది. నా ప్రియురాలిని చూడగోరుతున్నాను''అని అంటూ ఆ సార్థవాహుడు నరవాహనదత్తునికి రుచిరదేవునికి నమస్కరించి వెళ్ళిపోయాడు. తర్వాత ప్రియురాలిని కలుసుకొన్నాడు. నరవాహనదత్తుడు చంద్రసారుని కథ విని ఆశ్చర్యపడ్డాడు.

పిదప రుచిరదేవుడు తన చెల్లెలు జినేంద్రసేనను నరవాహనదత్తునికిచ్చి వివాహం చేశాడు. నరవాహనదత్తుడు తనముందు ముందు పొందబోయే విద్యాధర రాజ్యపు సిద్ధవలెవున్న జినేంద్రసేనతోపాటు రుచిరదేవుని ఆడఏనుగునే అధిరోహించి కౌశాంబికి బయలుదేరాడు. దారిలో మగధాధిపతి అతనిని తన పట్టణానికి ఆహ్వానించి సత్కరించారు. తర్వాత కౌశాంబి చేరి తండ్రి వత్సరాజుకు భార్యతోపాటు నమస్కరించాడు.

నరవాహనదత్తుడు తర్వాత తన భార్య మదనమంచుక అంతః పురానికి వెళ్ళాడు. ఆమెకు జినేంద్రసేన వృత్తాంతం విని ఈర్ష్య,కోపం పొంగిపోయాయి. ఆమె కళ్ళు ఎర్రబడిపోయాయి. నరవాహనదత్తుడు తన ఉష్ణీషం కిందికి తాకేట్టు ఆమెకు రహస్యంగా నమస్కరించి, ఆమెను శాంతపరచి, విలాసంగా నవ్వేట్టు చేశాడు. ఆమె ప్రసన్నురాలై అకస్మాత్తుగా అతనిని కౌగలించుకొని, ఆ ఆనందంతో కళ్ళు మూసుకొంది. లావణ్యనది వంటి మదనమంచుకను సేవిస్తూ, అమృతాభిషేకం చేసుకున్నవాడిలాగ హాయి అనుభవించాడు.

ఒక ప్రత్యూష సమయం. కమలవనాలు వికసించి వున్నాయి. కమలవనాలకాంతి ఆకాశమంతా వ్యాపించిందా అన్నట్టు సంధ్యారుణిమ అలుముకొంది. తన నుంచి విడిపోయిన కమలినిని చూడడానికా అన్నట్టు రక్తుడైన సూర్యుడు ఉదయపర్వతం ఎక్కాడు.

ఆ సమయంలో నరవాహనదత్తునికి అంతఃపురం సమీపంలో ఆర్తనినాదాలు వినిపించాయి. ''ఏమిటీ ఏడుపులు? పెడబొబ్బలు?''అని మిత్రుడు గోముఖుణ్ణి ప్రశ్నించాడు.

గోముఖుడు చాలసేపు సంకోచపడుతూ కాలి వేళ్ళతో నేలను గోకుతూ కన్నీటి చూపులతో ఇలా అన్నాడు:— ''మిత్రుడా, మదనమంచుకాదేవి రత్న పర్యంకంలో రాత్రిశయనించి వుంది. కంటికి కనిపించని ఏదోభూతం ఆమెను ఎత్తుకుపోయింది.''

గోముఖుని మాట విని నరవాహనదత్తునికి దుఃఖం ముంచుకు వచ్చింది. దుఃఖంతో రెప్పలార్పకుండా మిత్రుణ్ని చూచాడు. ''హా! ప్రియే! ప్రేమసుభగే! ఎక్కడికి వెళ్ళావు? మాట ఈ'' అంటూ ప్రలపించాడు. ప్రియురాలిని ఎవరో అపహరించుకొనిపోతే, ఏమీ చేయలేక పోయాననే మనోవికారంతో కోపం, దుఃఖం అతనిని పెనవేసుకొన్నాయి.

అంతఃపురంలో మదనమంచుక లేనందున అతనికి అంతా శూన్యంగా కనిపించింది. నర్మోక్తులతో కేళీ విలాసాలతో ప్రియురాలిని సమాధాన పెట్టడంలో తనకు తోడయిన వినోదపు చిలుకలను కూడా కన్నీటి చూపుతో చూడలేక పోయాడు.

(ఇంకా ఉంది)



[illegible]

ఎస్. వి. రామారావు

ఆంధ్ర సచిత్రవారపత్రిక పాఠకులకి శ్రీ ఎస్. వి. రామారావు పేరు సుపరిచితమే! వీరు కొన్ని నెలల క్రితం అమెరికా వెళ్ళిపోయారు. బోస్టన్ వద్ద (టఫ్ట్స్ యూనివర్శిటీలో) చిత్రకళలో కృషి చేస్తున్నారు. ఇటీవల శ్రీ రామారావు గారి బొమ్మలు కొన్ని 'పానుంటో' వారి చిత్రపటి ప్రదర్శనలో పెట్టారు. వాటిని ఎందరో చూసి కొనియాడారు.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన 'క్రిస్టియన్ సయన్స్ మానిటర్'లో ప్యాట్రీషియా బోయడ్ విల్సన్ రామారావు తమ 'ఏబ్‌స్ట్రాక్ట్' చిత్రాల ద్వారా మబ్బులు, నదులు, వాటి కదలికలు, వానాకాలపు [illegible], నాట్యం చేసే అమ్మాయిల లాలిత్యం, తెల తెలవారుతుండగా పంటకి లేచే పొగలు— వాటిని స్ఫురింపచెయ్యగలరన్నారు.



బోస్టన్ నుంచి వచ్చే 'సండే హెరాల్డ్ ట్రావెలర్' పత్రికలో శ్రీ రామారావు చిత్రాలని 'రెండు, మూడుసార్లు చూడవచ్చు'నని కారన్ శ్రైబర్ రాశారు 'ఈ స్థాయి' చిత్రకారుడిని బోస్టన్‌లో చూడటం చాలా అరుదని కూడా రాశారు.

తెలుగు నాటకసమితి

తెలుగు నాటక సమితి, అకౌంటెంట్ జనరల్ కార్యాలయము, హైదరాబాదు, ద్వాదశ వార్షికోత్సవాన్ని 31—1—1969 తేదీన రవీంద్ర భారతిలో ప్రారంభిస్తూ, ముఖ్య అతిథిగా విచ్చేసిన, ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల శాఖామాత్యులు శ్రీ శీలం సిద్దారెడ్డి, నాటక రంగంలో తెలుగు నాటక సమితి చేస్తున్న కృషిని అభినందించారు. సమితి పన్నెండు సంవత్సరాలుగా పని చేస్తూండడం పట్ల సమితి యొక్క ప్రారంభం, ప్రగతి, గణుతింపదగినవన్నారు. ఆర్థిక విషయంలో సమితి తన కాళ్ల మీద నిలవటానికి ప్రయత్నం చేయాలని, ఎప్పుడైనా ప్రభుత్వ సహాయం కోరడం సమంజసమని సెలవిచ్చారు.




బెంగుళూరులో భారత్ ఎలక్ట్రానిక్‌లోని ఆంధ్రమహాసభవారు తమ దశమవార్షికోత్సవ సందర్భంలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకి సన్మానం చేస్తున్నప్పటి దృశ్యం.

చెన్నపురి ఆంధ్రవిద్యార్థి సమితి వార్షికోత్సవం

చెన్నపురి ఆంధ్ర విద్యార్థి సమితివారు తమ సంస్థ మొదటి వార్షికోత్సవాన్ని జనవరి 26 వ తేదీన డాక్టర్ చల్లా రాధాకృష్ణశర్మ అధ్యక్షతన జరుపుకున్నారు.

సమావేశానికి వివిధ కళాశాలల తెలుగు విద్యార్థి, విద్యార్థినులు, తెలుగు శాఖాధిపతులు, అనేకమంది పుర ప్రముఖులు విచ్చేశారు. సమితి అధ్యక్షుడు శ్రీ టి. పెద్ద కృష్ణ సభికులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి వార్షిక నివేదికని చదివారు. శ్రీయుతులు రాధాకృష్ణశర్మ, చిన్ని కృష్ణయ్య, కోదండరామయ్య, బి. ఎస్. ఆర్. కృష్ణ మొదలగువారు ఉపన్యసించారు. వినోద కార్యక్రమాలలో డాక్టర్ ఏ. పి. రంగా యోగాసన, ఇంద్రజాల ప్రదర్శనలు, వేదగాయకులు బాల సుబ్రహ్మణ్యం, కామేశ్వరరావు, బెంగుళూరు లత విన్పించిన లలిత సంగీతం ప్రేక్షకుల్ని ముగ్ధులని చేశాయి. శ్రీమతి సరోజినీదేవి బహుమతులని పంచి పెట్టారు.

(ఆ. వి.)



జమ్మూకాశ్మీరు సాంస్కృతిక బృందం ఇటీవల బందరులో ప్రదర్శన లిచ్చింది. ప్రదర్శనానంతరం కృష్ణాజిల్లా కలెక్టర్ సతీమణి శ్రీమతి మణి శాస్త్రి బృందంలోని గాయనీమణికి బహుమతిని యిస్తున్న దృశ్యం.

ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

వి. ఎస్, సికింద్రాబాదు

స్త్రీలు పురుషులు, పెద్దగా చదువుకున్న వారుకూడా తమ తమ వ్యక్తిత్వం కోల్పోయినవారికి, అవినీతి పరులకు మీ సలహా ఏమిటి ?

జీవిత పోరాటంలో అవసరాలకి బానిసలయిన వారినా మీరు వ్యక్తిత్వం కోల్పోయిన వాళ్ళనేది? ఏం చేయమంటారు వాళ్ళని. బ్రతకాలి కదా.

టి. వి. ఆర్. కలకత్తా

సమాజంలో హద్దుమీరే భారతనారిని ఏం చెయ్యాలండీ.

పూర్వంలో ఉప్పు పాతర వేసేవారని వినికిడి!

వి. ఆర్ జి. పి, బాగల్లు

నాకు కంటిలో మెల్ల ఉంది. పోవడానికి మందులున్నావా ? సులోచనములున్నావా ? దయచేసి బదులు వ్రాయండి.

మెల్లకి ట్రీట్‌మెంట్ ఉంది. ప్రముఖ కంటి వైద్యుని సంప్రదించండి. అవకాశాలున్న ఈ రోజుల్లో ఎందుకు అశ్రద్ధ చేయాలి?

టి. ఎల్. ?

రామలక్ష్మిగారూ నిజం తెలిపి తెలియనట్లు నటించేవారిని...

బ్రతక నేర్చిన వారనాలి.

మిమ్మలను దూషించే పత్రికలని చదువుతుంటే మీ మీద అభిమానము తగ్గుతూంది...

తుమ్మితే వూడే ముక్కులాగా ఉంది మీ అభిమానం!

ఎస్. కటకం

భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చి ఇరవైయొక్కఏళ్ళు పూర్తయినా నాపెళ్ళికి మాత్రం మా తల్లిదండ్రుల దగ్గిరనుంచి యింకా స్వేచ్ఛ రాలేదు. ఇది చాలా శోచనీయం కదూ ?

తెలుసా, దానికి తోడు ఆర్థిక స్వాతంత్ర్యము లేకపోతే ఎన్నాళ్లయినా బానిసత్వం తప్పదు.

కులం, గోత్రం అంటూ ఈ నాటి యువతీ యువకుల జీవితాల్ని సర్వనాశనం చేస్తున్న మీలాంటి తల్లితండ్రులని ఏమనుకోవాలి ?

అవ్వాకావాలి బువ్వాకావాలనే మనస్తత్వంతో గొంతెమ్మ కోరికలతో నేలవిడిచి సాముచేసే మీలాంటి యువతరపు తల్లితండ్రులనండి. తప్పేముంది?

వి. వి. ఎల్. ఎమ్, భీమవరం

పిల్లల తండ్రి అయి ఉద్యోగం అంటే పనంటే విముఖత చూపే సోమరిపోతుని ఏమనాలి? ;

సోమరిపోతూ అడుక్కుతినేవాడి తమ్ముడే. వదిలించుకోవడం కష్టం.

ఎల్. వి. ఆర్. అనంతపురం

పుస్తకాలు గొప్పకి కొంటారు. చదువరు. ఇలాంటివారినేం అనాలి?

కస్తూరి మోయు గార్దభములంటేనేం?

పి. హెచ్. ఎమ్., ఖమ్మం

మీ సీరియల్‌లో చాలా వర్ణనలు ఉన్నాయి. తల పగిలిపోతూంది. చాలా అసహజ వర్ణనలు అవి...

లేకుంటే కథని 'కట్టె కొట్టె తెచ్చె' అని చెప్పి ముగించమన్నారా ఏం?

ఇ. పి. ఆర్, హైదరాబాదు

ఆంగ్లంలో వార్తలు చదివే జ్యోతికారత్నం స్త్రీ అని నేనూ, పురుషుడని నా స్నేహితుడూ వాదించుకుంటున్నాం.

జ్యోతికారత్న స్త్రీయే.

వి. ఏ. కాతేరు

ఫోటో జర్నలిస్టుగారూ, పాఠకులకు మీరిచ్చే సమాధానాలు గ్రంథాలలో చదివిన విషయాలను ముచ్చటిస్తారా? లేక స్వానుభవంతో చెప్తున్నారా?

మీ ప్రశ్నలు పుస్తకాల్లో ఉంటే వాటి సమాధానాలూ ఉండేవి! చదివినవీ, స్వానుభవమూ, లోక జ్ఞానము అన్నీ మిళాయించి—ఎప్పటికెయ్యది ప్రస్తుతం అన్నట్టు సమాధానాలిస్తాననుకోండి.... ఆదాంగారూ.

ఏ. పి. ఆర్, నెల్లూరు

హవ్వ! ఇదేం పాడుబుద్ధులు తల్లి ఎంత జగమెరిగిన బ్రాహ్మడేనా జంధ్యం తీసి వేస్తారా ? 'యజ్ఞోపవీతం పరమం పవిత్రం'...

'పరమం పవిత్రంగా' ఉంచగల్గితేనేగా దాని విలువ...అయినా కొన్ని శతాబ్దాల కిందట బసవేశ్వరుడే ఉపనయనం చేసుకోలేదట.....వేసుకోనే లేనప్పుడు తీసిపారేసే ప్రశ్నకి తావేది రావుగారూ.

బి. వి. పి. ఆర్. సిని (బీహార్)

అంతరిక్షంలోనికి యంత్రాలు పంపుతున్న మానవుడు అనంతవాయువుల్లో కలిసిపోతున్న ప్రాణాల్ని జీవం పోయిలేక పోతున్నాడు. కారణం ఏమంటారు రామలక్ష్మి గారూ?

కారణం కాదు వ్యవధి కావలసినది. కొంచెం ఓపిక పట్టండి—ప్రయత్నాలూ చేస్తున్నారని వింటున్నాంగా.

పి. బి. ఎస్. విడవలూరు ఖండ్రిక

అక్కయ్యగారూ మీరిచ్చే జవాబులపై మీ పతియొక్క ప్రభావం ఎంతవరకు ఉంటుంది?

పత్రికలో చదివి వారెప్పుడూ ఏం చెప్పలేదు బాలసరస్వతిగారూ ఈ సారి అడుగుతాను!

జి. కె. కె, మెద్వర్ల

డిటెక్టివు నవలలకిందభాగమున అంకెలు ప్రింటు చేస్తారు? అవి ఏమిటి?

అవి ఫారమ్ సంఖ్యలు, ఎనిమిదో, పదహారో పేజీలు ఒకొక్కసారి ప్రింటు చేస్తారుకదా గుర్తుగా సంఖ్యలు వేస్తూంటారు.

జి. ఎస్. ఆర్. సిబ్‌పూరు


...మీ ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవకూడదని అన్నితెలుగుపత్రికలలో రాస్తాను... నేను మా కాళీభక్త సమాజమునకు సెక్రటరీనికూడా. ఇక్కడి తెలుగువారు నన్ను ఎన్నుకున్నారు...ఆ చెత్త సినిమా ఫోటోలు కూడా వేయవద్దు ...

మీ సుదీర్ఘమైన లేఖ మీ సభ్యతలేమిని ఎలుగెత్తి చాటుతోంది. సిబ్‌పూరాంధ్రులని ఆ కాళీమాతే రక్షించాలి.... కానివ్వండి తాటాకు చప్పుళ్ళకి బెదిరేది కుందేళ్ళు—జి. ఎస్. రావుగారూ, జర్నలిస్టులు కారు.

కె. ఎస్. ఆర్, బొడువాడా

నేను వృద్ధిలోనికి రావడము మాబంధుమిత్రులకు మా ఊరిలోనివారికి ఇష్టం లేనట్టుంది. నేను వారి ఎడల ఎలా ప్రవర్తించవలెను ?


బాగుంది సభపెట్టి తీర్మానించారా ఏం?



ఇప్పుడు సబ్బులలో శ్రీమంత శృంగార తిలకం లక్స్



అంటున్నది సినిమాతార
కాంచన.



కొత్త లక్స్‌లో అమూల్యమైన కొత్త
పరిమళం మరియు అంతర్జాతీయ
కొత్త రూపు గలదు

లింటాస్. LTS. 224 M-140 TL.

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్టమైన ఉత్పత్తి

మోహం

పెద్దిరాజు ఝంపక



'ఎంతైనా మొగుడుకదరా! అది అట్టాగే అంటుందిలే—నువ్వు—ఫో రేపో బస్తాగింజలు కొలిపిస్తానని చెప్పు. ఈ పాతిక తీసుకో. ఇరవై దానికియ్యి. మొత్తం మువ్వ కోటెయ్యకు డొక్క చీల్చేస్తా! ఏటిగట్టు పాకలోకి రమ్మను.'

డబ్బు చేతిలో పడిందంటే చాలు. సుబ్బడు సరస్వతిని తార్చమంటే తార్చేరకం. అందు కనే వాడికి ఇంటిపేరు లేకుండా పోయింది. తార్పుడు సుబ్బడంటే తూర్పుపేటనుండి, తుమ్మక్క మేడదాక అదోరకం 'ఇను ఫ్లెన్సు' తుమ్మక్క అంటే ఎవరోకాదు. తుంగభద్రయ్యగార్ని రోజూ మజాకా చేసే సింగారి. సింగారిమేడ నిజంగా మేడ కాదు. దూళ్ళపాకలో సిమెంటుగది. ఊళ్ళోనాళ్ళంతా పెట్టిన 'నిక్‌నేమ్'లాటిది ఆ తుమ్మక్కమేడ.

ఆ మేడలో వారానికొక్క కోడిని. తింటారు తుంగభద్రయ్యగారు. కోడితోపాటు కోటయ్య తెచ్చిన నాటుసారా సేవిస్తారు — కాదు సేవించేవారు.

ఇక కోటయ్యచేతో వచ్చి మంచినీళ్ళు కూడా ముట్టరు. ఇంతగొడవ జరిగిన తర్వాత కోటయ్యకు తనకు సంధిపొసగటం అసంభవం. కోటయ్య కొంప ఖాళీ చేయా ల్సిందే. ఏదో కావేటి మొహం చూసి— ఛ — కాదు దాని వొళ్ళుచూసి ఇన్నాళ్ళు ఆగారు కాని లేకపోతే వెధవ కోటయ్యని ఆరోజే వోటు హక్కులేకుండా ఊరినుండి తరిమివేసేవారు.

అసలింతకూ కావేటి ఎవరోకాదు. కోటయ్య పెళ్ళాం. తార్పుడు సుబ్బడు న్యాయంగా ఇస్తే ఇరవైరూపాయలు చేర వలసిన గమ్యం. క్లుప్తంగా చెప్పాలంటే భద్రయ్యగారికి చిరుతిండి. మామూలుపరి స్థితుల్లో అయితే నిజానికి తుంగభద్ర య్యగారు తార్పుడు సుబ్బడిచేత కావేటికి కబురు పంపక్కర్లేదు.

అలా—గడువుమీద గానుగెద్దులా పాక దగ్గర తడకవద్ద కొంచెంసేపు తచ్చాడితే చాలు. ఈ లోపు కావేటిచెంబుతో తిన్నగా తప్పదన్నట్టుగా చెరుకుతోటలోకి వెళ్తుంది. తుంగభద్రయ్యగారు మనుషులందరికీ పనులు పురమాయించి కొంచెం సేపటికి చెరుకుతోటలోకి వెడతారు.

అంతే — మళ్ళా ఈలోపు రకరకాల తిళ్ళు తిని ఎప్పుడో కావేటికి పునర్దర్శనం.

దాంతో కావేటికి ఒక అరబస్తా పిడ

కలో (అవి కావేటి చేసినవే), అయిదు పనలాలు బెల్లమే, వాళ్ళావిడకు తెలియకుండా అరజాడీ అవరాయో! అంతగా ఎప్పుడన్నా మరీ గోల పెడితే అయిదో పదో—

ఇవేవీ కావేటికి నిజంగా కూడెడుతున్నాయా అంటే—'లేదు'—అని కావేటి ఖచ్చితంగా చెప్పగలదు. ఐతే మరి 'భద్రయ్య చేతిలో కావేటి కాలెందుకు జారింది' దానికి మొదట్లో కావేటికి అంతు దొరకలేదు కాని తర్వాత తర్వాత తెలిసిపోయింది.

అసలు కావేటేగనక విద్యావేత్తయితే 'దారిద్ర్యానికి ధనంపై మోజు, థర్డ్ క్లాస్ టిక్కెట్టుకు ఫస్ట్‌క్లాస్‌పై మోజు. సైకిలుకు కారుపై మోజు, కారుకు ప్లెయినుపై మోజు, పూరిగుడిసెకు అరంతస్తుల మేడపై మోజు—ఈ మోజే తనకాలు తుంగభద్రయ్య చేతిలో జారేటట్టు చేసిందని చెప్పి ఉండేది. కాని కావేటి చదువుకొన్నది కాదుగా—

కోటయ్య పెళ్ళాం.

'పాలేరు కోటయ్యపెళ్ళాం.'

ఈ మాటే కావేటి మొగుడు దగ్గరకొచ్చిన కొత్తలో ఊరందరి నోట్లోను పిప్పరమెంటులా చప్పరింపబడేది.

కావేటి కాణప్పగారి చెర్లోంచి నీరట్టుకొస్తుంటే కుర్రాళ్ళ దగ్గరనుంచి ముసలాళ్ళదాక కావేటిని కళ్ళతో తాగేసేవారు. కావేటి బిందె నెత్తిమీద పెట్టుకుని కుడిచేత్తో బిందట్టుకుంటే ఊరంతా రోడ్డుకు కుడిపక్కగా నడిచేది— ఎడంచేత్తో పట్టుకుంటే ఊరంతా రోడ్డుకు ఎడంపక్కగా నడిచేది. కావేటికున్న నాలుగు చీరల్లో ఏ చీరకట్టినా ఆ చీరకు అందం వచ్చేది. కొత్తగా కాలవలోకి నీరు పాకినట్టుగా కావేటి వొంపుసొంపులపై చీర అతుక్కుపోయేది. కోటయ్యమాత్రం కొత్తలో కాయకష్టంలోంచొచ్చిన చైవట పెట్టి చీరలు కొనేసేవాడు. అందుకనేమో, కావేటి చీరలంత బావుండేవి!

ఊళ్ళో వాళ్ళలాగే కొత్తలో కావేటి శరీరాన్ని మాత్రమే చూసి మురిసిపోయేవాడు కోటయ్య. కాని తర్వాత తర్వాత కావేటి రక్తమాంసాల వెనక ఏదో బంధం కనిపించేది.

అలాటి వయసులోఉన్న కావేటి వయసులతో ఆడుకొనే తుంగభద్రయ్య చేతిలోంచి తప్పించుకోలేక పోయింది. తుంగభద్రయ్యకు వయసు మళ్ళిన రోజాలవి. అప్పట్లో తుంగభద్రయ్య సరదాగా గుర్రాన్నొకదానిని కొన్నాడు. ఊళ్ళో నాలుగైదుసార్లు రోజా షికారుకు తిరిగేవాడు. భద్రయ్య గుర్రానికి చాల పొగరసేవాళ్ళు ఊళ్ళోనాళ్ళు—భద్రయ్య పెళ్ళానిక్కూడ— భద్రయ్య భార్యమాటల్లో ఎంతో గర్వం తొణికిసలాడేది. నడకలో చాల ఠీవి చూపించేది. ఆవిడ ఠీవినిగురించి ఊరంతా రకరకాలుగా చెప్పుకొనేవారు.

'నాకు టీవిగల ఆడదంటే మాచెడ్డ కసి' అనేవాడు కోటయ్య. ఈమాటన్నప్పుడల్లా కావేటికి భద్రయ్యభార్యను చూడాలనిపించేది.

ఓసారి భద్రయ్యగారింట్లో ముసలమ్మ చచ్చిపోతే ఊళ్ళో వాళ్ళందరికీ పప్పూ పులుసుతో సంతర్పణ పెట్టించాడు. ఆ సందర్భంలో ఏదో పనుందని పాలేరు పెళ్ళాం కావేటికి భద్రయ్యపెళ్ళాం కవురంపింది.

అప్పుడే కావేటి భద్రయ్య ఇంటిని, భద్రయ్య పెళ్ళాన్ని చూసింది. పనిచేసుకునే వాళ్ళు చూడవలసినంత దూరాన్నుండే చూసింది. భద్రయ్య పెళ్ళాంకంటే భద్రయ్య పెళ్ళాం పెట్టుకున్న నగలు నచ్చాయి — కావేటికి అసలాయింట్లో భద్రయ్యకంటె భద్రయ్య పెళ్ళాంకంటే ఆ ఇంటి పడగ్గది నచ్చింది.

'అమ్మగోరూ, ఒక్కసారి గదిసూత్తానండి' అంది కావేటి ఉండబట్టలేక.

భద్రయ్య పెళ్ళాం ముందు మోహం చిట్లించింది. 'సరే, జాగర్తగా చూడు, కాళ్ళు తుడుచుకు లోపలికెళ్ళు' అంది.

జాగర్త అనేపదం కావేటికి అనవసరం అనిపించింది. కాళ్ళు కడుక్కొని చీర కొంగుతో కాళ్ళు తుడిచేసుకుంది.

కావేటి గుమ్మంలోపల అడుగెట్టిందో లేదో—పని పిల్లాకామోసు కాపాలా కుక్కలా గుమ్మందగ్గర నిలబడి కావేటిని చూస్తోంది. కావేటి గదిలో వస్తువులపేర్లు ఒక్కొకటి అడిగింది.

గది సువ్వూరు కావేటి ఉంటున్న దూళ్ళపాకలో మూడో వొంతుంటుంది. పెద్ద బొమ్మగేదెల్లా గదిలో రెండు మంచాలు. వాటిపై పులిచార్లతో ఉన్న వెడల్పాటి దుప్పట్లు. మల్లెపూలాంటి దోమతెర ముసుగు. గదంతా పచ్చగడ్డి పరిచినట్టుగ పచ్చటికార్పెట్టు దానిపై ఉమ్మెత్త పువ్వులాంటి పువ్వులు. కార్పెట్‌పై నడుస్తుంటే కావేటికి కాళ్ళలో చక్కిలిగింత పెట్టినట్టయింది. గదిచుట్టూ ఒకోట్టళ్ళ చాపలు. గదిలో కెళ్ళగానే బొడ్డులోతు నీళ్ళలో దిగినంత చల్లగా ఉంది. గోడకి నాలుగుపక్కలా నాలుగు కుందేళ్ళలా తెల్లటి అందమైన దీపాలు—వాటికి చమురెక్కడ పోస్తార్రా! అని కావేటికళ్ళు పెద్దవి చేసి చూసింది.

పక్కకి తిరిగిచూసి ఒక్కసారి ఉలిక్కిపడింది. తనెత్తు అద్దం కావేటి సిగ్గుపడిపోయింది. బుగ్గలమీద చొట్టలు చూసుకొని పక్కకు తిరిగిపోయింది. పైనున్న శృంగార చిత్రపటాలవేపు అలా చూస్తూండిపోయింది. అందులో కావేటికి పిల్లనగ్రోవి ఓచేత్తో పట్టుకొని రాధ వీపు వెనకనుండి ఎడంచేతి క్రిందుగా రెండోచెయ్యి పోనిచ్చి నిల్చున్న కృష్ణుడు కనిపించేసరికి కావేటికి కోటయ్య గుర్తొచ్చి సిగ్గుపడి పోయింది. పనిపాపతో రేడియో పెట్టించుకొని కొంచెం సేపింది. కావేటికి గదిలో ఉన్నంతసేపూ ఎక్కడో మంచుగుహలో ఉన్నట్టుంది. తనుంటున్న లడికలభవనం గుర్తొచ్చింది. తెగిపోయిన నులకమంచాలు కావేటిని వెక్కిరించినట్టయినాయి. కావేటి భద్రయ్య ఇంటిలో మంచాలవంక మరోసారి చూసింది. 'వీనిపైనే భద్రయ్య, భద్రయ్య పెళ్ళాం పడుకుంటారు' అనుకుందో లేదో తను, తన కోటయ్య ఆ మంచాలపై పడుకుంటే — కావేటి ఆలోచించలేకపోయింది. ఆఖరుసారిగా గదిలో ముసుగుతో మూలనున్న ఐసప్పెట్టెవంక చూస్తూ బైటకు వచ్చేసింది. అంతకంటే ఎక్కువసేపు అక్కడుంటే అమ్మగారిదగ్గరనుండి కేకవస్తుందని తెలుసు.

అంతే, అదంతా కలలా జరిగిపోయింది. నిజంగా రాత్రి కలొచ్చింది. తనూ తుంగభద్రయ్య ఆ మంచంమీదున్నట్టు కావేటి మరునాడు నీళ్ళకెళ్ళేటప్పుడు తుంగభద్రయ్యను వింతగా చూసింది. ఏదో కొత్తగా కనిపించాడు ఊళ్ళోనాళ్ళంతా అంటారు 'భద్రయ్య ఇల్లు చాలా

బాధింబుందగ్ కావేటికి మునుగు తప్పి కొన్ని మంచాలు మళ్లీ ప్రత్యక్షమయాయి. 'వాటికి మనం తగం' అనుకుంది. మరి తుంగభద్రయ్య దొంగచూపులేవిటి?

తుంగభద్రయ్య తొడుక్కున్న సిల్కు చొక్కాలోంచి కనిపిస్తున్న నోట్లకట్ట వంక చూసింది. భద్రయ్య కావేటికి పులిలా కనిపించాడు. భద్రయ్య కౌగిట్లో తనుంటే భద్రయ్య పెళ్లాంతో తనకు సమానహోదా లభించినట్టుగా పొంగిపోయింది. అంతే—

కావేటి కాలుజారింది తనింట్లోనే

తన నులకమంచంపైనే

కోటయ్య లేనప్పుడు

భద్రయ్య కావేటిని మెత్తగా మత్తుగా నలిపాడు. కాని అతని మంచంపైకాదు. అప్పుడు తెలిసింది కావేటికి తను తుంగభద్రయ్య పెళ్లాంతో సమానం కానని. ఏదేమైతేం కావేటి మనసులో భద్రయ్య గది, భద్రయ్యగదిలో మంచాలు అలాగే ఉండిపోయాయి.

కావేటి భద్రయ్య మొహంవంక మళ్లా చాలకాలంవరకూ చూడలేదు. ఈలోపు అతను తుమ్మక్కను తెచ్చిపెట్టుకొన్నాడు.

కావేటి తన తడికల మేడలోనే ప్రసవించింది. అప్పుడు మరోసారనుకుంది. తను భద్రయ్య పెళ్లాన్ని కానని పాలేరు కోటయ్య పెళ్లాన్నని. కోటయ్య అప్పటివరకూ ఇంకా రక్తమాంసాలనే ప్రేమిస్తున్నాడు. కాని ఈ జన్మతర్వాత ఆ రక్తమాంసాలనుకున్న కావేటిమీద విపరీతమైన అనురాగం చూపేవాడు.

కొడుక్కి భద్రయ్యగారిపేరు పెడతానన్నాడు. చిన్నప్పటినుండి వాళ్ల పనిలోనే చేశానన్నాడు. కావేటి ససేమిరా ఒప్పుకోలేదు.

అలాగయితే 'నీపేరు పెట్టు' అని పంతం పట్టి కావయ్య అని పెట్టించాడు. ఓరోజు కావేటి చాపమీద పడుకొని పిల్లాడికి పాలిస్తోంది. కోటయ్య కొడుకు పక్కనే పడుకొని కావేటిని చూస్తూ అన్నాడు.

'కావీ, నువ్వు నాకోసమే పుట్టావు కదూ!'

'లేదు; నువ్వే నాకోసం పుట్టావు' కావేటి సమాధానం.

'పోనీలేయే మన బుడ్డోడికోసం మనిద్దరం పుట్టాం' అన్నాడు నవ్వుతూ

మంచం

కోటయ్య.

కావేటి చేతోత్తో జుట్టు సవరించుకొంటూ అంది.

'మావా! మన కావయ్యను చదివించాలి; ఇప్పట్నించి కూడబెట్టాలి. వేణ్ణీలకు నన్నీళ్లు పోయమంటారు. నేనుకూడ రేపట్నుంచి కూలికొస్తా'నంది.

కోటయ్య కాలుస్తున్న బీడీ నేలకేసికొట్టి 'ఛ ఆ యెదవల కళ్లన్నీ నీమీదే ఉంటాయే, ఈల్లోదు' అన్నాడు.

కాని కావేటికి ఇంటిదగ్గర ఏ పనీ లేకుండాడంటే ఏ తుంగభద్రయ్యమంచాలో గుర్తొస్తాయని భయం. పైగా కొడుకుని చదివించాలి. అలాటిల్లు కట్టించాలి. ఏదేమైతేనేం, కోటయ్యను బలవంతాన ఒప్పించేసింది. కోటయ్య చివరికొక షరతుకొప్పుకున్నాడు. ఆ షరతు ప్రకారం కావేటి కొడుక్కి పాలిచ్చి నిద్రపోబెట్టేంతర్వాత కూలికెళ్తుంది.

కావేటి పదిరోజులు కూలికెళ్లింది. పది రూపాయలు ముంతలో దాచింది. పదకొండోరోజు పిల్లోడిని చీరతో కట్టిన ఉయ్యాలలో పడుకో బెడదామనుకుంది. కాని చాపమీద నిద్రపోతున్న చిన్నకావయ్యను కదప బుద్ధికాలేదు. తడిక తలుపు దగ్గరేసి కూలికెళ్లింది.

తిరిగి వచ్చేసరికి చాపమీద పిల్లోడు లేడు. గాలికి తడిక తలుపు కదుల్తోంది. దూళ్లసాలంతా కంగారుగా తిరిగి ఉలవల దాలిదగ్గర కొచ్చింది. 'కెవ్వుమని' అరిచింది. చుట్టుపక్కల వాళ్లు పరుగెత్తుకొచ్చారు.

దాలిలోపడి మండిపోయిన కొడుకుని చూసి కోటయ్య గుండెలవిసేటట్టు ఏడ్చాడు.

'అయినా పాకటంవొచ్చిన కుర్రాణ్ని అలా పడుకోబెట్టి పోవడమేవిటి' అంది పక్కసాలలో పుల్లయ్యపెళ్లాం. మొత్తం మీద అంతా 'రామ రామ' అన్నారు. కావేటి కోటయ్యలు బెంగతో నాలుగురోజులు సరిగ్గా కూడు తిన్లేదు. గుర్తొచ్చినప్పుడల్లా నోటిలో గుడ్డ కుక్కుకొని కుళ్లి కుళ్లి ఏడ్చేవారు.

అదంతా ఓ కలలా జరిగిపోయింది. కోటయ్యకొడుకు చావునుగూర్చి అంతా మర్చిపోయారు.

'పోనీలేయే మనకుమాత్రం వయసేం మీరిపోయింది ఇక పిల్లలు పుట్టకపోతారా' అన్నాడు కోటయ్య పైమీద కండువాతో కళ్లు తుడుచుకొంటూ.

కాలం విచిత్రమైంది. ఎవరినీ ఎల్లకాలం ఏడుస్తూ కూర్చోనీయదు. అలాగే ఎవరినీ ఎల్లకాలం నవ్వనీయదు — కాని కావేటి జీవితంలో నవ్వుకంటె దుఃఖమే ఎక్కువ ఒలకబోసింది. అలాగని కావేటి అప్పుడప్పుడూ నవ్వటం మానలేదు.

మళ్లా మామూలే.

తుంగభద్రయ్య అప్పుడప్పుడు చిరుతిండి తింటున్నాడు. అయితే కావేటికి తుంగభద్రయ్యమీద మోజు పోయింది. కాని యంత్రంలా ఎప్పటిపనులు అప్పుడు జరిగిపోతున్నాయి. కావేటిలో హుషారు చచ్చిపోయింది. లోకం అర్థమయింది. మళ్లా ప్రసవించింది. ఏకీళ్లా పనిచేయని ఓ పిల్ల పుట్టింది. కాని తుంగభద్రయ్య కన్నీరు పెట్టలేదు. కోటయ్యమాత్రం కుళ్లికుళ్లి ఏడ్చాడు. అప్పుడు కావేటికి మరోసారి తెలిసింది తుంగభద్రయ్య పట్టెమంచంకంటె కోటయ్యగుండె చాల విశాలమైనదని. కాలం గడుస్తోంది.

కావేటికి కొంచెం కొంచెం యవ్వనం సడులుతోంది. కోటయ్య వొళ్లు ఇంకా, గట్టిగానే ఉంది. తుంగభద్రయ్య కమతంలో ముప్ఫైఏళ్లు సర్వీసు పూర్తయింది. ఉంటున్న పాక మారలేదు. కట్టుకొంటున్న గుడ్డ మారలేదు. ప్రమోషను మాత్రం రాకపోలేదు. అదే — పెద్ద పనిలోంచి అంటే పొలంపనిలోంచి తుమ్మక్క మేడలో దూళ్లను చూసుకోవటం లోకి మారింది. ఆ నోరులేని జంతువులపై ఈ నోరులేని కోటయ్య అధికారి.

కోటయ్య ఓరోజు దూళ్లకు చిట్టు పెట్టి ఆలోచిస్తూ చుట్ట నోట్లో పెట్టాడు. అగ్గికోసం తిన్నగా తుమ్మక్క వంట చేసుకొనే పొయ్యిదగ్గరకు వెళ్లాడు. పొయ్యిలో చుట్టపెట్టి వెలిగించాడు. అంతలో తుమ్మక్క పెరట్లోంచి స్నానం చేసి తుండుచుట్ట బెట్టుకొని వస్తోంది. ఇంతలో వీధి తలుపుగాలికి దభాలున మూసుకుంది. తుమ్మక్క కోటయ్యవంక అదోలా చూసింది. కోటయ్య పొగవొదులుత్తూ కళ్లు.

లేని కూతురు గురించి ఆలోచిస్తున్నాడు. తుమ్మక్క చీర కట్టుకుంటుంది. కోటయ్య చుట్ట గుప్పుకుంటూవెళ్ళి వీధి తలుపు తీసాడు.

ఎదురుగుండా తుంగభద్రయ్య గుమ్మంలో చెప్పు విడుస్తున్నాడు. లోపల తుమ్మక్క చీరకట్టుకుంటూంది.

'అక్కడ దూడలు ముట్టెలతో చిట్టు తగలేస్తుంటే ఇక్కడేం చేస్తున్నావ్' అన్నాడు రుసరుసలాడుతూ.

'ఎక్కిపోతనా బాబూ చుట్ట కాల్చుకుంటాని కొచ్చా' అడుగు గుమ్మం బైటపెట్టాడు. కంగారులో తుంగభద్రయ్య విడిచిన చెప్పులు తొక్కాడు.

'యెదవా! కళ్ళు కనిపించటం లేదా? ఏరా' — అంటూ మెడమీద చెయ్యేసి ఒక తప్పు తోసాడు. కోటయ్య గుండె కలుక్కుమంది. ముప్పైయేళ్ళ గానుగెద్దును ముల్లుకర్రతో పొడిచినట్టయింది. ఆరోజు నుండి తుంగభద్రయ్య ఏదో వంకమీద కోటయ్యపై విరుసుకుపడుతున్నాడు — గానుగెద్దుకు ఓపిక పోతూంది. ఓరోజు గానుగెద్దును కొట్టటం కూడ జరిగింది. గానుగెద్దుకు ఓపిక పోయింది. కవతానికి లెక్కలు చూడమన్నాడు ఇంకో కవతంలో చేరతానన్నాడు.

'పోతే—పో— అయిదు బస్తాలు వాడు కున్నావు వాటికి నోటురాసి పో' అన్నాడు. ముప్పైయేళ్ళ సేవకుడు గనుక దయదలచి అప్పుడే కక్కమన్లేదు. ఆ అయిదు బస్తాలు-కోటయ్య ఎక్కడికి పోతాడు? ఆ అయిదు బస్తాలు ఏకవతంలోనైనా ముందుగా తీసికొని తినకపోతే జీవితం జరగదు — పైగా ఈ కవతంలో తనకో ప్రత్యేక స్థానం వుంది. వలుగెక్కడో పొరెక్కడో తాడెక్కడో — ఏది కావాలన్నా బయటవాళ్ళు కోటయ్యదగ్గరకు రావాల్సిందే. ఇదే బావుందనుకున్నాడు మర్నాడు మామూలుగా పనిలో కెళ్ళిపోయాడు.

ఈమధ్యన కోటయ్యకొక చిన్న 'ట్రాన్స్‌ఫర్' వచ్చింది. తుమ్మక్క మేడనుంచి తుంగభద్రయ్య కొడుకు కంట్రాక్టు పని లోకి.

ఈ కంట్రాక్టు పనిలో కొచ్చింతర్వాత కోటయ్య చాలా చిరాగ్గా మారిపోయాడు. దానిక్కారణం తుంగభద్రయ్య కొడుకు. అతనంటే కోటయ్యకు వొళ్ళుమంట. తను చిన్నప్పుడు వొంటిమీద మోసినప్పటికీ, కోటయ్య కోపానికీ కారణం ముఖ్యంగా ఈమధ్య జరిగిన సంఘటన.

కావేటి ఓరోజు కాలవగట్టంబడ వస్తుంటే టెర్లిన్ చొక్కాలోంచి పదిరూపాయలు తీసి చూపించి కన్నుకొట్టాడట. కావేటి తలొంచుకొని ఇంటికొచ్చి ఏడ్చింది. భద్రయ్య ఒకటి రెండుసార్లు కోటయ్య కిమ్మని డబ్బిస్తే కోటయ్యదాకా చేరలేదు. ఈమధ్యన భద్రయ్య కొడుకు గుర్రపు బండిమీద తిరుగుతున్నాడు. మొన్న ఆమధ్య ఊరి చివర అప్పలస్వామి చెల్లెల్ని బలవంతాన బండిలో వేసుకొని ఇంకో యిద్దరు కుర్రాళ్లతో పట్నానికి పోయాడట. ఎప్పుడూ కుర్రగేంగితో పేకాటలాడుతుంటాడు. ఈ మధ్యన తాగుతున్నట్టుకూడా వినికిడి. భద్రయ్య కొంతకాపోతే కొంతన్నా పని చేస్తాడు. అందుకే భద్రయ్య కొడుకంటే కోటయ్యకు ఒళ్ళు మంట.

కొడుక్కి పెళ్ళవదేమోనని జడిసి సుపుత్రుడిపేర కాంట్రాక్టు చేస్తున్నాడు. అంతే. ఆదెబ్బతో తుంగభద్రయ్య కొడుకు ప్రయోజకుడయ్యాడన్నారు. కనీసం ప్రయోజకుడిగా కొంచెం నటించమని తుంగభద్రయ్య పెళ్ళాం కొడుకును వేడుకొంది. ఏదైతేనేం, దేవుడు వరమిచ్చాడు. తుంగభద్రయ్యకు రెండులక్షలరూపాయలతో కోడలు దిగింది. కోడలనుకుందో లేదో తెలీదు కాని కోడలు తలిదండ్రులనుకున్నారు.

'దానికేముంది—ఇవాళ్ళ అల్లరిగా తిరిగి నోళ్ళు రేపు బాగుపట్టంలేదా? కుర్రచేష్ట ఎల్లకాలం ఉంటాయా—


అయినా లక్ష్మి కళకళలాడుతున్న ఇంట్లోకి పిల్ల అడుగిడుతున్నప్పుడు తతి మావనవసరం' ఈ నిర్ణయానికి రాకపోతే కూతుర్నెలా ఇస్తారు!

'డబ్బిచ్చి మొగుడ్ని కొనుక్కోవచ్చు గాని ప్రేమను కొనుక్కోలేం' అంటాయి తుంగభద్రయ్య కోడలి కొంగులో ఆరిన కన్నీళ్ళు.

ఏదైతేనేం, భద్రయ్య కొడుకంటే కోటయ్యకు పరమ అసహ్యం.

కాంట్రాక్టు పనిలో రాళ్ళు సర్దుతున్న కోటయ్యకు పిలుపు వచ్చింది అప్పుడప్పుడూ అలవాటులో ఉన్న కోటయ్య ఆ రోజు కొంచెం అలవాటులో వున్నాడు. తూలి పడిపోయే అంత అలవాటులో మాత్రం లేదు.

చిన దొరగారు పిలుస్తున్నారనేసరికి కోటయ్య చిరాగ్గా వెళ్ళాడు. లోపల భద్రయ్య కొడుకొక్కడూ కూర్చొన్నాడు. లోపలే



జరిగిందో ఎవరికీ తెలీదు.

కోటయ్య చింతనిప్పులు కక్కుతూ బయటకొచ్చాడు.

'నాగూరి కావాలిరా ? నీయాలి...' అంటూ అరుస్తున్నాడు. అంతా పనులు మానేసి కోటయ్య చుట్టూ మూగారు. కోటయ్య పరిస్థితి కనిపెట్టి 'పోనీలే ఇంటికి పో' అంటున్నారు. ఇంతలో తుంగభద్రయ్య వొచ్చాడు. లోపలికెళ్ళి గోబ తిరిగిపడ్డ కొడుకుని చూశాడు

ఒళ్ళు తెలియకుండా 'ఆ యెదవని కట్టేయండి' అంటూ బైటకొచ్చాడు.

భద్రయ్య పెళ్ళాన్ని, కోడర్ని కలిసి బూతులు తిడుతున్న కోటయ్యని అక్కడ పక్కనున్న వొంటెనకు కట్టేశారు.

'పెద్దా సిన్నా లేవా—పాలోసి పెంచితే ఇషం అవుతావురా' కాలి బూటు తీసి కట్టేసిన కోటయ్యను ఒక్కటి కొట్టాడు. తిట్లు తిడుతున్న కోటయ్య దవడలో నాడా దిగింది. పళ్ళమ్మట రక్తం కారింది. (అయినా పాలు తాగలేదుగా విషం కార టానికి అందుకే రక్తం కారింది.)

'భవిష్యత్తులో మీరెవ్వరూ క్రమశిక్షణ తప్పకూడదు.' అన్నట్లుగా ఒక్కసారి భద్రయ్య పాలేళ్ళందరివంకా చూసాడు.

తిరిగి కసి ఆగక బూటుతో కోటయ్య తలమీద కొట్టబోయాడు.

అంతే, గనుగెద్దు రెండుకాళ్ళు ఎగిరి భద్రయ్యగుండెల్ని తన్నింది. తుంగ భద్రయ్య ఆ ఊపుకు వెనక్కు పడ్డాడు. గబా గబా అయ్యగార్ని 'ఇద్దరు మనుషు లొవదీసారు. మరో ఇద్దరు కోటయ్యను పరో తన్నూ తన్నారు. కాళ్ళూ చేతులూ విరిగదీసి కట్టి రోడ్డుమీద పడేశారు.

కట్టేసిన కోటయ్యను కొట్టడానికి తుంగభద్రయ్య చేతిలో రెండు కంపిసీ కర్రలు విరిగిపోయాయి.

ఈ విషయం తెలిసి కావేటి లబోదిబో మంటూ పరుగెత్తుకొచ్చింది.

ఇంతలో భద్రయ్యకొడుకు తేరుకున్నాడు. బ్రతుకు వాజ్మూలమిచ్చాడు. 'కోట య్యను ఇంటినుండి కాఫీ తెప్పించటానికి రమ్మన్నాను. పదిరూపాయలడిగాడు. నిషాలో కావేటిదగ్గర కోసారెళ్ళమన్నాడు. కోపం వొచ్చి నేను చెయ్యిచేసుకొన్నాను దాంతో నన్ను లెంపమీద కొట్టాడు.

మంచం

కళ్ళు తిరిగాయి ఆ తర్వాల నాకు తెలీదు' అన్నాడు. ఈ పూత చాల మందికి పైకి నచ్చింది. భద్రయ్య బంధువులు ఊళ్ళో మిగతా పెద్దవాళ్ళంతా కోటయ్య తిరగ బడటం మోతుబరు రైతు లందరిపై తిరుగుబాటుగా భావించారు. తక్షణం ఊరు ఖాళీచేయాలని ఆర్డరు జారీ చేసారు.

పని మనుషులకు పొగరెక్కిందన్నారు. 'ఇవాళ్ళ వాడు రేపొద్దుటింకొకడు' ఇలాగే అవుతుందన్నారు.

పాలేళ్ళ తరపున ఓ పెద్దొచ్చి అయ్య లందర్నీ బ్రతిమాలు కొన్నాడు. 'ఏదో పొర పాటయింది బాబూ! రేపు స్ప్రుహరాగానే క్షమాపణ చెప్పుకుంటాడు' అన్నాడు.

క్షమాపణ చెప్పకోటానికి కోటయ్య ఇంకా సరిగా మనుషుల్లోకి రావటంలేదు. వొచ్చినా మాట్లాడటంలేదు. ఏదో వెర్రిగా చూస్తాడు కావేటి బలవంతాన పట్టిస్తే కాస్త గంజి తాగుతాడు. జ్వరం ఉందో లేదో చెప్పటానికి కావేటి చేతులు తప్పితే డాక్టరు థర్మామీటరు లేదు. ఏదో కావటి మొత్తుకుంటే మొదటి రెండురోజులూ వచ్చి చూసి వెళ్ళాడు. తర్వాత 'అదే పోతుందిలే—ఫర్వాలే'దని ఊళ్ళో రిపోర్టిచ్చి పోయాడు.

పదిహేనురోజులు గడిచాయి. ఈ సంఘ టన పాతబడిపోయింది. కాని దూళ్ళ పాకలో అప్పుడే ఎలా పాతపడుతుంది? కోటయ్య మూలుగులు తగ్గాలి. కోటయ్య జ్వరం తగ్గాలి — అప్పుడేవన్నా పాతపడు తుందేమో! అయినా ఇంతగొడవ జరిగిన తర్వాత తుంగభద్రయ్య కావేటి పాక



కెందుకొస్తాడు!

అందుకనే తార్పుడు సుబ్బిగిచేత కబు రంపించాడు. ఎప్పుడూ ఇవ్వనిది ఐదు ఇరవై రూపాయలు కూడ ఇచ్చి పంపించాడు.

'ఎలా ఉన్నాడే ఈడు' అంటూ వచ్చాడు సుబ్బడు డబ్బుతో. కీళ్ళులేనిపిల్ల వెర్రిగా చూస్తోంది. కోటయ్య మూలుగుతున్నాడు. కావేటి దూరంగా గోడకి జేరగిలబడి శూన్యంలోకి చూస్తోంది.

సుబ్బడు లోపలికెళ్ళి కోటయ్య నుదుటి మీద చెయ్యిపెట్టి పలకరించాడు. మూలుగు సమాధానం.

'ఒయ్యేల మనలో లేనట్టున్నాడు' పెదవి విరిచాడు కావేటి శూన్యంలోంచి కదల్లేదు.

'అయినా ఈ యెదవ ఉదేంపనేహ — ఆ పెద్దోళ్ళతో మనకెందుకు సెప్పు — అయినా మతిమండమడ-- మరిసిపోయానే. అయ్యగారు మందులకని పదియేనిచ్చారు' డబ్బందివ్వబోయాడు

కావేటిలో చలనం లేదు. 'అయ్యనవాని కేడ్చేం సుఖం సెప్పు, బాదపడక' అంటూ పదిరూపాయల కాగితంలో ఐదురూపాయలు పెట్టి మడతపెట్టి గడపమీదపెట్టాడు. కావేటి వాటిని చూడటం లేదు.

'అయ్యగారక్కడ పాకదగ్గరున్నారు. ఏంవైనా నువ్వు కనిపిత్తే మందుకేవైనా ఇత్తారు' తార్పుడు సుబ్బడు చెప్పుకు పోతున్నాడు.

కావేటి నిర్లిప్తంగా కూర్చుంది.

సుబ్బడు కొంచెం జంకాడు. 'నిన్నక్కడికి తప్పకుండా రమ్మన్నాడు దొర, తర్వాత నీ యిట్టం'అని నెమ్మదిగా గొణుక్కుంటూ పోయాడు.

కావేటి పాకలోకి వెళ్ళింది. తుంగ భద్రయ్య కెదురుగా ఏదో శవం నిలబడి నట్లయింది. ఉలిక్కిపడి చూశాడు. కావేటి —గుడ్లప్పగించి చూస్తోంది. రెప్ప వాల్చటంలేదు.

'ఇలా అవుతుందని అనుకోలేదు.' ఏదో చెప్పబోతూ కావేటివంక చూసాడు. చలనం లేదు. అలాగే చూస్తుంది. కొయ్యబొమ్మ లాగ. శ్వాస పీలుస్తున్నట్టు కూడ అనిపిం చటంలేదు. భద్రయ్యకు ముచ్చెమటలు పోశాయి. కొంచెం కదిపి చూశాడు. కాని కావేటి చూపులు శూన్యంలోంచి కదల్లేదు.

మెల్లిగా పాకలోంచి జారుకున్నాడు.

ఇది జరిగి ఇరవై రోజులయింది. ఈలోపు ఊళ్లో పెద్ద మార్పులేమీ లేవుగాని కరణంగారి మరణ జాబితాలో కోటయ్య పేరు చేరింది. ఊళ్లో కుర్రాళ్ళు ఆడుకుంటూవుని కొక పిచ్చిది దొరికింది.

పాపం! కావేటి—పిచ్చిముండ — అని ముత్తైదువులు ముద్ద వేస్తారు. వాటిని కావేటి పక్కనున్న కుక్కకు పారేస్తుంది. ఆ కుక్క తింటుంటే మెతుకు లేదుకు తింటుంది. అంచేతే ఆ కుక్కెప్పుడూ ఊరంతా తనతోపాటు తిరుగుతుంది. లోతుకు పోయిన కళ్ళ వంక ఎవరన్నా చూస్తే గట్టిగా ఓ అరుపులాటి నవ్వు నవ్వుతుంది.

ఎవరైనా ఏపాత చీరన్నా ఇస్తే పుచ్చుకోదు. తన చీరలో ఓకొంచెం ముక్కచింపి ఎదురిస్తుంది.

రాత్రి వస్తేండు ఒంటిగంటకు ఊరి చివరి తాడి చెట్ల దగ్గరకెళ్లి 'మావో! మావో!' అని కూనిరాగాలు తీస్తుంది.

నవ్వుతుంది, ఏడుస్తుంది నవ్వుతూ ఏడుస్తూ పిల్లల్ని నవ్విస్తుంది. పిల్లలు మొర మొరాలు పెడితే తింటుంది. కలికముక్కలు కొరికి ఊస్తుంది. జుట్టు పీక్కుంటుంది— ఇవేవీ చేసినా చేయకపోయినా భద్రయ్య ఇంటిముందు వాలేసుకూర్చుంటుంది— ఎవ్వరూ లోపలి కెళ్లనివ్వరు. ఎవళన్నా పెద్దవాళ్లు అరుగుమీద కూర్చుంటే వాళ్లముందు ఉపన్యాసమిస్తుంది. డబ్బు అడుగుతుంది. ఇస్తే మొహాన్నేసి కొడుతుంది.

ఓరోజు తుంగభద్రయ్య అరుగుమీద పిధి గుమ్మం దగ్గరెవ్వరూ లేరు. మధ్యాన్నం ఒంటిగంటయింది. భద్రయ్య కొడుకు, భద్రయ్య గదిలో మంచంమీద నిద్రపోతున్నాడు. తిన్నగా పిచ్చిది లోపలి కెళ్లింది. భద్రయ్య కొడుకు పక్కని పడుకుంది. వికటంగా నవ్వుతూ, గట్టిగా అరవటం మొదలెట్టింది.

'అహ్హాహ్హా—నేను భద్రయ్య పెళ్ళాన్ని భద్రయ్య కోడల్ని' ఈ అరుపుకు భద్రయ్య కొడుకు లేచాడు. ఆడమగా అంతా పరుగెత్తుకొచ్చారు.

పిచ్చిది! పిచ్చిది! కేకలు. పిచ్చిది.

భద్రయ్య కొడుకుమీద పడింది. జుట్టు పీకేసింది. బుగ్గరక్తం వొచ్చేటట్టు గట్టిగా కొరికింది. ఒళ్ళంతా రంగిన వాటిల్లా గాట్లు పెట్టింది. 'అహ్హాహ్హా! నేను భద్రయ్య పెళ్ళాన్ని, నేను భద్రయ్య కోడల్ని. ఈ మంచాలు నావి, ఈ ఇల్లు నాది—' అరుపులు 'పిచ్చిది పిచ్చిది' ఈ గందరగోళంలో పిచ్చిదానికూడా వచ్చిన కుక్క వీధిలోకి జారుకుంది— పోలో పోలో మని కేకలు.

నలుగురు మనుషులు పిచ్చిదాన్ని మంచం మీద నుంచి లాగేస్తున్నారు. మంచంపుకోళ్ళ గట్టిగా పట్టుకుంది. అది విరిగింది. బలవంతాన తీసుకొచ్చి వీధిలో గిరాటేశారు 'అమ్మో!' అంది.


అంతా తలో మాట అంటున్నారు. 'ఇన్నాళ్ళూ ఏదో పిచ్చిది, దాని మానాన్న అది బతుకుతోందనుకున్నాం' 'కాని ఇలాంటి దౌర్జన్యాలైతే ప్రమాదమే. ఊళ్లోనా ళ్లెవరూ కాపరాలు చేసుకోలేక్కర్లేదు.'

ఇంతలో తేరుకున్న భద్రయ్య కొడుకు లోపలినుంచి లాగుజవ్వాగా యీడుకొచ్చాడు. జవ్వక్కర తీసికొచ్చి ఎండి అట్టకట్టిన పిచ్చిదాని నెత్తిమీద ఒక్కపేటు వేశాడు. తల రెండుగా చిచ్చింది. ఒళ్ళంతా కుంకుమరంగు జిగ్గింది. రెండు చెవులమీద నుంచి కందకి ఇంకగానే, హృదయం లేన్ని వాళ్లని కరిగించేదిగా ఏదో ఎర్రగా పడుతుంది.

అంతలో అంతా భద్రయ్య కొడుకుని పట్టుకొని చెడా మడా తిట్టటం మొదలెట్టారు.

'పిచ్చిముండ దానికేం తెలుసు'నని కొంచెం తగ్గించి 'మరీ ఇలా చేసిన నిర్వాకమే'నని ఇంకొకతను, మాటిపోటుగా పొడుస్తున్నారు.

మెలికలు తిరిగి నేలను కూలిన కావేటి దాహం అన్నట్టుగా నోరు చాచింది. ఎదురుగా నిలబడ్డ ఓ చిన్న బాబు వంక అలా చూస్తోంది. తలలోంచి రక్తం కావేటిని పొడుచుతోంది... అంతలో ఎవరో ఒక తప్పాలాతో నీళ్లు పట్టుకొచ్చి ఆ బాబు చేతికిచ్చి పోయ్యమన్నారు. ఆ బాబు పోటి మీద అలా నీళ్ళు పోస్తున్నాడు. కావేటి రక్తంలోంచి అలా చూస్తోంది. రక్తం నీటితో కలిసి అలా రోడ్డుపై పాగుతోంది. ●



గృహిణిగా తార
రుచులూ - అభిరుచులూ!
విజయనిర్మలతో
ఇంటర్వ్యూ



'నమస్కారం రండి...రండి!' అన్నది విజయనిర్మల దిగ్విజయా ప్రొడక్షన్స్‌వారి సాంఘికచిత్రం సెట్లో. కణ్వాశ్రమంలో పెరిగిన శకుంతల గెటప్‌లో చాలా అందంగా, నిరాడంబరంగా ఎంతో హుందాగా ఉంది. 'ఏమిటీ వేషం?' అడిగాను. 'కథా నాయికను కాలేజీలో చదువుకుంటూ వుంటా నన్నమాట. ఫాన్సీ డ్రెస్ సీను.' అంటూ 'ఆ.. అన్నట్టు బాపూగారి కొత్త పిక్చర్. అవుట్‌డోర్ షూటింగ్‌కి ఇవాళరాత్రి పురి దిండి వెళుతున్నానండీ! మళ్ళా పదిరోజుల వరకూ రాను!' అన్నది. ఈ చిత్రంలో ఈమె నాగేశ్వరరావు పక్కన నాయికగా నటిస్తున్నది.

'అది సరేగాని విజయనిర్మలగారూ, మరి మీకు పెళ్ళయిందికదా! రోజూ మీరు ఇంటిపనులూ, వంటపనులూ ఏమయినా చేస్తుంటారా?'

'నిత్యమూ తీరిక దొరకదండీ! దొరికి నప్పుడు— అంటే షూటింగులు తక్కువగా ఉన్నపుడు గృహకృత్యాలలో పాల్గొంటాను.'

'గృహకృత్యాలంటే ఏమేం చేస్తుంటారు?'

'హౌస్ డెకరేషన్, గార్డెనింగు, వంట, మా అబ్బాయి సంరక్షణ...వగైరా...నేను బిర్యానీ బ్రహ్మాండంగా చేస్తానండోయ్! అదంటే నాకు యిష్టంకూడాను. నాకు యిష్టమయిన కూరలు తీరికగా వున్నపుడు నేనే వండుకుంటాను. నాన్ విజిటేరియన్‌లో రొయ్యలు — విజిటేరియన్‌లో వంకాయ, కాబేజీ, బంగాళాదుంపల కూర లంటే మక్కువ.' అన్నదామె నవ్వుతూ.

'ఓహో ఇందువల్లనన్నమాట మీరు లావయ్యింది—ఆమధ్య మరీ సన్నగా వుండే వారు!' అన్నాను.

'నేను లావవటానికి ఈ కూరలే మీ కారణం కాదులెండి. మీరు పప్పులో కాలు వేశారు. నాలా మీరూ కొంచెం లావవడానికి ఓ చిన్న చిట్కావుంది—చెప్పనామరి?'

'చెప్పండి, చూద్దాం!'

'రోజూ రాత్రిళ్ళు పాలతో అన్నాన్ని తోడుపెట్టాలి. మర్నాడు పొద్దున్నే ఆ అన్నాన్ని రెండు అరటిపళ్ళతో కలిపి తినాలి. ఆ తర్వాత మధ్యాహ్నం భోజనం చేశాక రెండుగంటలసేపు నిద్రపోవాలి అలా మూడునెలలు ఆచరించాక చూడండి, పూర్వానికీ, అప్పటికీ మీ శరీరంలో మార్పు మీకు సులభంగా తెలిసిపోతుంది.... నేను లావవటానికి చిట్కా ఇదే!...ఈ చిట్కా మన ఆంధ్ర సచిత్ర వారపత్రికలోనే నేను చదివాను...పొటాటోస్ తిన్నాకూడా కొంత వొళ్ళు వస్తుంది. నేను పొటాటోస్ తినటం మావాళ్ళు ఎవరైనా చూస్తే ఆరోజు గొడవే! ఇంకా లావైపోతానని వాళ్ళ బయం. మొన్న సెప్టెంబర్‌లో 'బుల్లెట్' సినిమాకి వెళ్ళాను. నాకిష్టమైన పొటాటో చిప్స్ రెండు పాకెట్లు కొనుక్కున్నాను. తిందామని విప్పబోతున్నంతలో డైరెక్టరు సంజీవిగారు చూశారు. ఇంకేముంది! దగ్గరికివచ్చి 'పొటాటోస్ యిలా తినేసి లావైపోతున్నావన్నమాట! ఆఁ!' అన్నారు. హడలిపోయాను— ఇంకెలా తినేది?' అన్నది విజయనిర్మల. ఆ అమ్మాయి నిరాడంబరత్వాన్ని చూసి 'చాలామంది స్త్రీల లాగా మీకు నగలమీద, చీరెలమీద మోజు వున్నట్టు లేదు. అవునా?' అని అడిగాను.

'నిజమే! నాకు ఆడంబరంగా వుండటం యిష్టం ఉండదు. సింపుల్‌గా, నిరాడంబరంగా వుండటంలోనే నాకు సంతృప్తి. నగలు ఉపయోగించను. ఎవరైనా నగలు ఈ అమ్మాయికి లేవే మోననుకొంటారని పెట్టుకోవటానికి ఉంచుకుంటానే తప్ప వాటిని వాడను...ఇక చీరెలంటారా! వాటిమీద పెద్దగాదుగాని, చాలా కొద్దిగా మోజు వున్నమాట మాత్రం నిజం! లైట్ కలర్ ఎక్కువ లైకింగ్' అన్నది సమాధానంగా.

'షాపింగ్‌కి ఒక్కరే వెళుతూంటారా?'

'నేను, మా శ్రీవారు, మా బాబు (నరేష్) కలిసి వెళ్తూంటాం.'

'ఐతే విజయనిర్మలగారూ, మీ బాబు సంరక్షణ అంతా మీరే చూస్తూవుంటా రేమిటి?'

'షూటింగులు లేకపోతే నేనే దగ్గరుండి వాడికి నీళ్ళుపోయించి, బట్టలు వేసి అన్నంపెట్టి స్కూలుకి పంపుతాను.'

'బావుందండీ. తారలంటే పట్టుపరుపులమీద పడుకొంటారనీ, పైలా పచ్చీసుగా కార్లలో తిరుగుతారనీ అనుకునే వారికి — సినిమా తారకూడా స్త్రీయేననీ, కుటుంబ స్త్రీలలాగా తారలూ గృహజీవితంమీద ఆసక్తి, అనురక్తి కలిగివుంటారని వ్యక్తపరిచారు. చాలా సంతోషం. వస్తాను' అంటూ సెట్లోంచి బయటకు వచ్చాను.

—మోహన్ కుమార్

వంటలు

సరి

దీన్ని "రాగిమాల్టు" అంటాం ఇంగ్లీషులో. డబ్బాలలో కొంటే చాలా ఖరీదవుతుంది. ఇది ఇంట్లో చేసుకుంటే చాలా చౌకలో మంచి నమ్మకమైన పదార్థం వస్తుంది మనకు.

ముందు రాగుల్ని రోట్లో పోసి ఒక్కొక్క వాయ 5 నిమిషాలు రోకలితో దంచాలి. ఇలా చేస్తే పైపొట్టు పోతుంది. దంచిన రాగుల్ని చెరిగితే పొట్టు పోతుంది. చేటతోనే నేమరించి ఇసుకా రాళ్ళూ తీసేయాలి. ఇల్లా శుభ్రం చేసుకున్న రాగుల్ని నీటిలో నానపొయ్యాలి. మూడు నాలుగ్గంటలు నానేక నీడలో ఒక బట్ట పరచి ఈ రాగుల్ని నీళ్ళలోంచి తీసి దాని మీద వేయాలి నీడనే బాగా ఆరనివ్వాలి. బాగా ఆరేప్పటికే వీటిల్లోంచి సూది మొనంత మొలక కనిపిస్తూంటుంది. అంతకంటె పెద్ద మొలకలు రానిచ్చేయకూడదు. ఈ నీడలో ఆరిన వాటిని ఎండబెట్టేయ్యవచ్చు తర్వాత.. వీటిని మెత్తగా పిండి విసురుకోవాలి. మిషనులోనైనా పిండి పట్టించవచ్చు. ఈ పిండిని వస్త్రకాళితం పట్టుకుని ఓ శుభ్రమైన పొడి డబ్బాలో పోసుకోవాలి. ఇది 'సరి'(మాల్టుపొడరు)

దీనితో 'సరి' చెయ్యటం ఎల్లాగంటే (పిండి చేసిన మాల్టుని కూడా 'సరి' అనే అంటారు) ఓగ్లాసెడు నీళ్ళు కుంపటి మీద పడేసి మరగనివ్వాలి. అందులో చక్కెర వెయ్యాలి. కాఫీకన్న కొంచెం చక్కెర ఎక్కువే పడుతుందనుకోండి. చక్కెర దొరకదు కనుక బెల్లమైనా వేసుకోవచ్చు. ఆ మాటకొస్తే దీనికి చక్కెరకన్న బెల్లమే బాగుంటుంది కూడా. ఎవరి రుచి వారిదనుకోండి. ఒక గ్లాసులో సగం పాలు పోసుకుని రెండు మూడు టీస్పూన్ల 'సరి' పిండిని పాలల్లో ఉండలు లేకుండా కలిసి పోయేట్టు కలపాలి. ఈ రాగి పాలను మరుగుతున్న చక్కెర నీళ్ళలో పోసి అడుగంటకుండా గరిటతో త్రిప్పాలి. ఇది బాగా ఉడికాక దింపి ఏలకుపొడుం వేసుకు తాగవచ్చు. అల్లాగేనా బాగుంటుంది.

ఇంక నీళ్ళు తక్కువ పోసి పాలూ, పిండి ఎక్కువ వేసి కలియబెడితే హల్వాలాగా గట్టిపడుతుంది ఎప్పుడేనా దీన్నల్లా చేసుకోవచ్చు. ఏటొచ్చీ కాస్త పచ్చకర్పూరం, ఏలకుపొడీ, జీడిపప్పూ కిస్మిస్ కూడా వేసుకుంటే మరీ బాగుంటుందప్పుడు.

దీన్ని మన ఇష్టాన్నిబట్టీ, తినే వాళ్ళ వయస్సునూ, జీర్ణశక్తినిబట్టీ పల్చగా, చిక్కగా, ఇంకా చిక్కగా గరిటజారుగా, ముద్దలా చేసుకోవచ్చు, పాలు, నీళ్ళు, పిండి కొలతలని మారుస్తూ. పిల్లలకు పెద్దలకు, ముసలివారికి కూడ మంచి ఆహారం చౌక విలువైనదీని. చక్కెర కొనలేని బీదవాళ్ళు ఉప్పేసి పిల్లలకిస్తారు.

పాలు చాలని పిల్లలకీ సరి మూడవ మాసం నుంచి రోసారి ఎండవేళ పట్టిస్తే చాలసేపటి వరకు ఆకలికి ఏడవరు. బాగా ఎదుగుతారు. మా నల్గురు పిల్లలకి పోతపాలతో అవస్థలు పడ్డాం. వాళ్లెప్పుడూ ఏదో ఒకటితో బాధపడేవాళ్ళు. అనంతపురం జిల్లాలో పుట్టిన మా ఆఖరువాడికి పని మనిషి చెప్తే ఈ రాగిసరి వాడుతున్నా మూడవ నెలనుంచీ. అందరికన్నా ఆరోగ్యంగా, చురుగ్గా, పుష్టిగా పెరుగుతున్నాడు వాడు. మధ్యాహ్నం 11 గం. కోసారి పట్టేదాన్ని. తిరిగి సాయంత్రం 4 గం దాకా ఆకలనే సమస్యుండేదికాదు. ఇప్పుడన్నం పెడుతున్నా. ఉదయం సరిస్తే ఒంటి గంటకే తిరిగి అన్నం. వేసవికాలం అందరం త్రాగుతాం సరి, ఒంటికి చలవ అని.

—సాధు హైమవతి

గుడ్లు ఇగురు

అరడజను గుడ్లు వుడికించి, వల్చిపెట్టుకోవాలి. వుల్లిపాయలు, అల్లం, వెల్లుల్లి ముద్దనూరి వుంచాలి. కుంపటిమీద గిన్నెపెట్టి, చిన్నగిన్నెడు నూనెవేసి, వల్చివుంచిన గుడ్లకు అక్కడక్కడ చీపురు పుల్లతో రంధ్రాలుచేసి, కాగిన నూనెలో గుడ్లను వేసి, అన్నివైపులా గోధుమ వర్ణము వచ్చేవరకు వేగనిచ్చి, తీసి విడిగా పెట్టుకోవాలి. వో నాలుగు పచ్చిమిరపకాయలు నిలువుగా నాటుపెట్టి, నూనెలో వేసి, కొద్దిగావేగాక వుల్లిముద్ద వేసి దోరగా వేగనిచ్చి, కూరకు సరిపడవుప్పు, పసుపు, కారం, అర గ్లాసుడు నీళ్ళు వేయించినవుంచిన గుడ్లు వేసి, కలిపి మూత పెట్టాలి. నీరు యిగిరేవరకూవుంచి, దించేముందు గరమ్‌మసాలాపొడివేసి, కలిపి, దించుకోవాలి. కొంత మంది గుడ్లను, నూనెలో వేయించరు. కాని పై మాదిరిగా వేయించి చేస్తేనే, కూర రుచిగా వుంటుంది. ములక్కాడ, చిక్కుడుకాయలు కలుపుగ వేసుకోవచ్చు.

—కె. విజయలక్ష్మి

పై వారం!


పెళ్లికాని తార

రుచులా - అభిరుచులా

వాణిశ్రీతో

ఇంటర్వ్యూ





జరిగిన కథ

సురేఖ లాయరు రమణమూర్తిగారమ్మాయి. సురేఖ కంటె తర్వాత ఇద్దరు ఆడపిల్లలూ చూడ ముచ్చటగా వుంటారు. ఆమె కంటె మూడేళ్లు చిన్నది ఉమ. సురేఖ మాత్రం చామన చాయగా సామాన్యంగా వుంటుంది. రామకృష్ణ ఆమెకు మేనత్త కొడుకు. చిన్నప్పటి నుంచి అతని మీద ఆశలు పెంచుకున్నది సురేఖ. రుక్మిణమ్మగారు అందంగా వున్న ఉమని కోడలుగా చేసుకోవాలనుకుంటుంది. రామకృష్ణకి ఉమనే చేసుకోవాలని వుంటుంది. అందుకు తల్లిదండ్రులు కూడా సమ్మతించడంతో సురేఖ చాలా బాధపడుతుంది. పెళ్లికంటె ఉద్యోగం చేసుకోవడం సుఖమనిపించిన సురేఖ ఎలాగో కష్టపడి ఉద్యోగం సంపాదించుకుంటుంది. ఉమకి పెళ్లయి పోతుంది. ఆమె పురుడు పోసుకున్నట్టు కూడా తెలుస్తుంది. సెలవుల్లో ఇంటికి వెళ్ళకుండా, శ్యామలతో కలిసి వూళ్లు చూడ్డానికెళ్ల వస్తుంది. అక్కడే మాధవ్‌తో పరిచయమైంది.

9

రైలు దిగి టాక్సీలో హాస్టల్‌కి వచ్చేసరికి తొమ్మిది గంటలయింది— 'వెధవ రైళ్లు ఎప్పుడూ లేటే' అనుకుంటూ మీటరుచూసి డబ్బులిచ్చేసి సామాను పైకి తెచ్చి పెట్టమని యల్లయ్యకి చెప్పి గబగబ మేడమీదకి దారితీసింది సురేఖ.

దారిలోనే ఎదురయిన నరసమ్మ 'వచ్చావా అమ్మా' అంటూ పలకరించి 'నాలుగురోజులయింది—శ్యామలమ్మా వూరికెళ్లింది' అంటూ మరోవార్త కూడ అందించింది.

'ఎప్పుడొస్తుందో తెలుసా?'

'పద్దినాలు శలవపెడుతున్నా అని చెప్పి పోయింది.' అనేసి సురేఖకి కాఫీ అదీ తెచ్చి పెట్టటానికి వెళ్ళిపోయింది.

హడావిడిగా పనులన్నీ ముగించుకుని కాలేజీకి వెళ్లింది—రీవోపెనింగు డే నాడు లెక్చెరర్లంతా తప్పకుండా వుండాలని రూలేకాని అవాళ చాలామంది పిల్లలే రారు—కొత్తగా కాలేజీలో చేరేవారు చేరటం పూర్తికాదు. ఈమధ్య రిజల్ట్సు రావడమే ఆలశ్యం అయిపోతుంటే సగంరోజులు గడిచాక ఎడ్మిషన్సు జరుగుతున్నాయి— ఫస్టియరూ సెకండియరూ పరీక్షలు వ్రాసిన వాళ్ళు ఫలితంతో నిమిత్తం లేకుండానే పై సంవత్సరం కోర్సు చదవొచ్చు అనే రూల్సున్నా రిజల్ట్సింకా తెలియలేదు ఏమవుతుందో అని వాళ్ళగుండెలు బితుకు బితుకుమంటూనే వుంటాయి—వాళ్ళూ మొదటిరోజు శ్రద్ధగా కాలేజీకి వచ్చేవాళ్ళు తక్కువే—కాలేజీ అంతా హాలీడే మూడ్‌లో వుంది.

పన్నెండుగంటలకే హాస్టల్‌కి వచ్చేసింది సురేఖ. కొత్తగా కొన్న పుస్తకం తెరిచింది అంతే. టైము తెలియలేదు. అది పూర్తిచేసి తల ఎత్తేసరికి టేబిలుమీది టైంపీసు నాలుగ్గంటల్ని చూపిస్తోంది.

మొహం కడుక్కుని, ఇంటికి వుత్తరం వ్రాయాలి అనుకుంటూ పుస్తకం టేబిలు మీద పెట్టింది. ఇంతలోనే రంగమ్మ వచ్చింది. 'ఇవాళే వచ్చావా?' అంటూ.

ఆవిడ్ని చూడగానే కోపం భగ్గుమన్నా తమాయించుకుని 'రండి' అని కుర్చీ చూపించింది, లేని మర్యాద గొంతులోకి తెచ్చుకుని.

'అంతా కులాసాగా వున్నారా— ఉమకి కొడుకుట కదూ రుక్మిణి వ్రాసింది—మీ అక్కయ్య కులాసాగా వుందా—ఊర్మిళకి సంబంధం కుదిరినట్లేనా' అంటూ ఒకదాని వెంట ఒకటిగా ఆవిడ ప్రశ్నలు వేస్తుంటే 'ఆ' 'హూ' లతోటే సాధ్యమైనంతవరకు సమాధానాలు ఇచ్చి ముభావంగా వుండిపోయింది.

ఆ అమ్మాయి ధోరణి కనిపెట్టలేనంత అమాయకురాలు కాదు రంగమ్మ—

'ఎప్పుడయినా రా ఇంటికి— శంకర మఠంలో వేదాంత వుపన్యాసాలు ఏవో అవుతున్నాయంటేనూ బయలుదేరాను—దారేకదా నిన్ను చూసిపోదామని వచ్చాను' అంటూ లేచింది.

'తల బాగా నొప్పిగావుంది.' తన వుదాసీనతకి ఓకారణం పడేసి తలుపేసుకుంది సురేఖ.

ఈమధ్య తన మనస్సు మరీ గందరగోళంగా వుంటోంది. ఇంటికి వెళ్ళకుండా వున్నా బాగుండిపోను అనిపిస్తుంది అప్పుడప్పుడు—అక్కడున్న రెండు నెలల్లోనూ తనకి మరీ గంగ వెర్రులెత్తిపోయే పరిస్థితులు వచ్చాయి—ఏరోజుకారోజు ప్రయాణం. అయి వచ్చేయాలనిపించేది.

'అక్కయ్యకి అపరేషను చేయాల్సిందేట—ఆస్పత్రిలో ఎన్నాళ్ళు వుండాలో ఏమిటో— సరే ఉమపురుడూ హడావిడీ కూడ వుందికదా—నువ్వుంటే నాక్కాస్త సాయంగా వుంటుంది—శలవలేకదా అలా తొందరపడతావేమిటి.' అన్న తల్లిమాటలకి ఏమీ సమాధానం చెప్పలేక పోయింది.

అంతేకాదు— 'ఆ చదువేదో రెణ్ణెల్ల తరువాత చదువుకోవచ్చు లెద్దూ—మళ్లీ మనం కలుసుకుంటామో లేదో ఈ నాలుగు రోజులూ నాదగ్గరుండు.'

'ఛ—ఏమిటిదీ—ఏం భయంలేదని అంతమంది చెప్తున్నా ఇలా ఇదయిపోతున్నావు' అంటూ తనకి ధైర్యంచెప్పి మరి ప్రయాణం సంగతే ఎత్తటం మానేసింది.

తను వెళ్లేసరికి అత్తయ్య అక్కడే వుంది—ఓహో—కోడలంటే ఎంత అపురూపమో అంతులేదు— చేతులనిండా తొమ్మిదిజతల రంగురంగుల గాజులతో ఉమ బరువుగా ఇటూఅటూ తిరుగుతూంటే, చూడటానికి తనకి ఎంతో ముచ్చటగానే వుండేది.

తననిచూసి గుర్తువచ్చినట్లే అత్తయ్య ఓసంబంధం చెప్పింది—అతనికి బ్యాంకిలో

వనిట. వయస్సు మహావుంటే ముప్పై అయిదు వుంటుందిట—అతనిలోకాని అతని ప్రవర్తనలోకాని ఎంచటానికి ఏ వంకా లేదుట—కాని ఒక్కటేలోటు మరి. రెండో పెళ్లివాడు—ఇద్దరు పిల్లల్నికని గృహలక్ష్మి లాంటి భార్య ఆరునెలల క్రిందటే చచ్చిపోయింది—

అన్నీ చెప్పిన అత్తయ్య తను కాస్త అటు వెళ్లగానే ఇరవైయ్యారు ఏళ్లున్నాయి సులేఖకయినా—నాలుగేళ్ల పిల్లని ఏడాదిపిల్లాడిని తన పిల్లల్లాగే అలవాటు చేసుకోవచ్చు అనటమే తన చెవుల్లో సీసం కరిగించి పోసినట్లయింది—రెండో పెళ్లివాడు పిల్లలతండ్రి తప్ప మరి మొగుడే దొరకడు అని చెప్పటమా ఆవిడ ఉద్దేశ్యం అనుకుంది.

అందరూ వున్నప్పుడు అత్తయ్య అనటమేకాని మళ్లీ అమ్మా నాన్నగారు ఆ విషయం తననేమీ అడగలేదు— తన మొహం చూసి తన వుద్దేశ్యం గ్రహించుకుని వూరుకున్నారేమో—అసలు ఇంకేమయినా సంబంధాలు చూస్తున్నారోలేదో—'మీరు చూపించిన సంబంధాలు నాకక్కర లేదు అసలు పెళ్లేవద్దు — నేను వుద్యోగంలో స్థిరపడిపోతాను.' అని చెప్పిన తను ఇవాళ వాళ్లు పెళ్లికొడుకుల్ని వెతకటంలేదు అని బాధపడటం ఏమిటి, 'ఈ మనస్సుకసలు బుద్ధనేది లేదు. ఎప్పుడు ఎలా అనుకూలంగా వుంటే అలా ఆలోచిస్తుంది.' అనుకుంది:

నాలుగురోజులుపోయాక అత్తయ్య మరో క్రొత్తవార్త అందించింది— తన మరిది కొడుకు నాగేశ్వర్రావు ఊర్మిళని చేసు



కుంటానంటున్నాడుట. వాళ్లంతా ఆ అమ్మాయిని ఉమ పెళ్లిలో చూశారు. అబ్బాయికి బెంగుళూరులో పని. అయిదు వందలజీతం—కళ్లు కద్దుకుని మరీ పిల్ల నివ్వవచ్చు అని అత్తయ్య తీర్మానం.

అది విన్నప్పటినుంచీ ఇంట్లో ఓవిధ మైన సంచలనం కలిగింది—ప్రయత్నించ కుండానే పెళ్లిసంబంధం కుదిరిపోతుంటే వద్దనేవారెవరు— కాని వాళ్లందరి కళ్లకి తనే పెద్ద ప్రతిబంధకంగా కనబడుతోంది. తనకి అందము లేదు. వయస్సు ముదిరిపో యింది—ఎవరినో ఒకరిని కట్టుకోటానికి అంగీకరించని మొండితనము వుంది — అయినా తను వద్దు అంది, అన్నపేరేకాని ఆ కొక్కిరాయిగాళ్లు మాత్రం సంతో షంగా ఒప్పుకున్నారా—అదిగో ఆగునుపు చూస్తేనే తనకి చిరాకు.

'మీరింకేమీ ఆలోచించవద్దు— ఊర్మిళ పెళ్లిచేసేయండి' అని స్పష్టంగా చెప్పే సింది.

సరిగ్గా ఆసమయంలోనే పులిమీద పుట్రలా ఈ రంగమ్మత్త వుత్తరం వచ్చింది.

'ఆ కోడలితో తెగతెంపులు అయిపోయి నట్లే లెక్కట. కొడుక్కి మళ్లీ పెళ్లి చెయ్యాలను కుంటోందిట — అంతటితో వూరుకోకుండా సురేఖ మాయింటికి రెండు సార్లు వచ్చింది. దానికి అత్తయ్య అన్నా'

సురేఖాపరిణయం

బావఅన్నా ఎంతో ఆపేక్ష అంటూకూడ వ్రాసింది—ఛ—తనఖర్మ— ఆకామేశ్వర్రావు మీద మోజు కొద్దీ వెళ్లింగా వాళ్లింటికి! మొదటిసారి తెలియకా రెండోసారి ఆవిడ బలవంతాన్ని తప్పించుకోలేకనూ వెళ్లింది— ముళ్లమీద కూర్చున్నట్లే కాస్సేపు కూర్చుని చేదుమింగినట్లే కాస్త అన్నం తిని వచ్చేసింది—అదంతా ఆవిడకి అర్థం కాదనా—పెద్దవాళ్లు నచ్చచెప్పి పెళ్లికి ఒప్పిస్తారనుకుంది—ఆపెద్దవాళ్లు తనకేమి చెప్పటం మానేశారని తెలియదు కాబోలు—

ఏముంది— అక్కయ్య ఇప్పుడే ఆస్పత్రి నుంచి వచ్చిందనీ, ఉమ పచ్చిబాలెంతరాలనీ ఆగారు కాని వచ్చేనెలలో ఊర్మిళ పెళ్లి కూడ అయిపోతుంది.

'అసలు ఉద్యోగంలో చేర్పించటమే మనంచేసిన పెద్ద పొరపాటు— ఆబిగిని సంబంధాలు చూస్తే తీరిపోయేది.' అంటుంది అమ్మఅస్తమానూ—కాని ఇక్కడ తన కెంత తృప్తిగావుందో వాళ్లకేం తెలుసు— చెల్లెళ్లతో పోల్చిచూసి తను అందంగా లేదని చెప్పేవాళ్లెవరూలేరు—ఉండి ఉండి ఏదో గుర్తుచేస్తూ తననిచూసి జాలిపడి పోయేవాళ్లూలేరు — హాయిగా వుంది తన ప్రాణం...

'ఛ ఏమిటీ కన్నీళ్లు' అనుకుంటూ చెంపలు ఒత్తుకుంది. ఇంక పెళ్లిగిళ్లీ తలపెట్టకూడదని ఇదివరకే అనుకున్నా నుగా—ఇలాగే హాయిగా వుండిపోతాను— గతం గుర్తొచ్చినప్పుడు ఇలా బాధపడటం కూడ మరిచిపోవాలి.' అనుకుంది ఆగకుండా స్రవిస్తున్న అశ్రువులని అద్దుకుంటూ— 'నేను ఆస్పత్రినుంచి రాలేకపోతే నాపెట్టెలో వుత్తరం తీసిచూడు' ఆస్పత్రికివెడుతూ అక్కయ్య కన్నీళ్లతో నాతో చెప్పినమాటలు గుర్తువస్తే ఆవుత్తరంలో ఏముందో అర్థం అయిపోతూనే వుంటుంది. అక్కయ్య ఆరాటం నేను అర్థంచేసుకో గలనుకాని అందరికీ లోకువయిపోయానే అని నాబాధంతా......'

'అమ్మా, మీకోసం ఎవరో వచ్చారుట.' నరసమ్మ గొంతు తలుపు వెనకనుంచి పలి కింది.

'మళ్లీ ఎవరు బాబూ' అనుకుంటూ తలుపు తీసి అక్కడే నిలబడివున్న నర సమ్మని చూసి 'ఎవరు?' అంది.

'నేను చూడలేదమ్మా—ఎల్లయ్య చెప్పాడు.' అని తన పని తీరిపోయిం దన్నట్లు వెళ్లిపోయింది.

హడావిడిగా మొహం తుడుచుకొని క్రిందికి వెళ్లింది సురేఖ.

సోఫాలో కూర్చుని పేపరు చూస్తున్న వ్యక్తిని చూడగానే ఆమెలో చిరాకంతా ఎగిరిపోయింది.

'నమస్కారం.' అంది మర్యాదగా.

'అదేమిటలా వున్నారు. ఒంట్లో బాగుండలేదా?' తలఎత్తి చూసిన మాధవ్ పరీక్షగా ఆమె కళ్లలోకి చూస్తూ అన్నాడు. ఎంతమొహం తుడుచుకుని పౌడరు రాసుకున్నా ఏడ్చి ఏడ్చి కన్నీళ్లు ఓడ్చిన కళ్లు, మొహం, ఆమెని పట్టిచ్చేశాయి.

'కాస్త తలనొప్పిగా వుంది-రాత్రి ప్రయాణంలో సరిగ్గా నిద్రా అదీలేదు' బిడియంగా సర్ది చెప్పేసింది మరో కుర్చీలో కూర్చుంటూ.

ఈ ఉదయమే వచ్చారా—నిన్ననే మీ మాట జ్ఞాపకం వచ్చింది-ముందుగా వస్తారో రారో అనిపించింది...'

'నిన్న వచ్చుంటేనే బాగుండేది—ఓరోజు రెస్టు తీసుకోటానికి...'

'ఇవాళే హాపీ వర్కు వుందంటారా...' క్షమించండి...' నవ్వేసింది 'శ్యామల



విప్పుడు వస్తుందో తెలుసా? ఒంటో ఎలా వున్నా తను ప్రక్కన వుంటే సరదాగా వుండేది...'

'అయితే మీ తలనొప్పికి సగం కారణం శ్యామల లేకపోవటం అని అంటారు—అయినా తప్పదు మరి—బహుశః తను రిజైన్ చేస్తుందనుకుంటా'

'ఓ—అర్థం అయింది—పెళ్లికూతురవుతుందన్నమాట — అయినా అవసరం మాట అటుంచి తను వుద్యోగం చెయ్యటం అసలు మీకిష్టంలేదా' సరదాగానే అయినా సురేఖ సూటిగా అలా అడిగేసరికి అతను ఇబ్బందిగా చూపులు తిప్పుకున్నాడు ఒక్క క్షణం 'అల్లాంటి విషయంమీదే మీ సలహా అడుగుదామని వచ్చాను—మీకు అభ్యంతరం లేకపోతే కాస్సేపలా ఎక్కడికయినా వెళ్దాం...' ఏమంటారు అన్నట్లు చూశాడు

'అలాగే — ఒక్క అయిదు నిమిషాల్లో వస్తాను' అని లేచింది.

'సరిగ్గా అయిదంటే అయిదే నిముషాలల్లో వచ్చారే—' చీర మార్చుకువచ్చిన సురేఖని చూసి అన్నాడు—ఇద్దరూ కారు దగ్గరికి వచ్చారు

సురేఖ వెనకతలుపు తెరవబోతూంటే 'లాక్ చేశాను—ఉండండి' అంటూ మాధవ్ కారు తాళం తీశాడు.

ఆమె లోపల కూర్చుని గ్లాసులు దించుకుంటూంటే 'ఎక్కడికి వెళ్దాం' అన్నాడతను వెనక్కి తిరిగి.


'మీ ఇష్టం—' ఎంత మామూలుగా చెప్పాలనుకున్నా సురేఖ గొంతు కాస్త వణికింది.


అదేమీ గమనించనివాడిలా కారు స్టార్టు చేశాడతను.

'ఈ కారులో కూర్చోటం తనకి కొత్తేమీ కాదు—అందరూ వున్నప్పుడు ఈ ఊళ్లోనే కాకుండా పదిరోజులపాటు పొరుగూళ్లల్లో తిరిగివచ్చింది—అప్పుడు అది ఏమీ ఎబ్బెట్టుగా అనిపించలేదు. కాని ఇవాళ ఇలా ఒంటరిగా అతని కారులో వెళ్లటం—తను పొరపాటు చెయ్యలేదుకదా—తెలిసినవాళ్లెవరి కంటయినాపడితే ఎలాంటి కథలు పుట్టుకువస్తాయో అన్న వూహే వళ్లు జలదరించేటట్లు చేస్తోంది—అతను తన స్నేహితురాలికి కాబోయే భర్త. తనకీ బాగా పరిచయం వుంది—మంచివాడు. ఏదో మాట్లాడాలని వచ్చాడు—వేడి మండి

నొప్పిని త్వరగా తొలగించడానికి మాత్రమే 'ఆస్ప్రో' మైక్రోఫైన్డ్ కాబడినది

క్రొత్త మైక్రోఫైన్డ్ 'అస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది.







బిళ్ళలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది—అందువల్ల మీరు, నొప్పి తగ్గడానికి చాలాసేపు ఆగాలి.

ఇది మైక్రోఫైన్డ్ చెయ్యబడుట వలన, ప్రతి, క్రొత్త మైక్రోఫైన్డ్ 'అస్ప్రో' బిళ్ళలోను ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. ఇందువలన, అది అతి త్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ నిచ్చును.

వీటి కోసం క్రొత్త మైక్రోఫైన్డ్ 'అస్ప్రో'ను వాడండి: నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • ఫ్లూ • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • పంటి పోటు.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.





క్రొత్త మైక్రోఫైనడ 'ఆస్ప్రో'
అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

A.G. 22-68 TL

నికోలస్ తయారు

పోతోందని కాస్త చల్లగాలికి ఎక్కడైనా వెళ్దామని ఆహ్వానించాడు—తనకీ మనస్సంతా తిక్కగా వుండి ఎవరైనా కాస్త పలకరించే మనిషి, తనతో అభిమానంగా ఖబుర్లు చెప్పే మనిషి కనిపిస్తే చాలు అన్నట్లు వుండటంవల్ల వెంటనే ఒప్పేసుకుంది—ఇది ఎలాంటి అపవాదుకైనా దారి తీస్తుందేమో అన్న వూహ కాస్తయినా అప్పుడు వచ్చివుంటే తలనొప్పి ఎక్కువగా వుంది, రాలేను అని చెప్పేసేదే——ఛీ తనకసలు బుద్ధిలేదు—రేపు శ్యామలరాగానే ఎవరైనా ఈ సంగతి ఆ అమ్మాయికి చెప్తే — తనకసలే నోటి దురుసుతనం ఎక్కువ—' సురేఖకి ముళ్లమీద కూర్చున్నట్లుంది.

* * *

'ఇంక దిగుతారా,' అని అతనడిగేదాకా సురేఖ గడ్డకట్టుకుపోయినట్లు కూర్చుండిపోయింది. కారు పబ్లిక్ గార్డెన్స్‌లోకి వచ్చిందికూడ గమనించనందుకు సిగ్గుపడిపోతూ దిగింది.

'ఏమంటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు? రెండుసార్లు పలకరించినా వినిపించుకోలేదు.' కారు లాక్‌చేస్తూ అన్నాడు.

విస్తుపోయినట్లు చూస్తూ, 'నిజమా ...ఏవో ఇంటిసంగతులు గుర్తు వచ్చాయి.' తడబడుతూ సమాధానం చెప్పింది.

సురేఖాపరిణయం

'మిమ్మల్నొక సలహా అడగాలని చెప్పాను కదూ,' ఆట్టే ఎత్తులేని నీళ్లకుండీ గట్టుమీద కూర్చుని 'కాస్త మీట తిప్పితే చాలు మా తడాఖా చూపిస్తాం — ఇలా బంధించి వుంచేస్తే మా అందం ఏం తెలుస్తుందీ,' అంటున్నట్లున్న ఫౌంటెన్ గొట్టాలవేపు చూస్తూ అన్నాడు.

దూరంగా కనిపిస్తున్న నాంపల్లి స్టేషన్నీ వెనక్కీ ముందుకీ షటిల్ అవుతున్న గూడ్సుబండినీ, దానివంకచూస్తూ ఫెన్సింగు పట్టుకుని నిలబడిన పిల్లలనీ చూస్తూ కూర్చుంది సురేఖ ఇబ్బందిగా ముడుచుకుపోయి.

'అదేనండి, నా పెళ్లివిషయం.' ఎంతో అమాయకంగా అడిగినట్లు అతనంటూంటే ఆ స్థితిలో కూడ సురేఖకి ఫక్కున నవ్వొచ్చింది.

'మీకిలాంటి సమస్య వస్తుందని రెండు నెలల క్రిందటే నేను గ్రహించాను— శ్యామలా? సరోజా? ఎవరో తేల్చుకోలేక పోతున్నారు కదూ.'

'చంపారు—మీకు తెలిసింది వాళ్లిద్దరే— మా మూడో అక్కయ్యకూతురు వాణీ, నాలుగో అక్కయ్యకూతురు గిరిజా కూడ వున్నారు మరి.'

'నిజం?'

'అబద్ధం చెప్పాల్సిన అవసరం నాకేం పట్టింది.'

'సారీ—నా ఉద్దేశ్యం అదికాదు...'

'తెలుసు — మీరు వింటానంటే నా కథంతా చెప్తాను.'


'అందుకేకదా వచ్చాను.'

'మీకు తెలుసనుకుంటా— మా నాన్నగారు లేరు.' తను చెప్పబోయేదానికి వుపోద్ఘాతంలా అతను అడిగినదానికి 'తెలుసు' అన్నట్లు తల వూపింది సురేఖ.

'ఆయనరూపం ఎలా వుంటుందో నాకు తెలియక పోవటమేకాదు—ఆయనకూడ నన్ను చూడలేదు—ఆయన పోయిన నెల్లాళ్లకి నేను పుట్టాను—నాకు నలుగురు అక్కయ్యలు. నాన్నగారు పోయేసరికి మా పెద్దక్కయ్యకి అంటే మొన్న వచ్చిన శకుంతలకి ఒక్కతికే పెళ్లయింది — మా బావ చలపతి మా బంధువుల్లో అతనే—నాన్నగారు పోయిన ఖబురు వినగానే వచ్చిన అతను ఎప్పటికీ మాయింట్లోనే వుండిపోవలసి వచ్చింది.

మాకు ఇద్దరు పినతండ్రులు, మేనమామలూ వున్నారుకాని ఎక్కడెక్కడో ఉద్యోగాల్లో వుండిపోవటంవల్ల రాకపోకలూ ప్రేమాభిమానాలూ అంతంత మాత్రంగానే వుండేవి. నాన్నగారు పోయిన వారం నాటికి నెమ్మదిగా ఒక్కొక్కరే వచ్చినా బాధ్యత నెత్తిమీద వేసుకోటానికి వాళ్లెవరూ సిద్ధపడలేదు— బావకి బొత్తిగా చిన్నతనం — అయినా పెద్దవాళ్ల సలహా తీసుకుంటూ అన్నివిషయాలూ అతనే చూసుకోవాల్సి వచ్చింది — ఆ పదిరోజులు అయిపోయాయి. వచ్చిన చుట్టాలంతా వెళ్లిపోయారు.

ఇంటికి మొగవాడుగా బావని అక్కడేవుండిపొమ్మని అడిగిందిఅమ్మ. అప్పటికే అతనికి మరో వ్యావృత్తి ఏదైనావుంటే ఏంజరిగేదో కాని అమ్మ అలా అడిగిందే చాలునన్నట్లుగా వుంది అతని పరిస్థితి— అప్పటికే అతను ఇంటరుపరీక్ష రెండుసార్లు వ్రాసి అన్నిసార్లులూ తప్పి కూర్చున్నాడు— రెండేళ్ల చదువూ ఎందుకూ కొరకుండా తగలేశాడనీ నేడో రేపో పెళ్లాం కాపరానికి రాబోతున్నా పైసా సంపాదనలేదనీ వాళ్లనాన్నగారు మాటీపోటీ మాటలంటూండేవారుట —



అందుకే ఎక్కడయినా ఉద్యోగం సంపాదించుకునేదాకా అక్కయ్యని తీసుకువెళ్లదలచుకోలేదని అంతకుముందే అన్నాడుట.

'సరే ఇంక ఇప్పుడు ఇక్కడా అక్కడా ఎందుకు ఆ ఉద్యోగం ఏదో ఈ ఊళ్లోనే చూసుకో నాకు ఆసరాగా ఇక్కడేవుండండి' అని అమ్మ అనటంతో మరి ఎక్కడికీవెళ్లే ప్రయత్నం చెయ్యలేదు – కొద్దిరోజుల్లోనే అక్కడె చిన్న ఉద్యోగం దొరికింది.

'వేరేఇల్లు అదీ చూసుకోవద్దు – అద్దె దండగ – మేం మాత్రం ఏ పదిమంది వున్నాం – నలుగురంకలిసే వుందాం' అన్న అమ్మమాటలకి వాళ్లు సంబరపడ్డారు.

పల్లె పట్నంకాని ఆ వూళ్లో ఓ చిన్న యిల్లు పదెకరాలపొలం అప్పటికి మాకున్న ఆస్తి.

ఉన్నదాంట్లోనే గుట్టుగా సంసారం గడుపుకుంటూ ఒక్కోపిల్ల పెళ్లికి ఎదగగానే ఏరెండెకరాలో అమ్మి పెళ్లిచెయ్యటం జరుగుతూండేది – నేను సెకండుఫారంలో వుండగా ఆఖరి అక్కయ్య పెళ్లయింది – దాంతో వాళ్ల బాధ్యతలూ తీరిపోయాయి – ఆరెకరాలపొలమూ అమ్ముడుపోయింది – ఆడపిల్లలకి పెళ్లిచెయ్యగానే బాధ్యత తీరిపోతుందనుకోటం మాటమాత్రమే. పండగలూ, మర్యాదలు, పురుళ్లూ బాలసారెలూ అంటూ అక్కయ్యలూ బావలూ రావటం పోవటం ఖర్చు పెరిగింది – ఇటు ఎకరాలు కరిగిపోవటంతో ఆదాయమూ తరిగింది – దానికితోడు నా కాలేజీచదువుకూడ వచ్చింది – ఆ ఇబ్బందులు ప్రతి సంసారంలోనూ వుండేవే అనుకోండి...

నేను ఎమ్మెస్సీలో వుండగా ఉషతో పరిచయం అయింది. ఉష నా క్లాసుమేటు. కథల్లో చెప్పినట్లే ఆ పరిచయం స్నేహంగా, స్నేహం ప్రణయంగామారి మేం ఇద్దరం పెళ్లిచేసుకోవాలనే నిర్ణయానికి వచ్చాం.


కూతురి పట్టుదలని కాదనలేకా, మాకు ఆస్తి అంతగా లేకపోయినా చదువుకున్నవాడిని ఎప్పటికయినా వృద్ధిలోకి వస్తాననే ధైర్యంతోటే వాళ్లవాళ్లు అంగీకరించారు.

ఇటు మావాళ్లకికూడ అభ్యంతరం ఏమీ లేకపోయింది – కాని ఎందుచేతనో 'భగవంతుడికే అది ఇష్టం లేకపోయింది.


పరీక్షలవగానే లగ్నాలు పెట్టుకోవాలని రోజులు లెక్కపెట్టుకుంటూండే వాళ్లం కాని ఆరోజుమాత్రం రాలేదు –

ఆఖరి ప్రాక్టికల్‌చేసి లబ్బు తల పగిలిపోతోంది అంటూ ఇంటికివచ్చిన ఉషకి మర్నాటికి జ్వరం రావటం మూడోనాటికి ఒంటినిండా తెల్లటిపొక్కులు లేవటం, పదిరోజులు యమయాతనపడి శాశ్వతంగా కన్ను మూయటం గుర్తు తెచ్చుకుంటూంటే ఈక్షణంలోకూడ నా ఒళ్లు జలదరిస్తుంది –'

జాలిగా తనవంక చూస్తున్న సురేశ్ కళ్లల్లో పడకుండా చటుక్కున మొహం తిప్పుకున్నాడు. ఆసమయంలో ఏం మాట్లాడాలో తెలియక మౌనంగా ఎదురుగా వున్న రైలుపట్టాలకేసి చూస్తూ కూర్చుంది. ఫెన్సింగు నానుకుని నిలబడిన పిల్లలు అయిదారేళ్ల అమ్మాయి, మూడు నాలుగేళ్ల అబ్బాయి ముద్దుగా వున్నారు – ఒకరి బుజాలమీద ఒకరు చెయ్యివేసుకుని గలగల నవ్వుతూ కబుర్లు చెప్పేసుకుంటున్నారు, అటునుండివస్తున్న గూడ్సుబండిని చూస్తూ –



సీతాకోక చిలుక



...చిలుకా..? రంగులపట్నం

మనకు సాధారణంగా కనబడే అందమైన జంతువుల్లో ఇదొకటి. మనం సరిగ్గా ఆపేరు ఎలా పెట్టేమోకాని దానికి బాగా అమరింది. అందమైన స్త్రీలను—అందునా విలాసంగా ఉండే వాళ్ళని-వీటితో పోల్చడం సామాన్యంగాకద్దు. ఇంగ్లీషువాళ్ళు వీటిని 'బట్టర్ ఫ్లయిస్' అంటం వింతగానే ఉంది. వీటి రెక్కలమీద సూక్ష్మమయిన పొలుసులుంటాయి. వాటి వల్లనే అనేకరంగులు వివిధ పద్ధతుల్లో వాటి రెక్కలమీద ఏర్పడతాయి.

సీతాకోక చిలుకలు వాటిలక్షణాలు, అలవాట్లు, జీవితచరిత్ర అందరికీ తెలిసినవే. అవి మనం అనుకొన్నంత అమాయకం కాదేమో—కొన్ని సందర్భాలలో అవి నాశనకరమయినవి కూడా. సీతాకోకచిలుకలకు సోదరులే 'మాత్సు' అని ఇంగ్లీషులో వ్యవహరించేవి. అయితే అవినిశాచరులు. రాత్రుళ్ళు దీపకాంతి దగ్గరకు చేరతాయి. సీతాకోక చిలుకలు రెక్కలుపైకి నిలువుగా కలిపిఉంచితే, మాత్సులు కిందుగా బల్లపరుపుగా ఉంచుతాయి.

'కాబేజి' సీతాకోకచిలుక పిల్లలు—గొంగళిపురుగులు—ఆ పంటకు చాలా నష్టంతెస్తాయి. అదేవిధంగా గొంగళిపురుగులు మన కూరగాయలకు ఎక్కువనష్టం కలిగిస్తాయి. 'మోనార్క్' సీతాకోకచిలుక పక్షులు తినడానికి రుచిగా ఉండదు. వాటి జోలికే పక్షులురావు. 'వైస్‌రాయ్' సీతాకోకచిలుక మాత్రం కమ్మగా రుచిగా ఉంటుంది. అందుకని ఇది మోనార్క్‌లాగే 'చీరకట్టుకొంటుంది'. దాని రెక్కలు మోనార్క్ లాగే ఉంటాయి. పాపం పక్షులు మోసపోతాయి, అదేవిధంగా ఇంకా చిత్రమయింది ఉంది. కెల్లైమా, ఎగిరేప్పుడు రెక్కల ఒకప్రక్క రంగుల వల్ల స్ఫుటంగా కనబడుతుంది. కాని తీరా కొమ్మలమీద వాలేసరికి 'గాలిలో కరిగినట్టు' మాయమవుతుంది. రెక్కలు కలుసుకోగానే మనకు కనబడేది ఆకుస్వరూపమే ఎందుకంటె రెక్కల ఆ ప్రక్క అచ్చం ఆకులాగే, కాడమధ్య గీర, ప్రక్కగీరలు, కనబడతాయి. తరుముకొని వచ్చిన పక్షి పాపం కనుక్కోలేక నిరాశచెందుతుంది.

అదేవిధంగా గొంగళిపురుగు దశలో మోసంచేసేది 'కొలిచే గొంగళి' నడచేప్పుడు 'లూపులు' వేసుకొంటూ పోతుంది—కొమ్మపొడువు కొలుస్తున్నట్లుగా. దాని శరీరంకూడా ఎండిన కొడలాగా ఉంటుంది. ప్రమాదం వచ్చినట్టు కనిపిస్తే శరీరాన్ని చివరి కాళ్ళతోపట్టి, మిగతా శరీరాన్నంతా గాలిలోకి, వదిలేస్తుంది. చూడడానికి అచ్చం కొమ్మలాగా ఉంటుంది! కాళ్ళు చిన్నతొడిమెల్లా కనబడతాయి! ఏ పక్షిమాత్రం కనుక్కోగలదు!

—జమ్మి కోనేటిరావు

సురేఖాపరిణయం

అప్పటిదాకా ఇవతల లాన్‌మీద ఆ పిల్లల తల్లిదండ్రుల దగ్గర కూర్చుని బుద్ధిగా బిస్కట్లు ఆరగిస్తున్న కుక్కపిల్ల మెల్లిగా ఒళ్ళు విరుచుకుంటూ బయలుదేరింది—భూమికి జానెడుఎత్తున బొద్దుగా ముద్దుగా వున్న ఆ కుక్కపిల్ల తోకతోపాటు శరీరం అంతా కదిలించుకుంటూ గునగున నడిచి వెళ్ళింది తన బుల్లియజమానుల దగ్గరికి. వాళ్ళు కాస్త ఎడంగాజరిగి ఇద్దరికీమధ్య చోటిచ్చారు—అక్కడ నిలబడి దర్జాగా కళ్ళు ఇటూ అటూ తిప్పుతూ సృష్టి సౌందర్యాన్ని పరికిస్తున్నదాన్ని చూస్తే! ఇంజను డ్రైవరుకి సరదా పుట్టిందేమో చెవులు గింగురుమనేలా 'కంయ్'మని కూత పెట్టించాడు. అంతా వులిక్కిపడ్డారు ఒక్కసారి—కుక్కపిల్ల మరి ఎటూ చూడకుండా పరుగు పుచ్చుకుని యజమానురాలి ఒళ్ళో తలదాచుకుంది—'ఎంత ధైర్యమే నీకు—రేపు నీకు ఇల్లు అప్పచెప్పి వెడితే ఇలాగే కాపలా కాస్తావా.' అంటూ మనుష్యులతో మాట్లాడినట్లే మాట్లాడుతూ దాని మూతిమీద తలమీద ముద్దులు పెట్టేసుకుందావిడ.

'టామీ ఎంత భయపడిందో.' అంటూ చప్పట్లు కొడుతూ పిల్లలిద్దరూ వచ్చి తల్లికి చెరోప్రక్కా కూర్చున్నారు. 'అందరిలోకి చిన్నదాన్ని నేనే. అమ్మఒడిలో స్థానం నాదే' అన్నట్లు వాళ్ళిద్దర్నీ ఇంకా దూరంగానెట్టి ఆవిడ ఒడంతా ఆక్రమించుకుని పడుకుంది టామీ—


టామీ వులిక్కిపడి పరుగు పుచ్చుకోగానే సురేఖకి కిసుక్కున నవ్వు వచ్చింది—బాగుండదని కొంగు నోటికి అడ్డం పెట్టుకుంది.

'ఏమయింది.' లదేం గమనించని మాధవ్ అడిగాడు—సురేఖ అటు చూపించింది.


కదిలి వెళ్ళిపోతున్న గూడ్సుబండికేసి నిర్భయంగా చూస్తూ ఆవిడ ఒడిలో వున్న టామీని చూసి నవ్వుకున్నారు—ఇందాక భారంగా బరువుగా మారిపోయిన వాతావరణం మళ్ళీ మామూలు స్థితికి వచ్చేసినట్లయింది.

'సరే వినండి' అంటూ అతను మళ్ళీ మొదలుపెట్టాడు. (ఇంకా ఉంది)

భలే సినిమాలు


నిన్న మనం ఓ బస్సు ఎక్కబోతుంటే 'చోటు లేదు పొండయ్యా' అని కండక్టరు కసురుకున్నాడే ఆ బస్సు బోల్తా కొట్టి అందరూ......
అదృష్ట వంతులు
రాణీకి తోడుగా ఇంటికి ఎవరెళతారు?
నేను సార్!!
రాణి కాపురం
నేనంటే నేనే!
చల్లని నీడ
మూగజీవులు
తిక్కశంకరయ్య
హీరోని కొట్టే మొనగాడు బయలుదేరాడయ్యా
పెద్ద — నువ్వేనా? విలన్వి, గుర్తుంచుకో!
ఎవరు మొనగాడు?

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

చేతి గడియారం
రు 6/–లకు మాత్రమే

5 జ్యూయల్స్‌గల చేతి గడియారం, 5 యేండ్ల గ్యారంటీతో రు.6/–లకె మా చెయిన్ పద్ధతి ప్రకారముద్వారాపొందండి పోస్టేజి రు 1.15 అదనం.
షరా : మా హనిమూన్ సెంట్ వ్యాపారాభివృద్ధికై యీస్కీము ప్రవేశపెట్టబడింది. ఇష్టంలేనివారికి డబ్బు వాపసు చేయబడును.
SWISS WATCH TRADING CO.
P B. 87 (APT) Jullundur City

1969 లో మీ అదృష్టము
మీరు ఒక పోస్టు కార్డుమీద యే పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు పన్నెండు నెలల్లో జరుగు

ముఖ్య సంఘటనల అనగా వ్యాపారంలో లాభ నష్టాలు, నర్వీసులో ప్రమోషన్, ట్రాన్స్‌ఫరు, సంసార జీవనం, వివాహం సుఖ సంతోషాలు మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానములు రు. 1-25 లకే పంపెదము. పోస్టేజిఅదనం. కద ఫామా చినత్సప్పెందగలరు.
PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (MAP)
P. B. 86 JULLUNDUR CITY.

వారఫలం

21-2-1969 శుక్రవారం మొదలు 27-2-1969 గురువారం వరకు

మేషం: ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణం ద్వారా కార్య సాధన చేయగలరు. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృషభం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మిథునం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు:— సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులకు గురి కాగలరు.

స్త్రీలకు:— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.

సింహం: వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు లాభించగలవు. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభించగలదు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. బంధువులకు సహాయం చేస్తారు.

కన్య: ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో మంచి పరిస్థితి యేర్పడుతుంది. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో ఆకస్మికంగా చికాకులకు గురి కాగలరు. వృత్తిలో శ్రమ కలుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

వృశ్చికం: ఇతరుల నిమిత్తం మీరు శ్రమకు గురి కాగలరు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వారం ఆఖరులో సాహసముతో కూడిన వ్యవహారల్లో నష్టం వస్తుంది.

స్త్రీలకు:— ప్రయాణాలోచనలు చేస్తారు. బంధు మిత్రులను కల్సుకొంటారు.

ధనుస్సు: వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాటివారితో మాటకట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మకరం: సామాన్యమైన పనులకు కూడా విశేషమైన కృషి చేయవలసి వస్తుంది. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కుంభం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మీనం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

—మహేష్

ఎవరు ఏమి తిట్టినా, ఏలా హింసించినా సహించడం ఉత్తమం. దానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది. శాంతమే ఉత్తమ భూషణమని విజ్ఞుల అభిప్రాయం. శాంతి వహించడంవల్ల ఎదుటిపక్షంవారు తప్పక దిగిపోతారు. వారు కోపాన్ని విడిచి శాంతిని పొందగలరు. సహనంవల్ల అనేక సమస్యలు విడిపోవుటకు ఎంతో అవకాశం వున్నది.

సోక్రటీసు గొప్ప మేధావి, వేదాంత వేత్త. గొప్ప విజ్ఞానం కలవాడు. విశ్వ విఖ్యాతిని పొందిన మహాపురుషుడు. అయితేనేమి? అతని భార్య పెద్దగయ్యాళి. ఆయనలో వున్న గొప్పతనం గ్రహించేశక్తి ఆమెకు లేదు. అట్టి ఉత్తముడికి ఇట్టియువతి భార్య కావడం ఎలా సంభవించిందా? అనే సందేహం కలగవచ్చు. ఇందులో వింతయేమీ లేదు. పరస్పరం అనురూపులు కానివారినే దంపతులుగా కూర్చడం బ్రహ్మదేవుడికి వరిపాటి!

సోక్రటీసును చూడగానే భార్యకు పిచ్చమెత్తుతుంది. అతని పనులనూ, ఇంటి విషయాలనూ విమర్శిస్తూ దండకం ప్రారంభిస్తుంది. ఆమె స్వభావం ఎరిగిన భర్త సామాన్యంగా మౌనం అవలంబించి వింటూ ఉంటాడు. ఒకప్పుడు ఏమయినా సమాధానం చెప్పితే సరి, ఆమె విమర్శకు కావలసినంత విషయం లభించినట్లే. గంటలు జరిగిపోయినా, కాలం తెలియకుండా, ఇంటి పనులు మానివేసి అయినా దానిమీద చిలవలూ, పలవలూ కట్టి మహాభారత మంత గ్రంథం తయారు చేస్తుంది.

ఒకనాడు సోక్రటీసు ఏదో విషయాన్ని గురించి ఆలోచిస్తూ తనగదిలో కూర్చున్నాడు. తదేక ధ్యానంలోవున్న ఆయనకి తక్కిన ప్రపంచమే తెలియలేదు. ఈవిధంగా ఆలోచనలో వున్న సమయంలో ఆయనభార్య వచ్చి తనపురాణం విప్పింది. కొన్ని నిమిషాలు గడిచాయి. ఆయన ఆమె వైపయినా చూడలేదు; పరధ్యానంగా వున్నాడని ఆమె స్వరం హెచ్చించింది. ఆయన పట్టించు



కోలేదు. ఆమె ఉరుము ఉరిమినట్లు పెద్ద గొంతుకతో ప్రారంభించింది. ఉపన్యాసాన్ని ఆయనకన్నీ వినబడుతున్నాయిగాని సమాధానం చెప్పదలచుకోలేదు.

ఆయన గృహిణి యిక సహించలేకపోయింది. ఆమెకోపానికి హద్దులేకపోయింది. ఆమె గబగబా అక్కడనుండి వెళ్లిపోయి ఒక పెద్దపాత్రతో నీళ్లుతెచ్చి ఆయనమీద దిమ్మరించింది.

అలా చేస్తేనేగాని ఆమె ఆవేశం తగ్గలేదు; కోపమూ శాంతించలేదు.

మరుక్షణంతో ఆమెకోపం చల్లారింది. భర్తమ ఉన్నపాటున స్నానంచేయిస్తే భార్య తాపం చల్లారింది.

అప్పుడుకూడా సోక్రటీసు నిశ్చలంగానే ఉన్నాడు.


ఆమె నిర్ఘాంతపోయింది. తన ఆవేశానికి మనస్సులోనే కొంత సిగ్గుపడింది.

ఒకనిమిషం గడిచాక—

సోక్రటీసు చిరునవ్వు నవ్వుతూ 'ఇది న్యాయంగానూ, యుక్తంగానూ ఉన్నది. కారుమేఘం ఘనంగా గర్జించిన తర్వాత వర్షం కురియడం సహజమే! ఇందులో ఏమీ వింతలేదు' అన్నాడు.

భార్య చూపిన దౌర్జన్యాన్ని సహించిన సోక్రటీసు ఆమెలో శాంతాన్ని సృష్టించ గలిగినాడు.

ఆయుధాలకు వుండే శక్తికంటె సహన భావానికి ఉండే శక్తి ఎంతో గొప్పది.





తెరలు

జి. చిరంజీవి

'ఆఫీసుకి టైమైపోతూంది. ఇంకా ఎప్పుడు నువ్వు కాఫీ తెచ్చేది' అని విసుక్కుంటున్నాడతడు ఒకవేపు.

పిల్లలు గిపెట్టి ఏడుస్తున్నారు మరో వేపు.

'ఛీ! ఏం మనుషులో. ఆ పిల్లల్ని కాస్త సముదాయించ కూడదూ. పైగా ఈ దబాయింపులు. మీకేం ఎన్నయినా అంటారు. అటు ఈ పిల్లలతో పడలేక, ఇటు మీతో వేగలేక మధ్యలో సతమత మయ్యేదినేను'— ఈసడింపుగా ఆమెమాటలు. అతను పిల్లల్ని సముదాయించలేదు. వాళ్ళు ఏడవటం మానలేరు. కొద్ది నిముషాల తరువాత—

'ఇదిగోండి కాఫీ' అంటూ ఆమె.

'తెల్లే తెల్లే కాఫీ తీసుకురావద్దని ఎన్నిసార్లు చెప్పాను నీకు—' అతని గద్దింపు.

'ఆ మాత్రం చల్లార్చుకోవచ్చు. అవతల వాకు వసుంది' కాఫీగ్లాసును నేలకేసి కొట్టిన చప్పుడు.

'ఆఁ...మనిషికి మరీ అంతకోపం పనికి రాదు. గ్లాసుడు కాఫీని నేలపాలు చేశారు. ఎందుకు నన్నిలా చంపుతారు ?— ఏడుపుతో కూడిన ఆమె మాటలు.

'సోర్మయ్. ఆట్టే వాగావంటే...'

'కొడతారు. కొత్తేం కాదుగా. కొట్టి చంపెయ్యండి; ఒక్కసారిగా పీడ వదిలి పోతుంది. పెళ్ళామంటే మీ కింద బానిసేగా'—ఆమె ముక్కు చీదేసింది. అతను చర చరా వెళ్ళిపోయాడు — వారంరోజుల క్రితం ప్రక్క వాటాలోకి కొత్తగా వచ్చి చేరిన దంపతులు రోజూ ఇలా ఘర్షణ పడటం అది వినటం పార్వతికి అలవాటై పోయింది.

బొట్టు సవరించుకుని, అద్దంలో తన ప్రతిబింబాన్నొకసారి తృప్తిగా చూసుకుని గదిలోంచి ఇవతలికొచ్చింది పార్వతి.

తమ్ముడెదురైనాడు.

'అక్కయ్యా ! ఈ రోజు మీకు 'పేడే' కదూ. వచ్చేటప్పుడు మరచిపోకుండా పైలెట్ పెన్ను పట్టుకురా అక్కయ్యా.'

'అలాగే లేరా' అని వసారాలో కొచ్చింది పార్వతి.

'అమ్మా ! నా పంచెల సంగతి మర్చిపోవుకదూ' పడక్కుర్చీలో వాలి చుట్ట కాల్చుకుంటూ అన్నాడు తండ్రి.

'లేదు నాన్నా. రెండు మల్లుపంచెలు తెమ్మన్నారు కదూ' అని అంతలో పక్క గదిలోంచి 'అమ్మా పార్వతీ' అన్న తల్లి హీనస్వరం వినిపించడంతో అక్కడికి వెళ్ళింది పార్వతి.

మంచంలో మూలుగుతూ పడివున్న తల్లిని సమీపించింది.

'అబ్బా ! ఈ బాధ భరించలేకుండా వున్నాను తల్లీ. మరీ మూడ్రోజులనుంచి, ఎక్కువైంది. ఈ రోజన్నా ఆ డాక్టరు రాసిచ్చిన మందు తీసుకురామ్మా. అన్నట్టు ఈరోజు నీకు జీతంకదూ ! అలాగే రెండు ఆపిల్‌పళ్ళుకూడ పట్రా తల్లీ.'

'అలాగేనమ్మా. ఈరోజు తప్పకుండా మందు తీసుకు వస్తాను. ఇదుగో డాక్టరు రాసిచ్చిన చీటికూడ తీసుకు వెడుతున్నాను. ఆఫీసుకు వేళైంది వస్తానమ్మా' అని చెప్పి ఇంటినుండి బయట పడింది పార్వతి.

* * *

పాతికేళ్ళు నిండినా పార్వతి వివాహం చేసుకోలేదు. మధ్యతరగతి జీవితాల్లో

[illegible] మైంది కాదనే సంగతి ఆమె ఏనాడో గ్రహించింది. తన అక్క కాపురాన్నీ, మరి కొందరి సంసారాలనూ చూచి నేర్చుకున్న పాఠం అది.

పార్వతి తండ్రి పరంధామయ్య బడి పంతులు ఉద్యోగం చేసి రిటైరుకాగా వచ్చిన ప్రావిడెంటుఫండుతో ఎలాగో పెద్ద కూతురుపెళ్ళి అయిందనిపించేడు. అప్పుడు పార్వతి స్కూలుఫైనల్ చదువుతోంది. పెళ్ళిచేసుకోవాలనే తలంపే అప్పట్లో ఆమెకు కలగలేదు. అసలా ఆలోచనకు అవకాశమే లేకపోయింది. ఇంట్లో అమ్మా, నాన్నా, తమ్ముడూ—ఈ ముగ్గురికీ తనే ఆధారం. అందుకే తను వుద్యోగం చేస్తా నన్నప్పుడు ఆడది వుద్యోగం చెయ్యడ మన్నది తమ ఇంటావంటా ఏనాడు లేక పోయినా వాళ్ళు కిక్కురు మనలేదు.

తను అవివాహితగా వున్నాననే దిగులూ, లోటూ ఏనాడూ పార్వతిని బాధించలేదు. ఒకరిమీద ఆధారపడకుండా ఆర్జిస్తూ తనవారిని ఆదుకోగలుగుతున్నాననే ఆత్మ సంతృప్తితో రోజులు మామూలుగానే గడచి పోతున్నాయి పార్వతికి.

* * *

నాలుగున్నరకే ఫైళ్ళు కట్టేసి ఆఫీసు గడియారం వేపు చూస్తూ కూర్చుంది పార్వతి. ఆ సాయంత్రం తను కొనవలసిన వన్నీ ఒకసారి పునశ్చరణ చేసుకుంది—నాన్నకి రెండు పంచెలు, తమ్ముడికి పేనా, తన కొకచీర. అన్నిటి కన్నా ముఖ్యం అమ్మమందు. ఆ తరువాత యాపిల్‌పళ్ళు. అన్నట్టు ఈసారైనా పాలకోవా తీసుకు వెళ్ళాలి. అదంటే తమ్ముడికి చాలా ఇష్టం......

అయిదు కావటానికి ఇంకా అయిదు నిముషాలుండగానే సీటులోంచి లేచింది పార్వతి. హేండుబేగు తెరిచి పే పాకెట్టు నొకసారి తృప్తిగా చూచుకుంది.

ఆఫీసు గేటు దాటుతుండగనే 'నీకోసమే వస్తున్నాను పార్వతి,' అంటూ ఎదురైంది కమల హడావిడిగా పరుగెత్తు కొచ్చినట్టు రొప్పుతోంది. చిరునవ్వుతో పలకరించి ఆప్యాయంగా కమల భుజంమీద చేయివేసింది పార్వతి. ఇద్దరూ కొన్ని గజాలు నడిచారు. పొంతంగా వూపిరి పీల్చుకుని వదిలింతరువాత అన్నది కమల.

'నీతో ఒక ముఖ్యమైన పని వుండి వచ్చాను పార్వతి. ఈ సమయంలో స్నేహితు రాలిగా నువ్వు తప్ప నాకు సహాయపడగల వాళ్ళెవరూ లేరు. చాలా కాలం తరువాత మా అన్నయ్యకు వుద్యోగం దొరికింది. రెండొందలు డిపాజిట్టు కడితే అప్పాయింటు మెంటు ఆర్డరు చేతికిస్తారట. రేపే ఆఖరి రోజు. రేపట్లోపల ఆ డబ్బు కట్టకపోతే ఇన్నాళ్ళకి అంది వచ్చిన ఆ వుద్యోగావకాశం కాస్తా చెయ్యి జారిపోతుంది. నాకీ సహాయం చేసి పెట్టావంటే అన్నయ్యా, నేనూ నీమే లెన్నటికీ మరిచి పోము.' అని ఆశగా పార్వతి కళ్ళలోకి చూచింది కమల.

పార్వతికి వెంటనే ఏమని సమాధానం చెప్పాలో తోచలేదు. నేలను చూస్తూ మెల్లగా నడుస్తోంది. ఇంట్లో తన కోసం ఆశతో ఎదురు చూసే నాన్నా, తమ్ముడు, రోగంతో మంచాన పడి బాధగా మూలిగే అమ్మ—డిపాజిట్టు కట్టలేక చేతికందిన వుద్యోగాన్ని జారవిడుచుకుని నిరాశగా నిట్టూర్చే కమల అన్నయ్యా—ఈ విభిన్న దృశ్యాలు ఆమె కళ్ళముందు మెదిలి కలవర పెట్టినవి. ఆత్మీయత— స్నేహం; ఈ రెంటికి మధ్య జరిగిన సంఘర్షణతో నలిగి అలిసిపోయిన వానిలా ముఖం పైకెత్తింది పార్వతి. న్యాయాధికారి తీర్పు కోసం వేచివున్న ముద్దాయిలాగె నిరాశ, ఆతృత, దైన్యం ముప్పిరి గొనగా తనవేపే చూస్తున్న కమల ముఖం కనిపించింది. ఒకసారి గుండెలనిండా తృప్తిగా గాలిని పీల్చుకుని వదిలింది పార్వతి. చిన్నగా నవ్వి కమల భుజంమీద చెయి వేసింది. హేండు బెగుతెరిచి 'ఇదుగో కమలా, ఇందులో రెండు వందలుంది. తీసుకెళ్ళి మీ అన్నకియ్యి. వుద్యోగం ముఖ్యం.' అని తన పే పాకెట్టు కమల చేతికిచ్చింది. సంతోషంతో వుప్పొంగి పోయింది కమల ముఖం.

'నీ కెలా కృతజ్ఞత చెప్పాలో తెలీటం లేదు పార్వతీ. నీ మేలు జన్మలో మరిచి పోను. పెద్దన్నకు ఉత్తరంకూడా వ్రాసాము డబ్బు పంపమని. కాని ఎంచేతో సకాలంలో పంపలేక పోయాడు. ఆ పైకం అందిన వెంటనే నీ డబ్బు నీ కిచ్చేస్తాను. వస్తాను, అన్నయ్య ఎదురు చూస్తుంటాడు.' అని ఆనందంగా అడుగులేస్తూ వెళ్ళింది కమల.

నిర్వికారంగా [illegible] పార్వతి.

* * *

వట్టి చేతులతో వచ్చిన అక్కను చూడ గానే తెల్లబోయి ముఖం మాడ్చుకున్నాడు తమ్ముడు. మౌనంగా తన గదిలోకి వెళ్ళ బోతున్న పార్వతి 'ఏవమ్మా! ఆఫీసులో ఇవాళ జీతాలివ్వలేదా?' అన్న తండ్రి ప్రశ్న విని వెనక్కి తిరిగింది. ప్రశ్నార్థకంగా ఆమెవేపు చూస్తున్నాడు పరంధామయ్య. జరిగిన సంగతిని క్లుప్తంగా వివరించింది. తను చేసిన పనికి హర్షిస్తాడను కున్న తండ్రి కనీసం ఆమోదంకూడా తెలుపకుండా ముఖం తిప్పుకుని చరచరా బయటికి వెళ్ళిపోవడాన్ని చూచి చకితురాలైంది పార్వతి. బట్టలు మార్చుకుని తల్లి గదిలోకి వెళ్ళింది. మంచంలో ఎప్పటి లాగే ఆవిడ మూలుగుతూ పడుకుని వుంది.

'ఈ రోజు మందు తీసుకురాలేక పోయా నమ్మా' అన్నది పార్వతి బాధగా, ఫ్లాస్కు లోని జావను గ్లాసులోకి వంచుతూ.

'విన్నాను లేమ్మా, ఎవరో స్నేహితు రాల్ని ఆదుకున్నావటగా, సంపాదించే దానివి నీకా మాత్రం హక్కు లేకపోతే ఎట్లా. మా బాధలు మేం పడతాం. అవెప్పుడూ వుండేవేగా' అని అటు వేపు తిరిగి పడుకుంది ఆమె. పార్వతి మనస్సు చివుక్కు మంది. మొదటి సారిగా తల్లి నోటి వెంబడి వచ్చిన ఆ నిష్ఠుర వాక్యాలు ములుకుల్లా తగిలినయ్.

'ఇదిగోమ్మా జావ' అన్నది గ్లాసును చేతిలోకి తీసుకుని పార్వతి.

రోజూ ఏడింటికే 'అక్కయ్యా అన్నం వడ్డించు' అనే తమ్ముడు ఎనిమిదయినా ఇంకా తలవంచుకుని ఏదో చదువు కుంటున్నాడు. తనే పిలిచి అన్నం వడ్డించింది. రోజూ కులాసాగా వాడి స్కూలు కబుర్లు చెబుతూ, మధ్య మధ్య తన ఆఫీసు విశేషాలను అడిగి తెలుసుకుంటూ సరదాగా భోంచేసే తమ్ముడు, ఇవ్వాళ మౌనంగా తలవంచుకుని తిని పోవటం పార్వతికి విడ్డూరంగా తోచింది.

తొమ్మిది గంటలవుతూండగా పరంధామయ్యగారు ఉసూరు మంటూ వచ్చి వసారాలోని పడక్కుర్చీలో వాలిపోయారు.

'వంట చల్లారిపోతుంది భోంచేద్దాం

తండి నాన్నా' అని పిలిచింది పార్వతి. ఆయనొకసారి కళ్ళు తెరచి, నిరసనగా కూతురి వేపు చూచి మళ్ళీ కళ్ళు మూసుకున్నారు, పలక్కుండా. పార్వతికి తల తిరిగి పోయింది. దుఃఖాన్ని అపుకోలేక తన గదిలో కొచ్చి మంచంమీద వాలిపోయి కళ్ళు మూసుకుంది.

'ఆడది సంపాదిస్తే ఇంతే' తెళ్ళన తన నెవరో కొరడాతో కొట్టినట్లైంది పార్వతికి, అవతల గదిలో మూల్గుల మధ్య తమ్ముడితో తల్లి అంటున్న మాటలు పిడుగుల్లా వినబడినయ్ పార్వతికి. ప్రక్క వాటాలోని గోడ గడియారం పదిగంటలు కొట్టింది.

'ఇదిగో, ఇంకా కోపం పోలేదా నామీద? నీకోసం కొత్తకోక తెచ్చాను చూడవూ' అంటున్నాడతను.

'......'

'నాతో పలకవన్నమాట. ఉండు అయితే నీపని చెపుతాను' కితకితలు పెట్టినట్లు ఆమె కిలకిల నవ్వులు.

'అబ్బ చాలించండి. మరీను ఏమిటది చిన్నపిల్లాడిలా. పక్కవాటాలో వాళ్ళు ఇంకా మేల్కొనే వున్నారు' చిరుకోపం నటిస్తూ ఆమె.

'అయితే ఇలావచ్చి పడుకోమరీ' పక్క వాటాలో లైటారి పోయింది. అంతసేపు తనగదిలో మంచంమీద వెల్లికిలా పడుకుని

తెరలు


అర్థంలేకుండా వెలిగే లైటుకేసి చూస్తూ ప్రక్కవాటాలో జరిగిన సంభాషణంతా విన్నది. పార్వతికి తన మనస్సును కప్పిన తెరలేవో తొలగిపోతున్నట్టనిపించింది. ఇన్నాళ్ళూ తనకు తెలుసునన్నుకున్న సత్యం వట్టి భ్రమ మాత్రమే అని ఈనాడు ఎవరో తనకు చెపుతున్నట్టుంది. వైవాహిక జీవితాన్ని ఇంతకాలం ఏవగించుకుంది తను. కాని ఒడిదుడుకులున్నంత మాత్రాన దాంపత్య జీవితం సుఖప్రదం కాకుండా పోనక్కరలేదని ఈనాడు తెలుసుకుంది. పూర్తిగా పాలకోవాలాంటిది కాకపోయినా అంతకంటే ఏదో కమ్మదనం వుందనిపించే ఉగాదిపచ్చడి వంటిది దాంపత్య జీవితం అన్నది ఎందుకు నిజం కాకూడదు.

ఇతరులకోసం జీవిస్తున్నానను కుంటున్నంతకాలం మనిషి తన జీవితాన్నిగురించి ఆలోచించడు. కాని ఆ ఇతరుల దృష్టిలో తనకు విలువలేదని గుర్తించినప్పుడు అర్థం లేని ఆదర్శంకోసం వ్యర్థపుచ్చిన జీవితంలోని వెలితి కొట్టొచ్చినట్టు కనుపిస్తుంది. ఈ పరిస్థితిలోనే ఇంతకాలం తరువాత వివాహాన్నిగురించి ఆలోచిస్తున్నది పార్వతి. వివాహం తలపెట్టక, కనిపెంచిన తల్లిదండ్రులనూ, తమ్ముణ్ణీ ఆదుకోవడం తన కర్తవ్యంగా భావించి యవ్వనాన్నీ, సుఖాన్నీ వదులుకుని ఇంతకాలం వీళ్ళను పోషిస్తూ వచ్చింది. కాని ఈనాడు...వీళ్ళుచూపించిన ఆత్మీయత ఏమిటి? తన వ్యక్తిత్వానికి వీళ్ళిచ్చిన విలువ ఏపాటిది? పాటిమనిషికి సహాయపడినందుకు ఒక్కరోజు జీతం తీసుకురాలేక పోయినందుకు పురుగును చూచినట్టు ఏహ్యంతో చూచింది ఈ ఆత్మీయులే.

తన డబ్బును ఒక మంచి కార్యానికై వినియోగించడానికికూడ హక్కులేదా తనకు? ఎందుకోసం తను శ్రమించి వుద్యోగం చెయ్యాలి? యంత్రంలా బ్రతకాలి? ఇంతకాలం తను విలువనిచ్చి గౌరవించిన ఆత్మీయుతనూ, మమకారాన్నీ ఈనాడు తనవాళ్ళే గాయపరిచారు. సుఖాన్ని త్యజించి తనవాళ్ళకై చేసిన సేవకు విలువలేకుండా పోయిందీనాడు. రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది తన జీవితం. తను యవ్వనానికి దూరమయ్యే రోజులు దగ్గర పడుతున్నాయి. త్యాగమనే పేరుతో తన జీవితాన్ని వ్యర్థం చేసుకోవడం అవివేకమన్న సత్యాన్ని ఆలస్యంగానైనా తెలుసుకోగలిగింది తను. ఇకనైనా తెరలు తొలగించుకుని తన దారేదో తను చూసుకోవాలి. పార్వతికి కృష్ణమూర్తి మనసులో మెదిలాడు. ఆఫీసులో తనతోబాటు పనిచేసే కృష్ణమూర్తికి తనను వివాహం చేసుకోవాలనే అభిప్రాయం వున్నట్టు తనకు చాలాకాలంగా తెలుసు. అతడే స్వయంగా తనతో ఆ విషయం ప్రస్తావించాడు కూడా. కాని అప్పుడు తమ్ముడు చదువు పూర్తిచేసి వుద్యోగంలో స్థిరపడేదాకా తాను పెళ్ళివిషయమే తలపెట్టదలచుకోలేదని నిక్కచ్చిగా చెప్పివేసింది. పాపం కృష్ణమూర్తి చిన్నబుచ్చుకుని మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

తనిప్పుడు కృష్ణమూర్తిని వివాహం చేసుకుంటే? తల బరువెక్కి ఆపైన ఆలోచించలేక పోయింది పార్వతి.


ఎవ్వరికీ చెప్పకుండా కృష్ణమూర్తి తనూ రిజిష్టరు మేరేజి చేసేసుకున్నారు. తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందాలని పతీసమేతంగా తిరిగొచ్చిన పార్వతికి తమ ఇంటిముందు జనం గుమిగూడి వుండటం కనిపించింది. ఏదోభయం ఆమెనావహించింది. ఆందోళనతో జనాన్ని తోసుకుంటూ ఇంట్లోకి ప్రవేశించిన పార్వతి వసారాలో



శుస్తివల్ల నీరసమా ?



బిడ్డల వికాసములో లోటా ?



ఆకలి లేదా ?



ఆరోగ్య క్షీణతయా ?



—అయితే వింకోలా-12 ఎందుకు తీసుకోరు ?

...ఇదే మీ ఆనందమయమైన ఆరోగ్య జీవితానికి మార్గము

వింకోలా-12 అద్భుతమైనది. క్షణంలో ఎంత స్ఫూర్తినిస్తుందో!
మీరు శక్తివంతమైన అనుభూతిని పొందుతారు. మీరు
జీవితమాధుర్యాన్ని చవిజూడ గోరుతారు. వింకోలా-12
ఆనందదాయకమైనదేగాక: మీ రక్తములోని ఎఱ్ఱకణములను సృష్టించు
శక్తివంతమైన లోహ పదార్థమునూ సమకూర్చి, మీలో ఉత్తేజమును తిరిగి
ప్రసాదించును. విటమిన్ బి-12 ఆకలిని పెంచి, పటుత్వమును వృద్ధిచేయును.
ఆరోగ్యక్షీణతను నిర్మూలించుటకు ప్రఖ్యాతి చెందిన భారతీయ ఔషధము
ద్రాక్షారిష్టతో పాటు ఆరోగ్యమును ప్రసాదించి, బలము,
పటుత్వము, సౌష్ఠవమునకు కావలసిన ఖనిజ లవణములు, విటమినులు గలవు.

వింకోలా-12 సేవించి
ఆనందమయమైన ఆరోగ్యజీవితమును అనుభవించండి.



వింకోలా-12

రుచియైన విటమిను - ఖనిజపు టానిక్

స్టాండర్డ్
ఫార్మస్యూటికల్స్
లిమిటెడ్, కలకత్తా

SHILPI:SPL. V69 TELA

కనిపించిన దృశ్యాన్ని చూసి స్తంభించి పోయింది. తల్లిదండ్రుల మృతదేహాలమీద పడి గుండెలు పగిలేలా రోదిస్తున్నాడు తమ్ముడు.

'ఇదే......ఆ ముసలాళ్లను పొట్టన బెట్టుకుంది......హంతకి......రాక్షసి......' గుంపులోంచి ఎవరో కేకలుపెడుతూ తన పైపైకి వస్తున్నారు ... ఉలిక్కిపడి లేచింది పార్వతి. లైటింకా వెలుగుతూనే వుంది. చెమటతో తడిసి గజగజ వణికిపోతున్నది ఆమె శరీరం. గొంతు పిడచకట్టుకు పోయినట్టనిపించింది. అతికష్టంమీద మంచం దిగింది. కాళ్లూచేతులూ ఆమె స్వాధీనంలో లేనట్టు తూలుతూ వెళ్లి కూజాలో మంచినీళ్లు వంపుకుని రెండు గ్లాసులు గడగడ తాగేసి తడబడుతూ వచ్చి లైటార్పి మంచంమీద పడిపోయింది

తె ర లు

పార్వతి. తల పోటుతో పేలిపోతున్నది. 'అమ్మా!' అంటూ భారంగా కళ్లు మూసుకుంది.

* * *

ఆ రాత్రి మూసినకళ్లను మళ్లా వారం రోజులకు గాని తెరవలేకపోయింది పార్వతి. సిరెంజిలోకి మందు నెక్కిస్తూ మసక మసగ్గా డాక్టరు కనిపించాడు. కళ్లు మరి కొంచెం పెద్దవిచేసి స్పష్టంగా చూడ్డానికి ప్రయత్నించి మెల్లగా తల పక్కకు తిప్పింది. తన మంచాన్నానుకుని ...కమల!...అవును. అదే కృతజ్ఞతా భావంతో నిండిన సజల నేత్రాలతో తన వేపు చూస్తూ నిలబడివున్నట్టనిపించింది. కమల చేతిని తాకుతూ బలహీనంగా నవ్వింది పార్వతి. డాక్టరు ఇంజక్షనిచ్చాడు. తండ్రి డాక్టరునేదో అడుగుతున్నాడు.

'కంగారు పడకండి. మీ అమ్మాయికి ఇహనేం ప్రమాదంలేదు. ఇది 'ఫ్లూ' జ్వరం లాంటిది—త్వరలోనే తగ్గిపోతుంది' అని డాక్టరు వెళ్లిపోయాడు. తండ్రిముఖం సంతోషంతో విప్పారింది.

'అమ్మా! అక్కయ్యకి మరేం ఫరవాలే దన్నాడే డాక్టరు' అంటూ ఆనందంతో తల్లి గదిలోకి పరుగెత్తాడు తమ్ముడు.

పార్వతి పెదవులమీద పేలవమైన చిరు నవ్వు పూచింది. తను దక్కినందుకా లేక తన సంపాదన దక్కినందుకా వాళ్ళ సంతోషం? అర్థం కాలేదు పార్వతికి. తన చేతిని మృదువుగా రాస్తూ కూర్చున్న కమలవేపు ప్రేమగా చూచింది.

ఆత్మీయత అన్నది కేవలం రక్తసంబంధానికే పరిమితం కానక్కరలేదు. రక్తం పంచుకుని పుట్టనివాళ్ళు ఆత్మీయులు ఎందుకు కాకూడదు? పార్వతి నేత్రాలు జలపూరితాలయినయ్. ఆనందాశ్రువులో దుఃఖాశ్రువులో అంతు తెలియని ఆ కన్నీటి తెరలలోంచి తనకోసం వేచివుండే కృష్ణమూర్తి నిర్మల స్వరూపం గోచరించింది పార్వతికి.

'కమలా' అన్నది మృదువుగా పార్వతి. 'మీ అన్నయ్యకు...'

'అంతా నీ చలవే పార్వతీ! నీ దగ్గర నుండి డబ్బు తీసికెళ్ళిన మర్నాడే అన్నయ్య వుద్యోగంలో చేరాడు. నీకు మరో శుభవార్త కూడ చెప్పబోతున్నాను.'

కమల మెరిసే కళ్లలోకి ఏమిటన్నట్టు చూచింది పార్వతి.

'నాకు పెళ్లి కాబోతుంది' కమల బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కినయ్.

'అలాగా! సంతోషం. కాబోయే శ్రీవారు ...?' పార్వతి హీనస్వరం సంతోషంతో ఒకింత శక్తిని పుంజుకుంది.

'వారిని నువ్వు ఎరుగుదువు పార్వతీ. మీ ఆఫీసులోనే పని చేస్తున్నారు. పేరు కృష్ణమూర్తి. ఆయన...' ఆపైన విన లేకపోయింది పార్వతి. ఆమె కళ్లను చీకటి తెరలు కప్పివేసినయి.

డాక్టర్ కబుర్లు

థాలిడోమయిడ్ ప్రమాదం

కొంతకాలం క్రితం ఎందరో గర్భంతో ఉన్న స్త్రీలు 'థాలిడోమయిడ్' అనే మందు 'సెడేటివ్'గా తినటంవల్ల వారి పిల్లలు ఎన్నో లోపాలతో పుట్టారు—చేతులూ, కాళ్లూ కూడా



లేకుండా. థాలిడోమయిడ్ ని నిషేధించారు. కాని, అదే పేరుతో కాక ఇతర పేర్లతో ఆ మందు వాడకంలో ఉంది. ఇది అందరు వనితలూ గుర్తించతగ్గ ప్రమాదం.

థాలిడోమయిడ్ ఒక పేటంట్ మందుపేరు. ఇదే మందుకి కాంటర్గన్, డిస్టవాల్, సాఫ్టెనాన్, వెర్బిల్, అయిసోమిన్, సెడాలిస్, సెడాటమ్, బాన్ బ్రెయిన్, న్యూరోడయిన్ అనే పేర్లు కూడా ఉన్నాయి.

గర్భంతో ఉన్న వనితలు ఈ మందులు పుచ్చుకోకుండా జాగ్రత్తపడాలి.

గర్భం ధరించే సమయంలో ఏ రకం 'సెడేటివ్' పుచ్చుకున్నా అందులో థాలిడోమయిడ్ లేదని డాక్టరుని అడిగి తెలుసుకోవాలి.

హెచ్. ఎల్. హెర్షెన్‌సోన్
(కాపీరయిటు)

మహా శివరాత్రి

శివభక్తులకు ముఖ్యమైన పర్వదినం మహా శివరాత్రి. ఇది మాఘమాస బహుళ పక్షంలో చతుర్దశినాడు వస్తుంది. దీనికి రాత్రే ప్రధానం. పగలు త్రయోదశి వున్నా రాత్రికి చతుర్దశి వస్తే ఆనాడే శివరాత్రి! ఇది ప్రతినెలా బహుళ చతుర్దశినాడు మాస శివరాత్రిగా ప్రసిద్ధమై ఉన్నది. మాఘమాస శివరాత్రే ముఖ్యమైనది కావడం వల్లనే యిది మహా శివరాత్రి అయింది.

ఆనాడు ప్రాతఃకాలమే స్నానంచేసి పూజలు ప్రారంభిస్తారు. భక్తులు నాడు ఉపవాసం వుండి రాత్రి జాగరం చేస్తారు. రాత్రి విశేష పూజలు, అభిషేకాలు, కథా కాలక్షేపాలు జరుగుతూనే ఉంటాయి. మర్నాడు ఉదయం పారణ చేస్తారు. ఆ దినమే శివభక్తులు పవిత్రమైన విభూతిని తయారు చేసుకుంటారు.

శివరాత్రినాటి అర్ధరాత్రి మహాదేవుడు లింగరూపంగా ఆవిర్భవించెనని నిర్ణయ సింధువులో ఉన్నది.

'మాఘకృష్ణ చతుర్దశ్యాం
మహాదేవో మహానిశి
శివలింగ తయోద్భూతః
కోటిసూర్య సమప్రభః
తత్కాల వ్యాపినీ గ్రాహ్యా
శివరాత్రి వ్రతే తిథిః'.

ఆ విధంగా ఉద్భవించిన శివుడు కోటి మంది సూర్యులతో సమానమైన కాంతి కలిగి ఉన్నాడనీ, ఆ సమయంలో శివరాత్రి వ్రతం ఆచరించాలనీకూడా ఈ శ్లోకాలలో ఉన్నది.

శివరాత్రి మహాత్మ్యాన్ని గురించి వేర్వేరు పురాణాల్లో విభిన్నరీతులుగా కథలు కానవస్తున్నవి. లింగపురాణంలోని కథ విపులమైనది. ఒక వేటకాడు ప్రతిదినం అడవికిపోయి మృగాలను చంపి సాయంత్రం యింటికి వస్తూ వుండును. ఒకనాడు అతనికి ఒక్క మృగం కూడా దొరకలేదు. ఉత్త చేతులతో యింటికి వెళ్ళడానికి బుద్ధి పుట్టలేదు. అయినా విధిలేక సాయంకాలం యింటి ముఖం పట్టాడు. దారిలో ఒక చెరువు కనబడింది. అక్కడికి నీళ్ళు తాగడానికి ఏ మృగమైనా రావచ్చుననీ, దాన్ని కొట్టవచ్చుననీ తలచి అతడు ఆ సమీపాన ఉన్న ఒక చెట్టెక్కి పొంచి వుండెను. తన దృష్టికి అడ్డంగా వున్న ఆకులనూ, రెమ్మలనూ త్రుంచి కింద పడవేస్తూ, చలికి వణకుతూ 'శివశివా' అని అనుకొను చుండెను. కొంతసేపటికి ఒక ఆడు జింక నీరు త్రాగడానికి వచ్చింది. కిరాతుడు దాన్ని కొట్టబోగా, అది మనుష్యుల భాషలో మాట్లాడుతూ, తాను పూర్వజన్మలో రంభననీ, శివుని శాపంవల్ల మృగాన్నయినాననీ, గర్భవతి అయిన తన్ను చంపవద్దనీ చెప్పింది. మరికొంతసేపటికి మరో ఆడు జింక వస్తుందనీ, దాన్ని చంపవలెననీ, అది రాకపోతే తానే నివాసానికిపోయి ప్రసవించి తిరిగి వస్తాననీ చెప్పి, నమ్మించి వెళ్ళిపోయింది. రెండో జామున ఒక ఆడు జింక వచ్చింది. వ్యాధుడు దాన్ని చంపబోగా, అది తన్ను చంపవద్దనీ, మరికొంతసేపటికి ఒక బలిసిన మగజింక వస్తుందనీ, దానిని చంపాలనీ చెప్పింది. అది రాకపోతే తాను తప్పక వస్తాననీ శపథంచేసి వెళ్ళిపోయింది.

వ్యాధుడు నిద్రపోక, ఏమీ తోచక ఆకులు క్రిందపడవేస్తూనే ఉండగా, రాత్రి నాల్గవ జామున మగజింక వచ్చింది. అతడు దాన్ని చంపడానికి సిద్ధపడగా, ఆ లేడికి అనుమానం కలిగింది. తన భార్యలను ఈ బోయవాడు చంపి వుండవచ్చునని అయినా, యథార్థం తెలుసుకుందామని 'ఆడుజింకలు అక్కడికి వచ్చాయా?' అని అడిగింది.

వ్యాధుడు వాటి సమాచారం చెప్పాడు. 'అయితే సరి. నేను తెల్లవారేసరికి తప్పక వస్తాను. ఈలోపున నాభార్యలను కలుసుకోవలసి వున్నది.' అని చెప్పి ఒట్టుపెట్టుకొని మగజింక వెళ్ళిపోయింది.

సూర్యోదయం అయేసరికి శిశువుతో కూడా రెండు ఆడుజింకలూ, మగజింకా వచ్చి తమ్ము తినవలసినదని కిరాతుణ్ణి కోరాయి. వాటి సత్యపరిపాలనకు మెచ్చి అతడు మనస్సు మార్చుకొని విల్లమ్ములు పారవేసి, వాటికి ప్రదక్షిణంచేసి నమస్కరించాడు. అప్పుడు దేవదూతలు చక్కని విమానాన్ని తీసుకువచ్చి అతనితో ఇలా అన్నారు.

'అయ్యా! నిన్నను శివరాత్రి. నువ్వు పగలంతా తిండి లేనందున ఉపవాసం ఉన్నావు. రాత్రల్లా నిద్రలేక జాగరం చేశావు. నీవు ఎక్కిన చెట్టు బిల్వవృక్షం. దాని క్రింద గుబురులో స్వయంగా ఉద్భవించిన శివలింగం ఉన్నది. నీవు త్రుంచి పడవేసిన బిల్వ దళాలు దానిమీద పడి నీకు శివపూజ చేసిన మహాపుణ్యం కలిగింది. నీవు ఎరగకుండా ఇవన్నీ జరిపినా వీటి ఫలితం వల్ల నీ సమస్త పాపాలూ నశించాయి. కట్టెతోనే నిన్ను కైలాసానికి తీసుకుని పోవడానికి యీ విమానంతో వచ్చాము.'

ఇలా చెప్పి వ్యాధుణ్ణి విమానంలో కూర్చోపెట్టి తీసుకుపోయారు. అంతే కాకుండా ఆ జింక సకుటుంబంగా నక్షత్ర మండలాన్ని పొందేటట్లు అనుగ్రహించారు.

ఈ కథకూ, ఖగోళ విషయాలకూ సంబంధం వున్నట్లు తెలుస్తూ ఉన్నది. ఆ లేడికుటుంబమే ఆకాశంమీద కనబడే మృగశిరా నక్షత్రం. కనిపిస్తూవున్న మూడు నక్షత్రాలలో ముందున్న రెండూ జింక పిల్లలు. వెనక వున్నది ఆడజింక. ఈ మూడూ కలిసే మృగశీర్షం. వాటికి వెనక వున్న నక్షత్రాలలో ఉజ్జ్వలమై వుండేదే లుబ్ధక నక్షత్రం!

స్కందపురాణంలోనూ, భవిష్యత్పురాణంలోనూ, మహాభారతంలోనూ కూడా శివరాత్రి మహాత్మ్యాన్ని గురించిన కథలున్నాయి. కాని, లింగపురాణంలోవున్న మాదిరిగా లేవు. విభిన్నంగాకూడా ఉన్నాయి. అయినా, అన్నింటిలోనూ మృగ, వ్యాధ వృత్తాంతం ఉన్నది. స్కందపురాణంలో వ్యాధునికి ఏమృగమూ లభించలేదనీ, ఉపవాస జాగరాలవల్ల అతనికి ఉత్తమగతి కలిగిందనీ ఉన్నది. మహాభారతంలో వ్యాధుడు మృగాన్ని చంపి, అతిథులకుపెట్టి తాను తిన్నట్లూ, రాత్రి జాగరంవల్లా, అతిథి పూజవల్లా ఉత్తమగతి లభించినట్లూ వున్నది. ఈ కథలనుబట్టి శివరాత్రినాడు ఉపవాసమూ, రాత్రి జాగరమూ ముఖ్యములైనట్లు స్పష్టపడుతూ ఉన్నది.

విగ్రహారాధకులకే కాకుండా విగ్రహారాధన నిరసించే ఆర్యసమాజం వారికి కూడా శివరాత్రి విశిష్టమైన దినం! ఆర్యసమాజ స్థాపకుడైన స్వామి దయానంద సరస్వతికి ఈ దినమే జ్ఞానోదయం కలిగింది. అందువల్ల ఆ సమాజికులు దీనిని ప్రబోధ దినమనీ, జ్ఞానోదయ దినమనీ అంటారు.

—బు. వెం. ర.



అగ్నిక్షేత్రంలో మనిషి

శిఖా వెంకటరమణి

జరిగిన కథ

భవానీప్రసాద్ జడ్జిగారు. రిటయిరయి విశ్రాంతి తీసుకుంటున్నారు. పట్టుదల, స్వాభిమానం ఆయనకి పుట్టుకతో వచ్చాయి. ఆయన భార్య లలితాంబ. కుమార్తె సంధ్యకి భర్త చనిపోవడంతో పుట్టింట్లోనే వుంటున్నది. కొడుకు భవానీ శంకరం. అతని భార్య దుర్గ. దుర్గకి చాలా కాలం వరకు సంతానం కలగలేదు. ఇక కలుగుతుందనే ఆశ కూడా లేదు తల్లికి జబ్బు చేయడం వల్ల, ఆమెను చూడ్డానికని తండ్రితో పాటు యింటికి వెళ్తుంది దుర్గ. భవానీశంకరం డాక్టరీ చదువుకున్న గోవిందని మళ్లీ పెళ్లిచేసుకున్నాడు. సంధ్య ఎంతో బాధ పడింది. ఆ బాధ వంతా ఉత్తరం ద్వారా దుర్గకి తెలియపరిచింది. దుర్గ గర్భవతి అని తెలిసినప్పుడు భవానీశంకరం, గోవింద చాలా బాధ పడతారు. దుర్గ కొడుకును కని కళ్లు మూస్తుంది.

4

మరోవారం రోజులనాటికి గోవింద అస్వస్థతతో కదలలేక పోయింది. లలితాంబ కోడలి గదిని దాటి యివతలకు రాలేదు. కొడుకు యెందుకిలా చేశాడో, అది తన భర్తకి యేమాత్రంగా తెలుసునో అర్థం కాలేదు ఆవిడకి. పసివాడు గుక్కతిప్పుకోకుండా యేడుస్తూంటే పోదార్చడం చేతకాక సంధ్యకూడా యేడ్చేది వాడితోబాటు. వొంట్లో నలత కారణంగా గోవింద నిద్రావస్థలో మునిగిపోయేది. పిల్లడు యుల్లెగిరిపోయేలా యేడుస్తూంటే సంధ్యని పిలిచి పిల్లడిని వొడిలో కూర్చోబెట్టుకుని అలాగే నిద్రపోయేది. యిరవై రోజులైనా దాటని పసిగుడ్డు గోవింద వొళ్లో చేరగనే ఆదమరిచి పడుకోవడం యింటిల్లిపాదినీ ఆశ్చర్యంలో ముంచేసేది గోవింద యెవరూ చూడకుండా శూన్యంలోకి చేతులెత్తి నమస్కారం చేస్తూ 'యెంత మంచివారక్కయ్యా మీరు బాబు మిమ్మల్ని మరిచిపోయేట్లు చేసి యెంత ఉపకారం చేస్తున్నారు. ఈ బిడ్డడిని నిర్లక్ష్యం చేస్తున్నాననా అలా యేడిపిస్తున్నారు. వీడి తరువాతే నా పిల్లలు. మీభర్తని నాకు యిచ్చి నన్నూ నా గౌరవాన్నీ నిలబెట్టిన మీకు యెన్ని జన్మలెత్తితే ఋణం తీర్చుకోగలను ?' అనుకుంటుంది.

రెండోవారం గడుస్తోంది. సాయంత్రం అవుతూంటే గోవిందకు పురుడు వచ్చే సూచనలు కనిపించేయి. అత్తగారిని పిలిచి విషయం చెప్పింది. భవానీశంకరం సంగతి విని మేడమీద తన గదిలో నిరంతరం దేదీప్యమానంగా వెలిగిపోయే దీపపు కాంతుల మధ్య నిలువెత్తు విగ్రహం శ్రీ వెంకటేశ్వరస్వామి ముందు నిలుచుని నీళ్లు నిండిన కళ్లతో రెండు చేతులూ జోడించి 'భగవంతుడా నేను దాచిన రహస్యాన్ని నీకు కూడా వ్యక్తం చేయలేని దౌర్భాగ్యుడినై పోయేను. గోవిందనికూడా తీసుకువెళ్లిపోతే నా గతేం అయిపోతుంది? దుర్గని ప్రాణప్రదంగా చూసుకుని ద్రోహం చేశాననే అనుకుంటుంది ప్రపంచం. యేపరిస్థితులు నన్నా దారుణాన్ని చేయించేందుకు దోహదం చేశాయో యెలా చెప్పను. నా కడుపులో రగిలే ఈ జ్వాలలమధ్య నిష్క్రమిస్తాననే బెంగలేదు. దుర్గకి పిల్లలు పుడతారనే ఆశ వున్నా యెందుకిలా చేశానో నీకు తెలియనా. నా గోవిందని దూరం చేయకు' అని వాపోతున్నాడు. తనో డాక్టరనీ, తనకి మనోనిబ్బరం ఆ చదువులో అడుగుగు పెట్టినప్పుడే అలవర్చుకున్నాడనీ, ఎంతో హేమా హేమీలు చేయలేని ఆపరేషన్లు తను చేశాడనీ సర్వం మరిచిపోయి దీనాతిదీనంగా భగవంతుడిని వేడుకుంటున్నాడు. అటు ప్రక్క మరోగదిలో సంధ్య దేవుడిని యింకో విధంగా ప్రార్థిస్తోంది.' 'వదిన మారిపోతే బాబు సంగతి యేం కావాలి? పెద్ద వదిన ఆశలన్నిటినీ కలబోసి పెంచే యోగ్యత నాకు వుంటుందా'

గోవింద హాస్పటల్‌కు వెళ్లేందుకు కారుతో సిద్ధంగా నిలుచున్నారు భవానీప్రసాద్. ఆయన మనసు దూదిపింజకన్నా తేలికగా వుంది. అస్తమించే సూర్యుడి కిరణాలు అతని ఆశలకి జీవం పోస్తున్నాయి. లలితాంబ నీరెండ తగ్గిపోతూంటే కోడలితో బాటు కారులో అడుగు పెట్టింది. కారు మలుపులు తిరిగి హాస్పటల్ వాతావరణంలోకి వచ్చి ఆగింది.

ఒకప్పుడు మంచిపేరు సంపాదించుకున్న

గోవిందని చూడగానే సర్జన్ను ఆప్యాయంగా పలకరించేరు. నారాయణమూర్తి గారు దగ్గరగా వచ్చి గోవింద భుజంమీద చెయివేసి 'డోన్ట్‌వర్రీ మైడియర్ ఛైల్డ్' అన్నారు ప్రేమగా. గోవింద తనో డాక్టరనే సంగతి భవానీ శంకరాన్ని చేసుకున్న రోజునే మరిచి పోయింది. కళ్లల్లో నీళ్ళు తిరుగుతూంటే బలవంతంగా అదిమేస్తోంది. బాధని భరించలేనప్పుడు నిశ్శబ్దంగా 'అమ్మా' అనుకుంటోంది. ఆరు ఏడు, ఎనిమిది గంటలు భారంగా దొర్లిపోతున్నాయి. గోవిందకి సులభంగా ప్రసవం జరగదని చెప్పినప్పుడు నిర్విణ్ణులైపోయేరు భవానీ ప్రసాద్. 'వీల్లేదు. ఎంత డబ్బు ఖర్చైనా ఫరవాలేదు. గోవింద బ్రతకాలి డాక్టర్. యిక్కడ వీలుకాకపోతే,' ఆయన ఖంగారుగా అంటూంటే చిన్నగా నవ్వి వోదార్పుగా అన్నారు సర్జన్ నారాయణ మూర్తి! 'మీకేభయం లేదు. గోవిందకి యేమీ జరగదు. జస్ట్ చిన్న ఆపరేషన్ చేసి పిల్లాడినీ తల్లినీ మీకు అప్పగించుతాం'

'సిజరిన్ చిన్న ఆపరేషనా డాక్టర్. గోవింద...' భవానీ ప్రసాద్ కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. లలితాంబ అర్థం కాని దానిలా భర్తవైపు చూసింది. దుర్గ పోయినపుడు ఆయన ఆవేదనగా శూన్యంలోకి చూస్తూ నిట్టూర్చడం, గోవింద కోసం వాపోతూ తల్లడిల్లిపోవడం ఆవిడకి ఆశ్చర్యాన్ని కలిగించేయి.

భవానీ ప్రసాద్‌లో వుద్వేగం, గుండెల్ని కత్తులతో కోసేంత తపన మొహం మీద ప్రతిఫలిస్తూంటే క్షణం రెప్ప వేయకుండా చూసింది.

పదిగంటల ప్రాంతంలో గోవిందకి మేజర్ ఆపరేషన్ చేశారు. గోవింద మగ పిల్లవాడిని కన్నదని తెలిసి భవానీ శంకరం పరుగున వచ్చేడు. తల్లీ పిల్లవాడు ప్రశాంతంగా నిద్రపోతూంటే బరువు తీరినట్టుగా తృప్తి పడ్డారు భవానీ ప్రసాద్.

* * *

బాలసారె రోజున పిల్లాడికి పేరు పెడుతూంటే కుతూహలాన్ని అణుచుకోలేక పోయింది గోవింద. తెల్లని గ్లాస్కో చీర మేలిముసుగు వేసుకుని హాల్లో మావఁగారు నిర్ణయించే పేరు వినాలని గడప పక్కగా నిల్చుని చెవి అటువేసి వుంచింది.

సంధ్య మనసు మూగబోయింది. దుర్గ పోవడం కానీ, దుర్గ కొడుకు తమ యింట్లో వుంటున్న సంగతి కానీ సంబంధం లేనట్టుగా తెల్లవారితే జరగబోయే కార్యక్రమంమీద తల్లీ, తండ్రీ, అన్నగారూ దీర్ఘంగా చర్చిస్తూంటే గుండెల్ని అరచేతిలో బిగించి యెవరో నలిపేస్తున్నంత బాధ పడింది. వుయ్యాలలో దుర్గ కొడుకు అదేమీ పట్టనట్టుగా నోట్లో వేళ్లు వేసుకుని నిద్ర పోతున్నాడు...సంధ్య కార్చే కన్నీరు తప్పున రాలి వాడి బుగ్గమీద పడగానే వులిక్కిపడ్డాడు. అంతలోనే శ్రమపడి అలిసిపోయినవాడిలా చిన్నగా గుర్రుపెట్టి



వి(దపోతూంటే దూరంగావున్న సోఫాలో కూర్చుని బావురుమంది.

భవానీ (ప్రసాద్ కొడుకువైపు తిరిగి 'చూడు భవానీ! రేపు వాడి నామకరణం గురించి నలుగురు చెప్పుకునేట్లు ఘనంగా జరిపించాలి. వాడికి ముందే ఆలోచించి పెట్టేను కాళీ (ప్రసాద్ అని. మన యింటి వేల్పు అమ్మవారు వింటున్నావా,' అన్నారు.

అంతవరకూ గడపదగ్గర కుతూహలంగా చెవులు రిక్కించి వింటున్న గోవింద కంఠ స్వరాన్ని హెచ్చించి మావగారిని వుద్దేశ్యించి 'మీరు చెప్పిన పేరు చాలా బాగుంది. కాళీ(ప్రసాద్ పేరు పెద్దవాడికి పెట్టించండి. చిన్నవాడికి అక్కయ్య పేరు పెట్టుకోవాలని వున్నది. అక్కయ్య పోతూ పోతూ కూడా పరుషంగా యే వొక్కరినీ అని యెరుగదు దుర్గా(ప్రసాద్ పేరు పెట్టుకోవాలనుకుంటున్నాను,' అన్నది.

'యిప్పుడు పెద్దవాడి పేరు,' భవానీ (ప్రసాద్ నోట్లో చుట్టవుంచుకుని గంభీరంగా ఆగిపోయారు మౌనంగా లేచి నిలుచుని పచార్లు చేస్తూ 'అయితే వాడి పేరుకూడా శపే పెట్టాలనుకుంటున్నావామ్మా' అన్నారు తీక్షణంగా.

గోవింద భయపడలేదు ... తొట్రుపడలేదు. బింకాన్ని సడలనివ్వలేదు. నిశ్చలంగా జవాబు చెప్పింది. 'ఈ యింట వాడి తరువాతే నా బిడ్డడు. అక్కయ్య జెంగతోచిక్కి శల్యం అయిపోయి బలవంతాన చావు

అడకత్తెరలో మనిషి

కోసుకున్నది. ఆయనకోసం తన (ప్రాణాన్ని నిలుపుకుంది. చిట్టచివరి దశలోకూడా నన్ను వొక్కమాట అనలేదు. అటువంటి అక్కయ్య నన్ను నమ్మకుని యిచ్చిన బిడ్డడిని నేనెలా మరిచిపోను.'

భవానీ (ప్రసాద్ నెమ్మదిగా అన్నారు: 'వాడు తల్లిని చంపి పుట్టేడు. ఆ పీటల మీద శుభసమయంలో వీడికికూడా నామకరణం చేయడం నాకేమీ బాగులేదు గోవిందా. నేను ఎన్నో అనుకున్నాను. ఇన్నాళ్ళకి మనయింట పాపనవ్వులు వినిపిస్తున్నాయి. ఆ ఆనందంలో నేనేదో వూహించుకున్నాను.

భవానీశంకరం నోరు మెదలలేదు. తల్లివైపు చూపుల్ని పంపించేడు. లలితాంబ భర్తయెదుట యే విషయమూ యెత్తదు

పక్కగదిలో వాడిలో పిల్లడిని పడుకోపెట్టుకున్న సంధ్య తండ్రి యెదుటకి వచ్చి, 'వదినేం చేశారు నాన్నగారూ. తల్లిని చంపి పుట్టేడనీ, అశుభం అనీ మీరు యేదో అంటున్నారు. (బతికివుండి వదిన మన యింటికివచ్చి కళకళలాడుతూ తిరిగారా? ఆవిడ రాలేదని మీరు ఒక్కసారైనా వెళ్ళేరా? అన్నయ్య పెళ్ళి చేసుకున్నప్పుడు వాడిని యేమైనా అనగలిగేరా? మీరే వెళ్ళి పిలిచివుంటే వదిన వచ్చేవారో, లేదో తెలిసిపోయేది కద.



యిప్పుడు వాడి నామకరణం అనగానే అశుభం పేరుతో దూరం చేస్తున్నారు వాడిని' అన్నది.

గోవింద గదిలోకి వెళ్ళి సంధ్య వాడిలో పిల్లాడిని అందుకున్నది. అప్పుడే లేచి వాడు బిత్తరపోయినవాడిలా బిగ్గరగా యేడవడం (ప్రారంచేడు. వాడిని గుండెలకి అదుముకున్నది గోవింద. భీష్ముడు అంప శయ్యమీద పరుండినపుడు పాతాళగంగ వుబికి వచ్చినట్లు గోవింద గుండెల్లోంచి పాలు పొంగి వాడి మోహాన్ని అనురాగపు (స్రవంతిలో ముంచేస్తున్నాయి. తల్లి పాలే యెరుగని పసివాడికి గోవింద పాలు యిస్తూంటే సంధ్య నివ్వెరపోయి చూస్తోంది. మేడమీద గదిలో గోవింద కొడుకు సన్నగా కేర్‌మంటూంటే హాలు ఖాళీ చేసి నౌఖర్లు ముందూ, వెనుక భార్యా ఆ వెనుక భవానీ(ప్రసాద్ బయలుదేరి వెళు తూంటే చి(త్రంగా అనిపించింది...

గోవింద కొడుకు 'వూఁ' అంటే యింటిల్లిపాది పరిగెత్తుకుని వెళ్ళిపోతారు వాడిని సముదాయించేందుకు. వాళ్ళు చేసే (ప్రయత్నాలేమీ ఫలించవు. గోవింద పెద్దవాడి సంరక్షణలో వుండడం అందరికీ చిరాకుగానే వుంటుంది. సంధ్య చిన్నవాడిని ఆడిస్తూ తృప్తిగా నిట్టూరుస్తుంది. యిద్దరు పసివాళ్ళూ సంధ్యకి రెండు కళ్ళలా కనిపిస్తారు. అప్పుడప్పుడు సంధ్య నెమ్మదిగా వదినగారి దగ్గరకు వచ్చి 'చూడండి వదినా మీ పిల్లడి ధ్యాసలో పడి మిగతా వాళ్ళెవరూ ఆనడంలేదు మీకు. చంటివాడిని మీరు నిర్లక్ష్యం చేస్తున్నారు. వాడిని యిలా యిచ్చి మీరు వీడిని తీసుకువెళ్ళండి' అంటుంది.

గోవింద నవ్వేసి 'భలేవారే, మీరు కంటికి రెప్పలా చూసుకుంటూ పైగా యిదొక నిందా నాపైని. మీకు తెలియదు సంధ్యా. పెద్దవాడికి పోతపాలు సరిపడవు. వాడు జెంగటిల్లిపోతాడు. చిన్నవాడికేం. వాడికా పట్టింపే లేదు. యేది పోసినా హాయించుకుంటాడు. మరో భీముడు పుట్టాడనిపిస్తోంది నా కడుపున', అంటుంది.

'ఛ! తల్లి దిష్టి తప్పకుండా తగులుతుందంటారు. యేం మాటలవి' అంటుంది సంధ్య.

పోతోన్నే సంధ్య ఆలోచిస్తూ పదినగారి పక్కన కూర్చుంది. గోవింద పసివాడిని తీసుకుని మెట్లమీదుగా తన గదిలోకి వెళ్ళింది. భవానీశంకరం కన్నెత్తి దుర్గ కొడుకుని యెప్పుడూ చూడలేదు. అతని అంతరంగం కుతకుత లాడుతూంటుంది వాడి యేడుపు వింటూంటే. 'యెన్నిసార్లు చెప్పేను గోవిందా! వాడిని సంధ్య గదిలో పడుకోబెట్టమని. వీడు పుట్టి...' అతని మాటల్ని పూర్తి చేయనివ్వదు గోవింద.

'వాహ్ యేం ప్రేమ. ఆవిడకి మీరు చేసిన అన్యాయం గుర్తుకు రావడంలేదూ. వాడేం చేశాడు మధ్య. మీకు అంతగా వినాలని లేకపోతే వరండాలో పక్కవేస్తాను. వెళ్ళి అక్కడ పడుకోండి.'

భవానీశంకరం మరి నోరెత్తడు. అతని గదిలో రెండు వుయ్యాలలు. అందులో అందంగా, బలంగా, పచ్చగా దబ్బపండులా మెరిసిపోయే దుర్గ కొడుకు కొంచెం ఛాయ తక్కువగా విశాలంగా వున్న కళ్లతో అర మోడ్పుగా నిద్రపోయే గోవింద కొడుకూ దిష్టితగిలేలా కనిపించగానే అతని పితృ హృదయం కొట్టుకుపోతుంది. యిద్దరినీ అందుకుని గుండెల్లోకి తీసుకోవాలని పించినా గోవింద చూస్తే అనిపించి బల వంతాన కోరికని అణిచేస్తాడు.


గోవింద యివేవీ యెరగనట్లు 'యేమిటి అలా కూర్చుండి పోయేరు. మీ పిల్లాడిని చూసుకుంటున్నారా ?' అంటుంది వెక్కి రింపుగా.

'అబ్బె అదేం లేదు. నాకు నిద్ద రొస్తోంది. పడుకోనివ్వు,' అంటాడు...

మామూలుగా పక్కపరిచి మంచంమీద పెద్దవాడిని పక్కగా పడుకోబెట్టుకుని చిన్న వాడిని భవానీశంకరం పక్కన పడుకోబెట్టి ఆలోచిస్తూ నిద్రపోయింది గోవింద.

యెర్రటి జరీ అంచుచీర కట్టుకుని, ముఖాన పెద్దగుండ్రటి బొట్టుపెట్టుకుని తల విరబోసుకుని దుర్గ గోవింద తలి పక్కగా కూర్చుని అన్నది. 'యిప్పుడుకూడా స్వార్థంతో అన్యాయం చేస్తావనుకున్నాను చెల్లీ. నువ్వెంత మంచిదానివి. నా బిడ్డ ఆకలితో నోరెండిపోయేలా యేడుస్తుంటే ఆ సమయంలోనే నీకొడుకూ పెద్దగా యేడుస్తున్నాడు. నా హృదయం ముక్కలై పోతోంది నువ్వెవరిని తీసుకుంటావో అనే







అడకత్తెరలో మనిషి

ఆలోచనతో. వాడికి పాలిస్తూంటే సిగ్గు వేసింది. నీకింత నిస్వార్థబుద్ధి భగవంతుడిచ్చి నాకెంత వుపకారం చేశాడు.'

'నేనింక నిశ్చింతగా వుంటాను అనుకున్నాను. కానీ మావఁగారు పోనిచ్చుకున్నారు కాదు. వాడేంచేశాడు' రేపు వాడికి కూడా పేరుపెట్టమని నువ్వు చెప్పే వరకూ తోచిందికాదు ఆయనకి. గోవిందా నీ బిడ్డడికి నాపేరెందుకమ్మా పెడుతున్నావు', దుర్గకళ్ళు కృతజ్ఞతగా రెపరెపలాడేయి. రెండు కన్నీటి తెరలు కనిపించీ కనిపించకుండా మాయం అయేయి. గోవింద తలమీద ఆప్యాయంగా చేయి వేసింది.

గోవింద వులిక్కిపడి లేచింది. పక్కనే యిద్దరు పిల్లలూ పడుకున్నారు. భర్త గాఢనిద్రలో మునిగిపోయేడు. అతనిపక్కగా చేరి సున్నితంగా లేపి భయపడుతూనే చెప్పేసింది గోవింద. మూర్తీభవించిన ముత్తైదువలా, కృష్ణవేణి వొడ్డున అందంగా, గర్వంగా సూటిగా చూస్తున్న బెజవాడ కనకదుర్గలాగే కనిపిస్తోంది గోవిందకళ్ళకి యింకా. 'అక్కయ్య నాకు కనిపించింది,' అంటూంటే భవానీశంకరం నిద్రమత్తులో వినిపించుకోలేదు. నెమ్మదిగా తలకెక్కిన మాటల్ని మరోసారీ మననం చేసుకుని భయపడుతున్న గోవిందని గుండెలకి అదుముకుని నిద్రపోయేడు.

*　　　*　　　*

పట్టణంలో జడ్జిగారింట యిద్దరి మనుమల నామకరణానికి మెడ్రాసులో సగానికి సగం జనాభా హాజరయ్యేరు. కార్లూ, మోటార్‌సైకిళ్ళు, టాక్సీలు సందడిగా మైలాపూర్‌లో మూడంతస్తుల మేడ పెళ్ళివారిల్లు మాదిరిగా కళ కళలాడుతోంది.

రెండు వుయ్యాలల్లో వూయల నిండిన పిల్లలు చూడ ముచ్చటగా వుండగా వెలలేని కానుకలు అందుకోలేక సతమతవౌతున్నారు నౌఖర్లు. గోవింద కోరిక నెరవేరింది. పెద్దవాడికి కాళిందుడనీ రెండో వాడికి దుర్గాప్రసాద్ అనీ పేర్లు పెట్టారు. బ్రాహ్మణులు ఆపేరునే పళ్ళెరంలో అక్షింతలమీద బంగారపు వుంగరంతో వ్రాసి సింగారపరిచేరు. ఆయింట హడావిడికి పెద్దా చిన్నా తారతమ్యం లేకుండా పాలు పంచుకున్నారు. దుర్గ విషయం యే ఒక్కరూ అడగలేదు. వారాల తేడాలో పుట్టినా కాళిందుడు దుర్గాప్రసాద్‌కన్నా కొంచెం సన్నగా వుండడంతో కవలలే అనిపిస్తున్నారు. ఈ విషయాన్ని గురించి నోరు మెదిపే ధైర్యం యెవరికీ లేదు. భవానీశంకరం డాక్టరు కనుక వలచి వలపించుకుని వారో డాక్టరమ్మని పెళ్ళాడేడనీ, దుర్గని పుట్టింటోళ్ళ వదిలేడనీ, బెంగతో దుర్గ చచ్చిపోయిందనీ యింతవరకే తెలుసుకున్న ఈ మాటల్నే తిప్పి తిప్పి కథలల్లుకున్నారు.

ఉండబట్టలేక పెద్ద ముత్తైదువ వొకావిడ గోవిందకి బొట్టుపెట్టి కానుకనిస్తూ 'యెన్ని నిమిషాల వారగా పుట్టేరు', అన్నది.

గోవింద నవ్వి వూరుకుంది. ఆ తరువాత సాయంత్రం వరకూ విందులూ, వినోదాలతోటే గడిచిపోయింది. పిల్లలకి దిష్టితీయించి భర్తకి పెద్ద కొడుకుని అందిస్తూ గోవింద అతని మొహంలోకి చూసింది.

భవానీ శంకరం బాధగా అన్నాడు, 'యే పరిస్థితులు నన్నిలా చేశాయో నాకే అర్థం కాకుండా వుంది. దుర్గకి నేను అన్యాయం చేశాననే అంటావా గోవిందా'

గోవింద అతనివైపు చూసింది. మనసులో గుప్తంగా దాచుకున్న బాధ తాలూకు ప్రళయాగ్ని పర్వతాలు బ్రద్దలై అతని మొహంలో ప్రతి ఫలిస్తూ కనిపించేయి. భర్త యేదో దాస్తున్నాడనీ, ఆ విషయం తనకి చెప్పకూడనిదే అయి వుంటుందనీ గోవింద గ్రహించింది. పైకి అతన్ని వోదారుస్తున్న దానిలా 'మీరు బాధపడకండి. యెవరికెంత ప్రాప్తమో అంతకుమించి లభించ దంటారు. అక్కయ్య యీ యింట అన్నేరోజులు గడపాల్సిన విధి రాతని తప్పించేందుకు మనం యెవరం?' అన్నది.

'అయితే నేను తప్పు చేయలేదా గోవిందా?' అతను ప్రశ్నవేశాడు.

'లేదు!'

'అయితే...దుర్గ నన్ను క్షమిస్తుందా,' అతని కళ్ళు భయంతో క్షణం మూసుకున్నాయి.

ఎలెక్ట్రిక్ & రేడియో
ఇంజనీరింగ్ కోర్సు
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్‌వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది).
రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.
SULEKHA BOOK DEPOT
(E) ALIGARH.

ఉచితము! ఉచితము!! ఉచితము!!!
తెల్ల మచ్చలకు
ఉచిత వైద్యము
శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము "SWETARI" తెల్ల మచ్చలను కొద్ది రోజులలో తొలగించును. సాంఘిక సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితంగా యివ్వబడును. వెంటనే వ్రాయండి.
Sri Krishna Chandra Vaidya
(A.P.) P O. Katrisarai (Gaya)

గోవింద అన్నది: 'మీరు పొరబాటున కూడా కాళిని నిర్లక్ష్యం చేయకండి. అంతేకాదు వాడిపట్ల మావగారూ, అత్త గారూ కూడా వుదాసీనంగా వుంటున్నారు. అలా జరిగిందుకు వీల్లేదనీ దుర్గా ప్రసాద్‌తో సరిగా చూడాలనీ శాసించండి. లక్ష్మయ్య ఆత్మ తృప్తికికాకుండా వీరు కన్న మమకారంతో ఆపని చేయిస్తే ఆవిడ తప్పకుండా క్షమిస్తారు'

కాళిందుడిని తీసుకుని వాడిలో పడుకోబెట్టుకున్నాడు భవానీశంకరం మొట్టమొదటిసారిగా. ముమ్మూర్తులా తల్లినే పోలిన వాడిని చూస్తూంటే భవానీశంకరం మనసుకి రువ్వున గాయం తగిలినట్లయింది. దుర్గని ప్రేమించి ప్రాణప్రదంగా చూసుకున్నాడు. పరిస్థితులు సవాల్ చేస్తూంటే గోవిందని చేసుకున్నాడు. దుర్గని ఆ తరువాత అతను చూడలేదు పిల్లడు వాడిలో పడుకుంటే వెచ్చని రక్తం చిందులు త్రొక్కుతూ పితృప్రేమని రెచ్చగొడుతోంది. అతను వాడిని మొహానికి చేరువగా తీసుకుని ముద్దుల వర్షం కురిపించేడు గులాబీల్లాంటి ఆ బుగ్గల మీద తనివితీరా పెదాలని ఆన్చి. గోవింద కళ్లు మెరిశాయి గర్వంగా.

* * *

దుర్గాప్రసాద్ బాధ్యత పూర్తిగా సంధ్య పైనే పడింది. గోవింద యింట్లో ప్రతి క్షణం కాళిందుడితో గడపడం ఏ ఒక్కరికీ నచ్చలేదు. భవానీశంకరం భార్యకి దగ్గరగా వచ్చి ఆరోజు అన్నాడు: 'చూడు గోవిందా! యెంతో డబ్బు ఖర్చుచేసి యింత చదువు చెప్పించేక యిప్పుడు నువ్వు ఆధ్యాసే లేకుండా పిల్లలంటూ అన్నీ మరిచిపోతున్నావు. ప్రాక్టీసుపెడితే యెంతబాగుంటుంది.'

గోవింద చేతులు వుయ్యాల గొలుసులు ఆపేశాయి. చేతుల్లో పటుత్వం లేనిదానిలా భర్త మొహంలోకి చూపుల్ని నిలిపేసింది.


భార్య భుజంమీద చేయివేసి అతను నెమ్మదిగా అనునయిస్తున్న వాడిలా అన్నాడు 'నువ్వు సంపాదించాలనే కోరిక నాకు లేదు గోవిందా. నీ ప్రాక్టీసుతో వచ్చే ధనాన్ని మూటగట్టుకోవాలనే కాంక్ష అంతకన్నా లేదు. నీ చదువుని సార్థకం చేసుకొంటావనే నా ఆశ. యింతకుమించి నేను కోరలేను.'

తలెత్తి అతని మొహంలోకి చూసి నిశ్చలంగా అన్నది. 'యేమిటో నాకు చదవాలనే కోరిక వున్నన్నాళ్లూ భవిష్యత్ మీద బంగారు కలలు పండించుకున్నాను. యిప్పుడు జీవితంలో యింతకన్నా అమృతం లేదనిపిస్తోంది. నాకింకేం కావాలి. ఈ మమకారం దూరం అయి నేను ప్రాక్టీసు యేం చేయగలను? మరీ బలవంతం చేస్తే తప్పనిసరిగా సంధ్య కోరినట్లు ఆ మేడలోనే తెరుద్దాం డిస్పెన్సరీని'

'భవానీ శంకరం నోరెత్తలేదు. బలవంతంగా చేయించే పనుల పరిణామం అతను గ్రహించేడు. మౌనంగా కాసేపు నిలుచుని వెళ్లిపోయేడు. అతను కదిలి వెడుతూంటే గోవింద కళ్లు అతని పట్ల కృతజ్ఞతా భావంతో కన్నీళ్లు కురిపించేయి. గతం భయంకరమైన అమావాస్య చీకటిలా బెదిరిస్తూంటే భవానీ శంకరం హృదయం



జీవన్ టోన్




సేవించుటకు పూర్వము



సేవించిన తరువాత



సేవించుటకు పూర్వము



సేవించిన తరువాత

జీవన్‌టోన్ లాభములు : ఎంత మంచి ఆహారము భుజించినప్పటికిని శరీరములో చర్మము పట్టకపోయినను, పెరుగుదల లేనప్పటికిని, అజీర్ణము, అలసట, అశక్తులగుట, యవ్వనము విడిచి ముసలితనముగా కనబడుట, శరీరము చెడుట, స్వప్నహతప్పుట, మొదలగు వాటికి "జీవన్‌టోన్"ను సేవించి మంచి ఫలమును పొందవచ్చును. "జీవన్‌టోన్"ను కొన్ని దినములు సేవించుచున్నయెడల చాల త్వరలో లావు, బరువు, మంచి పుష్టియు దొరకుట నిశ్చయము. కొంతమంది చెప్పునట్లుగా అన్నిరకముల వ్యాధులకు ఇది పనికిరాదు. 'జీవన్‌టోన్'ను సేవించు దినములలో కొంచెము దేహ పరిశ్రమచేయుట అవశ్యము. ఆ విధముగా చేయకపోయినయెడల అనవసరముగా లావగుదురు. కావలసిన బరువును, లావును దొరికినవెంటనే సేవించుట ఆపవలెను. లావు, బరువు వున్నవారు దీనిని సేవించకుండుట మంచిది. అనేక మందులు ఉపయోగించియు ఫలము పొందలేనివారు, ఒకసారి 'జీవన్‌టోన్'ను ఉపయోగించండి. 454 గ్రాముల వెల రూ. 10/—

పురుషులు మాత్రము సేవించవలసిన మాత్రలు : దీనిని సేవించిన 10 దినములలో ఫలము లభించును. మిక్కిలి శక్తి కలిగినటువంటి మాత్ర. 60 పైబడి వయస్సు వున్నవారికి ఈ మాత్రల మూలముగా ఫలము దొరుకుచున్నది. దాంపత్య జీవితములో ఏమారిపోయినవారు ఈ మాత్ర మూలముగా శక్తి పొందవచ్చును.

... కోర్సు వెల రూ. 15/—. ఈ మాత్రయును, 'జీవన్‌టోన్'ను ఒకేసారి సేవించిన మంచి ఫలము యిచ్చును.

"స్కిన్‌లీన్స్" "స్కిన్‌లీన్స్" ఉపయోగించి, మొటిమలు, కోసుకొన్న గాయములు, అమ్మవారు పోసి యేర్పడిన మచ్చలు, తేంబల్, చెమటకాయలు ... మొదలగు వాటిని పోగొట్టి అందమైన ముఖమును పొందండి. ఒక సీసా వెల రూ. 12/—.

మా రంగుల చిత్రము: మా అనుభవపూర్వకమైన నిజమైన ఫోటోలను ప్రవేశపెట్టి యున్నాము. ఏది నిజమైనదని తెలియవలెనన్న మా రంగుల చిత్రమును చూడవలెను. ఈ చిత్రం ఇండియాలో అన్ని స్థలములలోను వెలుబరచియున్నాము. మద్రాసు గ్లోబు, మిడ్‌లంక్, కోయంబత్తూరు ఇరుదయా, తిరుచ్చి వెల్లింగ్టన్ థియేటర్లలో మేము వెలుబరచిన చిత్రములను చూడవలెను. ఆ స్నేహితుల ఫోటోలను పైన ప్రచురించి వున్నాను.

వి. పి. పి. విచారణకై వ్రాయండి:—

జ్యోతి ఆస్పత్రి.

రిజిష్టర్డు నెం. 218726 పోస్టు బాక్సు నెం. 1413

32, వెంకటనారాయణ రోడ్డు,

టి. నగరు, మద్రాసు-17.

ఫోన్ : 440206

శన పాలిట వెలుగు కిరణమే అయి ఆ నిశీధిలోంచి తప్పించుకుని బయట పడింది. పోనీ ప్రాక్టీసు పెడితే... క్షణకాలం ఈ వూహ మెదిలింది మనసులో. కళ్లుమూసుకున్న గోవింద కళ్లముందు మైలాపూర్‌లో ఆమేడ అందంగా, ఆకర్షణీయంగా ఆకర్షించింది. తెల్లని బట్టలతో నర్సులు గోవింద చుట్టూ గౌరవంగా తిరుగుతున్నారు. వార్డులుగా విభజించిన ఆమేడలో రోగులు ఆవిడచుట్టూ ఆప్యాయంగాచేరి నిల్చున్నారు. ప్రేమగా పలకరించే ఆ మాటల్లో పగలు రాత్రి భేదం కనిపించడంలేదు యిల్లూ, వాకిలీ, నిద్రాహారం, యివి గుర్తుకు రావడంలేదు.

ఉన్నట్టుండి గోవిందకళ్లు స్ట్రెచర్ మీద థియేటర్‌లోకి తీసుకువెళ్లే రోగిమీద పడ్డాయి. యెర్రని చీరకి జరీ అంచు మరీ కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. తలవెంట్రుకలు చెల్లాచెదరుగా మొహంమీద యెగురుతున్నాయి. గోవింద ఒకటికి రెండుసార్లు పరికించి చూసింది. సందేహంలేదు. దుర్గ ...అక్క...'అక్కకదూ,' అప్రయత్నంగా గోవింద పెదాలు కదిలేయి.

'నువ్వు యిక్కడున్నావా. యిల్లు మరిచిపోయి యెన్నాళ్లయిందో గుర్తుకు రావడం లేదామ్మ గోవిందా! పిల్లలు చూడు యెలా బెంగటిల్లి పోతున్నారో. వాళ్లని సంధ్య చూసినా నువ్వు వుండడం సంగతి వేరుకదూ...'

గోవింద చెంపమీద ఛెళ్లున చరిచినట్లైంది. ఉలిక్కిపడింది తెప్పరిల్లి. యెదురుగా నీరెండలు కమ్ముకుంటున్న సాయం సంధ్య. సన్నటి పిల్లగాలులు అలలు అలలుగా తేలి బీచ్‌మీంచి కదిలివస్తున్నాయి. హాయిగా మనసు వూర్ధ్వలోకాల్లోకి పరుగు పెడుతోంది.

కాళి 'ఉంగా' అంటున్నాడు పలకరిస్తున్నట్టుగా. గోవింద వాడిని అందుకుని భుజంమీద వేసుకుని నిట్టూర్చింది.

'నాకే ప్రాక్టీసూ వొద్దు' అనుకుంది నెమ్మదిగా.

గోవింద దగ్గర ప్రాక్టీసు విషయం మరెవరూ కదపలేదు. భవానీ ప్రసాద్ కోడలిపట్ల ప్రత్యేకం అయిన శ్రద్ధ చూపడంలో ఆంతర్యం బోధపడింది కాదు.

అసంతృప్తితెరలో వనిషి

సంధ్య మేధస్సు గతాన్ని, పూర్వాపరాల్ని వెతికి పట్టుకోవాలనే ప్రయత్నంలోపడి ఫలితం లేనట్లే ఓడిపోయేది.

యేకాంతాన్ని సృష్టించుకుని తల్లి సరసన కూర్చుని నెమ్మదిగా మాటల్లోకి దింపింది: 'అమ్మా అసలు ఈవిడ నాన్నగారికి యిదివరకే తెలుసునేమో అనిపిస్తోంది చూస్తూంటే, నీకెప్పుడైనా చెప్పేరా'.

తెల్లబోయింది లలితాంబ: 'మీ నాన్నగారా! నాకు యీ విషయం చెప్పడం! ఆయన గుండెల్లో రహస్యం గొంతుదాటి రావడం కల' ఆశ్చర్యంతో అనేసింది.

'నాకు తోస్తోంది యీవిడకీ యీ యింటికీ వున్న సంబంధంలో గత చరిత్ర యేదో వున్నదని. అది బయటికి తీయాలనే ప్రయత్నాలు ఫలించడం లేదు. అన్నయ్య మొహంలో పెళ్లిచేసుకున్న ఆనందం, పిల్లలు పుట్టేరనే తృప్తి కొంచెం కూడా కనిపించడంలేదు దీనికేదో కారణం వుంది. నీకు తెలియదమ్మా అన్నయ్య బెంగతో చిక్కి శల్యం అవుతున్నాడు.'


లలితాంబ నిట్టూర్చింది. 'పిల్లడు బుద్ధిమంతుడని మీ తాతగారు యీ సంబంధాన్ని కష్టపడి నిశ్చయం చేశారు. పదమూడేళ్లకే యీయింట కాలుమోపాను. నాకేమీ తెలియవు. మీతాతగారూ నాయనమ్మ పోవడం కూడా నాకు లీలామాత్రంగా గుర్తుంది అంతే'.

సంధ్య కదిలి మెల్లగా తన గదివైపు దారితీసింది దుర్గ ప్రసాద్‌ని భుజంమీద పడుకోబెట్టుకునే. మెట్లు దాటుతూంటే భవానీశంకరం గదిలోంచి నిట్టూర్పులు వినిపించేయి. దుర్గ పోయిన తరువాత ఆయింట సాధారణంగా ఈ నిట్టూర్పులు వినిపిస్తూనే వున్నాయి. దుర్గకోసం అతను అహర్నిశలూ కృంగి కృశించి పోతున్నాడు. సంధ్య నవ్వుకుంది. 'ఇంత ప్రేమగల మనిషి మరో మనిషికి హృదయాన్ని చీల్చి భాగం యెలా యివ్వగలిగేడు?'

ముద్దు ముద్దుగా బోర్లాపడుతూ, చిరునవ్వులు కురిపిస్తూ మూగ సౌంజ్ఞలకి 'వుంగా' అంటూ పొరాడుతూ గడపలుదాటి సంధ్య వొడిలో దుర్గాప్రసాద్, గోవింద వొడిలో కాళీ మూడేళ్లు తెచ్చుకున్నారు. గోవిందకి ఈ మూడేళ్ల మధ్యకాలంలో ఒకసారి అబార్షన్ జరిగి చావుబ్రతుకుల మధ్య పోరాడి బ్రతికి బయటపడింది. మళ్లీ యిప్పుడు నెలలు నిండుతూంటే భవానీ శంకరం భయపడిపోయేడు. 'పోనీ మనకి పిల్లలు వొద్దులే గోవిందా. నువ్వు ఆరోగ్యంగావుంటే అంతే చాలు'

అతని భయానికి నవ్వుకుని అన్నది: 'ఫరవాలేదు ఈసారి యెలాగూ ఆపరేషన్ చేయించుకోవాలి. ఒక ఆడపిల్లవుంటే యెంత బావుంటుంది?'

గోవింద కళ్లల్లో ఆడపిల్లమీద మోజు



అతని దేహాన్ని కడిగేసింది:

సంధ్య వారించింది: 'నిండు చూలాలు మీరు. ఈ పని చేయకపోతే జరగకపోతుందా? యింట్లో నేనున్నాను వదినా మీరు విశ్రాంతి తీసుకోవాలి.'

గోవింద నవ్వింది: 'మీ దురదృష్టం వంటయింటికి అంకితం అయిపోమనిచెప్పిందా సంధ్యా. ప్రొద్దుటే లేచింది మొదలు మడీ తడీ అంటూ చేసే యీ పనులు నాకు నచ్చ డం లేదు. నాయర్ రాని రోజున తలారా స్నానంచేసి తడిబట్టలు నీరు కారుతూంటే వండి వార్చమని మీకెవరు చెప్పారు?' గోవింద మొహంలో క్రమంగా క్రోధం ఆవరించుకుంది: 'సమాజం మారుతున్నది సంధ్యా. ఈ నిప్పులుకడిగే ఆచారాన్ని తప్పించాలి. మామగారితో నేనే చెబుతాను.'

సంధ్య ఖంగారుగా అన్నది: 'వొద్దు వదినా అన్నయ్యకి మీరంటే యెంతో గౌరవం. నాన్నగారికి అభిమానం పోతుంది మీరు యేదైనా అంటే. యెందుకొచ్చిన గొడవలు. నేను కళ్లు తెరిచింది మొదలు నిష్ఠ విష యంలో యేనాడూ యేమరుపాటు జరగలేదే! అమ్మ యింట్లో లేని రోజున నాన్నగారే చేతులు కాల్చుకున్నారు. యివాళ మనం విష్ణవం లేవదీస్తే ఆయన హృదయం పగిలిపోతుంది!'

ఆ వాదన సుతరామూ నచ్చలేదు గోవిందకి: 'మనం వుంటున్నది మెడ్రాసులో. ప్రపంచాన్ని చూడండి యెంతగా మారి పోయిందో. చచ్చిపోయినవాళ్లతో మనమూ చచ్చిపోలేం కదా. కోరికల్ని చంపుకుని యిలా యెన్నాళ్లు బ్రతకగలరు'

అడకత్తెరలో మనిషి

'వదినా!' సంధ్య భయం భయంగా తండ్రి గదివైపు చూసింది.


'నాకేమీ భయంలేదు సంధ్యా. నేను యెన్నాళ్లనుంచో ఆలోచిస్తున్నాను. రంగు రంగుల చీరలతో అత్తయ్యా నేనూ ఇల్లంతా కలియ తిరుగుతూంటే మీరు ... మీరిలా వుండడం మీకు యేమీ అనిపించకపోయినా నాకు కష్టంగా వుంది. మీకూ మాకు మాదిరి తిరగాలనిపించదూ...'

సంధ్య పేలవంగా నవ్వి వూరుకుంది. పదహారేళ్ల ఆ ప్రాయంలోనే యెన్నో ఆశలు అల్లుకుంది. రవి ఫోటోముందు కూర్చుని అతను రాసే వుత్తరాల్ని జపమాలల్లా తిప్పుకుంటూ రాత్రీ పగలూ మరచి పోయేది. ప్రతి వుత్తరంలోనూ అతను కవిత్వం రాసేవాడు, రసికత్వం వొలక బోసేవాడు. కలలలో తేలిపోతూ భర్త కోసం నిరీక్షించిన సంధ్య భర్తను పోగొట్టుకుని అతని పిలుపుకోసం నిరీక్షి స్తున్నది. కళ్లల్లో నీళ్లు గిర్రున తిరిగి తప్పున రాలి ఒకటొకటిగా చెంపలమీద రాలుతున్నాయి. గోవింద ఖంగారుగా చూసింది: 'నేను తప్పుగా అన్నానా సంధ్యా. మిమ్మల్ని నొప్పించే మాటలు అనాలనే వుద్దేశ్యం నాకు లేదు. మీ రలా వుంటే ఆయన అంత చదువుకున్నారు, విదేశాలకి వెళ్లేరు కదా అనే బాధతో అన్నాను. ఒట్టు మీరు యీ యింట్లో నా కేదో బరువని మాటమాత్రంగా నైనా ఆలోచించలేదు.'

సంధ్య మౌనంగా వూరుకుంది:

కొంచెం దూరంలో వంటగదిని ఆను కునివున్న ఆ గదిలో వాలుకుర్చీలో వెనక్కు వాలి భగవద్గీత చదువుకుంటున్న భవానీ ప్రసాద్ కర్ణేంద్రియాలకి కోడలి మాటలు బాణాల్లా వచ్చి తగిలేయి. ఈ నాడు కోడలు నిలదీసి అడుగుతున్నట్టుగానే తోచింది. తాత ముత్తాతల వరుస ప్రతిష్ఠలు పెట్టని గోడల్లా కళ్లకు కనిపిస్తూంటే ఆయనలో మానవత్వం విజృంభించే శక్తి లేనిదానిలా తల వాల్చేసింది. కూతురు దైన్య వదనంతో దీనాతిదీనంగా కనిపిస్తోంది. తెల్లని మామిడంచు చీరలో రెండు బంగారు గాజులతో అపరంజి బొమ్మలా వుండే సంధ్య కళ కోల్పోయి పాలరాతి ప్రతిమకి ప్రాణంపోసి యేదో మరిచిపోయి అసంపూర్తిగా ఆపేసిన విగ్రహంలా కని పిస్తోంది. విదేశాల చదువూ సంప్రదాయం వీటిమధ్య ఆయన కుతుక బిగుసుకు పోయింది. తాను చేయాల్సిన పనులు పిరి కిగా తలవాల్చేస్తూంటే గొంతులో గరళం దాచుకున్నట్లుగా మథన పడ్డారు. విగ్ర హంగా కోడలి సంభాషణ వింటూనే వున్నారు. దుర్గకూడా అప్పు డప్పుడు అలాగే అనేది. కాని గోవింద విప్లవాత్మ కంగా యెదురు నిల్చుని 'యేమైనా చేయ గలదు అనిపించింది ఆయనకి. వులిక్కిపడ్డా రాయన. 'అవును. అది ... అది అంతపని చేస్తుంది. సందేహం లేదు. వీల్లేదు. అలా జరిగేందుకు వీల్లేదు', అయన గభుక్కున కుర్చీలోంచి లేచారు. హాల్లోకి వచ్చేసి కొడుకుని పెద్ద గొంతుతో పిలిచారు.

అప్పటికి భవానీశంకరం పక్కమీది నుంచే లేవలేదు. తండ్రి గొంతు కమ్చీలా కొట్టి లేపింది. పరుగున రెండేసిమెట్లు దిగి వచ్చేశాడు. అప్పటికే వంటయింటి గదిదగ్గర తల్లీ, భార్యా, చెల్లెలూ నిల్చుని వున్నారు. భవానీ ప్రసాద్ వుద్వే గంతో వూగిపోతూన్న వాడిలా అన్నారు: 'చూడు భవానీ యీ యింట మీరు సంస్కారం పేరిట విప్లవం లేవదీయాలనుకుంటున్నారేమో. అదేమీ వీల్లేదు. నా కంఠంలో ప్రాణం వుండగా ఈయింట విశేషం జరగడం కల్ల. మీ తాత అగ్నిహోత్రావధాన్లు, మా తాత గారు సోమయాజులు. వీళ్లంతా యజ్ఞ యాగాదులూ, క్రతువులూచేసి స్వర్గంలో వున్నారు. ఇప్పుడు నేను ఆ మహానుభావు



లకి కళంకం తీసుకువచ్చి నలుగురిలో కుటుంబాన్ని వేలెత్తి చూపించే పనులు చేయనీయలేను. వింటున్నావా ?'

భవానీశంకరం అర్థంకానివాడిలా భార్య వైపూ, చెల్లెలివైపూ చూశాడు.

'నీభార్య యేగో అంటున్నది— సంధ్య జీవితం మోడుగారిపోయిందని. సంధ్య బ్రతుకు భగ్నం అయిపోతే చూస్తూ కసాయివాడిలా వూరుకునే దుకు నాదీ కన్న హృదయమే. కానీ ఖర్మని తప్పించేందుకు యెవరం యేమీ చేయలేం. అదంతే. యివాళ దాని మనసులో బీజంనాటే ప్రయత్నం జరుగుతోంది. అది యింతింతై యెదిగి మహావృక్షం అయిపోతే నేను బలవంతంగా ప్రాణం తీసుకోవలసివస్తుంది. పది వన్నెం డేళ్ళనాటి ఆచార వ్యవహారాల్లో ఈనాడు మార్పు తీసుకురావాలనే ప్రయత్నం ఎవరూ చేయద్దు. అది రాత్రిళ్ళు చప్పిడి తినాలి. పగలంతా దాన్ని యెవరూ డిస్టర్బ్ చేయద్దు. పూర్వం యెలావుందో యిప్పుడూ అలాగే వుంటుంది. ఇది చూడడం యెవరి కైనా కష్టంగావుంటే నిరభ్యంతరంగా వెళ్ళిపోవచ్చును. నా తెలివి తక్కువకాకపోతే కనకపు సింహాసనం గురించి ఆలోచించలేక పోవడం...'గోవింద అంతవరకూ విన్నదల్లా ఆఖరిమాటకి హఠాత్తురాలై పోయింది. భవానీప్రసాద్ ప్రళయకాలరుద్రుడిలా హాల్లో నిలుచుని అనవలసిన నాలుగు మాటలూ అనేసి గదిలోకి నిష్క్రమించేడు. అయన అన్నమాటలు నేరుగావచ్చి గోవింద హృదయంగుండా దూసుకుపోయేయి. తనని ఒక్కమాటలో నిలువునా కూల్చేసిన అతన్ని తేరపారిచూసి శిలాప్రతిమలా గోడకి అను కుని నిలుచుండిపోయింది. జరగవలసిన రాద్ధాంత సిద్ధాంతాలు పూర్తి అయ్యేక లలితాంబా ఆవెనుక సంధ్యా వంట యింట్లోనే తచ్చాడుతూ ఆగిపోయేరు.

గోవింద తెప్పరిల్లి మేడమెట్లుదాటేసి భర్తపాదాలని చుట్టేసి ఘొల్లుమంది. 'చూశారుగా యెన్ని మాటలన్నారో అయన. సంధ్య బ్రతుకు అలా అయిపోయిందని జాలివడ్డానేకానీ నేనో సంబంధం తీసుకు వచ్చి మెడకి అంటగట్టే ప్రయత్నం చేయ లేదే అవిడని గురించి ఒక్కమాట కూడా అనలేదు. అయన చూడండి ఒక్కటేమాట కనకపుసింహాసనం అన్నారు. అంటే నేనీ వ్యవహారాలన్నీ తెలియనిదాన్నని, తక్కువ వంశంలో పుట్టినదాన్ననీ యెత్తి చూపించ డమేకదూ. మర్యాదా ఒక్కమాట అన గలిగేరా. నేను యెటువంటిదాన్నో మీకు మాత్రం తెలియదూ. నన్ను దోషిలా నిల బెట్టి అన్నిమాటలనిపించేరు. నేను మిమ్మల్ని ప్రాధేయపడలేదే చేసుకోమని. ఆయనే కబురంపి వంశాన్ని నిలబెట్టమని కోరడం సంగతి మరిచిపోయి యివాళ నన్ను కుక్క అని సంబోధించి యెంత చులకనగా మాట్లాడేరు. అంతకష్టం అయితే వెళ్ళిపొమ్మనమని కూడా అన్నారు. నేనంత తప్పుచేశానా మాట్లాడరేం.'

భవానీ శంకం మాట్లాడలేదు చాలా సేపటివరకూ 'గతం మరిచిపోవాలి గోవిందా కొన్నాళ్ళు సంధ్యకి పెళ్ళిచేస్తే బాగుం టుందని నేనే చెప్పేను ఆయనకి. అప్పుడూ యిదేమాట అన్నారాయన. దాని తలరాత అంతే. ఈయింట పుట్టినందుకు అనుభ వించాల్సిందే'

సంధ్య గదిలోంచి వెక్కిళ్ళశబ్దం విని పిస్తోంది. భవానీ శంకరం రెప్పవేయకుండా ఆగదివైపు చూస్తూ నిట్టూర్చాడు: 'రవి గురించి నీకు తెలియదు కానీ గోవిందా యెంత అందగాడని? అన్ని తెలివితేటలు కూడా యిచ్చేడు. అందుకే అర్ధంతరంగా పోయేడు'


'రోజూ రాత్రిళ్ళు వింటూనే వున్నాను. రవి సరదాలూ, సంధ్య ఆశలూ ఆగదిలో పాతుకుపోయేయి. టైఫాయిడ్ యెంత మందికి రావడంలేదు. అంతలోనే నూరేళ్ళు నిండిపోవాలా ... నాన్నగారికి విడమరిచి చెప్పేను. కానీ తన పట్టుదల వదిలేరు కారు.'

గోవింద మౌనంగా విని చివరికి 'అయితే నన్ను చేసుకోవడం ఆయనకి ఉత్తమంగా తోచిందా, అక్కయ్యకి అన్యాయం చేస్తు న్నాం అనిపించనే లేదా? అప్పటి పరువు ప్రతిష్ఠల ప్రసక్తే రాలేదా? మీరు ఈ విషయాలకి జవాబు చెప్పరేం' అని అడి గింది.

భవానీ శంకరం భార్య మోహంలోకి నిశ్చలంగా చూశాడు. 'ఏకాదశీ, ద్వాదశీ మొదలైనరోజుల్లో వుపవాసాలు చేయడం బ్రాహ్మణులకి పెట్టుకోవడం అటు మార్చడం యెటువొడిచినా నిర్విఘ్నంగా జరిగిపోతూనే వుంది. అమ్మకి వొంట్లో బాగులేకపోయినా, నాన్నగారు లేవలేక పోయినా సంధ్యతోబాటు యింటిల్లిపాదీ వుపవాసాలు చేయాల్సిందే. సంధ్య రాత్రిళ్ళు భోజనంమానేసి పదేళ్ళు దాటిపోయింది. అది కంట తడిపెట్టకూడదు. నాన్నగారు నీవిషయంలో యివన్నీ పాటించే చేసేరు. వంశంనకోసమే యిలా చేయడం జరిగింది.

'దురదృష్టం దుర్గని కౌగలించుకుంది. యేమిటో అదంతా కలవూదిరి కరిగి పోయింది. నాబాధ యెవరికి చెప్పు కోను. దుర్గ నన్నెంత అపార్థం చేసు కుందని? చివరిక్షణాల్లోకూడా చాటుగా ఒక్కమాట మాట్లాడింది కాదు. అదే నన్ను మరీ చిత్రవధ చేస్తోంది.' గోవింద రోజూ వినే మాటల్నే మరోసారివిని భవానీ ప్రసాద్ మాటలు చెవిలో రింగుమంటూంటే కన్నీరు కారుస్తూండి పోయింది.

(ఇంకా ఉంది)



గేయకథ



వెనుకటికాలపు వెంకటగిరిలో
కమండలం కాషాయ బట్టతో
భకవ(త్ప్రార్థన తత్వోపదేశం
చేసెడి బైరాగి ఒక్కడుండెను.

పర్వంతెలిసిన బైరాగండీ
పర్వంవిడిచి కొండలు గుట్టలు
పిడుచు తిరుగుచు (ప్రజల కెపుడును
తెలిసినదిచెప్పి దినముల్ గడిపెన్.

అంతట వొకనాడెంతో భీతితో
గుట్టలనుండి గబగబ దూకుచు
దొడుతీయుచు దిక్కులు తోచక
పరుగిడుచుండె—నో ఘోరాటవిలో.

ధనమునుదోచి (త్రోవలు కాచి
అబలల కొట్టె అనస్త బెట్టె
దొంగలుముగ్గురు దాడీనకీగ్ని
నిలబెట్టారు విషయంబెరుగను.

వింతకు సంగతి యెరిగింపమిచే
చంపేస్తామని బెదరించంగా
బైరాగప్పుడు గుండెనుబట్టుక
తడబడుతూనే యిట్లని పలికెన్—

దయ్యాలకు దయ్యం జగతికిదయ్యం
కనివిని యెరుగని కరాళదయ్యం
చూచినమనస్సు స్థిమితములేక
పరిగిడు చుంటని బైరాగివల్కె

అంతట వారు అహ్హా హ్హాయని
(ప్రజలకు దెయ్యాల్ జగతికి యెముడం
మాకంటే మరి(క్రూరపు భూతాల్
లేనేలేవు యెందు జూచినా—

ఉన్నచో వాటిని తప్పక మేమూ
చూడాల్సిందే చూపకపోయిన

చితికేస్తామని బెదిరించంగా
వారిని బైరాగి వెంటరమ్మనె.

చెట్టుల్ గుట్టల్ పుట్టతిరిగి
వంకావాగూ వనములు దాటి
విరాగివెంబడి పోయిన దొంగలు
చివరొక చోటికి చేరారండీ.

మిరుమిట్లు గొల్పు ముత్యాల్ రత్నాల్
జిగిబిగి మెరిసెడి వజ్రాల్ నాణ్యాల్
కుప్పలుజూచి దిగ్భ్రమచెందీ
తమ కన్నులు తామే నమ్మకపోయిరి.

జగతికిముక్తి (ప్రజలకు రక్తి
(ప్రాణికి రక్షణ ధనమేనంటూ

దానికి బెదరిన బైరాగివాడ్ని
వెర్రివాడని తరిమిరి యింటికి.

బైరాగి వెళ్ళగ భాగంపంచను
ముదముతో ముగ్గురు మొదలుపెట్టగ
పుష్టిగ అన్నం భుజించిన వెనుక
భాగాల్ పెట్టితె బాగనెవొక్కడు.

వారిలో యొక్కడు వూర్లోకెళ్ళి
సర్వంతేను త్వరలో బోయి
మార్గంమధ్యను మూర్ఖపు బుద్ధితో
దుష్టతలుపుతో ఇట్లనుకొనెను—

కోట్లకుమించిన నవరత్నంబులు
ఇర్వురజంపితె అంతా తనకే
వస్తుందనియెడు ఉద్దేశ్యంబుతో
వారిని జంప నిశ్చయించెను.


'(ప్రాణందీసే మార్గంకొరకు
కుట్రల్ బన్ని కుయుక్తులెదకే
తుదకాతడు వారల కూటిలో
ఇంత విషమిడి యెత్తుకవెళ్ళెను.

అంతలోపలే తలిమా యిద్దరు
ఊర్లోకెళ్ళిన మూడో వానికి
భాగముపంచను ఇష్టమువడక
గుట్టుగ వానిని కడతేర్చాలని—

వాకిటి పించివచ్చే వానిపై
బండనువేయుగ—వాడసువు లీడెను
హోయ్‌హోయ్ అనుచు అప్పుడు దొంగలు
అన్నంతినగనె అసువులు బాసిరి.

కొన్నిదినంబులు కడచిన వెనుకనె
బైరాగెందుకో పర్వతమెక్కగ
ముగ్గురుదొంగల బొందెలజూచి
ధనపిశాచి మహిమింతని వెడలెన్.

సంతృప్తి



పి. వసుంధర
రాజగోపాలరావు

'లక్ష్మీ—లక్ష్మీ'—

తలుపులపై దబదబమంటూ కొడుతూ మూర్తి తలుపు సందుగుండా లోపలికి చూశేడు.

అప్పుడే స్నానంచేసి వస్తోందిగాబోలు—భార్య లక్ష్మి పరిగెత్తుకుంటూ వస్తోంది.

బయట శ్రాద్ధాకారాన్ని ధరించి, ఆరేళ్ళబాబు నెత్తుకొని కోపంగా చూస్తున్న భర్తను చూడగానే జరుగబోయేదేమిటోనని గుండె గుభేలుమంది లక్ష్మికి.

'ఏమే—పిలుస్తుంటే చెవులు వినబడ్డం లేదూ? వాడిచేతికి నా అద్దాన్ని ఎవడు ఇమ్మన్నాడు? చూడు—పగులగొట్టి చేతివేళ్ళంతా ఎలా కోసుకొన్నాడో? మాట్లాడవేం? దరిద్రపు మొహమా! చెప్పు—ఎందుకు వాడికిచ్చేవో చెప్పు?'—

సమాధానం రాకపోయేసరికి చెంపను ఛెళ్ళుమనిపించేడు మూర్తి. టపాటపా రాలిపడ్డాయి కన్నీళ్ళు తల్లివి. కొట్టేసరికి బాబు భయపడి నాన్నను వదిలి అమ్మవద్దకు వెళ్ళేడు.

'ఛీ! ఛీ! నిజంగా నీవు శనిదేవతవు! కట్టుకొన్నదానికి అనుభవించలేక చస్తున్నాను.' అంటూ చిదరించుకుంటూ కూరల సంచి తలాలున క్రింద పడవేసి వెనక్కితిరిగి వెళ్ళిపోయేడు మూర్తి.

సంచినుండి క్రిందబడ్డ కాయలన్నీ యేరి సంచిలోయెత్తి, యేడుస్తున్న బాబును సముదాయించలేక వంటయింటిలోకి దారి తీసింది లక్ష్మి. కళ్ళు బైర్లు కమ్మి దారి కనిపించక, గోడకు నుదురు కొట్టుకుంది.

మనస్సుబాధగా మూల్గింది. దైవము కూడా తనను చిన్నచూపు చూస్తున్నాడు.'

తను కాపరానికొచ్చి పదేళ్ళు గావొస్తోంది. ఇంతవరకు తిట్ల వర్షాన్ని ఓపిగ్గా సహించిందిగాని చేతితాకిడి లేకపోయింది. కాని అది యివేళతో పూర్తయింది.

గోడకానుకొని వంకాయలు సంచినుండి గ్రుమ్మరించింది. ఒళ్ళో బాబు తూగుతున్నాడు.

మెల్లిగా లేచి బాబును ఉయ్యాల్లోవేసి పడుకోబెట్టింది.

ఎదురుగా పగిలిన అద్దపుముక్కలో తన మతిమరుపుకు తగిన శాస్తి జరిగిందంటూ తన ప్రతిబింబం ఉయ్యాల ఊచినప్పుడెల్లా కన్పిస్తోంది. నిజంగా తన మతిమరుపు వల్లనే దెబ్బలు తినవలసి వచ్చింది.

ఎన్నోమార్లు భర్త తనను హెచ్చరిస్తూనే వుంటాడు. ఆ అద్దము తన ప్రాణ సమానమని, యెప్పటికీకూడా తన అద్దాన్ని తాకవద్దనీనూ.

'ఛ! వెధవ మతిమరుపు వలనవే జీవితాన్ని నరకం చేసికొంటున్నాను.'—పొయ్యి నుండి ఏదో పడిన శబ్దము వినిపించి లోపలికి పోయింది.

అన్నపుగిన్నె ఒరిగి అరిపోయిందిపొయ్యి. ఆపుకోలేని యేడుపొచ్చింది లక్ష్మికి. ఉదయాన్నే యెవరిమొహం చూశానో—ఒకటే యేడుపయింది తన పాలిటికి—అనుకొంటూ తిన్నగా వంట కానిచ్చింది లక్ష్మి.

బాబు నిద్రలోనె వున్నాడు. మంచం వాల్చి మేను వాల్చింది లక్ష్మి. ఎదురుగా శ్రీ 'వేంకటేశ్వరుడు' చిరునవ్వుతో అభయహస్తాన్ని చూపిస్తున్నట్లుగా కన్పించింది

గ మ ని క

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥

తెల్లమచ్చలు

"స్వేత మోచన్" ఆయుర్వేద ఔషధాన్ని వాడిన, మచ్చలరంగు మూడు దినములలో మారగలదు. వేలకొలది ప్రజలు దీనిని గొప్పగా కొనియాడి యున్నారు. ప్రచారం కొరకు ఒక పీసా మందు ఉచితంగా పంపుతాము. వెంటనే వ్రాయండి.

Indra Ayurved Bhavan(13)
P. O. Katri Sarai (Gaya)

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం
ఆరోగ్యమునకు-బలవృద్ధికి

అమృత
స్త్రీల ఆరోగ్యానికి

బాలపాలక
బిడ్డల టానిక్కు

రక్తశోధక
రక్తశుద్ధికి

దద్రునాశన
దద్రుకు

ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ · మదరాసు-17.

తెల్లవెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. "Palitari" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవానిని నల్లవిగామార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/–

Sri Krishna Chandra Vaidya
(APH) P.O. Katrisarai (Gaya)

సంతృప్తి

లక్ష్మికి. నిజమే. తనలాంటి అభాగ్యులకు ఆ అ భ య హ స్తం యెంతో బలాన్ని యిస్తుంది మరి.

ప్రక్కన అద్దంలేక పోవటంతో పటం ప్రక్కన బోసిగా కన్పించింది. అక్కడున్న అద్దం నిమిషంలో పగిలిపోయింది తన మతిమరుపు మూలాన. తనెంతో జాగ్రత్తగా వుండాలనుకొన్నా పాడు మతిమరుపు తనను తిట్టిస్తోంది భర్తచేత.

'లక్ష్మీ'—పిలుస్తున్న శబ్దం. ఆలోచనలోనుండి తేరుకొని గబగబా తలుపు తీసింది. నవ్వుతూ ప్రక్కింటి సుశీల కన్పించింది.

'లక్ష్మీ'—అదేం అట్లావుంది మొహం? ఓ! మరిచా. అద్దం బాబు చేతిలో పట్టుకొని గోడకు కొడుతోంటే చప్పున తీసి కోబోయేను. జారి పగిలిపోయింది. అప్పుడే చెప్దామనుకొన్నా. ఇంతలో మీ శ్రీవారొచ్చేరు. వెళ్ళిపోయాను.

ఇంతకూ మీ శ్రీవారి మొహంచూస్తే నాకు చాలా భయమేసిందిగాని, మరి నీకు దెబ్బలుకూడా ప్రాప్తమైనట్లుంది గదూ!'

కంటోల్లనీరు క ను ప ర చ కుం డా ప్రేళ్ళతో నలుసు తీసుకొంటున్నట్లుగా నిలబడింది లక్ష్మి. సరేగాని వంట—భోజనం అన్నీ తీరిగ్గా ముగించుకొచ్చినట్లున్నావే—అంటూ సంభాషణ మార్చింది లక్ష్మి.

'ఆ నావంటకేం ని మి ష ం లో వండి ఆయనకై కాచుకోకుండా భోంచేసి తాంబూలోత్సవాన్ని కూడా కానిచ్చే'నంటూ సుశీల హాయిగా నవ్వేసింది.

వాకిట్లో చెప్పులశబ్దం — మూర్తి తలొంచు కొస్తున్నాడు. నే మ ళ్ళీ వస్తా నంటూ సుశీల వెళ్ళిపోయింది.

భోజనాలు మౌనంగా ముగించారిద్దరు. వెంటనే మూర్తి ఆఫీసుకు వెళ్ళిపోయేడు.

కొద్దిసేపు మంచపుదిమ్మెనానుకొని కన్నుమూసిందో లేదో యెవరో గట్టిగా పిలుస్తున్నట్లు వులిక్కిపడి లేచింది.

బయటి తలుపు తీసింది. భర్తమొహం చిటమట మండుతోంది.

లోపలికి అడుగుపెట్టి మూర్తి బట్టలు మార్చుకొని దొడ్లోకి వెళ్ళిపోయేడు.

త్వర త్వరగా తాను అనుసరించి ఆర్పిన బొగ్గులను కుంపట్లోవేసి నిప్పు రాజేసింది. మనస్సులో భర్త తిట్టిన తిట్లు సుళ్ళు తిరిగిన పడవలా ప్రయాణం చేస్తున్నాయి. భగవంతుడు మతిమరుపునంతా నాకే అంటగట్టినట్లున్నాడు.

ఇక యిప్పుడు యింకెన్ని బూతులు భరించాలో మరి, తలుపు గొడుతున్న శబ్దం వినరాలేని నిద్ర వచ్చేసింది కన్నుమూసిన కాసేపటిలో! మధ్యాహ్నం నిద్ర అలవాటు చేసికోకూడదని వూరికే అన్నారా పెద్దలు.

కాఫీలు పూర్తయ్యాక తిట్టవలసిన వన్నీ తిట్టి, జాగ్రత్తగా వుండమంటూ సలహాలిచ్చి మరీ వెళ్ళిపోయేడు మూర్తి.

ఆకాశమంతా నల్లని దట్టని మేఘాలతో నిండివుంది.

భారీవర్షాలుకురిసే సూచనలు కన్పిస్తున్నాయి.

బాబులేచి తలుపుతీస్తుంటే ప్రక్కింటి సుశీల యివేళ కెప్పుడో రోజు విధిగా వచ్చి బాబు నాడించేదే? ఎందుకు రాలేదో మరి? అనుకొంటూ వాకిట్లో నిలబడి తొంగి చూచింది. ప్రక్కింటి తలుపులు తాళం వేసివుంది.

టక్కున జ్ఞప్తికివచ్చి తనవెధవ మతిమరుపును మరొక్కసారి తిట్టుకుంది. నిన్ననే సుశీల చెప్పగా వినింది, యిక తనకు బాబు నెత్తుకొనేందుకు టైముండదని, తాను ప్రక్కవీధిలో నీళ్ళు చేదవేసేందుకు గాను యింజనీరుగారింటిలో కుదిరినానని చెబితే వూగొట్టి మళ్ళీ మరచిపోయింది.

క్రమంగా చీకట్లు క్రమ్ముకొంది. రోడ్డు నిర్మానుష్యంగా వుంది. వురుములు, మెరుపులు యెక్కువయ్యాయి.

కుక్క యెక్కడో వికృతంగా మొరిగింది. బాబుకు అన్నంపెట్టి భర్తకై యెదురుచూస్తూ కూర్చుంది లక్ష్మి.

బాబును వొళ్ళో పడుకోబెట్టి వాడు పలికే ముద్దుపలుకులు వింటూ హాయిగా నవ్వుకొంది లక్ష్మి. బాబే లేకపోతే తానొక్కతే బిక్కుబిక్కుమంటూ తలుపులు బిడాయించుకొని కూర్చొనవలసి వచ్చేది. కష్టాలన్నీ వాడి చిన్నారిమొహాన్ని చూస్తూ మరచి పోగలుగుతోంది. కాని అప్పటి పరిస్థితులెలా వుండేవో మరి?

'ఒహవేళ భర్త తనను ఆదరంగా చూసే వాడేమొ ఏం? ఎందుకు వుండకూడదు. పెళ్ళైన కొత్తల్లో త న మ యెంతో

ప్రేమగా చూసుకోనే వాడుగదా?' మనస్సులో ఆలోచనలు అల్లిబిల్లిగా అల్లుకొంటున్నాయి లక్ష్మమ్మకి.

బయట వర్షపుహోరు యెక్కువైంది. వంటయింటి మూలలో ఒక్కపక్క టపటప చినుకుల శబ్దం వినిపిస్తోంది.

వర్షం—పాడువర్షం — వర్షమంటేనే మొదటినుండీ ఒకే చిరాకు లక్ష్మమ్మకి. వర్షమంటే తనకెందుకో భయం. వర్షం తన జీవితములో యేదో అపశకునంలా స్థిరపడిపోయింది. బహుశ పరిస్థితులలాటింటివే కావచ్చు.

పెద్దవర్షంలో యిల్లుకూలి, తనతల్లి చనిపోయిందట. వర్షాకాలములోనే తను పుట్టింది, వివాహము, బాబు పుట్టడం, అన్నీ వర్షాకాలంలోనే విచిత్రంగా జరిగిపోయేయి.

వివాహమంటే జ్ఞాపకానికొచ్చింది లక్ష్మమ్మకి. కుంభవృష్టితో వివాహ సంబరాలు సరిగ్గా జరపలేపోవటంతో వియ్యపువాళ్లతో తిట్లించుకోవాల్సి వచ్చింది.

ఆ సమయములో తన తండ్రికి, యేదో సర్ది చెప్పివేసి మామగారిని శాంతింపచేశాడు తనభర్త. నిజంగా అప్పట్లో తన భర్త మంచితనమునకెంతో సంతోషించింది. కాని యిప్పుడిలా మారడానికి కారణం ?

కారణమంటే మనస్సుకొచ్చింది లక్ష్మికి 'అద్దె మెందుకిచ్చావు బాబు చేతికి ? కారణము చెప్పవేం ?' అంటూ భర్త యెదురుగా నిలదీసి అడుగుతున్నట్లుగా కన్పించింది లక్ష్మికి. సమాధానం రాకపోయేసరికి రేగిపోయి నోటికొచ్చిన బూతులతో తనను తిడుతున్నట్లనిపించి వులిక్కిపడింది.

అంతా చీకటిమయం. సన్నగా కోడిగుడ్డులాంపు గోడకొక ప్రక్కగా తగిలించి వుంది. కొద్దిగా వెలుతురును పెద్దదిగా చేద్దామని అనుకొని, మరల భర్తవచ్చే వేళయిందని వూరుకొంది లక్ష్మి.

దీప మెప్పుడుకూడా పెద్దదిగా వుంచకూడదని భర్తఆజ్ఞను మరచిపోలేదు తను. ఇప్పటికప్పుడు తను మతిమరుపు లేకుండా ప్రవర్తిస్తున్నా, తిట్లుమాత్రం తనను వదలటంలేదు.

ఉదయం జరిగినదంతా సినిమారీళ్లలా తిరిగిపోతోంది లక్ష్మిమనస్సు.

సినిమాఅంటే మళ్లీ జ్ఞప్తికొచ్చిందామెకు, తాను సినిమా మొహంచూసి సుమారు ఆరేళ్లు దాటిందని. తన పెళ్లయిన కొత్తల్లో, బాబు పుట్టక ముందు కాబోలు, 'సతీ సక్కుబాయి' సినిమా చూచింది. అబ్బో! అందులో ఆ మహాతల్లి అనుభవించిన కష్టాలలో తన కష్టాలేపాటివి ?

మొన్న మాంచిసినిమా ఆడుతుందని రమ్మని బలవంత పరిచింది సుశీల. కాని తాను వెళ్లలేకపోయింది. ఆ డబ్బులు ఆ రోజు కూరలు కొనవచ్చునకొని మానుకొంది. 'సతీ సుమతి' సినిమా పేరని చెప్పింది సుశీల. సుమతి అందులో చాలా కష్టాలుపడి, చివరికి భర్తను తిరిగి బ్రతికించుకొందట. చూడాలని చాలాసార్లు అనిపించినా భర్త యేమంటాడోనని వూరుకొంది తను. కాని సుశీల? నిజంగా అదృష్టవంతురాలు.

స్వతంత్రంగా కావలసిన సినిమాలు జల్సాలు చేస్తుంది.

ప్రక్కింటి తలుపులు దబదబా బాదుతోన్న శబ్దం వినవచ్చి తలుపులవైపు చూచింది మూసివున్నాయి.

'సుశీలా! సుశీలా'! సుశీలభర్త పిలుస్తున్నాడు బిగ్గరగా. 'ఇంత చీకట్లో పడి చావకపోతే, పెద్దగా వెలిగించేందుకు నీ అబ్బసొమ్ము ఖర్చయిపోతుందని భయంగా వుందేమే? ఛీ! 'రంకుదానా'. మాట, పలుకు, మంచి, మర్యాద మంటగలిసిన నీకు మొగుడంటే లక్ష్యముంటేగా!'

'అబ్బబ్బ! ఏమిటావెధవ వాగుడు? బాగా త్రాగొచ్చి, నన్ను చంపుతారేం? కూరలుబాగా లేవంటే దానికి నేనేంచేసేది? చేసేది సక్రమంగా చేసేదిలేక, నన్నే తిడుతున్నావే—అంతవరకొచ్చిందే నీ ప్రతాపం. నీతోకాపరం వెలగబెట్టేందుకన్నా ఒంటరిగా వుంటేనే యెంతోహాయిగా వుంటుంది నాకు—చావు నీయిష్ట మొచ్చినట్లు వెధవ ముండా' అంటూ వళ్లుమ గిరవాటేసిన చప్పుడు, వెంటనే 'అమ్మా' అనే పెద్ద అరుపు వినవచ్చాయి లక్ష్మమ్మకి.

పాపం బాగాత్రాగి కొట్టాడు కాబోలు. సుశీలకదేం క్రొత్తగాదు. లెక్కపెట్టేది కూడాకాదు. తనకేమొ ఆయనెంత తిట్టినా, కొట్టినా అన్నానికి రాకపోతే తల్లడిల్లిపోతుంది. భర్తఅంటే జ్ఞాపకానికొచ్చింది లక్ష్మమ్మకి. అతనింతవరకు భోంచేయలేదని.

ఎక్కడైనా భోంచేస్తారులే అనుకొనేందుకు అస్కారమేలేదు. ఛస్తే బయట భోజనంమాత్రం చేయరని.

కానికూడా వృధాగా ఖర్చుచేయరు. అందుకే రెండు సంసారాలు ఒక విధంగా యీడ్చుకొస్తున్నారు.


భర్తమీద మొదటిసారిగా జాలివేసింది లక్ష్మమ్మకి. తన సంసారానికెలాంటి లోటు లేకుండా తెచ్చివేస్తాడు.

వీపుమీద దోమకుట్టింది. వెంటనే చేయి వీపుమీదికి మళ్లింది. సరిగ్గా మెడ క్రింద చినిగివుంది.


రేపైన కుట్టుకోవాలి. జాకెట్‌అంటే మొన్నసుశీలకొన్నజాకెట్‌గుడ్డ జ్ఞప్తికొచ్చింది లక్ష్మమ్మకి. తన భర్తమాత్రం ప్రతి పండుగకు మేలిరకంగుడ్డ కాకపోయినా తగినంత నాజూకుగుడ్డలే తీసిస్తూనే వున్నాడుగా.

పైగా సుశీల భర్తమాదిరి త్రాగేది





ప్రఖ్యాత కెమిస్టులు మరియు డ్రగ్గిస్టు లందరి వద్ద లభించును.
Advt. Permitted under G.O. MS. No. 1121



సంతృప్తి

జూదమాడే వెధవ గుణాలేవీ లేనివాడు.

ముఖ్యంగా తన మతిమరుపు, అజాగ్రత్త వలననే ఆయన తనను తిట్టిపోస్తుంటాడు గాని తనే అతనితో సరిగ్గా సర్దుకుపోవటం లేదు.

తెల తెల వారుతుంటే మెలకువవచ్చింది లక్ష్మికి. లేచి గబుక్కున తలుపుతీసింది. భర్త రానిమాట గుర్తుకొచ్చింది. ఆ అవునన్నట్లు గుర్తుకొచ్చిం దిప్పటికి. రాత్రి పొరుగూరికి వెళుతున్నట్లు చెప్పాడుగా, తనే మతిమరుపు వలన పట్టించుకోలేదు.

దీపావళి సరిగ్గా రెండురోజులుంది. 'ఏమి పండుగలో—ఈ పాడు పండుగలతో తల తిరిగిపోతోంది. బాగా డబ్బున్నవాళ్లకే తప్ప, తమలాంటి వాళ్లకెందుకో మరి!' అనుకొంది లక్ష్మి.

రోజూ అనుకొంటున్న దీపావళి పండుగ రానే వచ్చింది. అనుకోకుండానే తనకు చీర జాకెట్టు తీసుకురానే వచ్చేడు మూర్తి.

సాయంసమయం. సన్నగా చీకట్లు క్రమ్ముకొంటున్నాయి.

బాబు చేతిలోని విష్ణుచక్రాన్ని తాను జాగ్రత్తగా పట్టుకొని అంటిస్తున్నాడు మూర్తి. మరొక చేతిలో కాకరవత్తి మిరుమిట్లతో వెలిగిపోతోంది.

ఎదురింటిలో పిల్లలు చిచ్చుబుడ్లు ఐదింటిని వరుసగా వెలిగిస్తున్నారు.

సరిగ్గా అప్పుడే బయటికి అడుగు పెట్టిన లక్ష్మి, మిరుమిట్లు గొలుపుతున్న వెలుగులో భర్త మొహాన్నిచూచి ఆశ్చర్యపోయి నిలబడింది.

ప్రశాంతంగా చిరునవ్వు లొలికిస్తూ, అనంతకోటి ప్రాణులకు దివ్యదర్శన మిస్తున్న 'శ్రీ వెంకటేశ్వరుడి' మోముతో అభయహస్త మిస్తున్నట్లుగా కనిపించేడు లక్ష్మికి.

'సుశీలకంటే తనే నయం. పండుగ రోజైనా హాయిగా గడుపుతున్నాను.

'నాకీ సంతృప్తి, సంతోషాలు చాలు భగవాన్' — ఇంకేమీ నినుకోరను.' అనుకొంటూ అప్రయత్నంగా చేతులు జోడించిన లక్ష్మినిచూచి, అప్పుడే అటు తిరిగిన మూర్తి తెల్లబోయేడు, అర్థంకాక.